1) 3 2) 4 3) 4 4) 4 5) 4 6) 1 7) 4 8) 3 9) 1 10) 4 11) 2 12) 2 13) 2 14) 1 15) 2 16) 1 17) 3 18) 1 19) 2 20) 3 21) 3 22) 1 23) 1 24) 2 25) 2 26) 2 27) 2 28) 2 29) 2 30) 2 31) 1 32) 3 33) 4 34) 3 35) 3 36) 3 37) 4 38) 4 39) 1 40) 2 41) 3 42) 4 43) 3 44) 2 45) 1 46) 2 47) 2 48) 4 49) 2 50) 2,3,4 51) 3 52) 2 53) 2 54) 2 55) 2 56) 4 57) 3 58) 4 59) 2 60) 1 61) 2 62) 4 63) 3 64) 2 65) 3 66) 1 67) 1 68) 1 69) 1 70) 1 71) 3 72) 3 73) 1 74) 4 75) 1 76) 2 77) 1 78) 3 79) 4 80) 4 81) 1 82) 3 83) 4 84) 1 85) 2 86) 1 87) 2 88) 2 89) 2 90) 2

యానిమేషన్

రిలయన్స్ ఎయిమ్స్‌తో కలసి

లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ-డిజిటల్ యానిమేషన్ ఫిల్మ్ మేకింగ్, డిజిటల్ విఎఫ్ఎక్స్ ఫిల్మ్ మేకింగ్‌ల్లో బిఎస్సీ కోర్సులకు నోటిఫికేషన్ వెలువరించింది. మూడేళ్ళ వ్యవధిగల వీటికి ఇంటర్ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులు అర్హులు. హైదరాబాద్ సహా వివిధ కేంద్రాల్లో ఈ కోర్సులను సంస్థ అందిస్తోంది. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు. వెబ్‌సైట్:www.lpu.in

study

ర్యాంకు నిర్ణయంలో
ఎంసెట్ మార్కులదే ఎక్కువ ప్రభావం

ఎంసెట్ ర్యాంకులూ విడుదలయ్యాయి. ఎప్పటి మాదిరిగానే ర్యాంకులపై ఇంటర్ ఆప్షనల్స్‌లో వచ్చిన మార్కుల కంటే ఎంసెట్‌లో సాధించిన వాటి ప్రభావమే స్పష్టంగా కనిపిస్తోంది. టాప్ టెన్‌లో ఉన్న విద్యార్థులు ఎప్పటిలానే మెరుగైన మార్కులు తెచ్చుకున్నారు. మునపటి సంవత్సరాల్లో మాదిరిగా ఎంసెట్‌లో ఈ ఏడాది ఒక్క ప్రశ్న కూడా తీయలేదు. ఇంజనీరింగ్, మెడిసిన్ స్ట్రీములు రెంటిలోనూ 160కి లెక్కగట్టారు. 'ఎర్రర్ ఫ్రీ' అని ఎంసెట్ నిర్వాహకులు సగర్వంగా చెప్పుకొన్నారు.

ఇంజనీరింగ్ స్ట్రీమ్‌లో ఎంసెట్‌లో మొదటి మార్కు 154. అంతకు మునుపు సంవత్సరాల్లో అంటే 2012లో 149, 2011లో 155 మాత్రమే. కొన్ని ప్రశ్నలను తీసివేసినప్పటికీ అప్పట్లోనే విద్యార్థులు ఎంసెట్ ఎప్పటికీ ఉండి తీరాలని పట్టుబడు తున్నారు. ఇంజనీరింగ్ స్ట్రీమ్‌లో యాభై వేల ర్యాంకరికి ఇంటర్ ఆప్షనల్స్‌లో 600కి 498 అంటే 102 తక్కువగా మార్కులు వచ్చాయి. ఎంసెట్‌లో భారీగా తగ్గడం అంటే కేవలం 63 మార్కులు రావడం వల్ల ఆ ర్యాంకు వచ్చింది. మెడిసిన్ స్ట్రీమ్‌లోనూ పది వేల ర్యాంకరికు ఆప్షనల్స్‌లో 541 మార్కులు రాగా ఎంసెట్‌లో కేవలం 91 మార్కులు వచ్చాయి. అలాగే టాప్ ర్యాంకర్లను పరిశీలించినప్పుడు ఎంసెట్‌లో అన్ని సబ్జెక్టులకు విద్యార్థులు సమప్రాధాన్యం ఇస్తున్నట్టు కనిపిస్తోంది. ఎక్కడో చివరి స్థాయిలో తప్ప ఫిజిక్స్‌లో బాగా తక్కువ మార్కులతో మంచి ర్యాంకులు సాధించిన అభ్యర్థులు ఈ ఏడాది పెద్దగా కనిపించలేదు.

ఒక్క మెడిసిన్ స్ట్రీమ్‌లో ఎంసెట్ ఫిజిక్స్‌లో కేవలం తొమ్మిది మార్కులతో అయిదు వేల ర్యాంకు సాధించాడు. రెండు స్ట్రీమ్‌ల్లోనూ టాప్ అయిదు వేలలో అలాంటి విశేషణాలు తక్కువగానే ఉన్నాయి. అయితే, ఎంసెట్‌కు ముందు నిపుణులు చెప్పే ఒక సూత్రం మాత్రం బాగా పని చేస్తోందని అలాంటి ఉదాహరణలు చాటిచెబుతున్నాయి. మిగిలిన సబ్జెక్టుల్లో స్ట్రాంగ్‌గా ఉండి, ఏదైనా ఒక సబ్జెక్టులో వీక్‌గా ఉంటే అపాయం నుంచి గట్టెక్కవచ్చని, ముఖ్యంగా మంచి ర్యాంకుని సులువుగా కొట్టేయవచ్చని చెప్పడానికి అలాంటివి కొన్ని ఉదాహరణలు మాత్రమే. స్థూలంగా పరిశీలించినప్పుడు కేవలం ఎంసెట్‌లో వచ్చిన మార్కులు మాత్రమే అభ్యర్థి జాతకాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయి.

ఎంసెట్ మాత్రమే వీరి తలరాతను మార్చేసిందన్న విషయం ఇక్కడ స్పష్టమవుతోంది. వాస్తవానికి ఇంటర్ పేపర్ల వాల్యుయేషన్‌ను తప్పుపడుతున్న వ్యక్తులు ఈ కారణంగానే మంచి మార్కులు ఎంసెట్‌లో పొందారు. మొత్తం లెక్కించిన నేపథ్యంలో ఈసారి ఏకంగా ఆరు మార్కులు తగ్గాయి. అంటే నూటికి నూరు మార్కులు ఎంసెట్‌లో ఎవరూ తెచ్చుకోలేదు. ఇంజనీరింగ్ స్ట్రీమ్‌లో టాప్ టెన్ ర్యాంకర్లలో ముగ్గురికి ఇంటర్ ఆప్షనల్స్‌లో 600కి 600 మార్కులు వచ్చాయి. మెడిసిన్ స్ట్రీమ్‌లో ఎంసెట్‌కు సంబంధించి ఈ ఏడాది టాప్ మార్కు 158. కేవలం రెండు మార్కులు మాత్రమే తగ్గాయి. 2012లో 155, 2011లో 158 వచ్చాయి. ఈ స్ట్రీమ్‌లోనూ టాప్ టెన్‌లో ముగ్గురికి 600కి 600 మార్కులు వచ్చాయి.

ఇంజనీరింగ్ స్ట్రీమ్

ఈ స్ట్రీమ్‌లో టాప్ టెన్ ర్యాంకర్లని పరిశీలిస్తే ఎంసెట్‌లో టాప్ మార్క్ 154. ముగ్గురికి 152 రాగా మిగిలిన అభ్యర్థులందరికీ 151 మార్కులు వచ్చాయి. ఇంటర్ ఆప్షనల్స్‌లో 600తో ఆరంభమై మూడు మార్కులు తక్కువగా మిగిలిన వారికి వచ్చాయి. ఒక్కరికి మాత్రమే 588 మార్కులు వచ్చాయి. ఉమ్మడి (కంబైన్డ్) స్కోర్ తీసుకున్నప్పుడు మొదటి ర్యాంకరికు నూటికి 97 వచ్చాయి. మిగిలిన అందరూ ఒకటి తక్కువగా 96 వద్ద ఆగాయి. అయితే, మిగిలిన ఇతర ప్రమాణాల ఆధారంగా వారిలో ఎవరు ముందున్నారు అన్నది తేల్చారు. ఇదే స్ట్రీమ్‌లో వందో ర్యాంకు అభ్యర్థికి ఉమ్మడి స్కోర్ 91. అది 50,000కి చేరుకునే సరికి అచ్చంగా 50 దగ్గర ఆగింది.

మెడిసిన్ స్ట్రీమ్

ఈ స్ట్రీమ్‌లో ఎంసెట్ టాప్ మార్క్ 158. తరవాతి తొమ్మిది ర్యాంకులను పరిశీలిస్తే టాప్ తరవాత వరుసగా ఇద్దరికి 157, ఇద్దరికి 156, మిగిలిన అయిదుగురికీ 155 వచ్చాయి. ఇంటర్ ఆప్షనల్స్‌లో 600తో ఆరంభమై 597తో ఆగింది. ఉమ్మడి స్కోర్ 99తో ఆరంభమై 97తో అంతమైంది. ఈ స్ట్రీమ్‌లోనూ వేరే ప్రమాణాలే ర్యాంక్ నిర్ధారణకు ప్రాతిపదిక అయ్యాయి. వందో అభ్యర్థికి 94 ర్యాంకు రాగా పది వేల ర్యాంకరికు 65 వచ్చాయి.

లోతుగా పరిశీలిస్తే...!

ఇంటర్ ఆప్షనల్స్‌లో మార్కుల విషయంలో నూటికి నూరు అంటే 600కి 600 పొందుతున్న అభ్యర్థులు ఉంటున్నారు. ఇంజనీరింగ్‌లో వెయ్యో ర్యాంకరికు, మెడిసిన్‌లో వందో ర్యాంకరికు ఆప్షనల్స్‌లో నూటికి నూరు మార్కులు అంటే 600కి 600 వచ్చాయి. అంటే కేవలం ఇంటర్ ఆప్షనల్స్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా సీట్లు కేటాయించాల్సి వస్తే ఆ ముగ్గురు కూడా టాప్ ర్యాంకర్లలో ఉండేవారు.

Engineering Stream 2013

mat	phy	che	eamcet score	eamcet 75%	grp tot	bie 25%	combined score	Rank
76	39	39	154	72	597.	25	97	1
77	37	38	152	71	600.	25	96	2
77	39	36	152	71	598.	25	96	3
78	37	36	151	71	600.	25	96	4
77	37	37	151	71	600.	25	96	5
77	39	36	152	71	588.	25	96	6
76	36	39	151	71	599.	25	96	7
77	39	35	151	71	598.	25	96	8
75	37	39	151	71	597.	25	96	9
77	36	38	151	71	596.	25	96	10

Engineering Stream 2013

mat	phy	che	eamcet score	eamcet 75%	grp tot	bie 25%	combined score	Rank
72	35	33	140	66	598.	25	91	100
67	31	30	128	60	580.	24	84	500
56	32	30	118	55	600.	25	80	1000
58	22	30	110	52	599.	25	77	2000
57	17	26	100	47	561.	23	70	5000
46	21	22	89	42	551.	23	65	10000
46	16	11	73	34	584.	24	59	20000
37	15	15	67	31	563.	23	55	30000
33	16	11	60	28	580.	24	52	40000
34	11	18	63	30	498.	21	50	50000

Engineering Stream 2012

maths	phy	chem	tot	eamcetwt	grptot	interwt	combinedscore	rank
78	34	37	149	71.6346153846154	595	24.7916666666667	96.4262820512821	1
78	33	37	148	71.1538461538462	600	25.	96.1538461538462	2
75	35	37	147	70.6730769230769	597	24.875	95.5480769230769	3
78	32	38	148	71.1538461538462	583	24.2916666666667	95.4455128205128	4
77	34	35	146	70.1923076923077	594	24.75	94.9423076923077	5
74	35	37	146	70.1923076923077	590	24.5833333333333	94.775641025641	6
76	33	37	146	70.1923076923077	587	24.4583333333333	94.650641025641	7
76	32	36	144	69.2307692307692	596	24.8333333333333	94.0641025641026	8
75	31	38	144	69.2307692307692	592	24.6666666666667	93.8974358974359	9
75	32	36	143	68.75	597	24.875	93.625	10

Engineering Stream 2011

mat	phy	che	eamcet score	eamcet 75%	grp tot	bie 25%	combined score	Rank
80	36	39	155	73.113	597	24.875	97.988	1
78	38	39	155	73.113	597	24.875	97.988	2
77	39	39	155	73.113	589	24.542	97.655	3
79	36	39	154	72.642	592	24.667	97.308	4
80	36	37	153	72.17	598	24.917	97.086	5
78	35	40	153	72.17	598	24.917	97.086	6
77	37	40	154	72.642	585	24.375	97.017	7
78	36	39	153	72.17	596	24.833	97.003	8
79	36	38	153	72.17	591	24.625	96.795	9
79	36	38	153	72.17	584	24.333	96.503	10

Medicine Stream 2013

bio	phy	che	eamcet score	eamcet 75%	grp tot	bie 25%	combined score	Rank
79	39	40	158	74	600.	25	99	1
79	39	39	157	74	599.	25	99	2
78	40	39	157	74	598.	25	99	3
77	39	40	156	73	600.	25	98	4
78	39	39	156	73	597.	25	98	5
79	37	39	155	73	600.	25	98	6
78	37	40	155	73	599.	25	98	7
77	38	40	155	73	598.	25	98	8
76	40	39	155	73	597.	25	98	9
78	37	40	155	73	595.	25	97	10

Medicine Stream 2013

bio	phy	che	eamcet score	eamcet 75%	grp tot	bie 25%	combined score	Rank
75	34	38	147	69	600.	25	94	100
75	30	30	135	63	592.	25	88	500
70	27	31	128	60	583.	24	84	1000
65	23	30	118	55	590.	25	80	2000
73	17	21	111	52	598.	25	77	3000
73	17	23	113	53	518.	22	75	4000
66	9	30	105	49	559.	23	73	5000
65	14	23	102	48	550.	23	71	6000
69	11	18	98	46	559.	23	69	7000
61	11	21	93	44	580.	24	68	8000
56	13	25	94	44	537.	22	66	9000
54	14	23	91	43	541.	23	65	10000

Medicine Stream 2011

bio	phy	che	eamcet score	eamcet 75%	grp tot	bie 25%	combined score	Rank
80	39	39	158	74.528	594	24.75	99.278	1
80	38	39	157	74.057	595	24.792	98.848	2
79	38	40	157	74.057	594	24.75	98.807	3
80	36	39	155	73.113	596	24.833	97.947	4
79	37	39	155	73.113	595	24.792	97.905	5
80	36	38	154	72.642	598	24.917	97.558	6
79	36	39	154	72.642	597	24.875	97.517	7
76	38	40	154	72.642	597	24.875	97.517	8
79	37	38	154	72.642	595	24.792	97.433	9
80	35	39	154	72.642	589	24.542	97.183	10

Medicine Stream 2012

bio	phy	chem	tot	eamcetwt	grptot	interwt	combinedscore	rank
80	36	39	155	73.1132075471698	598	24.9166666666667	98.0298742138365	1
78	37	39	154	72.6415094339623	593	24.7083333333333	97.3498427672956	2
79	35	39	153	72.1698113207547	600	25.	97.1698113207547	3
77	36	39	152	71.6981132075472	600	25.	96.6981132075472	4
80	36	36	152	71.6981132075472	599	24.9583333333333	96.6564465408805	5
78	38	36	152	71.6981132075472	599	24.9583333333333	96.6564465408805	6
78	36	38	152	71.6981132075472	599	24.9583333333333	96.6564465408805	7
80	35	37	152	71.6981132075472	598	24.9166666666667	96.6147798742138	8
77	36	39	152	71.6981132075472	598	24.9166666666667	96.6147798742138	9
79	37	36	152	71.6981132075472	597	24.875	96.5731132075472	10

స్టడీ

1. 1991 సుంచి అమలవుతున్న ఆర్థిక సంస్కరణలో లేనిది ఏది?
1) లైసెన్స్ విధానాల్లో సరళత్వం
2) పరిశ్రమల స్థల నిర్ణయంలో సరళత్వం
3) విదేశీ పెట్టుబడిలో సరళత్వం
4) విత్త విధానంలో సరళత్వం

2. కింది వానిలో భిన్నమైనది ఏది?
1) సరళీకరణ 2) ప్రైవేటీకరణ
3) ప్రపంచీకరణ 4) జాతీయీకరణ

3. ప్రస్తుతం కింది వానిలో వేటికి ఉత్పత్తికి లైసెన్స్ అవసరం?
1) ప్రమాదకర రసాయనాలు
2) పారిశ్రామిక పేలుడు పదార్థాలు
3) ఆయుధాలు, మందుగుండు
4) పై అన్నింటికీ

4. ప్రస్తుతం లైసెన్స్ అవసరమున్న వస్తువుల సంఖ్య ఎంత?
1) 8 2) 5 3) 3 4) 2

5. కింది వాటిలో ప్రభుత్వ గుత్తాధిపత్యంలో ఉన్న రంగాలు ఏవి?
1) అణుశక్తి 2) రైల్వే రవాణా
3) పై రెండూ 4) ఆయుధాలు, మందుగుండు

6. 1991 నూతన పారిశ్రామిక విధాన తీర్మానం ప్రకారం ప్రభుత్వ రంగానికి రిజర్వు చేసిన వస్తువుల సంఖ్య ఎంత?
1) 17 2) 8 3) 6 4) 2

7. ప్రభుత్వరంగ సంస్థలకు లక్ష్యాలను నిర్దేశించటం అని దేనిని అంటారు?
1)Mou(అవగాహన ఒప్పందం) 2) స్వయం ప్రతిపత్తి
3) మినీ రత్న 4) మహా రత్న

8. నవరత్న హోదాను మొదటిసారి ఎప్పుడు ఇచ్చారు?
1) 1991 2)1994-1995 3) 1997 4) 2009

9. కింది వానిలో మహారత్న హోదా పొందినవి ఏవి?
1) IOC 2) NTPC 3) ONGC 4) పైవన్నీ

10. మహారత్న హోదా పొందాలంటే
1) లాభాలు ఆర్జిస్తూ ఉండాలి
2) నవరత్న హోదా పొంది ఉండాలి
3) గత మూడు సంవత్సరాలుగా రూ. 5000 కోట్ల కంటే ఎక్కువ లాభాన్ని ఆర్జిస్తూ నవరత్న హోదాతో ఉండాలి
4) గత మూడు సంవత్సరాల్లో ఒక ఏడాది కనీసం రూ. 30కోట్ల లాభం ఆర్జించి ఉండాలి

11. కింది వానిలో సరిగా జతపరిచినవి ఏవి?
1) IPCL - రిలయన్స్ 2) VSNL - టాటా
3) BALCO - స్టెరిలైట్ 4) పైవన్నీ

12. ప్రస్తుతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని దేనిలో అనుమతించడం లేదు?
1) ఆయుధాలు,మందుగుండు 2) అణుశక్తి
3) పై రెండూ 4) ప్రమాదకర రసాయనాలు

13. 11వ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరం (2007-2008) సాధించిన ఆర్థిక వృద్ధి రేటు ఎంత?
1) 9.6 2) 6.2 3) 8.0 4) 8.6

14. ఆర్థిక సంస్కరణల కాలంలో సాధించిన వ్యవసాయ రంగ వార్షిక వృద్ధికి సంబంధించి సరిగా పేర్కొన్నది ఏది?
1) ఎనిమిదో ప్రణాళిక కాలంలో 4.7 శాతం
2) తొమ్మిదో ప్రణాళిక కాలంలో 2.1 శాతం
3)పదో ప్రణాళిక కాలంలో 2.3 శాతం
4) పైవన్నీ

15. కింది పంచవర్ష ప్రణాళికలను వాటి సంబంధిత అంశాలను సరిగా జతపరచండి

1) నాలుగో పంచవర్ష ప్రణాళిక	ఎ) స్థిరత్వంతో కూడిన వృద్ధి
2) అయిదో పంచవర్ష ప్రణాళిక	బి) సామాజిక వ్యయంతో కూడిన వృద్ధి
3) పదో పంచవర్ష ప్రణాళిక	సి) ఆర్థిక వృద్ధి
4) పదకొండో పంచవర్ష ప్రణాళిక	డి) సమ్మిళిత వృద్ధి ప్రణాళిక

16. 1929-1930లో సంభవించిన ఆర్థిక మాంద్యానికి ప్రభావితం కాని దేశం ఏది?
1) రష్యా(సోవియట్ యూనియన్) 2) అమెరికా
3) ఫ్రాన్స్ 4) జర్మనీ

17. భారత పంచవర్ష ప్రణాళిక విధానం అంతిమ ధ్యేయం ఏమిటి?
1) అధిక ఆర్థిక వృద్ధి 2) వేగవంతమైన పారిశ్రామికీకరణ
3) సామ్యవాద తరహా సమాజ స్థాపన 4) పైవన్నీ

18. The End of Laissez Fair గ్రంథ రచయిత ఎవరు?
1) జాన్ మెనార్డ్ కీన్స్ 2) కారల్ మార్స్
3) గున్నార్ మిర్థల్ 4) ఆడం స్మిత్

19. మౌలిక పరిశ్రమల అభివృద్ధి ధ్యేయంగా రూపొందించినది ఏది?
1) ప్రజాప్రణాళిక 2) గాంధేయ ప్రణాళిక
3) బొంబాయి ప్రణాళిక 4) ముద్రాసు ప్రణాళిక

20. 1946లో ప్రణాళిక సలహా సంఘాన్ని ఎందుకు ఏర్పాటు చేశారు?
1) భారత ప్రణాళిక సంఘం నిర్మాణం కోసం
2) వివిధ శాఖలు రూపొందించిన ప్రాజెక్టుల పరిశీలనకు
3) భారత ప్రణాళిక వ్యవస్థ లక్ష్యాల నిర్ణయానికి
4) సామ్యవాద ప్రణాళిక అధ్యయనానికి

21. నిరంతర ప్రణాళిక విజయపంతంగా ఎక్కడ అమలు పరచారు?
1) జపాన్ 2) భారతదేశం
3) రష్యా 4) ఫ్రాన్స్

22. భారత దేశంలో మొదటి సారిగా నిరంతర ప్రణాళిక ఎక్కడ అమలు చేశారు?
1)1968-రక్షణ శాఖ 2)1962-రక్షణ శాఖ
3)1978-ఆర్థిక వ్యవస్థ 4)1972-వ్యవసాయ శాఖ

23. సూచనాత్మక ప్రణాళిక ఏది?
1) సామ్యవాద ప్రణాళిక 2) కమ్యూనిస్టు ప్రణాళిక
3) ప్రజాస్వామ్య ప్రణాళిక 4) పైవేవీ కాదు

24. భారత పంచవర్ష ప్రణాళిక ప్రధాన లక్ష్యం ఏమిటి?
1)పేదరికం, నిరుద్యోగం, ఆదాయ అసమానతలు తగ్గింపు
2) మానవ వనరుల అభివృద్ధి 3) స్వాలంబన 4) పైవన్నీ

25. పంచవర్ష ప్రణాళికల పల్ల భారత దేశంలో ఏమి జరిగింది?
1)జాతీయాదాయం పెరిగింది 2)తలసరి ఆదాయం పెరిగింది
3) ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి జరిగింది
4) పైవన్నీ

26. 2011-12 సంవత్సరం ధరల్లో భారత తలసరి ఆదాయం ఎంత?
1) రూ. 1,50,000 2)రూ. 27,545
3) రూ.60,972 4) రూ. 3,50,527

27. 2011-12 సంవత్సరం భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి ఎంత?
1)9.6 శాతం 2) 6.2 శాతం 3) 6.9 శాతం 4) 8.6 శాతం

28. ఆర్థిక సంస్కరణలు అంటే ఏమిటి?
1) లైసెన్స్ విధానాల సరళీకరణ 2) పెట్టుబడుల ఉపసంహరణ
3) విదేశీ పెట్టుబడి పరిమితి పెంపు 4) పైవన్నీ

29. ఆర్థిక సంస్కరణల పల్ల భారత దేశంలో ఏమి జరిగింది?
1) ఆర్థిక వృద్ధి పెరిగింది 2) విదేశీ మారకద్రవ్యం పెరిగింది
3) విదేశీ పెట్టుబడులు పెరిగాయి 4) పైవన్నీ

30. సమ్మిళిత వృద్ధి అంటే ఏమిటి?
1) అన్ని రంగాల వృద్ధి 2) అన్ని వర్గాల వృద్ధి
3) అన్నిప్రాంతాల వృద్ధి 4) పైవన్నీ

31. మానవాభివృద్ధి సూచికలో అత్యున్నత ర్యాంకు ఎంత?
1) 0.5నుంచి 1 2) 0.7 నుంచి 1
3) 0.5 నుంచి 0.8 4) 0.8నుంచి 1

32. స్థూల దేశీయోత్పత్తిలో భాగం ఏది?
1) ఎగుమతులు 2) దిగుమతులు
3) తరుగుదల 4) పై వన్నీ

33. నికర జాతీయోత్పత్తిలో లేనిది ఏది?
1) ఎగుమతులు 2) దిగుమతులు
3) తరుగుదల 4) పైవన్నీ

34. జాతీయాదాయంలో భాగం కానిది ఏది?
1) వృద్ధాప్య ఫించన్లు 2) నిరుద్యోగభృతి
3) బదిలీ చెల్లింపులు 4) పైవన్నీ

35. వ్యష్టి ఆదాయంలో భాగం కానిది ఏది?
1) సాంఘిక భద్రత విరాళాలు 2) వృద్ధాప్య ఫించన్లు
3) బదిలీ చెల్లింపులు 4) పైవన్నీ

36. జాతీయాదాయంలో భాగం కానిది ఏది?
1) పరోక్ష పన్నులు 2) లాభాలు 3) వేతనాలు 4) పైవన్నీ

37. భారతదేశం వ్యవసాయ రంగంలో జాతీయాదాయాన్ని లెక్కించే పద్ధతి ఏది?
1) ఉత్పత్తి పద్ధతి 2) ఆదాయ పద్ధతి
3) వ్యయ పద్ధతి 4) పై అన్నీ

38. భారతదేశంలో దేని ఆదాయ పద్ధతి ద్వారా జాతీయాదాయాన్ని లెక్కిస్తారు?
1) సేవల రంగం 2) చిన్న సంస్థలు
3) గృహ రంగం 4) పైవన్నీ

39. కచ్చా నిర్మాణంలో జాతీయాదాయాన్ని ఎలా లెక్కిస్తారు?
1) ఉత్పత్తి పద్ధతి 2) వ్యయ పద్ధతి
3) ఆదాయ పద్ధతి 4) పైవన్నీ

40. 2005-06 నుంచి 2009-10 వరకు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ సగటు వార్షిక ప్రగతి శాతం ఎంత?
1) 7.58 2) 8.75 3) 5.87 4) 9.9

41. 2010-11లో ఆంధ్రప్రదేశ్ ఆదాయం వివిధ రంగాల వాటాకు సంబంధించి పేర్కొన్నది ఎంత?
1) వ్యవసాయ రంగం 21.50 శాతం
2) పారిశ్రామిక రంగం 24.72 శాతం
3) సేవల రంగం 53.76 శాతం 4) పైవన్నీ

42. 2007-08 సంవత్సరం ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్‌రోల్‌మెంట్ శాతం ఎంత?(బడిఈడు పిల్లల్లో పాఠశాలలో చేరినవారి శాతం)
1) 45.5 2) 95.9 3) 25.5 4) 65.5

43. ఆంధ్రప్రదేశ్‌లో మానవాభివృద్ధి నివేదిక -2007 ప్రకారం మొదటి నాలుగు స్థానాలు పొందిన జిల్లాలు ఏవి?
1) హైదరాబాద్, కృష్ణా, రంగారెడ్డి, పశ్చిమ గోదావరి
2) మహబూబ్‌నగర్ , విజయనగరం, శ్రీకాకుళం, అనంతపురం
3) కృష్ణా, రంగారెడ్డి, హైదరాబాద్, తూర్పుగోదావరి
4) కృష్ణా ,హైదరాబాద్,తూర్పుగోదావరి, గుంటూరు

44. 70వ దశకం ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగం పై ఆధారపడిన శ్రామికుల శాతం ఎంత?
1) 90.5 2) 73.4 3) 58.5 4) 25.4

45. 70వ దశకం ఆంధ్రప్రదేశ్ ఆదాయంలో వ్యవసాయ రంగం వాటా ఎంత?
1) 25% 2) 21.5% 3) 50.26% 4) 73.40%

46. వ్యయార్హ ఆదాయంలో భాగం కానిది ఏది?
1) వినియోగం 2) పొదుపు 3) ప్రత్యక్ష పన్నులు 4) పైవన్నీ

47. మార్కెట్ ధర, నికర జాతీయోత్పత్తి లో భాగం ఏది?
1) పరోక్ష పన్నులు 2) సబ్సిడీలు
3) తరుగుదల 4) పైవన్నీ

48. ప్రస్తుత ధరలో జాతీయాదాయాన్ని ఆధార ధరల్లోకి మార్చిడి చేస్తే అది
1) నిజ జాతీయాదాయం 2) స్థూల దేశీయోత్పత్తి
3) నిజ స్థూల జాతీయోత్పత్తి 4) నిజ తలసరి ఆదాయం

49. క్రింది వాటిలో జీవన ప్రమాణానికి సూచిక ఏది?
1) స్థూల దేశీయోత్పత్తి 2) తలసరి ఆదాయం
3) స్థూల జాతీయోత్పత్తి 4) నికర దేశీయోత్పత్తి

50. మానవాభివృద్ధి సూచికకు ఏ సంవత్సరం పాఠశాలలో గడుపుతున్న కాలాన్ని పరిగణనలోనికి తీసుకున్నారు?
1) 2007 2) 1990 3) 2010 4) 2001

51. 2011 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యత శాతం ఎంత?
1) 74.04 2) 67.66 3) 95.9 4) 64.3

52. 2010-11సం ఆంధ్రప్రదేశ్ ఆదాయంలో వివిధ రంగాల వాటా పరుసగా (ఎక్కువ నుంచి తక్కువకు)
1) వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం, సేవల రంగం
2) పారిశ్రామిక రంగం, సేవలరంగం, వ్యవసాయ రంగం
3) సేవల రంగం, పారిశ్రామిక రంగం,వ్యవసాయ రంగం
4) సేవల రంగం, వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం

53. గత 50 సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ ఆదాయంలో వ్యవసాయ రంగం వాటా
1) క్రమంగా తగ్గుతున్నది 2) క్రమంగా పెరుగుతున్నది
3) పెరిగి తగ్గినది 4) తగ్గి పెరిగి తగ్గుతున్నది

54. 2001 జాతీయ మానవాభివృద్ధి సూచిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఎన్నో స్థానంలో ఉంది?
1) పదో స్థానం 2) పదిహేనో స్థానం
3) మొదటి స్థానం 4) అయిదో స్థానం

55. డిఫ్లేటర్ అంటే ఏమిటి?
1) ధరలపెరుగుదల 2) టోకు ధరల సూచీ
3) ధరల పెరుగుదల తటస్థం 4) పైవేవీ కావు

56. భారత విత్త ప్రధాన లక్ష్యం / లక్ష్యాలు ఏమిటి?
1) ఆర్థిక వృద్ధి 2) సామాజిక న్యాయం
3) ధరల స్థిరత్వం 4) పైవన్నీ

57. విత్త విధాన సాధనం కానిది ఏది?
1) పన్నులు 2) ప్రభుత్వ వ్యయం
3) ప్రభుత్వ రుణం 4) బ్యాంకు రేటు

58. కింది వానిలో ప్రత్యక్ష పన్ను /ప్రత్యక్ష పన్నులు ఏవి?
1) కార్పొరేటుపన్ను 2) వృత్తి పన్ను
3) భూమి శిస్తు 4) పై వన్నీ

59. కిందివానిలో పరోక్ష పన్ను /పరోక్షపన్నులు ఏవి?
1) కస్టమ్స్ సుంకాలు 2) ఎక్సైజ్ సుంకాలు
3) సేవలపన్ను 4) పైవన్ని

60. కింది వానిలో రెవిన్యూ వ్యయం ఏది?
1) వడ్డీ చెల్లింపులు 2) సబ్సిడీలు 3) రక్షణ 4) పైవన్నీ

61. కింది వానిలో ప్రణాళికా వ్యయం కానిది ఏది?
1) రక్షణ మూల ధన వ్యయం 2) నీటి పారుదల
3) గ్రామీణాభివృద్ధి 4) విద్యుత్

62. రాష్ట్రాలలో విద్యుత్ సంస్కరణలు ఏవి?
1) విత్త రంగ సంస్కరణలు
2) ద్రవ్యరంగ సంస్కరణలు
3) విదేశీ రంగ సంస్కరణలు
4) పారిశ్రామిక రంగ సంస్కరణలు

63. భారత దేశంలో ద్రవ్య విధానాన్ని అమలు పరిచేది ఏది?
1) కేంద్ర ప్రభుత్వం
2) భారతీయ కేంద్ర బ్యాంకు
3) భారతీయ రిజర్వు బ్యాంకు
4) భారతీయ రాజ్య బ్యాంకు

64. భారత దేశంలో ద్రవ్య విధాన లక్ష్యం-లక్ష్యాలు ఏవి?
1)ధరల స్థిరత్వం 2)ఆర్థిక విస్తరణ
3) సంపూర్ణ ఉద్యోగిత 4) పైవన్నీ

65. ద్రవ్య విధాన సాధనం కానిది ఏది?
1) నగదు నిల్వల ఉత్పత్తి 2) లోటు ద్రవ్య విధానం
3) బహిరంగ మార్కెట్ కార్యకలాపాలు 4)పైవన్నీ

66. ద్రవ్యోల్బణంను తగ్గించడానికి కేంద్ర బ్యాంకు సెక్యూరిటీ పత్రాలను ఏమి చేస్తుంది?
1) కొనుగోలు చేస్తుంది 2) ఎక్కువగా కొనుగోలుచేస్తుంది
3) అమ్ముతుంది 4) తక్కువ వడ్డీ పత్రాలను కొంటుంది

67. విశాల ద్రవ్యం అంటే ఏమిటి?
1) M_1 2) M_2 3) M_3 4) M_4

68. M_0 అంటే ఏమిటి?
1) రిజర్వు ద్రవ్యం 2) సంకుచిత ద్రవ్యం
3) విశాల ద్రవ్యం 4) పైవేవీ కాదు

69. ప్రాధాన్యతా రంగంలోకి వచ్చే బలహీన వర్గాలు ఏవి?
1) భూమిలేని కూలీలు 2) కౌలు రైతులు
3) చేతి వృత్తులవారు 4) పైవారందరూ

70. రిజర్వు బ్యాంకు విధి కానిది ఏది?
1) నాణేల ముద్రణ
2) ప్రభుత్వానికి బ్యాంకర్ గా వ్యవహరించడం
3) అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో భారత్ కు ప్రాతినిధ్యం వహించడం 4) క్లియరింగ్ హౌస్

71. భారత దేశంలో ఆదాయ పన్ను ఎటువంటిది?
1) పురోగామి పన్ను 2) తిరోగామి పన్ను
3) అనుపాత పన్ను 4) పరోక్ష పన్ను

72. కింది వానిలో వ్యవసాయ రంగానికి ఎక్కువ శాతం నిధులు కేటాయించిన ప్రణాళిక -ప్రణాళికలు ఏవి?
1) మొదటి 2) మూడో 3) నాలుగో 4) పైవన్నీ

73. హరిత విప్లవం పదాన్ని మొదటి సారి వాడినది ఎవరు?
1) విలియం యస్.గాండ్ 2) నార్మన్ బోర్లాగ్
3) స్వామినాథన్ 4) సుబ్రమణ్య స్వామి

74. నూతన వ్యవసాయక వ్యూహంలో భాగం ఏది?
1) ఆధునిక వంగడాల సరఫరా
2) రసాయనిక ఎరువుల సరఫరా
3) పై రెండూ 4) పై వేవీ కాదు

75. 2010-11సంవత్సరం ఇండియాలో గోధుమల ఉత్పాదకత ఎంత?
1) 2127 కి 2) 2938 కి
3) 2002 కి 4) 663 కి

ఇండియన్ ఎకానమీ

పోటీపరీక్షల ప్రత్యేకం

డాక్టర్ ఎం.ఎ.మాలిక్
ఎకనామిక్స్
సీనియర్ ఫ్యాకల్టీ

సమాధానాలు

1) 4 2) 4 3) 4 4) 2 5) 3 6) 2 7) 1 8) 3 9)4 10) 3 11) 4 12) 2 13) 1 14) 4 15) 1 16) 1 17) 3 18) 1 19) 3 20) 2 21) 1 22) 2 23) 3 24) 4 25) 4 26) 3 27) 3 28) 4 29) 4 30) 4 31) 4 32) 3 33) 3 34) 4 35) 1 36) 1 37) 1 38) 4 39) 2 40) 2 41) 4 42) 2 43) 1 44) 2 45) 3 46) 3 47) 1 48) 1 49) 2 50) 3 51) 2 52) 3 53) 1 54) 1 55) 3 56) 4 57) 4 58) 4 59) 4 60) 4 61) 1 62) 1 63) 3 64) 4 65) 2 66) 3 67) 3 68) 1 69) 4 70) 1 71) 1 72) 4 73) 1 74) 3 75) 2

ఆర్‌బిఐలో అసిస్టెంట్స్

రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా 525 అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. కనీసం 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులు. ఎస్సీ,ఎస్టీ వికలాంగ అభ్యర్థులు డిగ్రీ పాసైతే చాలు. ఎంపికైన అభ్యర్థులకు ఆరంభంలో రూ. 21,419 లభిస్తుంది. జూన్ 20 లోపు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. వెబ్‌సైట్:www. rbi.org.in

వ్యవసాయ పాలిటెక్నిక్

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం/ గుర్తింపు పొందిన ప్రైవేటు వ్యవసాయ పాలిటెక్నిక్‌లు -వ్యవసాయం, విత్తన సాంకేతిక పరిజ్ఞానం, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్‌ల్లో డిప్లొమా కోర్సులకు నోటిఫికేషన్ జారీచేశారు. ఆసక్తి గల అభ్యర్థులు జూలై 4 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పంపుకోవాలి. పూర్తివివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు. వెబ్‌సైట్: www.angrau.ac.in

జనరల్ సైన్స్

1. ఏ విటమిన్ లోపం వల్ల కనురెప్ప చుట్టూ ఉన్న వెంట్రుకలు రాలిపోతాయి?
1) ఫోలిక్ ఆసిడ్ 2) ఇనోసిటాల్
3) కోబాలమిన్ 4) టోకోఫెరాల్

2. 'రసాయన వార్తాహరులు' అని వేటిని అంటారు?
1) ఫాట్స్ 2) లిపిడ్స్ 3) హార్మోన్లు 4) ఎంజైమ్‌లు

3. హృద్రోగులకు ఏ విటమిన్ చాలా అవసరం?
1) విటమిన్ ఏ 2) విటమిన్ ఇ
3) విటమిన్ సి 4) విటమిన్ డి

4. శోదయ సమయంలో పిండ బహిష్కారాన్ని చేసే హార్మోన్ ఏది?
1) ఎడిహెచ్ 2) ఎటిహెచ్
3) రిలాక్సిన్ 4) అడినోహైపోఫైసిన్

5. చీకటిలో ఎగిరేటప్పుడు గబ్బిలాలకు తోడ్పడేది ఏది?
1) ముక్కు 2) రెక్క 3) తోక 4) ఆల్ట్రాసోనిక్స్

6. కింది వానిలో లోహాల్లో తేలికైనది ఏది?
1) లిథియం 2) సోడియం
2) మెగ్నీషియం 4) కాపర్

7. కింది వానిలో విత్తనాలు లేని ఫలాలు (అనిశేక ఫలాలు) ఏర్పడడానికి కారణమైన హార్మోన్ ఏది?
1) జిబ్బరిల్లన్ 2) సైటోక్షైనిన్
3) ఆక్సిన్ 4) అబ్‌సైసిక్ ఆమ్లం

8. మొక్కలను నీటిలో పెంచే విధానాన్ని ఏమంటారు?
1) అకౌస్టిక్స్ 2) హైడ్రోఫోనిక్స్
2) బయోకెమిస్ట్రీ 4) బయోనిక్స్

9. తుఫాను వచ్చినప్పుడు కొన్ని ఇళ్ల పైకప్పులు ఎగిపోతాయి. దానికి కింది ఏ సూత్రం వర్తిస్తుంది?
1) ద్రవ్యవేగ నిత్యత్వ నియమం
2) పాస్కల్ నియమం 3) బెర్నౌలీ నియమం
4) ఆర్కిమెడిస్‌సూత్రం

10. ఆటో మొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేకులను ఉపయోగించడం కింది దేని అనువర్తనం?
1) బెర్నౌలీ సిద్ధాంతం 2) టారిసెల్లీ నియమం
3) పాస్కల్ నియమం 4) ఆర్కిమెడిస్ సూత్రం

11. స్పేస్ క్రాఫ్ట్‌లో భారరహిత స్థితికి కారణం ఏమిటి?
1) గురుత్వ త్వరణం లేకపోవడం
2) కక్ష్యలో ఉన్న స్పేస్ క్రాఫ్ట్‌కు శక్తి లేకపోవడం
3) స్పేస్ క్రాఫ్ట్ వెలుపల గురుత్వ త్వరణం ఉండి లోపల లేకపోవడం
4) కక్ష్యలో త్వరణం వెలుపల గురుత్వ త్వరణంతో సమానంగా ఉండడం

12. కింది వాటిలో దేనికి స్నిగ్ధత ఎక్కువగా ఉంటుంది?
1) నీరు 2) తేనె
3) గ్యాసోలిన్ 4) ఆల్కహాల్

13. పరమాణు కేంద్రకం చుట్టూ పరిభ్రమించే ఎలక్ట్రా న్‌కు అవసరమయ్యే అభికేంద్ర బలం ఎక్కడి నుంచి లభిస్తుంది?
1) పరమాణు శక్తి 2) కేంద్రక శక్తి
3) ఎలక్ట్రోస్టాటిక్ వికర్షణ బలం
4) ఎలక్ట్రోస్టాటిక్ ఆకర్షణ బలం

14. నీటిపై తేలుతున్న బంతి కలిగి ఉన్న సమతాస్థితి ఏది?
1) అస్థిర సమతాస్థితి 2) తటస్థ సమతాస్థితి
3) స్థిర సమతాస్థితి
4) స్థిర, అస్థిర సమతాస్థితులు రెండూ

15. వాన చినుకు గోళాకారాన్ని సంతరించుకోవడానికి కారణం?
1) కేశనాళీయత 2) తలతన్యత
3) స్నిగ్ధత 4) గురుత్వాకర్షణ

16. ఒక చేత్తో బకెట్ నిండా నీళ్లు తీసుకెళుతున్న వ్యక్తి తన రెండో చేతిని కొద్దిగా పంచుచుతాడు కారణం ఏమిటి?
1) శక్తి వృథా కాకుండా 2) కోణీయ ద్రవ్య నిత్యత్వం
3) గురుత్వ కేంద్రాన్ని ఆధారంలో ఉండేటట్టు చూసుకోవడానికి 4) తన గమనాన్ని వేగం చేసుకునేందుకు

17. భూమ్యాకర్షణ బలాన్ని ప్రత్యక్షంగా కనుగొనే సాధనం ఏది?
1) గ్రావిటో మీటర్ 2) గోనియో మీటర్
3) ఓడో మీటర్ 4) అమ్మీమీటర్

18. ప్రబోదనానికి ప్రమాణం ఏది?
1) జౌల్ 2) న్యూటన్ సెకండ్
3) ఓల్టు 4) జౌలు

19. విద్యుత్ కెటిల్‌లో నీరు వేడి కావడానికి కారణం ఏమిటి?
1) వహనం 2) వికిరణం
3) కదిలే కణాలు 4) సంవహనం

20. కింది వాటిలో దేనిలో టీ తొందరగా చల్లారుతుంది?
1) లోహపు కప్ 2) పింగాణీ కప్
3) గ్లాస్ కప్ 4) మట్టికప్

21. కాపర్ డెమన్ అని దేనిని అంటారు?
1) టిన్ 2) నికెల్
3) జింక్ 4) ఇనుము

22. క్లోరిన్ జలం, కార్బన్ టెట్రాక్లోరైడ్‌ల మిశ్రమానికి కింది ఏ అయాన్‌ను కలిపిన అడుగు భాగపు పొర ఊదా రంగుగా ఉంటుంది?
1) ప్లోరైడ్ 2) క్లోరైడ్ 3) బ్రోమైడ్ 4) అయోడిన్

23. అంటురోగ నివారణిగా కాంట్రాసెప్టివ్‌గా ఉపయోగించిన రసాయనం ఏది?
1) ఎసిటోన్ 2) సల్ఫర్
3) పారా ఫార్మాల్డిహైడ్ 4) బెంజోయిక్ ఆమ్లం

24. బిట్యుమినస్ కోల్ నుంచి కోక్ ఉత్పత్తి చెందే విధానాన్ని ఎమంటారు?
1) భర్జనం 2) సంశ్లేషితం
3) ప్రతిక్షేపం 4) నిర్వాసిత స్వేదనం

25. ఎక్స్‌క్లూజివ్ అనే పదం ఏ శాస్త్రవేత్త సూత్రంతో ముడిపడి ఉంది?
1) పౌలి 2) ఐన్‌స్టీన్ 3) న్యూటన్ 4) డార్విన్

26. విటమిన్ బి1(థయామిన్) లోపం వల్ల వచ్చే వ్యాధి ఏది?
1) ఎనీమియా 2) బెరిబెరి
3) ఆస్టియో పారోసిస్ 4) పెల్లిగ్రా

27. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద పుష్పం?
1) వోల్ఫియం 2) రాఫ్లియం
3) కాఫియా 4) రాఫ్లెసియా

28. తెల్ల రక్తకణాలు అవసరానికి మించి ఉత్పత్తి కావడం ఏ వ్యాధి లక్షణం?
1) ఎనీమియా 2) లుకేమియా
3) బోన్‌మారో క్యాన్సర్ 4) పెల్లిగ్రా

29. స్పాండిలైటిస్ అనే అరుదైన వ్యాధి ఏ అవయవానికి వస్తుంది?
1) కాళ్లకు 2) హృదయ కండరం
3) వెన్నెముక 4) గొంతు

30. కింది వాటిలో వ్యాధులను అధ్యయనం చేసే శాస్త్రం ఏది?
1) ఆర్నిథాలజీ 2) పాథాలజీ
3) నెఫ్రాలజీ 4) గైనకాలజీ

31. సాధారణంగా భోజనం చేసిన తరవాత రక్తంలో గ్లూకోజ్ పరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) స్థిరంగా ఉంటుంది 4) ఏదీకాదు

32. గర్భం నిలవడానికి ఉపకరించే హార్మోన్ ఏది?
1) గ్లూకో కార్టికాయిడ్స్ 2) కాల్సిటోనిన్
3) గ్లూకజాన్ 4) థైరాక్సిన్

33. ఆందోళన, తీవ్రమైన కోపం, దుఃఖం కలిగినప్పుడు ఎక్కువగా స్రవించే హార్మోన్ ఏది?
1) థైరాక్సిన్ 2) ఎడ్రినలిన్
3) ఈస్ట్రోజన్ 4) ప్రొజెస్టిరాన్

34. మానవ శరీరంలో ఫ్లోరిన్ తక్కువైతే?
1) కాలేయం పెరుగుతుంది
2) పళ్లు పుచ్చిపోతాయి 3) వెన్నెముక దెబ్బతింటుంది
4) గుండెపోటు వస్తుంది

35. కణ కేంద్రకాన్ని ఎవరు కనుగొన్నారు?
1) రాబర్ట్ హుక్ 2) రాబర్ట్ బ్రౌన్
3) టోనోప్లాస్ట్ 4) బిల్‌స్టాటర్

36. గోళ్లు, కొమ్ములు, రోమాలు వంటి నిర్మాణాలు ఏ కణజాలంతో నిర్మితమై ఉంటాయి?
1) ధృఢ కణజాలం 2) స్థూలకోణ కణజాలం
3) ఉపకణ కణజాలం 4) ఫైవన్నీ

37. ఎంజైమ్‌ను ఎవరు కనుగొన్నారు?
1) కీనే 2) కూనే 3) క్లూనీ 4) రాబర్ట్ హుక్

38. తేయాకుకు సువాసన కలిగించే బాక్టీరియం ఏది?
1) మైకో బాక్టీరియం 2) బాసిల్లస్ మెగం థీరియం
3) జైమోమైజ్ 4) బాలిస్టీన్

39. పూతపూసిన(పాలిష్డ్) బియ్యం వాడే వారిలో ఏ విటమిన్ లోపిస్తుంది?
1) ఎ విటమిన్ 2) సి విటమిన్
3) బి విటమిన్ 4) కె విటమిన్

40. పసుపు పచ్చని పళ్లు, కూరగాయల్లో ఉండే విటమిన్ ఏది?
1) ఎ విటమిన్ 2) బి విటమిన్
3) కె విటమిన్ 4) డి విటమిన్

41. కొన్ని వ్యాధుల్ని జన్యుపరంగా నియంత్రించవచ్చునని తొలిసారిగా నిర్ధారించిన వారెవరు?
1) గ్రెగర్ మెండల్ 2) ఎ.ఇ.గరోడ్
3) వాట్సన్, క్రిక్ 4) విలియం బేట్సన్

42. అనుపంశిక శాస్త్రానికి 'జెనెటిక్స్' అనే పేరు పెట్టిన వారు?
1) గ్రెగర్ మెండల్ 2) విలియం హాక్
3) మాక్స్ ముల్లర్ 4) విలియం బేట్సన్

43. పంటలు బాగా పండాలంటే సారవంతమైన నేల పిహెచ్ విలువ ఎంత ఉండాలి?
1) 3 2) 4 3) 6-7 4) 9-10

44. కొన్ని రకాల నూనె గింజల్ని చాలా కాలం నిల్వ చేస్తే అవి చెడిపోవడానికి కారణం ?
1) కొవ్వు శాతం ఎక్కువగా ఉండటం
2) నూనె శాతం ఎక్కువగా ఉండటం
3) ప్రోటీన్లు ఎక్కువగా ఉండటం
4) యాంటీ ఆక్సిడెట్లు

45. రక్తపీడనాన్ని(బ్లడ్ ప్రెషర్) కొలిచే సాధనం ఏది?
1) స్పిగ్మోమానోమీటర్ 2) థర్మామీటర్
3) భారమితి 4) లాక్టోమీటర్

46. దీపాలలో చమురు పత్తుల ద్వారా పైకి చేరడానికి కారణం, చమురుకు గల
1) కేశనాళికత 2) పీడనా వ్యత్యాసం
3) స్నిగ్ధతా ధర్మం 4) ఉష్ణోగ్రత వ్యత్యాసం

47. సూర్యరశ్మి వలన సబ్బు పొరలపై కాంతిపంతమగు రంగులు కనిపించేలా చేయు దృగ్విషయం ఏది?
1) వర్ణవిపథనం 2) వ్యతీకరణం
3) సంపూర్ణ అంతర పరావర్తనం 4) వివర్తనం

48. వ్యక్తి పూర్తి ప్రతిబింబాన్ని సమతల దర్పణంలో చూడదలచిన,దాని కనిష్ఠ పొడవు
1) దర్పణం నుంచి వ్యక్తి వరకు ఉన్న దూరంపై ఆధారపడును.
2) వ్యక్తి ఎత్తుకు సమానంగా ఉంటుంది.
3) వ్యక్తి ఎత్తులో సగం ఉంటుంది.
4) అతని ఎత్తుకు రెట్టింపు అవుతుంది.

49. ధర్మల్ రియాక్టర్‌లో శక్తిని విడుదల చేసే ముఖ్యమైన మూల పదార్థం?
1) యురేనియం (235) 2) యురేనియం (238)
3) యురేనియం (233) 4) ప్లుటోనియం (236)

50. 'రామన్ ఎఫెక్ట్' దేనికి సంబంధించింది?
1) భూమి ఆకర్షణ 2) ఎస్తానమీ
3) ఎలక్ట్రోమాగ్నటిక్ 4) కాంతి వెదజల్లుట

51. కింది వాటిలో నిర్గమ స్థానం ఏది?
1) మానిటర్ 2) కీబోర్డ్ 3) ప్రింటర్ 4) స్పీకర్

52. కాస్సర్ కణాలను నిర్మూలించేందుకు వినియోగించేవి
1) ఎక్స్- కిరణాలు 2) అతినీలలోహిత కిరణాలు
3) మైక్రోతరంగాలు 4) గామా కిరణాలు

53. కింది వాటిలో సత్యమైనవి ఏవి?
ఎ. ఒకే పరమాణువు సంఖ్య, వేర్వేరు ద్రవ్యరాశి సంఖ్య కలిగిన ఒకే మూలక పరమాణువులు ఐసోటోపులు బి. ఒకే న్యూట్రాన్ల సంఖ్య, వేర్వేరు ప్రోటాన్ల సంఖ్య కలిగిన వివిధ మూలకాల పరమాణువులు ఐసోటోపులు సి. డ్యుటీరియం ఒక ఐసోటోపు
1) ఎ, బి, సి 2) ఎ, బి 3) ఎ, సి 4) బి, సి

54. మానవ శరీరంలో రక్తం గడ్డకట్టి ఉన్న భాగాన్ని గుర్తించడానికి ఉపయోగించేది.
1) రేడియోథార్మిక సోడియం
2) రేడియోథార్మిక కోబాల్ట్
3) రేడియోథార్మిక అయోడిన్
4) రేడియోథార్మిక ఐసోటోప్

55. సూర్యునిలోని అపార శక్తికి కారణం
1) కేంద్రక సంలీన చర్యలు
2) కేంద్రక విచ్ఛిత్తి చర్యలు
3) గతిజశక్తి 4) తాడన చర్యలు

56. శాస్త్రీయంగా పులియబెట్టడం అంటే
1) ఆక్సిజన్‌లో చక్కెరను పూర్తిగా ఆక్సీకరణం చెందేటట్లు చేయడం
2) ఆక్సిజన్ లేకుండా చక్కెరను సంపూర్ణంగా ఆక్సీకరణం చెందేటట్లు చేయడం
3) ఆక్సిజన్ లేకుండా చక్కెరను అసంపూర్ణంగా ఆక్సీకరణం చెందేటట్లు చేయడం
4) ఆక్సిజన్‌లో చక్కెరను అసంపూర్ణంగా ఆక్సీకరణం చెందేటట్లు చేయడం

57. విద్యుత్ బల్బులు, కంటి అద్దాల తయారీలో ఉపయోగించే గాజు కింది వానిలో ఏది?
1) హార్డ్ గ్లాస్ 2) లైట్ గ్లాస్
3) పైరెక్స్ గ్లాస్ 4) ఫ్లింట్ గ్లాస్

58. ప్రెజర్ కుక్కర్ వంట చేసే సమయాన్ని ఎలా తగ్గిస్తుంది?
1) వేడి చాలా సమంగా విభజించుట వల్ల
2) అత్యధిక ఉష్ణోగ్రత ఆహారాన్ని మెత్తబడేలా చేస్తుంది 3) కుక్కర్ లోపల నీటి మరిగే స్థితి అధికమవటం వల్ల 4) స్టౌ మంట పెద్దదిగా చేయటం వల్ల

59. 60° కోణంతో అమర్చి ఉన్న రెండు అద్దాల మధ్య ఒక బంతిని ఉంచితే బంతి ప్రతిబింబాలు ఎన్ని కనిపిస్తాయి?
1) 4 2) 8 3) 5 4) 3

60. మనం ఇచ్చే ఆజ్ఞలను పాటించడానికి కంప్యూటర్లకు బైం యూనిట్లను నిర్ణయిస్తాము. బైం యూనిట్లలో కష్టమైన యూనిట్ ఏది?
1) నానో సెకండ్ 2) పికో సెకండ్
3) మైక్రోసెకండ్ 4) మినీ సెకండ్

61. హైపో రసాయన నామం ఏమిటి?
1) సోడియం థయో సల్ఫేట్
2) సోడియం పర్‌సల్ఫేట్
3) సోడియం సల్ఫేట్
4) పొటాషియం థయోసల్ఫేట్

62. పోర్ట్‌లాండ్ సిమెంట్ వేటి మిశ్రమం?
1) కాల్షియం ఆక్సైడ్, కాల్షియం కార్బోనేట్
2) కాల్షియం సిలికేట్, కాల్షియం అల్యూమినేట్
3) కాల్షియం కార్బోనేట్, కాల్షియం అల్యూమినేట్
4) కాల్షియం కార్బోనేట్, కాల్షియం సిలికేట్

63. లెడ్ స్టోరేజ్ బ్యాటరీలో ఉపయోగించే ఆమ్లం ఏది?
1) హైడ్రోక్లోరికామ్లం 2) ఎసిటికామ్లం
3) నైట్రిక్ ఆమ్లం 4) సల్ఫ్యూరిక్ ఆమ్లం

64. నీరు ఒక?
1) రేఖీయ నిర్మాణం గల సమ్మేళనం
2) ధృవ ద్రావణి 3) అధృవ ద్రావణి
4) అయాను సమ్మేళనం

65. రుణ విద్యుదాత్మకత అనేది అణువులో దేని సామర్థ్యాన్ని తెలియజేస్తుంది?
1) ఎలక్ట్రానులను ఆకర్షించే సామర్థ్యం
2) ఎలక్ట్రానులను వికర్షించే సామర్థ్యం
3) ఎలక్ట్రానులను ప్రోటానులతో కలిపి ఉంచే సామర్థ్యం 4) ఎలక్ట్రానులను వేరొక అణువులతో పంచుకునే సామర్థ్యం

66. ట్రాన్సిస్టర్‌లోని ఏది ట్రయోడ్‌లోని ప్లేట్‌కు సరూపం?
1) ఉద్గారకం 2) ఆధారం 3) సేకరిణి 4) పైవేవీ కావు

67. కింది వాటిలో దేనిలో విద్యుత్ నిరోధకత్వం ఉష్ణోగ్రత పెరుగుదలతో తగ్గుతుంది?
1) కార్బన్ 2) కాపర్ 3) వెండి 4) అల్యూమినియం

68. అర్థవాహకానికి OK వద్ద ఎలా ఉంటుంది?
1) వేలెన్సీ పట్టీ ఖాళీగా ఉంటుంది
2) వహన పట్టీ ఖాళీగా ఉంటుంది
3) వేలెన్సీ, వాహక పట్టీలు రెండూ ఖాళీగా ఉంటాయి
4) వేలెన్సీ, వాహక పట్టీలు రెండూ నిండుగా ఉంటాయి

69. ట్రాన్సిస్టర్‌ని కనుగొన్నది ఎవరు?
1) న్యూటన్ 2) ఐన్‌స్టీన్
3) విలియం షాక్‌లీ 4) రామన్

70. కేంద్రకంలో మార్పుల వల్ల ఉద్గారమయ్యే కిరణాలు, తరంగాలు ఏవి?
1) అతినీలలోహిత కిరణాలు 2) కాంతి కిరణాలు
3) పరారుణ కిరణాలు 4) గామా కిరణాలు

– జికెకె

పోటీ పరీక్షల ప్రత్యేకం

సమాధానాలు

1)2 2)3 3)2 4)3 5)4 6)1 7)1 8)2 9)3 10)3 11) 4 12) 2 13) 4 14) 2 15) 2 16) 3 147) 1 18) 2 19)4 20)1 21) 2 22)4 23)3 24)4 25) 1 26) 2 27) 4 28) 2 29) 3 30) 2 31) 1 32) 2 33) 2 34) 2 35) 2 36) 3 37) 2 38) 2 39) 3 40) 1 41) 2 42) 4 43) 3 44) 4 45) 1 46) 1 47) 3 48) 3 49) 1 50) 4 51) 2 52) 4 53) 3 54) 1 55) 1 56) 2 57) 4 58) 3 59) 3 60) 2 61) 1 6 2) 2 63) 4 64) 2 65) 1 66) 3 67) 1 68) 2 69) 3 70)4

1. ప్రజల భాగస్వామ్యం, సహకారం లేకుండా భారతదేశంలో ప్రజాస్వామ్యం మనజాలదు. దీని అర్థం ఏమిటి?
1) ఇండియా అధ్యక్ష పాలన కోరుకోవాలి
2) ప్రభుత్వంలో ప్రజలు తప్పనిసరిగా పాల్గొనాలని, సహకరించాలని ప్రభుత్వం నిర్బంధం చేయాలి
3) ప్రజలు ప్రభుత్వంతో సహకరించాలి, పాల్గొనాలి
4) ప్రజలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి

2. రాజ్యాంగ పీఠిక రాజ్యాంగంలోనే భాగమని సుప్రీంకోర్టు ఏ కేసులో ప్రకటించింది?
1) గోలక్‌నాథ్ కేసు 2) బెరుబరీ కేసు
3) కేశవానంద భారతి కేసు 4) పైవన్నీ

3. భారతదేశంలో తొలి అధికారిక శాసనసభ ఏ చట్టం ద్వారా ఏర్పడింది?
1) ఛార్టర్ చట్టం–1833 2) ఛార్టర్ చట్టం–1853
3) ఇండియన్ కౌన్సిల్ చట్టం–1861
4) ఇండియన్ కౌన్సిల్ చట్టం–1892

4. జమ్ము, కాశ్మీర్ రాజ్యాంగం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?
1) జనవరి26, 1950 2) ఫిబ్రవరి 20, 1952
3) జనవరి 26, 1959 4) జనవరి 26, 1957

5. కింది వారిలో భారత రాజ్యాంగ సభ సభ్యుడు ఎవరు?
1) కె.ఎం. మున్షీ 2) జె.బి. కృపలాని
3) విజయలక్ష్మీ పండిట్ 4) రాజేంద్రప్రసాద్

6. కంపెనీల పాలన అంతమై ఏ చట్టం కింద బ్రిటీష్ రాణి పాలన ప్రారంభమయింది?
1) 1919 భారత ప్రభుత్వ చట్టం 2) 1892 భారత ప్రభుత్వ చట్టం
3) 1816 భారత ప్రభుత్వ చట్టం 4) 1858 భారత ప్రభుత్వ చట్టం

7. ఇండియా పాలనలో జిల్లా కలెక్టర్ వ్యవస్థని ఎప్పుడు ప్రవేశ పెట్టారు?
1) 1872 2) 1909 3) 1772 4) 1869

8. భారతదేశ రాజ్యాంగ ప్రవేశిక రచయిత ఎవరు?
1) నెహ్రూ 2) యం.కె.గాంధీ
3) బి.ఆర్.అంబేద్కర్ 4) ఆజాద్

9. పిట్స్ ఇండియా చట్టం ఎప్పుడు పాస్ అయింది?
1) 1784 2) 1777 3) 1782 4) 1872

10. భారత రాజ్యాంగంలో అధిక భాగానికి ఏది ఆధారం?
1) గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చట్టం–1935
2) గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చట్టం–1919
3) అమెరికా రాజ్యాంగం 4) ఐర్లాండ్ రాజ్యాంగం

11. భారత రాజ్యాంగం ఎటువంటిది?
1) ఏకకేంద్ర రాజ్యాంగమే కానీ సమాఖ్య రాజ్య లక్షణాలతో కూడినది
2) ఏకకేంద్ర రాజ్యాంగం 3) సమాఖ్య రాజ్యాంగం
4) ఏకకేంద్ర లక్షణాలు గల ఏక కేంద్ర రాజ్యాంగం

12. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినపుడు కాశ్మీర్ ఏ రాజ్యాంగం పరిపాలనలో ఉంది?
1) 1925 రాజ్యాంగం 2) 1934 రాజ్యాంగం
3) 1939 రాజ్యాంగం 4) 1932 రాజ్యాంగం

13. భారతదేశ రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు చేర్చే విషయాన్ని అధ్యయనం చేయడానికి ఏర్పడిన ప్రత్యేక కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) జవహర్‌లాల్ నెహ్రూ 2) ఎస్.వి.పటేల్
3) డా.బి.ఆర్ అంబేద్కర్ 4) జె.బి.కృపలానీ

14. కేబినెట్ మిషన్ ప్రణాళిక కింద భారత రాజ్యాంగ నిర్మాణ సభ ఎప్పుడు ఏర్పడింది?
1) 16–5–1946 2)16–5–1947
3)14–6–1946 4) 14–6–1947

15. భారత రాజ్యాంగ నిర్మాణ సభకు రాజ్యాంగ సలహాదారు ఎవరు?
1) బి.ఎన్.రావు 2) పి.సి. రావు
3) ఎం.సి.సెత్వాల్‌డ్ 4) బి.ఆర్.అంబేద్కర్

16. బ్రిటీష్ ఇండియా పాలన, బ్రిటీష్ రాజ్యాధిపత్యం కిందికి ఎప్పుడు వచ్చింది?
1) 1857 2)1858 3) 1859 4) 1856

17. భారత రాజ్యాంగ నిర్మాణసభ ఆఖరిసారిగా ఎప్పుడు సమావేశమైంది?
1) 24–1–1950 2) 26–1–1950
3) 15–8–1947 4) 26–11–1949

18. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తరవాత ఏర్పాటైన తొలి కొత్త రాష్ట్రం ఏది?
1) కేరళ 2) త్రిపుర 3) గుజరాత్ 4) ఆంధ్రప్రదేశ్

19.1986 పౌరసత్వ సవరణ చట్టం ప్రకారం ఎప్పుడు/ఆ తరవాత భారతదేశంలో పుట్టిన ప్రతి వ్యక్తి జన్మతః భారత పౌరుడవుతాడు?
1) 26 జనవరి 1977 2) 26 జనవరి 1950
3) 26 జనవరి 1986 4) 26 జనవరి 1955

20. పీఠిక అను భావనను భారత రాజ్యాంగం ఎక్కడి నుంచి గ్రహించింది?
1) ఇటలీ రాజ్యాంగం 2) కెనడా రాజ్యాంగం
3) ఫ్రెంచ్ రాజ్యాంగం 4) యు.ఎస్.ఎ. రాజ్యాంగం

21. కింది వానిలో ఏది నిజమైన వివరణ కాదు?
1)అధ్యక్ష ప్రభుత్వం స్థిరమైన ప్రభుత్వాన్ని చేకూర్చుతుంది
2) అధ్యక్ష ప్రభుత్వం అత్యవసర పరిస్థితులకు అనువుగా ఉంటుంది
3) బహు–పార్టీ వ్యవస్థ ఉన్న దేశంలో అధ్యక్ష వ్యవస్థ సరిగా పనిచేయలేదు
4) అధ్యక్ష ప్రభుత్వం అధికార ఏర్పాటు సిద్ధాంతంపై ఆధారపడదు

22. భారత రాజ్యాంగంలో ఇండియాకు ఉన్న మరో పేరు ఏమిటి?
1) హిందుస్థాన్ 2) భారత రత్న 3) భారత భూమి 4) భారత్

23. మొదటగా ఏ బ్రిటీష్ చట్టాన్ని భారతీయులకు పాలనలో భాగస్వామ్యం కల్పించడానికి ఉద్దేశించారు?
1) ఇండియన్ కౌన్సిళ్లు చట్టం –1861
2) ఇండియన్ కౌన్సిళ్లు చట్టం –1892
3) ఇండియన్ కౌన్సిళ్లు చట్టం– 1909
4) గవర్నమెంట్ ఆఫ్ ఇండియన్ చట్టం–1919

24. 1950 తరవాత ఇండియాలో ఏర్పడిన తొలి రాష్ట్రం ఏది?
1) ఆంధ్ర 2) గోవా 3) కేరళ 4) బీహార్

25. భారతదేశం పేటి సమ్మిళితం?
1) 28 రాష్ట్రాలు+7 కేంద్రపాలిత ప్రాంతాలు
2) 27 రాష్ట్రాలు+6 కేంద్రపాలిత ప్రాంతాలు

ఇండియన్ పాలిటీ

3) 26 రాష్ట్రాలు+ 9 కేంద్రపాలిత ప్రాంతాలు
4) 25 రాష్ట్రాలు+10 కేంద్రపాలిత ప్రాంతాలు

26. భారత రాజ్యాంగ లక్ష్యాలు దేనిలో పేర్కొన్నారు?
1) ప్రవేశిక 2) ప్రాథమిక హక్కులు
3) ఆదేశ సూత్రాలు 4) ప్రాథమిక విధులు

27. ఎన్నుకున్నవారు రాజ్యాధినేతగా ఉండే వ్యవస్థ ఏది?
1) రిపబ్లిక్ 2) ప్రజాస్వామ్యదేశం
3) లౌకిక దేశం 4) బహుళ భాషా దేశం

28. భారతదేశ కానిస్టిట్యూయెంట్ అసెంబ్లీలోని ఫైనాన్స్, స్టాఫ్ కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) రాజేంద్రప్రసాద్ 2) జవహర్‌లాల్ నెహ్రూ
3) వల్లభాయ్ పటేల్ 4) బి.ఆర్.అంబేద్కర్

29. భారత రాజ్యాంగ సవరణల ద్వారా **1974**లో అనుబంధ రాష్ట్రంగా గుర్తింపు పొంది తరవాత **1975**లో పూర్తి స్థాయి గుర్తింపు పొందిన రాష్ట్రం ఏది?
1) మిజోరాం 2) మణిపూర్ 3) సిక్కిం 4) త్రిపుర

30. భారత రాజ్యాంగ సభ జాతీయ పతాకాన్ని ఎప్పుడు ఆమోదించింది?
1) 12–7–1947 2) 22–7–1947
3) 15–7–1947 4) 26–1–1950

31. భారత రాజ్యాంగంలోని 'రిపబ్లిక్' అనే పదాన్ని ఏ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) ఫ్రెంచి రాజ్యాంగం 2) జర్మనీ రాజ్యాంగం
3) యు.ఎస్.రాజ్యాంగం 4) యు.కె. రాజ్యాంగం

32. భారత రాజ్యాంగ నిర్మాణ సభలో సభ్యుల సంఖ్య ఎంత?
1) 389 2) 379 3)292 4) 291

33. భారత రాజ్యాంగ నిర్మాణ సభ రాజ్యాంగ రచనా సంఘానికి అధ్యక్షుడు ఎవరు?
1) బి.ఆర్.అంబేద్కర్ 2) జె.బి. కృపలాని
3) కె.ఎమ్.మున్షీ 4) వి.బి.పటేల్

34. 'ప్రవేశిక' భావాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) యు.ఎస్.ఎ 2) యు.కె 3) యు.ఎస్.ఎస్.ఆర్ 4) జర్మనీ

35. కిందివానిలో భారత రాజ్యాంగ రచన మీద ఎక్కువ ప్రభావం చూపినది ఏది?
1) యు.ఎస్.ఎ రాజ్యాంగం 2) ఫ్రెంచి రాజ్యాంగం
3) 1935 ఇండియా గవర్నమెంట్ చట్టం 4) రష్యన్ విప్లవం

36. భారతదేశ పార్లమెంటరీ వ్యవస్థ బ్రిటీష్ పార్లమెంటరీ వ్యవస్థ కన్నా ఏ విధంగా భిన్నమైనది?
1) వాస్తవ, నామ మాత్ర కార్యనిర్వాహకుడు
2) సమిష్టి బాధ్యత 3) ద్విసభల పద్ధతి
4) న్యాయ సమీక్షా విధానం

37. రాజ్యాంగ నిర్మాణ సభ 'యూనియన్ కానిస్టిట్యూషన్' కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) బి.ఆర్.అంబేద్కర్ 2) జె.బి. కృపలాని
3) జవహర్ లాల్ నెహ్రూ 4) అల్లాడి కృష్ణస్వామి అయ్యర్

38. రాజ్యాంగంలో ఏ భాగం రాజ్యాంగ నిర్మాతల ఆశయాలు, అభిప్రాయాలు ప్రతిబింబిస్తుంది?
1) ప్రవేశిక 2) ప్రాథమిక హక్కులు 3) ఆదేశ సూత్రాలు
4) అత్యవసర పరిస్థితికి సంబంధించిన ప్రకరణాలు

39. బ్రిటీష్ ఇండియాలో అతి తక్కువ కాలం అమల్లో ఉన్న రాజ్యాంగ సవరణలు ఏవి?
1) 1909 భారత్ కౌన్సిళ్ల చట్టం 2) 1919 మాంటేగ్ ఛేమ్స్‌ఫర్డ్ సంస్కరణలు
3) 1892 భారత కౌన్సిల్ చట్టం 4) 1861 భారత కౌన్సిల్ చట్టం

40. రాజ్యాంగ పరిషత్ సభ్యులను ఎలా ఎన్నుకొంటారు?
1) ప్రత్యక్షంగా 2) అందరూ 3) పరోక్షంగా
4) కొంతమంది సభ్యులు ప్రజల చేత ప్రత్యక్షంగా

41. భారతదేశంలో రాజకీయాధికారానికి ఒక ఆధారం ఏమిటి?
1) రాజ్యాంగం 2) పార్లమెంట్
3) భారత ప్రజలు 4) శాసన సభ,న్యాయ శాఖ

42. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం **1956** ప్రకారం భారతదేశాన్ని ఎన్ని జోన్‌లుగా విభజించారు?
1) నాలుగు 2) అయిదు 3) ఆరు 4) ఎనిమిది

43. బ్రిటీష్ పాలనలో భారత్‌కు రాజ్యాంగ తయారీ ప్రయత్నాలు ఏ ఛార్టర్ చట్టంలో ఉన్నాయని చెప్పవచ్చు?
1) 1935 2) 1833 3) 1853 4) 1793

44. ఏ ప్రణాళిక ఆధారంగా ఇండియన్ ఇండిపెండెన్స్ బిల్–**1947**ను బ్రిటీష్ పార్లమెంట్ ఆమోదించింది?
1) ఇండియన్ కాంగ్రెస్ ప్రణాళిక 2) సప్రూ ప్రణాళిక
3) వేవెల్ ప్రణాళిక 4) మౌంట్ బాటన్ ప్రణాళిక

45. భారత రాజ్యాంగ సభ ఉండాలని మొదట సూచించింది ఎవరు?
1) మహాత్మాగాంధీ 2) జవహర్‌లాల్ నెహ్రూ
3) మోతీలాల్ నెహ్రూ 4) తేజ్ బహదూర్ సప్రూ

46. భారత్ రాజ్యాంగ తొలి ముసాయిదా ఎప్పుడు తయారైంది?
1) అక్టోబర్ 1946 2) అక్టోబర్ 1947
3) అక్టోబర్ 1948 4) డిసెంబర్ 1947

47. భారత రాజ్యాంగంలో మొదట ఆమోదించిన అధికరణలు ఎన్ని?
1) 393 2) 394 3) 395 4) 396

48. ప్రాథమిక హక్కులకై డిమాండ్ ఎప్పుడు జరిగింది?
1) 1918 2) 1919 3) 1920 4) 1915

49. భారతరాజ్యాంగంలో **75** శాతం ఎక్కడి నుంచి పురర్‌లిఖించారు?
1) 1935 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్టు
2) యు.ఎస్.ఎ రాజ్యాంగం
3) 1919 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్టు
4) మోతీలాల్ నెహ్రూ కమిటీ రిపోర్టు

50. భారత పౌరసత్వం కోరే ముందు ఒక వ్యక్తి కనీసం దేశంలో నివసించి ఉండవలసిన కాలం ఎంత?
1) మూడు సంవత్సరాలు 2) అయిదు సంవత్సరాలు
3) ఏడు సంవత్సరాలు 4) పది సంవత్సరాలు

51. కిందివానిలో ప్రాథమిక హక్కు కానిది ఏది?
1) సమానత్వపు హక్కు 2) రాజ్యాంగపరిహారపు హక్కు
3) ఆస్తి హక్కు 4) స్వాతంత్ర్యపు హక్కు

52. రాజ్యాంగం గుర్తించిన ప్రాథమిక స్వాతంత్ర్యాలు ఎన్ని?
1) 4 2) 5 3) 6 4) 7

53. వృత్తి స్వాతంత్ర్యాన్ని, వ్యాపార స్వాతంత్ర్యాన్ని ఏ రాజ్యాంగ అధికరణం పరిరక్షిస్తుంది?
1) 17 2) 18 3) 19 4) 20

54. భారత పౌరసత్వం ఏ చట్టం ద్వారా లభిస్తుంది?
1) భారత పౌరసత్వ చట్టం–1948
2) భారత పౌరసత్వ చట్టం–1950
3) భారత పౌరసత్వ చట్టం–1953
4) భారత పౌరసత్వ చట్టం–1955

55. రాజ్యాంగంలోని ఏ అధికరణం ప్రకారం కర్మాగారాల్లో పిల్లలు పనిచేయడాన్ని నిషేధించారు?
1) 21 2) 22 3) 23 4) 24

56. భారతదేశంలో మత హక్కు ఎటువంటిది?
1) ప్రాథమిక హక్కు 2) రాజకీయ హక్కు
3) ఆర్థిక హక్కు 4) పౌర హక్కు

57. రాజ్యాన్ని మతం నుంచి వేరుచేయడాన్ని ఏమంటారు?
1) లౌకిక వాదం 2) సామ్యవాదం
3) నాస్తిక వాదం 4) సాంఘిక న్యాయం

58. భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛ అభయం ఇచ్చే రాజ్యాంగ అధికరణం ఏది?
1) 3 2) 4 3) 5 4) 6

59. భారత రాజ్యాంగంలోని **19**వ అధికరణం ఎన్ని ప్రాథమిక స్వాతంత్ర్యాలకు హామీ ఇచ్చింది?
1) 3 2) 4 3) 5 4) 6

60. సమానత్వ హక్కుకు రాజ్యాంగంలోని ఏ అధికరణాలు హామీ ఇస్తున్నాయి?
1) 16 నుంచి 20 అధికరణలు 2) 15 నుంచి 19 అధికరణలు
3) 14 నుంచి 18 అధికరణలు 4) 13 నుంచి 17 అధికరణలు

61. భారత రాజ్యాంగంలోని ఏ హక్కును డా.బి.ఆర్.అంబేద్కర్ గుండె, ఆత్మగా వర్ణించారు?
1) మత స్వాతంత్ర్య హక్కు 2) ఆస్తి హక్కు
3) సమానత్వపు హక్కు 4) రాజ్యాంగ పరిహారపు హక్కు

62. ఆస్తి హక్కు ఎటువంటి హక్కు?
1) ప్రాథమిక హక్కు 2) రాజకీయ హక్కు
3) పౌరహక్కు 4) న్యాయబద్ధమైన హక్కు

63. భారత రాజ్యాంగంలోని ఏ అధికరణం స్వాతంత్ర్య హక్కును ప్రస్తావించింది?
1) 29నుంచి 30 2) 12 నుంచి 13
3) 14నుంచి 18 4) 19 నుంచి 22

64. భారత రాజ్యాంగంలోని ఏ అధికరణాన్ని అంబేద్కర్ రాజ్యాంగపు గుండె, ఆత్మగా వర్ణించాడు?
1) 32 2) 17 3) 19 4) 15

65. భారత రాజ్యాంగంలో భారత పౌరుల ప్రాథమిక విధులు చేర్చిన సంవత్సరం ఏది?
1) 1952 2) 1976 3) 1979 4) 1981

66. భారత పౌరుల ప్రాథమిక బాధ్యతలను రాజ్యాంగంలో పొందుపరచిన సంవత్సరం ఏది?
1) 1950 2) 1975 3) 1976 4) 1974

67. భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక విధులు ఎన్ని?
1) 7 2) 4 3) 5 4) 6

68. భారత రాజ్యాంగంలోని ఏ అధికరణం ప్రతి పౌరుడు తన పిల్లలకు (**6**నుంచి **14** సంవత్సరాల మధ్య ఉంటే) ఉచిత నిర్బంధ విద్యను ఇవ్వాలి అని సూచిస్తుంది?
1) 48 2) 49 3) 50 4) 51ఎ

69. భారత రాజ్యాంగంలోని **51**ఎ అధికరణం దేనిని సూచిస్తుంది?
1)పౌరుల ప్రాథమిక హక్కులు 2) ఆదేశ సూత్రాలు
3) పౌరుల ప్రాథమిక విధులు 4) సుప్రీంకోర్టు, హైకోర్టులు

70. 'ఆర్థిక సామాజిక ప్రణాళికీకరణ' షరతులు భారత రాజ్యాంగంలోని ఏ భాగానికి చెందినవి?
1) రాజ్యాంగ ప్రవేశిక 2) కేంద్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) ఆదేశ సూత్రాలు

–ఎమ్.వి.ప్రసాద్

పోటీపరీక్షల ప్రత్యేకం

సమాధానాలు

1) 3 2) 3 3) 2 4) 4 5) 1 6) 3 7) 3 8) 3 9) 1 10) 1 11) 1 12) 2 13) 2 14) 1 15) 1 16) 2 17) 1 18) 4 19) 2 20) 4 21) 3 22) 4 23) 3 24) 1 25) 1 26) 1 27) 1 28) 1 29) 3 30) 2 31) 1 32) 1 33) 1 34) 1 35) 2 36) 4 37) 3 38) 1 39) 1 40) 3 41) 3 42) 1 43) 1 44) 4 45) 2 46) 2 47) 3 48) 1 49) 1 50) 4 51) 3 52) 4 53) 3 54) 4 55) 4 56) 1 57) 1 58) 1 59) 4 60) 3 61) 4 62) 4 63) 4 64) 1 65) 2 66) 3 67) 4 68) 4 69) 3 70) 4

నిఫ్ట్‌లో లేటరల్ ఎంట్రీ

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) లేటరల్ ఎంట్రీ అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదలచేసింది.

బి. డిజైన్/బి.ఎఫ్.టెక్ సెకండియర్ ప్రోగ్రామ్‌లో ఖాళీగా ఉన్న కొద్ది సీట్ల కోసం దీన్ని ఉద్దేశించారు. ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన ఇనిస్టిట్యూట్స్ అలాగే కాలేజీ /యూనివర్సిటీ నుంచి డిప్లొమా/డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెబ్‌సైట్ చూడవచ్చు.

వెబ్‌సైట్:www.nift.ac.in

అనాథ విద్యార్థి గృహ ప్రవేశాలు

హైదరాబాద్‌లోని అనాథ విద్యార్థి గృహం–అనాథలు, నిరుపేద విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. పదో తరగతి ఉత్తీర్ణులై పలు కోర్సులు చదువుతున్న విద్యార్థులు జూన్ 12 లోగా దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.

వెబ్‌సైట్:www.orphanage1919.org

బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్

హైదరాబాద్‌లోని శ్రీ వేంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్– మూడేళ్ల కాలవ్యవధి గల బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ వెలువరించింది.

పదో తరగతి/ఇంటర్ ఉత్తీర్ణులు అర్హులు. రాత పరీక్ష ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆసక్తికల అభ్యర్థులు ఆగస్ట్ 8లోగా దరఖాస్తులు పంపుకోవాలి. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ www.surabhieducationalsociety.com చూడవచ్చు.

study స్మార్ట్

1. ఒక గ్రూపులో సైనికులు మరియు కెప్టెన్లు కలిసి 600 మంది కలరు. ప్రతి 11 మంది సైనికులకు ఒక కెప్టెన్ కలడు. అయిన ఆ గ్రూపులో కెప్టెన్ల సంఖ్య ఎంత?
ఎ) 50 బి) 60 సి) 55 డి) ఏదీకాదు.

2. ముందుగా ఒక కేకును మూడు సమానభాగాలుగా విభజించడమైనది. తదుపరి వాటిలో ఒక భాగాన్ని నాలుగు చిన్నచిన్న భాగాలుగా విభజించడమైనది. ఒక్కొక్క చిన్నభాగం బరువు 25 గ్రాములు అయిన ఆ కేకు యొక్క బరువు ఎంత?
ఎ) 250గ్రా॥ బి) 300గ్రా॥ సి) 200గ్రా॥ డి) ఏదీకాదు.

3. ఈ క్రింది వానిలో సరియైన దానిని తెలపండి?
ఎ) 27÷3×4-8+2=30 బి) 81÷9×2+4-5=26
సి) 64÷16+5×2-6=10 డి) ఏదీకాదు.

4. $(36 \times \frac{1}{4})$ of 2÷3+4×5-7 యొక్క విలువను తెలపండి.
ఎ) 18 బి) 16 సి) 17 డి) 19

5. ఒక మంత్రిగారు సమావేశానికి 10 గంటల కంటె 10 నిమిషాల ముందు వచ్చెను. ఈయన అతిథుల కంటె 30 నిమిషములు ఆలస్యముగా వచ్చెను. అతిథులు సమావేశ సమయం కంటె 10 నిమిషాల ముందు వచ్చెను. అయిన ఏ సమయములో సమావేశము నిర్వహింపదలిచెను?
ఎ) గం॥ 9.20 ని॥ బి) గం॥ 9.30 ని॥
సి) గం॥ 10.15 ని॥ డి) ఏదీకాదు.

6. ఈ క్రింది వానిలో ఏది లీపు సంవత్సరం కాదు?
ఎ) 1600 సం॥ బి) 1852 సం॥ సి) 1400 డి) ఏదీకాదు.

7. వివేక్ 5మీ ఉత్తరానికి నడిచిన తరువాత కుడివైపుకి తిరిగి 6మీ నడిచెను. తదుపరి మరల ఎడమవైపుకి తిరిగి 3మీ నడిచెను. అయిన ఇప్పుడు వివేక్ చేరుకొనిన స్థానంనకు బయలుదేరిన స్థానం ఎంత దూరములో ఏ దిశలో కలదు?
ఎ) 10మీ॥ ఈశాన్యం బి) 10మీ॥ వాయువ్యం
సి) 10మీ॥ నైఋతి డి) 10మీ॥ ఆగ్నేయం

8. అభిషేక్ మ్యూజియంకు వెళ్ళాలనుకొన్నాడు. అతను తన ఇంటినుండి బయలుదేరాడు. అతని ఇల్లు పడమర కలదు. ఆ రోడ్డు యొక్క కూడలి (చౌరస్తాకి వచ్చిన తరువాత ఎడమవైపున పాఠశాల కలదు. అతని ఇంటికి ఎదురురోడ్డులో ఆటస్థలం కలదు. అయిన మ్యూజియం ఏ దిశలో కలదు?
ఎ) తూర్పు బి) పడమర సి) ఉత్తరం డి) దక్షిణం

9. 200 కి॥మీ॥ పొడవు గల ఒక రహదారిపై రెండు కారులు చెరొక వైపు నుండి ప్రయాణిస్తున్నాయి. మొదటికారు 50 కి॥మీ॥ ప్రయాణించిన తరువాత కుడివైపుకి తిరిగి 20 కి॥మీ. ప్రయాణించెను. తదుపరి మరల ఎడమవైపుకి తిరిగి 30 కి॥మీ.ప్రయాణించెను. తదుపరి మరల ఎడమవైపుకి తిరిగి మరల ప్రధాన రహదారికి చేరుకొనెను. రెండవకారు చిన్న లోపం వలన 65కి॥మీ. మాత్రమూ ప్రయాణించెను. అయిన ఇప్పుడు ఆ రెండు కారుల మధ్య దూరం ఎంత?
ఎ) 55కి॥మీ బి) 50కి॥మీ సి) 40కి॥మీ డి) 45కి॥మీ

10. వినయ్, వినోద్, విక్రమ్ మరియు విశాల్‌లు నలుగురు ఒక బల్లకు నాలుగువైపుల కూర్చొని క్యారమ్స్ ఆడుతున్నాడు. వినోద్ మరియు విక్రమ్‌లు భాగస్వాములు, విశాల్ దక్షిణానికి ముఖభాగం కలిగి ఉన్నాడు. వినోద్ తూర్పుకి ముఖభాగం కలిగి ఉన్నాడు. అయిన ఉత్తరానికి ముఖభాగం కలిగిఉన్న వ్యక్తి ఎవరు?
ఎ) విక్రమ్ బి) విశాల్ సి) వినయ్ డి) ఏదీకాదు

11. 1976వ సం॥ జనవరి 26వ తేదీ నుండి మే 25వ తేదీ వరకు ఎన్ని రోజులు కలవు?
ఎ) 120 రోజులు బి) 119 రోజులు సి) 121 రోజులు డి) ఏదీకాదు

12. ZAA, WED, RII, KOP, _____
ఎ) YUB బి) BUY సి) UYB డి) ఏదీకాదు

13. K1Z, M1X, I2T, O6N, _____
ఎ) G24F బి) F24G సి) E20F డి) ఏదీకాదు

14. a - bc b-c-cc-baa-c
ఎ) aaabb బి) bbaaa సి) abaab డి) ఏదీకాదు

15. a-bb-c--aa-b
ఎ) abcca బి) abcac సి) abacc డి) ఏదీకాదు

(16-20)



పై రేఖా చిత్రమును ఆధారముగా చేసుకొని ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు తెలపండి.

16. పై రేఖాచిత్రం ప్రకారం క్రీడాకారులైన ఇంజనీర్లను సూచించు అక్షరం ఏది?
ఎ) E బి) G సి) B డి) C

17. పై రేఖాచిత్రం ప్రకారం క్రీడాకారులు మరియు ఇంజనీర్లయిన విద్యార్థులను సూచించు అక్షరం ఏది?
ఎ) D బి) A సి) C డి) F

18. పై రేఖాచిత్రం ప్రకారం క్రీడాకారులైన విద్యార్థులను సూచించు అక్షరం ఏది?
ఎ) A బి) D సి) E డి) G

19. పై రేఖాచిత్రం ప్రకారం కేవలం విద్యార్థులను సూచించు అక్షరం ఏది?
ఎ) F బి) E సి) A డి) D

20. కేవలము ఇంజనీర్లను సూచించు అక్షరం ఏది?
ఎ) B బి) D సి) E డి) G

21. పదము 'ABSOLUTELY' లో మొదటి స్థానంలో గల అక్షరం ఆరవస్థాణంలోకి, ఆరవస్థానంలో గల అక్షరం మొదటిస్థానంలోకి, రెండవస్థానంలో గల అక్షరం ఏడవ స్థానంలోకి ఏడవస్థానంలో గల అక్షరం రెండవస్థానంలోకి ఈ విధంగా ఇవ్వబడిన పదములోని అన్ని అక్షరాలు మారినవి. మారగా ఏర్పడిన నూతనసంఖ్య ప్రకారం ఎడమనుండి ఐదవ అక్షరానికి గల మూడవ కుడి అక్షరం ఏది?
ఎ) Y బి) U సి) S డి) ఏదీకాదు

22. పదము 'RBCCUMUE' లోని అక్షరాల స్థానాలను మార్చుకొనగా ఒక కూరగాయ (Vegetable) పేరువచ్చును. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానముగా తెలపండి?
ఎ) R,E బి) U,M సి) B,E డి) C,R

మెంటల్ ఎబిలిటీ

23. ఈ క్రింది పదములలోని ఏ పదము ఇవ్వబడిన ముఖ్య పదములోని అక్షరములను ఉపయోగించి ఏర్పడలేదో తెలపండి.
CONSULTATION
ఎ) SALT బి) NATION సి) TALENT డి) SOLUTION

24. ఈ క్రింది పదాలను నిఘంటువు (Dictionary) ప్రకారం అమర్చిన తరువాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Shine 2. Sharp 3. Ship 4. Salt 5. Sun
ఎ) Sharp బి) Salt సి) Shine డి) Ship

25. పదము 'WEIGHT' లో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు కలవు?
ఎ) రెండు బి) మూడు సి) ఒకటి డి) ఏమీలేవు

26. పదము 'YCOHEK' లోని అక్షరాల స్థానాలను మార్చుకొనగా ఒక క్రీడ పేరు వచ్చును. ఆక్రీడ పేరులో ఎడమనుండి నాల్గవ అక్షరాన్ని సమాధానముగా తెలపండి?
ఎ) C బి) K సి) H డి) Y

27. శ్రీకాంత్‌కు అతని తల్లిదండ్రుల పెండ్లిరోజు ఆగష్ట15 మరియు 20ల మధ్య అని గుర్తు. అతని సోదరి శ్రీవాణికి వారి తల్లిదండ్రుల పెండ్లిరోజు సెప్టెంబర్ 18 మరియు 23ల మధ్య అని గుర్తు. అయిన శ్రీకాంత్ తల్లిదండ్రుల పెండ్లిరోజు ఏరోజు అవుతుంది?
ఎ) ఆగష్ట 19 బి) సెప్టెంబర్ 19
సి) చెప్పలేము డి) ఏదీకాదు

28. ఒక రైలు కాకినాడకు ప్రతి 90 నిమిషాలకు ఉంది. విచారణాధికారి తనను కలిసిన ప్రయాణీకుడితో రైలు వెళ్ళిపోయి 20 ని॥ అయినది తరువాత రైలు గం॥11.20ని॥ అని చెప్పెను. అయిన ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణీకుడితో ఏ సమయంలో చెప్పెను?
ఎ) గం॥10.10ని॥ బి) గం॥10.40ని॥
సి) గం॥ 10.15ని॥ డి) ఏదీకాదు

29. ఈ క్రింది రేఖాచిత్రమునందు ఎన్ని త్రిభుజములు కలవు?



ఎ) 14 బి) 15 సి) 13 డి) 16

30. ఈక్రింది సిరీస్‌నందు ముందు సరిసంఖ్య ఉండి మరియు తరువాత బేసిసంఖ్యగల బేసిసంఖ్యలు ఎన్ని కలవు?
894356285738974365 4372
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీలేవు

31. వర్ణమాలలోని సరిసంఖ్య అక్షరాలను తొలగించి బేసిసంఖ్య అక్షరాలను మాత్రమే ఉంచడమైనది. దీనిప్రకారం ఎడమ నుండి ఐదవ అక్షరానికి గల నాల్గవ కుడి అక్షరం ఏది?
ఎ) M బి) P సి) Q డి) ఏదీకాదు

32. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను వ్యతిరేక దిశలో వ్రాసి

పండితి మీనాక్షి పవన్
రచయిత హైదరాబాద్‌లోని
పలు కోచింగ్ సెంటర్లలో
రీజనింగ్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం

రెండవ సగం అక్షరాలను సవ్యదిశలోనే ఉంచిన కుడినుండి రెండవ సగం అక్షరాలను సవ్యదిశలోనే ఉంచిన కుడినుండి 10వ అక్షరానికి గల 5వ ఎడమ అక్షరం ఏది?
ఎ) C బి) B సి) D డి) ఏదీకాదు

33. 5 నుంచి 70 వరకు గల అంకెలలో 5చే నిశ్శేషంగా భాగింపబడే అంకెలను అవరోహణ క్రమంలో వ్రాసిన చివరినుండి 8వ అంకె ఏది?
ఎ) 45 బి) 35 సి) 40 డి) ఏదీకాదు

34. జనవరి 26, 1995వ సంవత్సరం మంగళవారం అయిన 1996 సంవత్సరం మార్చి 15వ తేదీ ఏమవుతుంది?
ఎ) సోమవారం బి) బుధవారం సి) గురువారం డి) ఏదీకాదు

35. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?



ఎ) 25 బి) 49 సి) 16 డి) ఏదీకాదు

(36-40). భిన్నమైన దానిని తెలపండి.

36. ఎ) గురునానక్ బి) గౌతమబుద్ధుడు
సి) వర్ధమానమహావీరుడు డి) మహాత్మగాంధీ

37. ఎ) ఫ్రాన్స్ బి) కొరియా సి) జర్మనీ డి) జపాన్

38. ఎ) ER బి) TN సి) HL డి) JV

39. ఎ) B బి) G సి) K డి) P

40. ఎ) 84325 బి) 46529 సి) 34517 డి) 54727

41. ఒక వరుసలో వరుణ్ ఎడమనుండి 25వ స్థానంలోను మరియు తరుణ్ కుడినుండి 16వ స్థానంలోను కలరు. అయిన ఆ వరుసలో మొత్తం సభ్యుల సంఖ్య ఎంత?
ఎ) 38 బి) 40 సి) చెప్పలేము డి) ఏదీకాదు

42. ఒక వరుసలో అఖిల్ కుడినుండి 20కు తరువాత గల ప్రధానసంఖ్య స్థానంలోను మరియు ఎడమనుండి 30కు ముందు గల ప్రధానసంఖ్య స్థానంలోను కలడు. అయిన ఆ వరుసలో మొత్తం సభ్యుల సంఖ్య ఎంత?
ఎ) 50 బి) 51 సి) 49 డి) 52

43. 1948 సంవత్సరం జనవరి 26వ తేదీ నుంది ఆగష్ట 19వ తేదీ వరకు ఎన్ని odddays కలవు?
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు

44. అద్దములో చూసినప్పుడు సమయం గం॥4.00 అయిన అసలు సమయం ఎంత?
ఎ) గం॥ 6.00 బి) గం॥ 6.30
సి) గం॥ 7.30 ని॥ డి) గం॥ 8.00

సమాధానాలు

1) ఎ 2) బి 3) ఎ 4) డి 5) బి 6) సి 7) సి 8) డి 9) ఎ 10) సి 11) సి 12) బి 13) ఎ 14) సి 15) ఎ 16) బి 17) సి 18) ఎ 19) డి 20) ఎ 21) సి 22) డి 23) సి 24) సి 25) బి 26) బి 27) సి 28) ఎ 29) డి 30) సి 31) సి 32) బి 33) సి 34) బి 35) సి 36) డి 37) బి 38) ఎ 39) డి 40) ఎ 41) సి 42) బి 43) ఎ 44) డి

పారామెడికల్ సిబ్బంది

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సశస్త్ర సీమా బల్- నాన్‌గెజిటెడ్ పారామెడికల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువరించింది. ఇంటర్‌తో పాటు సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులు. శారీరక ప్రమాణాలు, సామర్థ్య పరీక్ష, రాత పరీక్షల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఉన్న నమూనాలో జూలై 31 లోపు దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.

వెబ్‌సైట్:www.ssbrectt.gov.in

నోటిఫికేషన్స్

టెక్నికల్ ఆఫీసర్లు

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ పరిధిలో ఉన్న నేషనల్ బొటానికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (లక్నో)- టెక్నికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువరించింది. నలభై ఏళ్లలోపున్న అభ్యర్థులు జూలై అయిదు లోపు దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు ఫారం వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.

వెబ్‌సైట్:www.nbri.res.in

1. బెర్గ్‌మాన్స్ సూత్రం ఏమి తెలియజేస్తుంది?
-శీతల ప్రాంతాల్లో పక్షులు, క్షీరదాల శరీర ప్రమాణం పెద్దగా ఉంటుంది
2. అల్లెన్స్ రూల్ ఏమి తెలుపుతుంది?
-శీతల ప్రాంతాల్లో జీవించే జంతువుల తోక, చెవులు, ముక్కు విస్నవిగా ఉంటాయి
3. జోర్డాన్స్ రూల్ ఏమి తెలియజేస్తుంది?
-శీతల నీటిలో జీవించే చేపలకు ఎక్కువ ఎముకలు ఉంటాయి
4. గ్లోగర్స్ రూల్ ఏమి తెలియజేస్తుంది?
-ఉష్ణప్రాంతాల్లో జీవించే జంతువుల చర్మంలో మెలానిల్ అనే రంగు పదార్థం ఎక్కువగా ఉంటుంది
5. కాంతిని ప్రేమించే మొక్కలను ఏమంటారు?
-హీలియోఫైట్స్
6. నీడను ప్రేమించే మొక్కలను ఏమంటారు?
-సియోఫైట్స్
7. ఆంధ్రప్రోజెనిక్ ఎకో సిస్టంకి గల మరో పేరు ఏమిటి?
-మానవులు తయారు చేసుకున్న పర్యావరణ సిస్టం
8. మానవునిచే ప్రత్యక్షంగా ప్రభావం చెందే పర్యావరణ సిస్టంను ఏమంటారు? -సూసిస్టం
9. ఎకో సిస్టంలోని ప్రధాన అంశాలేవి?
-ఎ బయోటెక్ పదార్థాలు, ప్రొడ్యూసర్స్, వినియోగదారులు, డికంపోజర్స్
1) 1 2) 2 3) 1 4) 2 5) 2 6) 2 7) 1 8) 1 9) 3 10) 1 11) 2 12) 4 13) 2 14) 1 15) 1 16) 1 17) 3 18) 4 19) 3 20) 4 21) 4 22) 1 23) 4 24) 1 25) 4 26) 3 27) 1 28) 2 29) 2 30) 2 31) 4 32) 3 33) 3 34) 3 35) 1 36) 4 37) 2 38) 3 39) 4 40) 3 41) 4 42) 3 43) 3 44) 1 45) 4 46) 4 47) 2 48) 3 49) 1 50) 3 51) 1 52) 4 53) 4 54) 4 55) 3 56) 4 57) 2 58) 3 59) 1 60) 1 61) 3 62) 1 63) 1 64) 1

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్- ఫ్లైయింగ్, టెక్నికల్, గ్రౌండ్ బ్రాంచ్‌ల్లో ఉన్న ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ వెలువరించింది. అర్హులైన అభ్యర్థులను కామన్ అడ్మిషన్ టెస్ట్ -2014 ద్వారా ఎంపిక చేస్తారు. ఫ్లైయింగ్ విభాగానికి అభ్యర్థులు మేథ్స్, ఫిజిక్స్‌లతో ఇంటర్ ఉత్తీర్ణులై, 60 శాతం మార్కులతో బిఇ/బిటెక్ పూర్తిచేసి ఉండాలి. టెక్నికల్ విభాగానికి 60 శాతం మార్కులతో ఏరోనాటికల్/ఎలక్ట్రానిక్స్/మెకానికల్ పూర్తిచేసి ఉండాలి. గ్రౌండ్ డ్యూటీ విభాగానికి 60 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ లేదంటే 50 శాతం మార్కులతో పీజీ పూర్తిచేసి ఉండాలి. ఆసక్తి గల అభ్యర్థులు జూలై 7లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పంపుకోవాలి. పూర్తి వివరాలకు
వెబ్‌సైట్: www.careerairforce.nic.in చూడవచ్చు.

సశస్త్ర సీమా బల్

సశస్త్ర సీమా బల్- కానిస్టేబుల్/డ్రైవర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణులై హెవీ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. అర్హులైన అభ్యర్థులను రాత పరీక్ష, ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, డ్రైవింగ్ టెస్ట్ ల ఆదారంగా ఎంపిక చేస్తారు. అభ్యర్థులు ఆన్‌లైన్ నుంచి దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకొని పూర్తిచేసి ఆగస్ట్ 1 లోపు పోస్టులో పంపాలి. పూర్తి వివరాలకు
వెబ్‌సైట్: www.ssbrectt.gov.in చూడవచ్చు.

జేఎన్‌టీయూహెచ్

హైదరాబాద్‌లోని జేఎన్‌టియూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాంట్రాక్టు లెక్చరర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. బిఇ, బిటెక్, ఎంటెక్, ఎంఇ, ఎంసిఏ, పిహెచ్‌డి ఉన్న అభ్యర్థులు దరఖాస్తులు పంపుకోవచ్చు. నెట్ (లెక్చరర్‌షిప్) ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుంది. రాతపరీక్ష /ఇంటర్వ్యూల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఉన్న నమూనాలో జూన్ 15 లోపు దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.

నోటిఫికేషన్స్

వెబ్‌సైట్:www.jntuhceh.ac.in

వ్యవసాయ శాఖ ఆఫీసర్లు

రాష్ట్ర వ్యవసాయ శాఖలో అగ్రికల్చరల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీహెచ్, మహిళా అభ్యర్థులు దరఖాస్తులు పంపుకోవచ్చు. అభ్యర్థులు బిఎస్సీ అగ్రికల్చర్ పూర్తిచేసి ఉండాలి. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఉన్న నమూనాలో జూలై 2 లోపు దరఖాస్తులు పంపుకోవాలి. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు. వెబ్‌సైట్:agri.ap.nic.in

బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్

కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ వివిధ విభాగాల్లో ఉన్న 936 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువరించింది. అభ్యర్థులను పోస్ట్ అవసరాన్ని అనుసరించి ఫిజికల్ టెస్ట్, రాతపరీక్ష, ట్రేడ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్‌ల ఆధారంగా ఎంపిక చేస్తారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు. వెబ్‌సైట్:www.bro.nic.in

స్టడీ

1. పోలియో వ్యాక్సిన్‌ను ఎవరు కనుగొన్నారు?
1) ఫెడ్రిక్ గ్రాంట్ బాంటింగ్
2) కాథరిన్ ఫ్రాంక్ 3) జోనాస్ ఎడ్వర్డ్ సాల్క్
4) జూడిత్ కెపెల్

2. నక్షత్రాలు తూర్పు నుంచి పడమరకు పయనిస్తున్నట్లు కనిపించటానికి కారణం?
1) విశ్వాంతరాళం అంతా తూర్పు నుంచి పడమరకు పయనించటం
2) భూమి సూర్యుని చుట్టూ తిరగటం
3) భూమి తూర్పు నుంచి పడమరకు గుండ్రంగా తిరగటం 4) భూమి పడమర నుంచి తూర్పునకు గుండ్రంగా తిరగటం

3. కింది వేటి ద్వారా పుట్టబోయే బిడ్డ లింగ నిర్ధారణ చేయవచ్చు?
1) తండ్రి క్రోమోజోమ్ 2) తల్లి క్రోమోజోమ్
3) తల్లి, తండ్రుల ఆర్‌హెచ్ కారకం
4) తండ్రి రక్త గ్రూపు

4. 22 కారట్ల బంగారంలో ఎన్ని క్యారెట్ల రాగి కలిసి ఉంటుంది?
1) రెండు క్యారట్లు 2) నాలుగు క్యారెట్లు
3) ఆరు క్యారెట్లు 4) ఎనిమిది క్యారెట్లు

5. కింది వాటిలో ఊరగాయల నిల్వకు ఉపయోగించేది ఏది?
1) ఈథైల్ ఆల్కహాల్ 2) మీథైల్ ఆల్కహాల్
3) ఎసిటిక్ ఎన్‌హైడ్రైడ్ 4) వెనిగర్

6. మొఘలుల కాలంనాటి మీనాబజార్లకు సంబంధించి సరైనది ఏది?
1) సామాన్యులకోసం ఏర్పాటు చేసిన సంతలు
2) ఉన్నత వంశాలకోసం ఏర్పాటు చేసిన సంతలు
3) సైనిక శిక్షణ కేంద్రాలు 4) ఏదీకాదు

7. కింది వాటిలో సరైనది ఏది?
1) ఆత్మగౌరవ ఉద్యమం 1925లో తమిళనాడులో ఇ.వి.రామస్వామి నాయకర్ ప్రారంభించారు
2) ఎజావా ఉద్యమం కేరళలో నానుఅసన్ (నారాయణగురు) ప్రారంభించారు
3) 1930లో అంబేద్కర్ 'జనతా' వారపత్రికను ప్రారంభించారు
4) పైవన్నీ సరైనవే

8. 1921లో మోప్లా తిరుగుబాటు ఏ ప్రాంతంలో జరిగింది?
1) అస్సాం 2) కేరళ 3) పంజాబ్ 4) బెంగాల్

9. భారతదేశానికి క్రిప్స్ కమిషన్ ఏ గవర్నర్ జనరల్ కాలంలో వచ్చింది?
1) లార్డ్ మౌంట్‌బాటన్ 2) లార్డ్ వేవెల్
3) లార్డ్ లిన్‌లిత్‌గో 4) లార్డ్ వెల్లింగ్‌టన్

10. అఖిల భారత ముస్లింలీగ్ ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1905 2) 1906 3) 1907 4) 1904

11. జమ్ముకాశ్మీర్ రాజ్యాంగాన్ని ఆ రాష్ట్రం ఎప్పుడు ఆమోదించింది?
1) 1948 2) 1951 3) 1952 4) 1947

12. కింది వాటిలో ప్రవేశికకు సంబంధించి సరైనది ఏది?
1) రాజ్యాంగ ప్రవేశికను, లక్ష్యాలు, ఆశయాలు, తీర్మానం ఆధారంగా ఏర్పాటు చేశారు
2) 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశికను మొదటిసారిగా సవరించారు
3) ప్రవేశికలో 42వ రాజ్యాంగ సవరణ (1976) ద్వారా సామ్యవాద, లౌకిక, ఏకత అంశాలను చేర్చారు 4) పైవన్నీ సరైనవే

13. రాష్ట్ర శాసనసభ సభ్యులు, వ్యక్తిగతంగా ఎవరికి బాధ్యత వహిస్తారు?
1) ముఖ్యమంత్రి 2) గవర్నర్
3) రాష్ట్రపతి 4) ప్రధానమంత్రి

14. హైకోర్టు న్యాయమూర్తిని ఎవరు తొలగిస్తారు?
1) సుప్రీంకోర్టు సిఫార్సు మేరకు రాష్ట్రపతి
2) శాసన సభ సిఫార్సు మేరకు గవర్నర్
3) పార్లమెంటు సిఫార్సు మేరకు రాష్ట్రపతి
4) గవర్నర్ సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి

15. కింది వారిలో ప్రభుత్వ ఖజానాకు సంరక్షకుడు ఎవరు?
1) పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్
2) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
3) అటార్నీ జనరల్ 4) రాష్ట్రపతి

16. కింది వాటిలో మోనోగామస్ ఏది?
1) తోడేలు 2) వాల్‌రస్ 3) సీల్ 4) జింక

17. బొగ్గు, పెట్రోలియం, సహజవాయువులకు సంబంధించి సరైనది ఏది?
1) పునరుత్పాదక ఇంధన వనరులు
2) జియోథర్మల్ వనరులు
3) పునరుత్పాదకం కాని ఇంధన వనరులు
4) రసాయనిక ఇంధన వనరులు

18. కండరాలు అలసట చెందటానికి కారణమైన అమ్లం ఏది?
1) లాక్టిక్ ఆమ్లం 2) పైరూవిక్ ఆమ్లం
3) యూరిక్ ఆమ్లం 4) ఎసిటిక్ ఆమ్లం

19. రక్తనాళాల అధ్యయన శాస్త్రాన్ని ఏమంటారు?
1) కార్సినాలజీ 2) నెఫ్రాలజీ
3) టెరాలజీ 4) ఎంజియాలజీ

20. కింది వాటిలో సరైనది ఏది?
1) క్షీరదాల అధ్యయన శాస్త్రం – మమ్మాలజీ
2) వ్యాధి నిరోధకత అధ్యయన శాస్త్రం – ఇమ్యునాలజీ 3) వెంట్రుకల అధ్యయన శాస్త్రం – ట్రైకాలజీ
4) పైవన్నీ సరైనవే

21. రెండు సమాంతర విద్యుత్ వాహకాల్లో ఒకే విలువ గల కరెంట్ ప్రవహిస్తుంటే అవి...?
1) ఒకదానికొకటి వికర్షించుకుంటాయి
2) ఒకదానికొకటి ఆకర్షించుకుంటాయి
3) వికర్షించుకోవు, ఆకర్షించుకోవు
4) ఒకదానికొకటి వాలుగా అవుతాయి

22. విద్యుత్ బల్బు పగిలినప్పుడు పెద్ద ధ్వని ఎందుకు వస్తుంది?
1) బల్బులోని శూన్య ప్రదేశంలోకి కొంత గాలి ప్రవేశించడం వల్ల
2) దానిలోపలి వాయువు పేలడం వల్ల
3) బల్బుగాజు పెళుసుగా ఉండడం వల్ల
4) దానిలోపలి వాయువు హఠాత్తుగా వ్యాకోచించడం వల్ల

23. ఫ్యూజ్ వైర్ ఏమి చేస్తుంది?
1) ఎక్కువ విద్యుత్ ప్రవహించినప్పుడు ఫ్యూజ్ వైర్ తెగి, వలయాన్ని నిరోధిస్తుంది
2) ఎట్టి హాని కలగకుండా అధిక విద్యుత్ ప్రవహింప చేస్తుంది
3) విద్యుత్ ఉపకరణానికి అందించే విద్యుత్‌ను హెచ్చు తగ్గులు లేకుండా చేస్తుంది
4) ఎలక్ట్రిక్ షాక్ తగలకుండా కాపాడుతుంది

24) కింది వాటిలో సరైనది ఏది?
1) స్వేచ్ఛగా వేలాడదీసిన దండ అయస్కాంతం ఉత్తర ధ్రువాన్ని సూచిస్తుంది
2) స్వేచ్ఛగా వేలాడదీసిన దండ అయస్కాంతం డోలనాలు చేస్తుంటుంది
3) స్వేచ్ఛగా వేలాడదీసిన దండ అయస్కాంతం ఎప్పుడూ దక్షిణ ధ్రువాన్ని సూచిస్తుంది
4) స్వేచ్ఛగా వేలాడదీసిన దండ అయస్కాంతం తనకు తాను క్షితిజంతో కొంత కోణం చేస్తుంది.

25. అయస్కాంతంతో వికర్షితమయ్యే పదార్థాన్ని ఏమంటారు?
1) పారా అయస్కాంత పదార్థం
2) డయా అయస్కాంత పదార్థం
3) పెర్రో అయస్కాంత పదార్థం 4) ఏదీకాదు

26. ట్యాంకులో ఉన్న జలానికి ఏ శక్తి ఉంటుంది?
1) గతిజ శక్తి 2) స్థితిజ శక్తి
3) పై రెండూ 4) ఏదీకాదు

27. అణువులోని పరమాణు సంఖ్య అంటే ఏమిటి?
1) న్యూట్రాన్ల సంఖ్య 2) ప్రోటాన్ల సంఖ్య
3) ఎలక్ట్రాన్ల సంఖ్య 4) ఏదీకాదు

28. న్యూక్లియర్ రియాక్టర్ అనే భావనను కింది వారిలో ఎవరు ప్రతిపాదించారు?
1) ఒట్టోహాన్ 2) ఫెర్మి
3) స్ట్రాస్‌మాన్ 4) మాన్‌హట్టన్

29. రాడార్ ఎందుకు ఉపయోగపడుతుంది?
1) చలిస్తున్న వస్తువుల్ని గుర్తించడానికి
2) వ్యక్తుల్ని గుర్తించడానికి
3) ఉత్తేజిత కాంతి ఉద్గారాన్ని గుర్తించడానికి
4) పైవన్నీ

30. ఫ్రెషర్ కుక్కర్‌లో వంట త్వరగా అవడానికి కారణం ఏమిటి?
1) నీటి ఆవిరి కలగజేసే అధిక ఒత్తిడి
2) కుక్కర్ అంచులు దళసరి అల్యూమినియంలో తయారు చేయడం
3) అధిక ఒత్తిడి గల అత్యధిక వేడి నీటి ఆవిరి
4) కుక్కర్ పరిధి పరిమితంగా ఉండటం

31. టెలివిజన్ శాస్త్రీయ నామం ఏది?
1) కెనియోస్కోప్ 2) కలైడోస్కోప్
3) గైరోస్కోప్ 4) ఏదీకాదు

32. ప్రయోగశాలల్లో చిన్న అక్షరాలను, రీడింగులను చూడటానికి ఉపయోగించే పరికరం..?
1) సంయుక్త సూక్ష్మదర్శిని 2) సరళ సూక్ష్మదర్శిని
3) సూక్ష్మదర్శిని 4) ఏదీకాదు

33. ఆధునిక కాలంలో సూక్ష్మ నిర్మాణాలను పరిశీలించేందుకు ఉపయోగించే 'ఎలక్ట్రానిక్ సూక్ష్మదర్శిని' ని ఎవరు కనుగొన్నారు?
1) జకారియస్ జాన్సన్
2) ఆంటోనివాన్ లివెన్ హుక్
3) నాల్, రస్కిన్ 4) ఎవరూకాదు

34. గంటకు 1200 కిలోమీటర్ల వేగంలో ప్రయాణించే సూపర్ సోనిక్ విమానం విడుదల చేసే తరంగాలు ఏవి?
1) తిర్యక్ తరంగాలు 2) అనుదైర్ఘ్య తరంగాలు
3) షాక్ తరంగాలు 4) ఎస్ తరంగాలు

35. రాడార్‌లో ఇమిడి ఉన్న సూత్రం?
1) పాస్కల్ నియమం
2) న్యూటన్ మూడో గమన నియమం
3) డాప్లర్ నియమం
4) న్యూటన్ మొదటి గమన నియమం

జనరల్ స్టడీస్

36. ఒక పుస్తపు నిజ ప్రతిబింబాన్ని(రియల్ ఇమేజ్)ను ఏ దర్పణం సాయంతో గ్రహించవచ్చు?
1) సమతల దర్పణం 2) కుంభాకార దర్పణం
3) పుటాకార దర్పణం 4) ఏదీకాదు

37. బ్లూఫోర్ట్ స్కీలును ఎందుకు ఉపయోగిస్తారు?
1) వాయుశక్తిని కొలవడానికి
2) వాయుగతిని కొలవడానికి
3) వాయు పీడనాన్నికొలవడానికి
4) వాయుసాంద్రత కొలవడానికి

38. ఒక ద్రవం ఆవిరి కావడం దేనిపై ఆధారపడి ఉంటుంది?
1) ఆ ద్రవం ఉష్ణోగ్రత 2) గాలి ఉష్ణోగ్రత
3) ద్రవం ఉపరితల పరిమాణం 4) పైవన్నీ

39. వేసవిలో ఫ్యాన్ కింద కూర్చున్నప్పుడు చల్లటి అనుభూతి కలగడానికి కారణం?
1) ఫ్యాన్ గాలి చల్లగా ఉండడం
2) ఫ్యాన్ గాలి చెమటను ఆవిరి చేయడం
3) ఫ్యాన్ గాలి గదిని చల్లబరచడం
4) ఏదీకాదు

40. కింది వాటిలో కటక సామర్థ్యానికి ప్రమాణం ఏది?
1) డయాప్టర్ 2) ఉడో మీటర్
3) ల్యూమెన్స్ 4) బైఫోకల్స్

41. భారత జాతీయవాదులు 'చైనా డే'ను ఏ సంవత్సరం జరుపుకొన్నారు?
1) 1931 2) 1932 3) 1933 4) 1936

42. భారతదేశంలో మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో వ్యవసాయ యోగ్యమైన భూమి శాతం ఎంత ఉందని అంచనా?
1) 52.7 2) 75.7 3) 80.0 4) 49

43. భారతదేశ విస్తీర్ణంలో నికర సాగు ఎంత?
1) 30 శాతం 2) 40 శాతం
3) 45 శాతం 4) 60 శాతం

44. స్థూలమైన పంట విస్తీర్ణానికి, విత్తిన విస్తీర్ణానికి మధ్య గల వ్యత్యాసం దేన్ని సూచిస్తుంది?
1) వ్యవసాయయోగ్యమైన విస్తీర్ణం
2) సాగు చేయదగిన విస్తీర్ణం
3) ఒకసారి కన్నా ఎక్కువ సార్లు విత్తిన విస్తీర్ణం
4) బంజరు విస్తీర్ణం

45. కింది వాటిలో పంటల సాంద్రతను సూచించే ఉత్తమ సూత్రం ఏది?
1) నికరంగా విత్తిన విస్తీర్ణం/దేశం
మొత్తం విస్తీర్ణం x100
2) స్థూల పంట విస్తీర్ణం/నికరంగా
విత్తిన విస్తీర్ణం x100
3) నికరంగా విత్తిన విస్తీర్ణం/దేశం విస్తీర్ణం x100 4) స్థూలపు పంట విస్తీర్ణం/నికరంగా
విత్తిన విస్తీర్ణంx 100

46. సరిగా జతపరచని దానిని గుర్తించండి?
1) ఐసోబాథ్‌లు– సముద్రంలో సమానమైన లోతులను చూపే రేఖలు
2) ఐసోబార్స్– సమాన పీడనానికి చెందిన రేఖలు
3) ఐసోహైట్స్– వర్షపాతానికి సంబంధించిన సమమాన రేఖలు 4) పైవన్నీ సరైనవే

47. తేనెటీగల పెంపకాన్ని ఏమంటారు?
1) సెల్వి కల్చర్ 2) ఎపికల్చర్
3) సెరికల్చర్ 4) విసికల్చర్

48. తాత్కాలిక ప్రధానిగా వ్యవహరించిన తొలి వ్యక్తి ఎవరు?
1) గుల్జారీలాల్ నందా 2) మహ్మద్ హిదయతుల్లా
3) జాకీర్ హుస్సేన్ 4) జైల్‌సింగ్

49. ఒక దేశానికి అధ్యక్షురాలైన తొలి మహిళ ఎవరు?
1) సిరిమావో బండారు నాయకే (శ్రీలంక)
2) ఎల్లెస్ జాన్సన్ సిర్‌లీఫ్ (లైబీరియా)
3) మేరియో ఎస్టెలా పెరాన్ (అర్జెంటీనా)
4) ఏంజెలా మెర్కెల్ (జర్మనీ)

50. ప్రస్తుతం ఇండియా ఆర్థిక వ్యవస్థను ఏమని పిలుస్తున్నారు?
1) అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ
2) అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ
3) వెనుకబడిన ఆర్థిక వ్యవస్థ
4) కదలిక లేని ఆర్థిక వ్యవస్థ

51. సబ్సిడీలు అనగా ఏమిటి?
1) వస్తువులు, సేవలు కొనడానికి ప్రభుత్వం చెల్లించేవి
2) ఉత్పత్తి కారకాలకు వ్యాపార రంగాల చెల్లింపులు
3) వాటాదారులు చెల్లించేవి
4) ప్రభుత్వం వ్యాపార రంగానికి చెల్లించేవి

52. ఆర్థిక వ్యవస్థ టెర్షియరీ రంగం అని దేనిని అంటారు?
1) వ్యవసాయం 2) పరిశ్రమల రంగం
3) సేవల రంగం 4) సామాజిక రంగం

53. రక్షణ మీద పెట్టే ఖర్చు కింది దేనిలోని ఒక అంశం?
1) పబ్లిక్ పెట్టుబడి 2) ప్రైవేటు పెట్టుబడి
3) ప్రైవేటు వినిమయం 4) పబ్లిక్ వినిమయం

54. భారతీయ రాజ్యాంగ రచన కమిటీ ఛైర్మన్ ఎవరు?
1) బి.ఎన్.రావు 2) డా.బి.ఆర్.అంబేద్కర్
3) కె.ఎమ్.మున్షీ 4) డాక్టర్ రాజేంద్రప్రసాద్

55. జెట్ ఇంజన్ కింది ఏ సూత్రంపై ఆధారపడి పని చేస్తుంది?
1) మాస్ 2) శక్తి 3)లీనియర్ మొమెంటమ్
4) ఆంగులార్ మొమెంటమ్

56. కింది వానిలో ఒక ద్రవరూప లోహం ఏది?
1) పాదరసం 2) అల్యూమినియం
3) సోడియం 4) కాడ్మియం

57. బేకింగ్ సోడా ?
1) సోడియం కార్బొనేట్
2) సోడియం బైకార్బొనేట్
3) కాల్షియం కార్బొనేట్
4) సోడియం థయోసల్ఫేట్

58. అగ్నిమాపక నిరోధకంలో వాడే గ్యాసు ఏది?
1) కార్బన్ మోనాక్సైడ్ 2) కార్బన్ డై ఆక్సైడ్
3) హైడ్రోజన్ 4) సల్ఫర్ డై ఆక్సైడ్

59. వినిగార్ అంటే ఏమిటి?
1) పిక్రిక్ యాసిడ్ 2) ఆక్సాలిక్ యాసిడ్
3) ఎసిటిక్ యాసిడ్ 4) కార్బోలిక్ యాసిడ్

60. ఆల్గే ఏ వర్గం కిందికి వచ్చును?
1) థలోఫైటా 2) బ్రయోఫైటా
3) టెరిడోఫైటా 4) జిమ్నోస్పర్మ్

– జికెకె

పోటీ పరీక్షల ప్రత్యేకం

సమాధానాలు

1) 3 2) 4 3) 1 4) 1 5) 3 6) 2 7) 4 8) 2 9) 3 10) 2 11) 3 12) 4 13) 2 14) 3 15) 2 16) 1 17) 3 18) 1 19) 4 20) 4 21) 2 22) 1 23) 1 24) 4 25) 2 26) 2 27) 2 28) 2 29) 1 30) 3 31) 1 32) 2 33)3 34)3 35)3 36) 3 37) 1 38)4 39)2 40) 1 41)1 42)1 43)3 44)1 45)4 46)4 47)2 48)1 49)3 50) 2 51)1 52)3 53)4 54)2 55)3 56)1 57)2 58)2 59)3 60)1

1. 11వ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయ రంగం సగటు వార్షిక వృద్ధి ఎంత?
1) 5.8 శాతం 2) 0.1 శాతం 3) 0.4 శాతం 4) 3.3 శాతం

2. 2011-12 ఖరీఫ్ కాలంలో వరి సాధారణ రకానికి ప్రకటించిన మద్దతు ధర ఎంత?
1) రూ. 1,000 2) రూ. 1080 3) రూ. 1100 4) రూ. 9800

3. కుంకుమ పువ్వును అభివృద్ధి పరిచే జాతీయ కార్యక్రమం అమలవుతున్న రాష్ట్రం / రాష్ట్రాలు ఏవి?
1) జమ్ము కాశ్మీర్ 2) ఈశాన్య రాష్ట్రాలు
3) హిమాచల ప్రదేశ్ 4) పైవన్నీ

4. హరిత విప్లవం అమలవుతున్న తూర్పు రాష్ట్రం /రాష్ట్రాలు ఏవి?
1) అస్సాం ,పశ్చిమబెంగాల్ 2) ఉత్తరప్రదేశ్ ,బీహార్,జార్ఖండ్
3) ఒరిస్సా, చత్తీస్‌గఢ్ 4) పైవన్నీ

5. బ్లాక్‌టీ ఉత్పత్తి, వినియోగాల్లో మొదటి స్థానంలో ఉన్న దేశం ఏది?
1) చైనా 2) ఇండియా 3) బ్రెజిల్ 4) వెనెజులా

6. గత ఐదు సంవత్సరాల కాలంలో మన దేశంలో పాల ఉత్పత్తి సగటు వార్షిక వృద్ధి నాలుగు శాతం అయితే 2021-22 సంవత్సరం నాటి డిమాండ్‌ను తీర్చడానికి ఎంత శాతం వార్షిక వృద్ధి అవసరమవుతుంది?
1) 4శాతం 2) 5 శాతం 3) 4.4 శాతం 4) 5.5 శాతం

7. కేరళలోని కుట్టునాడు, ఇడుక్కి జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పునరావాస కార్యక్రమం ఎందుకు అమలు జరుపుతోంది?
1) ఆడపిల్లల అమ్మకం నిరోధించడానికి
2) రైతు ఆత్మహత్యల నివారణకు
3) బాల కార్మికుల పునరావాసం కోసం
4) పైవన్నీ

8. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ఎప్పటి నుంచి అమలవుతోంది?
1) 1999 ఖరీఫ్ నుంచి 2) 2005 రబీ నుంచి
3) 2007 ఖరీఫ్ నుంచి 4) 2009 రబీ నుంచి

9. కొబ్బరిచెట్ల బీమా పథకంకు సంబంధించి తప్పుగా పేర్కొన్నది ఏది?
1) 2009-10 సంవత్సరంలో ఆరంభించారు
2) ఆంధ్రప్రదేశ్, గోవా, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, ఒరిస్సా, తమిళనాడు, పశ్చిమ బెంగాల్లో ఎంపిక చేసిన జిల్లాలో అమలు
3) కోకోనట్ డెవలప్ మెంట్ బోర్డ్ ఈ పథకాన్ని అమలు పరుస్తోంది. 4) పైవన్నీ

10. వికేంద్రీకృత ఆహార ధాన్యాల సేకరణ కార్యక్రమం ఎప్పటి నుంచి అమలు జరుగుతోంది?
1) 1997నుంచి 2) 1999 నుంచి
3) 2005 నుంచి 4) 2007 నుంచి

11. 1956 పారిశ్రామిక విధాన తీర్మానం పరిశ్రమలను ఎన్ని రకాలుగా వర్గీకరించింది?
1) 1 2) 2 3) 3 4) 4

12. చిన్న తరహా పరిశ్రమలకు అధిక ప్రాధాన్యం ఇచ్చిన పారిశ్రామిక విధాన తీర్మానం(పా.వి.తీ) ఏది?
1) 1948 పా.వి.తీ 2)1956 పా.వి.తీ
3) 1977 పా.వి.తీ 4) 1991 పా.వి.తీ

13. జిల్లా పారిశ్రామిక కేంద్రాల స్థాపన ఎప్పుడు జరిగింది?
1) 1948 2) 1957 3) 1978 4) 1992

14. 1991కి పూర్వం పా.వి.తీ లో లేనిది ఏది?
1) జాతీయీకరణ 2) విదేశీ పెట్టుబడుల పై నియంత్రణ
3) ప్రభుత్వ రంగ విస్తరణ 4) ప్రైవేటీకరణ

15. కిందివానిలో 1991 పారిశ్రామిక విధాన తీర్మాన లక్షణం కానిది ఏది?
1) లైసెన్స్ విధానాల సరళీకరణ
2) పరిశ్రమల స్థల నిర్ణయంలో సరళీకరణ
3) ప్రభుత్వ రంగ సంస్థల విస్తరణ
4) విదేశీ పెట్టుబడి నిబంధనల సరళీకరణ

16. ఆయుధాలు, మందుగుండు ప్రభుత్వ గుత్తాధిపత్యం నుంచి ఎప్పుడు తొలగించారు?
1) 1991 2) 2011 3) 2010 4) తొలగించలేదు

17. ప్రస్తుతం చిన్న తరహా ఉత్పత్తి సంస్థ గరిష్ట పెట్టుబడి ఎంత?
1) రూ. 25 లక్షలు 2) రూ. కోటి 3) రూ.3 కోట్లు 4)రూ.5కోట్లు

18. భారతదేశంలో రసాయనిక ఎరువులపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ శాతం ఎంత?
1) కనీసం 60 శాతం గరిష్ఠంగా 75 శాతం
2) కనీసం 25 శాతం గరిష్ఠంగా 60 శాతం
3) కనీసం 10 శాతం గరిష్ఠంగా 25 శాతం
4) కనీసం 5 శాతం గరిష్ఠంగా 15 శాతం

19. భారతదేశ పారిశ్రామిక ఎగుమతుల విలువలో చిన్న తరహా సంస్థల వాటా ఎంత?
1) 10 శాతం 2) 20 శాతం
3) 30 శాతం 4) 40 శాతం

20. పారిశ్రామిక విధాన తీర్మానం లేని సంవత్సరం ఏది?
1) 1948 2) 1956 3) 1977 4) 1986

21. అంతర్జాతీయ వ్యాపార శేషం అంటే ఏమిటి?
1) వస్తువుల ఎగుమతులు, దిగుమతులు
2) సేవల ఎగుమతులు, దిగుమతులు
3) ఒక దేశంలోని ప్రజలు విదేశాలతో జరిపే ఆర్థిక కార్యకలాపాల శేషం
4) మూల ధనం ఎగుమతులు ,దిగుమతులు

22. నియమిత ఆర్థిక వ్యవస్థ(Closed Economy) అంటే ఏమిటి?
1) ఎగుమతులు దిగుమతులు లేకుండుట
2) ఎగుమతులు ఉండి దిగుమతులు లేకుండుట
3) దిగుమతులు ఉండి ఎగుమతులు లేకుండుట
4) ఎగుమతులు, దిగుమతులు ఉండుట

23. విదేశీ మారక ద్రవ్యం పెరగడానికి ఏమి చెయ్యాలి?
1) ఎగుమతి సబ్సిడీలు ఇవ్వొచ్చు
2) కరెన్సీ విలువను తగ్గించవచ్చు
3) వినియోగ వస్తువుల దిగుమతిపై నియంత్రణ
4) పైవన్నీ చేయొచ్చు

24. దిగుమతి ప్రతిస్థాపనకు ఏమి చేయాలి?
1) దిగుమతి చేసుకొంటున్న వస్తువులను మన దేశంలోనే ఉత్పత్తి చేయాలి
2) దిగుమతి చేసుకుంటున్న వస్తువులకు ప్రత్యామ్నాయ వస్తువులను దేశంలోనే ఉత్పత్తి చేయాలి
3) పై రెండూ 4) పైవేవీ కాదు

25. డంపింగ్ (Dumping)అంటే ఏమిటి?
1) స్వదేశంలో ఎక్కువ ధర విదేశంలో తక్కువ ధర
2) స్వదేశంలో తక్కువ ధర విదేశంలో ఎక్కువ ధర
3) పెద్ద ఎత్తున దిగుమతులు చేసుకోవడం
4) దిగుమతుల నిషేధం

26. 1991 నుంచి భారత వాణిజ్య విధాన లక్షణం ఏమిటి?
1) దిగుమతులపై సుంకాల తగ్గింపు
2) పరిమాణాత్మక ఆంక్షల ఎత్తివేత
3) ఉత్పత్తి సంబంధిత పేటెంట్ హక్కులు
4) పైవన్నీ

27. 2009-10 సంవత్సరానికి భారతదేశ ప్రత్యేక ఆర్థిక మండళ్ళ ఎగుమతుల వృద్ధి ఎంత?
1) 39 శాతం 2) 121 శాతం 3) 60 శాతం 4) 23 శాతం

28. 2010-11సంవత్సరానికి ఇండియాలో సిమెంట్ ఉత్పత్తి ఎంత?
1) 566.1 మి.ట 2) 33.7 మి.ట 3) 209.7 మి.ట 4)209.7 మి.ట

29. 2010-11సంవత్సరంలో భారతదేశానికి ఎక్కువ విదేశీ మారక ద్రవ్యం వేటి ఎగుమతి ద్వారా లభించింది?
1) రత్నాలు, వజ్రాలు, ఆభరణాలు 2) రెడీమేడ్ వస్త్రాలు
3)ఔషధాలు 4) స్వచ్ఛమైన రసాయనాలు

30. 2009-10సంవత్సరానికి ఐటి, ఐటి సంబంధిత సేవల ఆదాయం భారత స్థూల దేశీయోత్పత్తిలో ఎంత?
1) 2 శాతం 2) 15 శాతం 3) 6.1 శాతం 4) 16.1 శాతం

31. కిందివానిలో భారత దేశ దిగుమతులు ఏవి?
1) బంగారం, వెండి 2) రత్నాలు, విలువైన రాళ్ళు
3) యంత్ర పరికరాలు 4) పైవన్నీ

32. 2010-11సంవత్సరంలో భారతదేశానికి ఎక్కువ దిగుమతులు ఎక్కడి నుంచి వచ్చాయి?
1) అమెరికా 2) చైనా 3) యుఎఇ 4) యుకె

33. 2009-10సంవత్సరంలో భారతదేశం ఎక్కడికి ఎక్కువ ఎగుమతులు పంపింది?
1) యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యుఎఇ)
2) అమెరికా 3) చైనా 4) హాంకాంగ్

34. స్విట్జర్లాండ్ ఆఫ్ సౌత్ అమెరికా అని ఏ దేశాన్ని పిలుస్తారు?
1) ఉరుగ్వే 2) వెనెజులా 3) బ్రెజిల్ 4) క్యూబా

35. 2001లో ప్రపంచ వాణిజ్యసంస్థ సమావేశం ఎక్కడ జరిగింది?
1) ఉరుగ్వే 2) మురకేష్ 3) దోహా 4) కాన్ కున్

36. పన్ను లక్షణం /లక్షణాలు ఏవి?
1) తప్పనిసరి చెల్లింపులు 2) చట్టబద్ధమైన వసూలు
3) ప్రతిఫలం షరతు కాదు 4) పైవన్నీ

37. Quid Pro Quid లక్షణం లేనిది ఏది?
1) పరీక్ష ఫీజు 2) విద్యుత్ ఛార్జ్ 3) పన్ను 4) పైవన్నీ

38. రెవెన్యూ వసూళ్ళ నుంచి రెవెన్యూ వ్యయం తీసివేయగా మిగిలిన దానిని ఏమంటారు?
1) ద్రవ్య లోటు 2) విత్త లోటు
3) ప్రాథమిక లోటు 4) రెవెన్యూ లోటు

39. విత్త విధాన సాధనం కానిది ఏది?
1) బ్యాంకు రేటు 2) లోటు ద్రవ్య విధానం
3) ప్రభుత్వ రుణం 4) పైవన్నీ

40. ధరల నియంత్రణకు ఉపయోగపడనిది ఏది?
1) ఆదాయపన్ను పెంపు 2) పరోక్ష పన్నుపెంపు
3) వృత్తిపన్ను పెంపు 4) భూమి శిస్తుపెంపు

41. ఉత్పత్తి సమ పంపిణీ(సామాజిక న్యాయం)కి ఉపయోగపడేది ఏది?
1) పురోగామిపన్ను 2) తిరోగామి పన్ను
3) నిత్యావసర వస్తువులపై పన్ను 4) పైవన్నీ

42. ధరల తగ్గింపు నియంత్రణకు సాధనం ఏది ?
1) ఎక్సైజ్ సుంకం పెంపు 2) కస్టమ్స్ సుంకం పెంపు
3) ప్రజలనుండి రుణ సేకరణ 4) ప్రజలకు రుణమివ్వడం

43. రెవెన్యూ వ్యయం అంటే ఏమిటి?
1) వడ్డీ చెల్లింపులు 2) సబ్సిడీలు
3) రక్షణ వ్యయం 4) పై వన్నీ

44. భారత దేశంలో ద్రవ్య విధాన లక్ష్యం/ లక్ష్యాలు ఏవి?
1) ధరల స్థిరత్వం 2) ఆర్థిక వృద్ధి
3) సంపూర్ణ ఉద్యోగిత 4) పైవన్నీ

45. ధరల నియంత్రణకు ఉపయోగపడేది ఏది?
1) బ్యాంకు రేటు 2) బహిరంగ మార్కెట్ కార్యకలాపాలు
3) నగదు నిల్వల నిష్పత్తి 4) పైవన్నీ

46. గుణాత్మక సాధనం ఏది?
1) మార్జిన్ల నిర్ణయం 2) రెపో రేటు
3) బహిరంగ మార్కెట్ కార్యకలాపాలు 4) పైవన్నీ

47. సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమం ఏది?
1) అధిక దిగుబడి వంగడాల సరఫరా
2) నీటి పారుదల పెంపు
3) పర్యావరణ వ్యవసాయం 4) పైవేవీ కాదు

48. నూతన వ్యవసాయక వ్యూహం దేనికి తోడ్పడలేదు?
1) వ్యవసాయ ఉత్పాదకత పెరుగుదలకు
2) వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదల
3) ఆధునిక వంగడాల వినియోగంకు
4) సంతులిత ప్రాంతీయాభివృద్ధికి

49. ప్రభుత్వ గుత్తాధిపత్యం తగ్గడం ఆరంభమైన సంవత్సరం ఏది?
1) 1956 2) 1977 3) 1980 4) 1991

50. 2009-10 సంవత్సరానికి భారతదేశ ఎగుమతుల్లో ఎక్కువ వాటా కల రాష్ట్రం ఏది?
1) గుజరాత్ 2) మహారాష్ట్ర 3) తమిళనాడు 4) ఆంధ్రప్రదేశ్

51. సంతులిత ప్రాంతీయాభివృద్ధికి తోడ్పాటునందించేది ఏది?
1) రాష్ట్రాల ప్రణాళికలను పరిగణనలోకి తీసుకోవడం
2) వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు
3) పరిశ్రమల వికేంద్రీకరణ 4) పైవన్నీ

52. మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో ఆంధ్రప్రాంతం కోసం జరిగిన కేటాయింపులు ఎంత?
1) రూ. 96.78 కోట్లు 2) రూ. 64.23 కోట్లు
3) రూ. 78.96 కోట్లు 4) రూ. 46. 23 కోట్లు

53. ఆంధ్రప్రదేశ్‌లో మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రాధాన్య క్రమం ఏది?
1) విద్యుత్, నీటిపారుదల, సామాజిక సేవలు
2) సామాజిక సేవలు, విద్యుత్తు, నీటిపారుదల
3) నీటిపారుదల, విద్యుత్తు,సామాజిక సేవలు
4) విద్యుత్తు ,సామాజిక సేవలు, నీటిపారుదల

54. ఆంధ్రప్రదేశ్‌లో నీటిపారుదలకు అధిక ప్రాధాన్యం ఏ పంచవర్ష ప్రణాళికలో లభించింది?
1) రెండు 2) మూడు 3) ఆరు 4) పై వన్నీ

55. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్‌కు అధిక ప్రాధాన్యం ఏ పంచవర్ష ప్రణాళికలో లభించింది?
1) మొదటి 2) నాలుగు 3) ఐదు 4) పై వన్నీ

56. నాగార్జున విశ్వవిద్యాలయాన్ని ఏ ప్రణాళిక కాలంలో స్థాపించారు?
1) రెండు 2) మూడు 3) ఐదు 4) ఆరు

57. సామాజిక సేవలకు అధిక ప్రాధాన్యం ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రణాళిక ఏది?
1) మొదటి 2) మూడు 3) ఐదు 4) ఏడు

58. విద్యుత్ సంస్కరణలు ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రణాళిక కాలం నుంచి ఆరంభమయ్యాయి?
1) ఐదు 2) ఆరు 3) ఏడు 4) ఎనిమిది

ఇండియన్ ఎకానమీ

పోటీపరీక్షల ప్రత్యేకం

డాక్టర్ ఎం.ఎ.మాలిక్
ఎకనామిక్స్
సీనియర్ ఫ్యాకల్టీ

59. ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక ప్రాధాన్య క్రమం ఏమిటి?
1)విద్యుత్తు, నీటిపారుదల, సాంఘిక సేవలు
2)విద్యుత్తు ,సాంఘిక సేవలు, నీటిపారుదల
3) సాంఘిక సేవలు, విద్యుత్తు, నీటిపారుదల
4) నీటిపారుదల, విద్యుత్తు , సాంఘిక సేవలు

60. పదో పంచవర్ష ప్రణాళిక కాలం ఎప్పుడు ఆరంభమైంది?
1) 2001-02 2) 2002-03
3) 2003-04 4)1992-97

61. పదో పంచవర్ష ప్రణాళిక కాలంలో ఆంధ్రప్రదేశ్ సాధించిన సగటు వార్షిక వృద్ధి రేటు ఎంత?
1) 7.42 2) 8.42 3) 5.42 4) 4.52

62. జలయజ్ఞంలో భాగంగా పదో పంచవర్ష ప్రణాళికలో ఎన్ని ఎకరాల ఆయకట్టుకు అదనంగా నీరందించే ఏర్పాట్లు జరిగాయి?
1) రూ. 100 లక్షలు 2) రూ. 21.32 లక్షలు 3) రూ.16 లక్షలు 4) రూ.లక్ష

63. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యలో బడిమానేస్తున్న పిల్లల నిష్పత్తి పదో పంచవర్ష ప్రణాళిక కాలానికి ఎలా ఉంది?
1) పెరిగింది 2) బాగా పెరిగింది 3) తగ్గింది 4) తగ్గలేదు

64. పదకొండో పంచవర్ష ప్రణాళిక కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పిల్లల లింగ నిష్పత్తి ఎంతకు పెంచాలి?
1) 979 2) 969 3) 999 4) 656

65. పదకొండో పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం సాధించిన సగటు వార్షిక వృద్ధి రేటు
1) 4.47 2) 5.38 3) 2.3 4) 2.01

66. ఏ ప్రణాళిక కాలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చేశారు?
1) తొమ్మిది 2) పది 3) పదకొండు 4) ఎనిమిది

67. సర్వ శిక్ష అభియాన్ కింద 6నుంచి 10 సంవత్సరాల పిల్లలందరికీ ఏ సంవత్సరం నాటికి విద్య సందించాలి?
1) 2007 2) 2002 3) 2010 4) 2012

68. 11 వ పంచవర్ష ప్రణాళిక కాలంలో రాష్ట్రంలో అమలు జరిగిన పథకాలు ఏవి?
1) జలయజ్ఞం 2) రాజీవ్ ఆరోగ్య శ్రీ
3) ఇందిరమ్మ 4) పైవన్నీ

69. వాము పక్ష తీవ్రత నిర్మూలనకు సమగ్ర ప్యాకేజీ ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని జిల్లాల్లో అమలవుతోంది?
1) 22 2) 9 3) 12 4) 2

70. ఆంధ్రప్రదేశ్‌లో ఇందిరా క్రాంతి పథకం కింద కల్పించే ఉపాధి ఏమిటి?
1) స్వయం ఉపాధి 2) వేతన ఉపాధి
3) వేతన మరియు స్వయం ఉపాధి 4) బృందాల వారీగా వేతన ఉపాధి

71. ఆంధ్రప్రదేశ్ వార్షిక ప్రణాళిక 2011-12 సంవత్సరంలో ఎక్కువ నిధులు పొందిన రంగం ఏది?
1) నీటిపారుదల 2) గ్రామీణాభివృద్ధి
3) రవాణా 4) విద్య

72. ఆంధ్రప్రదేశ్‌లో 2010-11 సంవత్సరానికి జరిగిన ఆహార ధాన్యాల ఉత్పత్తి ఎంత?
1) 156 లక్షల టన్నులు 2) 203.14 లక్షల టన్నులు
3) 189.78 లక్షల టన్నులు 4) 210 లక్షల టన్నులు

73. 11 వ పంచవర్ష ప్రణాళిక ముగిసే నాటికి రాష్ట్రంలో శిశు మరణాల రేటు ఎంత వరకు తగ్గాల్సి ఉంది?
1) 28 2) 10 3) 50 4) 40

74. 11 వ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాల్లో ఆంధ్రప్రదేశ్‌కు నిర్దేశించిన లక్ష్యాల్లో లేనిది ఏది?
1) అక్షరాస్యతలో లింగ పరమైన తేడాలు తగ్గించడం
2) స్త్రీలలో రక్తహీనత తగ్గించడం
3) పొదుపు రేటు పెంచడం
4) వ్యవసాయ వృద్ధి రేటు పెంచడం

75. 11 వ పంచవర్ష ప్రణాళిక కాలంలో కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అమలుపరచాలని నిర్ణయించిన పథకం /పథకాలు ఏవి?
1) రాష్ట్రీయ కృషి వికాస్ యోజన
2) జాతీయ ఆహార భద్రత మిషన్
3) పై రెండూ 4) పై వేవీ కావు

సమాధానాలు

1) 4 2) 2 3) 1 4) 4 5) 2 6) 4 7) 2 8)3 9) 4 10) 1 11) 3 12) 3 13) 3 14) 4 15)3 16) 2 17) 4 18) 1 19) 4 20) 4 21)1 22) 1 23) 4 24) 3 25)1 26) 4 27) 2 28) 3 29) 1 30)3 31)4 32) 2 33) 1 34) 1 35) 3 36)4 37)3 38) 4 39) 1 40) 2 41)1 42)3 43)4 44) 4 45) 4 46) 1 47)1 48) 4 49)4 50) 2 51) 4 52) 2 53)1 54) 4 55)4 56) 3 57) 4 58) 4 59) 1 60) 2 61)1 62) 3 63) 3 64)2 65) 2 66) 2 67)3 68) 4 69) 4 70)1 71)1 72) 2 73)1 74) 3 75) 3

study సరి

1. బిటి కాటన్ విస్తరించండి?
– బాసిలస్ థురిన్ జెనసిస్ కాటన్ (పత్తి). (ఈ బ్యాక్టీరియా నుంచి తీసిన cry1 ac అనే జీన్‌ని పత్తి జీవకణ కేంద్రకంలోకి పంపిస్తారు) ఈ బ్యాక్టీరియా జన్యువు పల్ల రిపిడోప్టెరాన్ అనే పాకాడే క్రిములకు హాని కలిగించే ప్రోటీన్‌లు/ విష పదార్థాలు ఉత్పత్తి అవుతాయి.
2. ఎస్ఎన్‌పి.ని విస్తరించండి?
– సింగిల్ న్యూక్లియోటైడ్ పాలిమార్ఫిజం
3. ట్రాపికల్ సైక్లోన్స్ ఎక్కడంటాయి?
– భూ మధ్య రేఖ చుట్టూ ఉన్న 10^0 – 29^0 ప్రాంతంలో
4. తుపాన్ల పెరుగుదలలో గల దశలేవి?
– 1. లోస్ (తక్కువ) 2. డిప్రెషన్ 3. డీప్ డిప్రెషన్ 4. యంగ్ సైక్లోన్స్ (గాలి వేగం 62 కిమీ/గం. కన్నా తక్కువ) 5. వెరీ సివియర్ సైక్లోన్స్ (గాలి వేగం 118 కిమీ/గం. కన్న తక్కువ)
5. తుపాను కన్ను ప్రాంతంలో సెంట్రల్ ప్రెజర్ డ్రాప్ (సిపిడి) ఎంత ఉంటుంది?
– 40 మిల్లి బార్స్ (తొలి దశలో)
6. భూమికి దక్షిణార్ధ గోళంలో సైక్లోన్స్ వస్తే, దాని కన్ను చుట్టూ గాలులు ఏ దిశలో తిరుగుతాయి?
– క్లాక్ వైజ్ దిశలో
7. అగ్ని పర్వతం నుంచి వచ్చే కార్బన్‌డయాక్సైడ్ ఎంత ఉంటుంది?
– సుమారు 25 మిలియన్ టన్నులు, సంపత్సరానికి (అన్ని అగ్ని పర్వతాలు నుంచి 130–175 మిలియన్ టన్నులు సంపత్సరానికి)
8. కాస్మిక్ కిరణాలు కనుగొన్నదెవరు?
– విక్టర్.ఎఫ్.హెస్ (జర్మనీ శాస్త్రవేత్త)
9. అప్పుడే పుట్టిన పసిబిడ్డలు ఎందుకని మాట్లాడలేరు?
– వారిలో మెడ భాగానికి ''లాగింక్స్'' దిగకపోవడం, ఫారింజియల్ కావిటి పెద్దదిగా ఉండకపోవడంతో వారికి రెండేళ్లు వయస్సు వచ్చే సరికి ఈ రెండు అభివృద్ధిలో రావడం వల్ల చిన్న పిల్లలు మాట్లాడగల్గుతారు
10. ఇన్‌ట్రాన్లు ఎక్కడ ఉంటాయి?
– యూకరియోటిక్ జెనోం
11. పసి పిల్లల్లో, ముందు పళ్లు (సెంట్రల్ ఇన్ జార్స్) ఎప్పుడు వస్తాయి?
– సాధారణంగా 6 – 8 నెలల వయస్సులో
12. 17 ఏళ్ల వయస్సులో వచ్చే దంతం ఏది?
– జ్ఞాన దంతం (మనుషులలో)
13. మైక్రోవేవ్ ఓవెన్ (పొయ్యి) కనుగొన్నదెవరు?
– 1945లో పెర్సి స్పెన్సర్
14. మైక్రోవేవ్స్(తరంగాల) లక్షణాలేవి?
– 1.రేడియో తరంగాలకన్నా చాలా చురుకైనవి. 2. వీటిలో తరంగ పౌనఃపున్యం ఒక బిలియన్ హెర్ట్జ్ నుంచి300 బిలియన్ హెర్ట్జ్ వరకు ఉంటుంది. 3. వీటి తరంగ దైర్ఘ్యం 12 సెంటీమీటర్ల వరకు ఉంటుంది. 4. ఇవి తాకినప్పుడు ఉష్ణం పుడుతుంది.
జవాబు: పైవన్నీ
15. మైక్రోవేవ్ ఓవెన్‌లో ఆహారం వండేందుకు దేనితో చేసిన పాత్రలు వాడాలి?
– గాజు, ప్లాస్టిక్, కాగితం
16. మైక్రోవేవ్ ఓవెన్‌లో ఆహారం వండేందుకు దేనితో చేసిన పాత్రలు వాడరాదు?
– స్టెయిల్ లెస్ స్టీల్, పింగాణి కప్పులు.
17. 1800 సంవత్సరంలో యూఎస్ఏలో జలాంతర్గామి పరీక్షించినదెవరు?
– రాబర్ట్ ఫుల్టన్, జలాంతర్గామి పేరు: నౌటిలస్.
18. జిప్‌ను కనుగొన్నదెవరు?
– ఇలియాస్ హోవె(1851లో పేటెంట్ హక్కులు పొందాడు)
19. మాగ్నటిక్ రిసొనెన్స్ ఇమేజింగ్ (ఎంఆర్ఐ)లో దేన్ని ఉపయోగించి విశ్లేషణ చేస్తారు?
– వ్యాధిగ్రస్తుని శరీరంలో గల హైడ్రోజన్ పరమాణువులు, వాటి ప్రొటాన్లు. హైడ్రోజన్ పరమాణువు కేంద్రకంలో ఒకే ఒక ప్రొటాన్ ఉంటుంది. ఇది విద్యుత్ ఛార్జ్ మోసుకుపోతుంది. ఇది సూక్ష్మ అయస్కాంతంలా ఉత్తర, దక్షిణ ధ్రువాలను తెలుపుతుంది. ఎంఆర్ఐ మిషన్‌లో ప్రధానంగా మూడు భాగాలుంటాయి. 1.ఎలక్ట్రోమేగ్నట్ 2. రేడియోవేవ్ ఎమిటర్ 3. రేడియో వేవ్ డిటెక్టర్
20.న్యూక్లియర్ మేగ్నటిక్ రిసొనెన్స్ అభివృద్ధి చేసినందుకు ఎవరికి నోబుల్ బహుమతి ఇచ్చారు?
– ఫెలిక్స్ బ్లాక్, ఎడ్వర్డ్ ఎం. ప్యూర్ సెల్ (1952లో)
21. రెట్రో వైరస్‌లో ఏమి ఉంటుంది?
– ప్లస్‌స్ట్రాండ్ mRNA (మెసేంజర్ రైబో న్యూక్లిక్ యాసిడ్)
22. జన్యు గుంపు (జీన్ క్లస్టర్), ప్రమోటర్‌ను ఏమంటారు?
– ఓపెరాన్
23. ఒక డిఎన్ఎ స్థిరత్వం దేని మీద ఆధారపడి ఉంటుంది?
– దానిలో గల గ్వానైన్– కోటోసైన్‌ల సంఖ్య మీద
24. టొబాకో మొజాయిక్ వైరస్‌లో ఉండే న్యూక్లిక్ ఆమ్లం ఏది?
– SSRNA
25. బాగా పుష్కలంగా లభ్యమయ్యే ఆర్ఎన్ఏ (రైబో న్యూక్లిక్ యాసిడ్) ఏది?
– RNA
26. ఏనుగుల పొగడ్త దినం ?
– సెప్టెంబర్ 22
27. జియోలాజికల్ టైంస్కేల్‌ని ఎవరు తయారు చేశారు?
– ఆర్థర్‌హోల్మ్స్
28. ట్రైలోబైట్స్ కాలాన్ని ఏమంటారు?
– కాంబ్రియన్
29. శిలాజాల అధ్యయనాన్ని ఏమంటారు?
– పెలియోంటాలజీ
30. భూమి వయస్సు తెలుసుకోవడానికి వేటిని వాడతారు?
– యురేనియం, పొటాషియం, కార్బన్ మూలకాలను
31. ఏజ్ ఆఫ్ ఫిషెస్ (చేపల కాలం)ను ఏమంటారు?
– డోవోనియన్
32. సరీసృపాలకు స్వర్ణయుగం ఏది?
– మీసోజోయిక్ (యుగం)
33. పెలియోజోయిక్ యుగంలో ఏవి ఉన్నాయి?
– వెన్నెముక లేని జంతువులు, చేపలు, ఉభయ చర జంతువులు
34. మానవ కాలం (ఏజ్ ఆఫ్ మాన్) ఏది?
– క్వార్టర్‌నరీ, ప్లీస్టో సీన్, కోయినోజోయిక్
35. వెంట్రుకల్లో ఉండే ప్రొటీన్ ఏది? – కొరాటిన్
36. దిక్సూచిని ఎవరు కనుగొన్నారు? – చైనా దేశస్థులు
37. 'క్రోనోమీటర్'ను కనుగొన్నదెవరు?
– క్రీ.శ. 1761లో జాన్ హారీసన్
38. 'క్రాస్ స్టాఫ్' లేక 'సెక్‌టాంట్'ల వల్ల ఉపయోగం ఏమిటి? – సముద్రంలో ప్రయాణిస్తున్న ఓడ ఏ 'లాటిట్యూడ్' దగ్గర ఉన్నదో తెలుసుకొనే అవకాశం ఉంటుంది. ఉదయం సూర్యుడిని, రాత్రి నక్షత్రాలను ఆధారం చేసుకొని వీటిమధ్య గల యాంగిల్ ద్వారా నావికులు ఈ లెక్కలు కడతారు
39. 'ఆల్టోమీటర్'లు ఎందుకు ఉపయోగిస్తారు?
– నేలపై నీరు ఆవిరయ్యే విధానం, ఎంత పరిమాణంలో ఆవిరవుతున్నదో తెలిపే పరికరం ఇది. పాలల్లో పెట్టిన నీరు ఎంత ఆవిరయిందో తెలుసుకోవడానికి 'పాన్ ఎవాపోమీటర్' అనే పరికరాన్ని ఉపయోగిస్తారు
40. భారతదేశంలో ఖర్జూరం పంట ఎక్కడ పండుతుంది? – రాజస్థాన్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, సౌరాష్ట్ర, కచ్
41. పిల్లి తేగలు, ఉల్లిపాయలు, అరటిపళ్లు, వెల్లుల్లి, తేనె, టమోట, గోధుమలు వంటివి కూడా తియ్యగా ఉంటాయి దీనికి కారణం?
– వీటిలో ఉంటే ఫ్రక్టో–అలిగో శాకరైడ్స్ (ఎఫ్ఓఎస్). సూక్రోజ్ అనే చక్కెర, ఫ్రక్టోసిల్ ట్రాన్స్‌ఫరేజ్ అనే ఎంజైమ్‌తో చర్యపొంది ఎఫ్ఓఎస్ ఏర్పడుతుంటుంది. పది కుటుంబ రకాల మొక్కల్లో ఎఫ్ఓఎస్ ఉంటుంది.
42. అరటిపువ్వులోని పువ్వుల అమరిక ఏ రకానికి చెందింది? – మిక్స్‌డ్ స్పాడిక్స్
43. కదంబ పుష్పం అమరిక ఏ రకానికి చెందింది?
– సైమోస్ కాపిటోస
44. పాపీ పుష్పం ఏ రకానికి చెందింది? – సైమోస్
45. 'స్పాడిక్స్ పుష్ప అమరిక' ఏ మొక్కలకు ఉంటుంది?
– మోనోకాట్ మొక్కలకు
46. 'స్కాపిజెరస్' రకపు పుష్పాల అమరిక దేనిలో ఉంటుంది? – ఉల్లిపాయ మొక్కల్లో
47. తులసి వంటి మొక్కల్లో ఎలాంటి పుష్పాల అమరిక ఉంటుంది? – పెర్టిసిల్లాస్టర్ రకపు అమరిక
48. టూత్‌బ్రష్‌ను ఎవరు కనుగొన్నారు?
– విలియం యాడిస్ (1780, ఇంగ్లండ్)
49. 'స్టీవియా రెబాడినా' అనేక మొక్క ఆకులు తియ్యగా ఉంటాయి. వీటి ఆకుల్లో ఏమి ఉంటుంది?
– 'స్టెవియోల్' అనే రసాయనం, గ్లూకోజ్ అండ్ సోఫోరోజ్ (గ్లయికోసైడ్). మామూలు చక్కెర కన్నా ఇది 160 రెట్లు తియ్యగా ఉంటుంది. ఇది తినడం వల్ల శక్తి రాదు. మధుమేహం ఉన్నవారు తింటారు
50. 1879లో రెంసెస్ అండ్ పాల్‌బెర్గ్ దేనిని కనుగొన్నారు? – శాక్రిన్
51. 1965లో జేమ్స్ ష్లాట్టర్ దేనిని కనుగొన్నాడు?
– ఆస్పార్టేం. ఇది మామూలు చక్కెర / సూక్రోజ్ కన్నా 150–200 రెట్లు తియ్యగా ఉంటుంది.
52. గ్లోబల్ వార్మింగ్ ఎఫెక్ట్‌తో సముద్ర నీటిమట్టం పెరిగితే భారతదేశంలో ఏ ప్రాంతాలు నీటిపాలౌతాయి?
– మన్నార్ గల్ఫ్, అండమాన్ అండ్ నికోబార్, లక్ష దీప్, కచ్ గల్ఫ్
53. ఐబిడబ్ల్యుఎల్‌ని విస్తరించండి?
– ఇండియన్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్
54. ఫారెస్ట్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఎక్కడ ఉంది?
– డెహ్రాడూన్
55. రాయల్ బెంగాల్ టైగర్ ఎక్కడ నివసిస్తుంది?
– సుందర్‌బన్స్, పశ్చిమబెంగాల్
56. భూమికి దక్షిణార్ధ గోళంలో సైక్లోన్స్ వస్తే, దాని కన్ను చుట్టూ గాలులు ఏ దిశలో తిరుగుతాయి?
– క్లాక్ వైజ్ దిశలో
57. అగ్ని పర్వతం నుంచి వచ్చే కార్బన్‌డయాక్సైడ్ ఎంత ఉంటుంది?– సుమారు 25 మిలియన్ టన్నులు, సంపత్సరానికి (అన్ని అగ్ని పర్వతాలు నుంచి 130–175 మిలియన్ టన్నులు సంపత్సరానికి)
58. కాస్మిక్ కిరణాలు కనుగొన్నదెవరు?
– విక్టర్.ఎఫ్.హెస్ (జర్మనీ శాస్త్రవేత్త)
59. అప్పుడే పుట్టిన పసిబిడ్డలు ఎందుకని మాట్లాడలేరు?
– వారిలో మెడ భాగానికి 'లాగింక్స్' దిగకపోవడం, ఫారింజియల్ కావిటి పెద్దదిగా ఉండకపోవడంతో వారికి రెండేళ్లు వయస్సు వచ్చే సరికి ఈ రెండు అభివృద్ధిలో రావడం వల్ల చిన్న పిల్లలు మాట్లాడగల్గుతారు
60. ఇన్‌ట్రాన్లు ఎక్కడ ఉంటాయి?
– యూకరియోటిక్ జెనోం
61. పొలోనియాన్ని కనుగొన్నది ఎవరు?
– మేడం క్యూరీ
62. వాతావరణ మార్పులు ఏ ఆవరణంలో ఎక్కువగా ఉంటాయి? – టోపోస్ఫియర్
63. ఎవర్ని సైకోఎనాలిసిస్ పితామహుడు అంటారు?
– సిగ్మండ్ ఫ్రాయిడ్
64. ఆపరేషన్ ఫ్లడ్ దేనికి సంబంధించింది?
– పాల ఉత్పత్తి
65. గ్రహాల చలన సూత్రాలను ఎవరు కనుగొన్నారు?
– జేమ్స్ కెప్లర్
66. బయోలాజికల్&టాక్సిన్ వెపన్స్ కన్వెన్షన్ ఎప్పటి నుంచి అమలు లోనికి వచ్చింది?
– మార్చి 26, 1975 నుంచి అమలు లోనికి వచ్చింది. దీన్ని 43 దేశాలు పాటిస్తున్నాయి. యుఎస్ఏ, రష్యా, ఇంగ్లండ్ దేశాలు సహా డిపాజిటరీ దేశాలు కూడా ఉన్నాయి.
67. ఎస్కిమోలు నివసించే ప్రాంతం ఏది?
– గ్రీన్‌లాండ్ చుట్టు పక్కల (ఆర్కిటిక్ ప్రాంతంలో)
68. కునా ఇండియన్స్ ఎక్కడ నివసిస్తున్నారు?
– శాన్ బ్లాస్‌ఆర్చిపేలగో (పనామా దేశానికి దగ్గర)
69. కొలంబస్ మెచ్చుకున్న టైనోస్ అనే తెగవారు ఎక్కడ నివసిస్తున్నారు? – బహామాస్
70. బెజా అనే తెగవారు ఎక్కడ నివసిస్తున్నారు?
– సూడాన్
71. దౌలా అనే తెగవారు ఎక్కడ నివసిస్తున్నారు?
– కేమరూన్
72. మసాయీ తెగవారు ఎక్కడ నివసిస్తున్నారు?
– కెన్యా & ఉత్తర టాంజానియా
73. ఛక్మాలు లేక ఛంగ్మా ఎక్కడ నివసిస్తున్నారు?
– బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్ కొండల్లో
74. సోల్డర్ అనే మిశ్రమంలో ఏమి ఉంటాయి?
– సీసం, తగరం
75. కెనడాలో 15-09-1971 నాడు ఏర్పడిన డోంట్ వేవ్ కమిటీ వారు పంపిన ఫ్లైలిస్ కార్మాక్ షిప్‌నకు తర వాత ఏ పేరు పెట్టారు?
– గ్రీన్‌పీస్ (1971లో ఆమ్‌భట్కా, అలస్కాలో యుఎస్ఏ ఆటంబాంబును పరీక్షించ తలపెట్టింది. దీన్ని నిరసిస్తూ కెనడా వారు ఈ ఓడను పంపారు.

– ప్రాతూరి పోతయ్య శర్మ

పోటీ పరీక్షల ప్రత్యేకం - జనరల్ సైన్స్

సైన్స్ అండ్ టెక్నాలజీ

ట్యూబ్ లైట్‌ను ఎక్కువగా వాడినా కరెంట్ ఎక్కువగా ఖర్చుకాదు. ఎందుకని?

సాధారణ ఫిలమెంట్ బల్బులు వెలుగును ఇవ్వడానికి ఎక్కువ విద్యుచ్ఛక్తి కావాలి. బల్బు లోపలి ఫిలమెంట్ వేడెక్కి పోయి ఎక్కువ భాగం విద్యుచ్ఛక్తి, ఉష్ణశక్తిగా మారిపోతుంటుంది.

ట్యూబ్‌లైట్లలో, రెండు వైపులా ఫిలమెంట్‌లు ఉండి, విద్యుత్ శక్తి డిశ్చార్జ్ చేస్తుంటాయి. ట్యూబ్‌లైట్ గొట్టం లోపలి భాగంలో ఫ్లోరోసెంట్ పదార్థం పూత పూయబడి ఉంటుంది. ట్యూబ్‌లైట్‌లో మెర్క్యురీ వాయువు నింపబడి ఉంటుంది. విద్యుచ్ఛక్తి డిశ్చార్జ్ ఈ మెర్క్యురీ వాయువు గుండా ప్రసరించినప్పుడు అతినీలలోహిత కిరణాలు ట్యూబ్‌లైట్ లోపలి గోడలకు పూసిన ఫ్లోరోసెంట్ పదార్థాన్ని తాకినప్పుడు కంటికి కనిపించే కాంతి వెలువడుతుంది. ఈ మొత్తం ప్రాసెస్‌లో అతి స్వల్పంగా విద్యుచ్ఛక్తి ఖర్చవుతుంది.

సీసం

సీసం వల్ల మానవునిలో కేంద్ర నాడీ మండల వ్యవస్థ పాడయ్యే అవకాశం ఉంది. ధూళి రూపంలో ఊపిరితిత్తుల్లోకి బెరీలియం చేరితే ఊపిరితిత్తుల కాన్సర్ రావచ్చు. ఆర్సెనిక్ గనక ఆహార పదార్థాల ద్వారా శరీరంలోకి చేరితే జీర్ణాశయ వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉంది. పాదరసం వల్ల కేంద్ర నాడీ మండల వ్యవస్థ, నోరు, పళ్లు, చిగుళ్లు దెబ్బతింటాయి. గర్భస్థ శిశువులకు హాని కలుగుతుంది.కాడ్మియంను ఆహారం ద్వార తీసుకుంటే ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, లివర్ చెడిపోయే అవకాశం ఉంది. సెల్‌ఫోన్‌ల వాడకం వల్ల పైన చెప్పిన మూలకాలేవి శరీరంలోకి దూసుకుపోవు. కాని, పనికిరాని సెల్‌ఫోన్‌లను వ్యర్థ పదార్థంగా విసిరేసినప్పుడు భూమిలోని మట్టి పొరల్లోకి ఇంకిపోయి మనం తాగే నీరు కాలుష్యం చెందవచ్చు.
తద్వారా ప్రజల ఆరోగ్యానికి హాని కలగవచ్చు. సెల్‌ఫోన్ భాగాలు తయారు చేసే పరిశ్రమలో వదిలే వ్యర్థ పదార్థాల వల్ల, పర్యావరణంలో హానికరమైన పరిస్థితులు ఏర్పడవచ్చు.

రిఫ్రాక్టివ్ ఎర్రర్:
కన్ను కెమెరాలా పని చేస్తుంది. కన్ను ప్రధాన చర్య కాంతిని ఫోకస్ చేయడం. కంటి ద్వారా చూపు కనిపించాలంటే, కంటి లోపలికి వేళ్లే కాంతి వక్రీభవనం (వంగాలి) చెందాలి. కంటి కటకం ద్వారా కాంతి ప్రయాణించి, రెటినా మీద ప్రతిఫలిస్తుంది. కంటిలోపలి రెటీనా, ఫిల్మ్‌లాగా పని చేస్తుంది. కాంతి రెటీనా మీద పడకుండా, ముందుగాని, వెనుక గాని పడితే చూపు సరిగ్గా కనబడదు. కంటి చూపు మసకగా కనిపిస్తుంది. దీన్నే రిఫ్రాక్టివ్ ఎర్రర్ అంటారు. ఇవి ప్రధానంగా మూడు రకాలు.
1) మయోపియా 2) హైపర్డ్ మెట్రోపియా
3) ఆస్టిగ్మాటిజం

study స్టడీ

1. ఒక కోడ్ భాషలో KERALA ను DNBNG గా వ్రాయడమైనది. అయిన అదే కోడ్ భాషలో MADRAS ను ఏ విధంగా వ్రాస్తారు?
ఎ) UCTPCE బి) UTPCEC
సి) CCUTPE డి) ఏదీకాదు.

2. ఒక కోడ్ భాషలో PONGAL ను IJKRXM గా వ్రాయడమైనది. అయిన అదే కోడ్ భాషలో GLOBAL ను ఏవిధంగా వ్రాస్తారు?
ఎ) MRJMXW బి) RMJWXM
సి) MJWXRM డి) ఏదీకాదు.

3. ఒక కోడ్ భాషలో LISTEN ను LCRQGJ గా వ్రాయడమైనది. అయిన అదే కోడ్ భాషలో INCOME ను ఏవిధంగా వ్రాస్తారు?
ఎ) ACGKLM బి) CKMALG సి) KLMGAC డి) ఏదీకాదు.

4. ఒక కోడ్ భాషలో STRONG ను TVUSSM గా వ్రాయడమైనది. అయిన అదే కోడ్ భాషలో ఊఏఊఁఁశ్రీ ను ఏ విధంగా వ్రాస్తారు?
ఎ) UWWMTT బి) MWWTUT
సి) TWWUTM డి) ఏదీకాదు.

5. ఒక కోడ్ భాషలో ENERGY ను VMVITB గా వ్రాయడమైనది. అయిన అదే కోడ్ భాషలో VOLUME ను ఏ విధంగా వ్రాస్తారు?
ఎ) EFLNOV బి) LOFVNE సి) ELOFNV డి) ఏదీకాదు.

6. ఒక కోడ్ భాషలో KING ను 70 గా వ్రాయడమైనది. అయిన అదే కోడ్ భాషలో GAME ను ఏ విధంగా వ్రాస్తారు?
ఎ) 310 బి) 103 సి) 301 డి) ఏదీకాదు

7-10. ఒక కోడ్ భాషలో MISTER ను 834615 గాను, AIM ను 738 గాను, JOKE ను 0291 గాను, వ్రాయడమైనది. పై కోడ్ బాషను ఆధారముగా చేసుకొని ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు తెలపండి.

7. పై కోడ్ భాష ప్రకారం పదము 'STAR' నకు సరియైన కోడ్ సంఖ్యను తెలపండి?
ఎ) 4675 బి) 4567 సి) 5674 డి) ఏదీకాదు

8. పై కోడ్ భాష ప్రకారం పదము 'TEAR' నకు సరియైన కోడ్ సంఖ్యను తెలపండి?
ఎ) 1756 బి) 7561 సి) 6175 డి) ఏదీకాదు

9. పై కోడ్ భాష ప్రకారం పదము 'REST' నకు సరియైన కోడ్ సంఖ్యను తెలపండి?
ఎ) 5146 బి) 1456 సి) 6451 డి) ఏదీకాదు

10. పై కోడ్ భాష ప్రకారం పదము 'TEST' నకు సరియైన కోడ్ సంఖ్యను తెలపండి?
ఎ) 6461 బి) 6146 సి) 1466 డి) ఏదీకాదు

11. ఫోటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి యొక్క తల్లికి ఏకైక కూతురి భర్త యొక్క భార్యకు తండ్రి" అయిన ఫోటోలో ఉన్న వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) మనవడు బి) తాతయ్య సి) కుమారుడు డి) తండ్రి

12. ఫోటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు, "ఆమె నా తల్లి యొక్క తల్లి భర్తకు ఏకైక కూతురి భర్తకు కూతురు" అయిన ఫోటోలోని వ్యక్తికి నిరంజన్ ఏమవుతాడు?
ఎ) మనవడు బి) మేనల్లుడు సి) కుమారుడు డి) సోదరుడు

13. పార్కుకి వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నితీష్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి యొక్క తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త యొక్క భార్యకు సోదరుడు" అయిన పార్కుకి వెళుతున్న వ్యక్తికి నితీష్ ఏమవుతాడు?
ఎ) మేనల్లుడు బి) కుమారుడు సి) సోదరుడు డి) ఏదీకాదు.

14. గడియారంలో సమయం గం॥ 3.40 ని॥ అయిన నిమిషముల ముల్లు మరియు గంటల ముల్లు మధ్య కోణం ఎంత?
ఎ) 100^0 బి) 120^0 సి) 130^0 డి) ఏదీకాదు

15. గడియారంలో సమయం గం॥ 1.30 ని॥ అయిన నిమిషములు ముల్లు పడమరను చూపిస్తున్నది అనుకొంటే గంటలముల్లు ఏ దిక్కును సూచించును?
ఎ) ఈశాన్యం బి) వాయువ్యం సి) నైఋతి డి) ఆగ్నేయం

16. A,B,C మరియు D అను నలుగురు Cards ఆడుతున్నారు. A మరియు ఈ లు భాగస్వాములు. B ఉత్తరానికి ముఖభాగం కలిగి ఉన్నాడు. ఈ తూర్పుకు ముఖభాగం కలిగి ఉన్నాడు. అయిన దక్షిణానికి ముఖభాగం కలిగి ఉన్న వ్యక్తి ఎవరు?
ఎ) A బి) C సి) చెప్పలేము డి) ఏదీకాదు

17. వివేక్‌కు అతని తల్లిదండ్రుల పెండ్లిరోజు ఆగష్ట 16 మరియు 20 మధ్య అని గుర్తు. అతని సోదరికి వారి తల్లితండ్రుల పెండ్లిరోజు సెప్టెంబర్ 18 మరియు 23 మధ్య అని గుర్తు. అయిన వివేక్ తల్లిదండ్రుల పెండ్లిరోజు ఏరోజు అవుతుంది?
ఎ) సెప్టెంబర్ 19 బి) ఆగష్ట 19
సి) చెప్పలేము డి) ఏదీకాదు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?



ఎ) 52 బి) 84 సి) 38 డి) ఏదీకాదు.

19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?

52	87	105
64	35	80
56	92	?

ఎ) 184 బి) 192 సి) 121 డి) ఏదీకాదు

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?



ఎ) 54 బి) 68 సి) 72 డి) ఏదీకాదు

(21-23)

ఎ) A,B,C,D,E మరియు F అను ఆరుగురు వ్యక్తులు వృత్తాకారంలో ఎదురెదురు ముఖాలు కనిపించేవిధంగా కూర్చొన్నారు.
బి) D అను వ్యక్తి B మరియు F లకు మధ్యలో కలడు
సి) E అను వ్యక్తి A మరియు F లకు మధ్యలో కలడు
డి) C అను వ్యక్తి B కు ఎడమవైపున కలడు.
పై సమాచారమును ఆధారముగా చేసుకొని ఈ క్రింది ప్రశ్నలకు

మెంటల్ ఎబిలిటీ

సమాధానములు తెలపండి.

21. పై సమాచారము ప్రకారం 'B' కి కుడివైపున గల వ్యక్తి ఎవరు?
ఎ) C బి) D సి) E డి) ఎవరూకాదు

22. పై సమాచారం ప్రకారం A మరియు C కి మధ్యలో ఎంతమంది వ్యక్తులు కలరు?
ఎ) ఇద్దరు బి) ఒకరు సి) ఎవరూలేరు డి) ఏదీకాదు

23. పై సమాచారం ప్రకారం F కి కుడివైపు రెండవస్థానంలో గల వ్యక్తి ఎవరు?
ఎ) C బి) A సి) D డి) ఎవరూకాదు

(24-25) భిన్నమైన దానిని తెలపండి

24. ఎ) 538 బి) 426 సి) 829 డి) 369

25. ఎ) E బి) MR సి) TN డి) HL

(26-30)



పై డయాగ్రమ్‌ను ఆధారముగా చేసుకొని ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు తెలపండి.

26. పై రేఖాచిత్రం ప్రకారం క్రికెట్ అభిమానులైన గాయకులను సూచించు అక్షరం ఏది?
ఎ) D బి) G సి) B డి) ఏదీకాదు

27. పై రేఖాచిత్రం ప్రకారం క్రికెట్ అభిమానులైన పురుషులను సూచించు అక్షరం ఏది?
ఎ) A బి) E సి) G డి) ఏదీకాదు

28. పై రేఖాచిత్రం ప్రకారం క్రికెట్ అభిమానులు మరియు గాయకులైన పురుషులను సూచించు అక్షరం ఏది?
ఎ) E బి) D సి) G డి) ఏదీకాదు

29. పై రేఖాచిత్రం ప్రకారం కేవలము క్రికెట్ అభిమానులను సూచించు అక్షరం ఏది?
ఎ) C బి) B సి) F డి) ఏదీకాదు

30. పై రేఖాచిత్రం ప్రకారం కేవలము గాయకులను సూచించు అక్షరం ఏది?
ఎ) A బి) C సి) E డి) ఏదీకాదు

31. AAF, DEG, III, POL, _____
ఎ) YUP బి) UYP సి) PYU డి) ఏదీకాదు

32. JKT, LNP, HQL, NTH, _____
ఎ) FDW బి) FWD సి) WFD డి) ఏదీకాదు

33. పదము 'REGISTRATION' లో మొదటిస్థానంలో గల అక్షరం ఏడవస్థానంలోకి, ఏడవ స్థానంలో గల అక్షరం మొదటిస్థానంలోకి రెండవస్థానంలోగల అక్షరం ఎనిమిదవస్థానంలోకి, ఎనిమిదవ స్థానంలోగల అక్షరం రెండవస్థానంలోకి ఈ విధంగా ఇవ్వబడిన పదములోని అన్ని అక్షరాలు మారినవి. మారగా ఏర్పడిన నూతనపదం ప్రకారం ఎడమనుండి ఐదవ అక్షరానికి గల నాల్గవ కుడి అక్షరం

పండిటి మీనాక్షి పవన్
రచయిత హైదరాబాద్‌లోని
పలు కోచింగ్ సెంటర్లలో
రీజనింగ్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఏది?
ఎ) A బి) G సి) S డి) ఏదీకాదు

34. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం ఎడమనుండి 12వ అక్షరానికిగల నాల్గవ కుడి అక్షరం ఏది?
ఎ) P బి) R సి) K డి) ఏదీకాదు

35. అచ్చులు తొలగించబడిన వర్ణమాల ప్రకారం ఎడమనుండి 8వ అక్షరానికి గల నాల్గవ కుడి అక్షరం ఏది?
ఎ) N బి) P సి) R డి) ఏదీకాదు

36. వర్ణమాలలోని సరిసంఖ్య అక్షరాలను తొలగించగా మిగిలిన అక్షరాలలో ఖచ్చితంగా మధ్యలో గల అక్షరం ఏది?
ఎ) M బి) N సి) K డి) ఏదీకాదు

37.



పై రేఖా చిత్రముల ప్రకారం ఆకు పచ్చ రంగు గల ముఖభాగానికి ఎదురుగా ఉండే ముఖభాగంలో గల రంగు ఏది?
ఎ) Orange బి) Pink
సి) Yellow డి) ఏదీకాదు

38.



పై రేఖాచిత్రములను ఆధారముగా చేసుకొని '5' అనే అంకె గల ముఖభాగానికి ఎదురుగా ఉండే ముఖభాగంలో గల అంకె ఏది?
ఎ) 4 బి) 6 సి) 3 డి) ఏదీకాదు

39. ఈ క్రింది పదాలను నిఘంటువు (Dictionary) ప్రకారం అమర్చిన తరువాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Party 2. Place 3. Popular 4. Purse 5. Person
ఎ) Person బి) Place సి) Party డి) Purse

40. వర్ణమాలలోని బేసిసంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలు (Small letters) గాను, సరిసంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలు (Capital letters) గాను వ్రాయడమైనది. దీని ప్రకారం డిశెంబర్ నెల యొక్క అక్షరాలు ఏవిధంగా ఉంటాయి?
ఎ) DecemBeR బి) DECemBER
సి) December డి) ఏదీకాదు

41. పదము 'INTERCHANGE' లో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు కలవు?
ఎ) ఐదు బి) తొమ్మిది సి) ఏడు డి) ఏదీకాదు.

42. పదము 'WEIGHT' లో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు కలవు?
ఎ) మూడు బి) రెండు సి) నాలుగు డి) ఏదీకాదు.

43. ఒక వరుసలో అనుపమ్ కుడి నుండి 15వ స్థానంలోను మరియు అవినాష్ ఎడమనుండి 21వ స్థానంలోను కలరు. వీరిద్దరికి ఖచ్చితంగా మధ్యలో ఆకాష్ కుడినుండి 18వస్థానంలో కలడు. అయిన ఆ వరుసలో మొత్తం సభ్యుల సంఖ్య ఎంత?
ఎ) 41 బి) 43 సి) 39 డి) ఏదీకాదు

44. ఈ క్రింది రేఖాచిత్రము నందు ఎన్ని త్రిభుజములు కలవు?



ఎ) 18 బి) 24 సి) 28 డి) ఏదీకాదు

45. ఈ క్రింది సంఖ్యలను ఆరోహణ క్రమంలో వ్రాసిన తరువాత మధ్య సంఖ్య యొక్క మధ్య అంకెను తెలపండి?
854, 392, 486, 925, 639, 548, 316
ఎ) 4 బి) 5 సి) 8 డి) ఏదీకాదు.

46. ఒక అంకె 3 కంటె పెద్దది మరియు 7 కంటె చిన్నది. అదే అంకె 5 కంటెపెద్దది మరియు 9 కంటె చిన్నది. అయిన ఆ అంకెను తెలపండి?
ఎ) 5 బి) 6 సి) 8 డి) ఏదీకాదు.

47. 1980 వ సం॥ జూలై 11వ తేదీ ఏ వారం అవుతుంది?
ఎ) శనివారం బి) గురువారం సి) శుక్రవారం డి) ఏదీకాదు.

సమాధానాలు

1) ఎ 2) బి 3) బి 4) ఎ 5) సి 6) ఎ 7) ఎ 8) సి 9) ఎ 10) బి 11) ఎ 12) డి 13) ఎ 14) సి 15) డి 16) బి 17) సి 18) ఎ 19) సి 20) ఎ 21) బి 22) సి 23) బి 24) సి 25) బి 26) ఎ 27) బి 28) సి 29) సి 30) బి 31) ఎ 32) బి 33) బి 34) సి 35) బి 36) ఎ 37) ఎ 38) సి 39) బి 40) ఎ 41) బి 42) ఎ 43) ఎ 44) సి 45) ఎ 46) బి 47) సి

జనరల్ స్టడీస్

1. కింది వానిలో సరైనది ఏది?
1) భారత జాతీయ కాంగ్రెస్ లార్డ్ డఫ్రిన్ కాలంలో ఏర్పడింది
2) 1901లో భారత పురావస్తు శాఖను లార్డ్ కర్జన్ ఏర్పాటు చేశాడు
3) క్విట్ ఇండియా ఉద్యమ తీర్మానాన్ని బొంబాయి సమావేశంలో ప్రవేశపెట్టారు. ఈ కాలంలో గవర్నర్ జనరల్ లార్డ్ లిన్‌లిత్ గో
4) పైవన్నీ సరైనవే

2. వర్షం నీటికంటే నదీజలం కఠినంగా ఉండటానికి కారణం?
1) నది నీరు ఎల్లప్పుడు ప్రవహిస్తుంటుంది
2) వాతావరణ ప్రభావం వల్ల
3) కాల్షియం, మెగ్నీషియం లవణాలు ఉండటంవల్ల
4) సోడియం క్లోరైడ్ ఉండటంవల్ల

3. మానవ శరీరంలో అధికంగా ఉన్న మూలకం?
1) కార్బన్ 2) కాల్షియం
3) నైట్రోజన్ 4) ఆక్సిజన్

4. ఆస్పత్రుల్లో శ్వాసక్రియకు ఉపయోగించే ట్యూబుల్లో ఆక్సిజన్‌తోపాటు ఉండే వాయువు ఏది?
1) నైట్రోజన్ 2) హీలియం
3) ఆర్గాన్ 4) కార్బన్ డై ఆక్సైడ్

5. ఫ్లోరొసెంట్ ట్యూబుల్లో సాధారణంగా కింది వానిలో దేనిని ఉపయోగిస్తారు?
1) సోడియం ఆక్సైడ్, ఆర్గాన్
2) సోడియం ఆవిరి, నియాన్
3) మెర్క్యూరీ ఆవిరి, ఆర్గాన్
4) మెర్క్యూరిక్ ఆక్సైడ్, నియాన్

6. మానవ శరీరంలో వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడేవి?
1) డీ ఆక్సీరైబో న్యూక్లిక్ యాసిడ్2) కార్బొహైడ్రేట్లు
3) ఎంజైములు 4) ప్రతిరక్షకాలు

7. కింది వాటిలో ఏ పదార్థానికి మంటలు అంటుకునే స్వభావం తక్కువగా ఉంటుంది?
1) నైలాన్ 2) టెరికాటన్
3) నూలు 4) పాలిస్టర్

8. కింది వాటిలో దేనిలో ఇనుము అధికంగా లభిస్తుంది?
1) పాలు 2) పచ్చని కూరగాయలు
3) గుడ్డు 4) చిక్కుళ్లు

9. సోడియం బై కార్బొనేట్‌ను అగ్నిమాపక నిరోధకంగా ఉపయోగించటానికి కారణం?
1) వేడిచేసినపుడు వెలువడిన కార్బన్ డయాక్సైడ్ మంటలను ఆర్పును
2) మంటలపై గొంగళిగా పనిచేస్తుంది
3) నీటిని విడుదల చేసి మంటలను ఆర్పుతుంది
4) ఏదీ కాదు

10. ఎలక్ట్రిక్ బల్బులో ఉష్ణోగ్రత 2700సి ఉన్నప్పటికి ఫిలమెంటు మండిపోదు. కారణం?
1) ఫిలమెంటు మంటలకు నిరోధకంగా పనిచేస్తుంది
2) దహనానికి అవసరమయ్యే ఆక్సిజన్ బల్బులో ఉండదు
3) దీనిని అలోహ పదార్థంతో తయారు చేస్తారు
4) ఏదీకాదు

11. అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సెప్టెంబర్ 8కాగా జాతీయ విద్యా దినోత్సవంగా 11 నవంబర్‌ను ఎందుకు నిర్వహిస్తారు?
1) మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతికి గుర్తుగా
2) మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతికి గుర్తుగా
3) సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతికి గుర్తుగా
4) ఎపిజె అబ్దుల్ కలాం జయంతికి గుర్తుగా

12. ఒక బిట్(Bit)కి ఎన్ని బైట్(Byte)లు?
1) 1024 2) 8 3) 24 4) 1008

13. కింద పేర్కొన్న 'గ్రంథాలు- రచయితలు'లో తప్పుగా ఉన్నది ఏది?
1) ఎ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్- స్టీఫెన్ హాకింగ్
2) భారత్ భారతి- మైథిలీ శరణ్ గుప్తా
3) దేవదాస్- శరత్‌చంద్ర ఛటర్జీ
4) ది గైడ్- ఆర్.కె. నారాయణన్

14. ఈ కింద 'నినాదాలు-ఇచ్చిన వ్యక్తులు'లో సరిగా జతపరచినది ఏది?
1) ఢిల్లీ చలో, జైహింద్- సుభాష్ చంద్ర బోస్
2) ప్రతి కంటి నుంచి కారే కన్నీరు తుడవడమే నా అంతిమ లక్ష్యం- జవహర్‌లాల్ నెహ్రూ
3) నాకు రక్తాన్ని ఇవ్వండి; మీకు స్వాతంత్ర్యం ఇస్తాను- సుభాష్ చంద్ర బోస్ 4) పైవన్నీ సరైనవే

15. ప్రపంచంలో అతి పెద్ద మంచి నీటి సరస్సు 'లేక్ సుపీరియర్'. అతి పెద్ద ఉప్పు నీటి సరస్సు ఏది?
1) బైకాల్ 2) కాస్పియన్ సీ
3) టిటికాకా 4) కొల్లేరు

16. కింది నగరాలు- సమీపంలోని నదులలో సరిగా జతపరచినది ఏది?
1) సంబల్‌పూర్- మహానది
2) జమ్‌షెడ్‌పూర్- సువర్ణరేఖ
3) సూరత్- తపతి 4) పైవన్నీ సరైనవే

17. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొడవైన రహదారి ఏది?
1) ఎన్‌హెచ్-7(వారణాసి నుంచి కన్యాకుమారి వరకు)
2) ఎన్‌హెచ్-5(చెన్నయి నుంచి కోల్‌కతా వరకు)
3) ఎన్‌హెచ్-9(పుణె నుంచి విజయవాడ వరకు)
4) ఎన్‌హెచ్-4(థానే నుంచి చెన్నయి వరకు)

18. కింది నగరాలు- అక్కడ గల ప్రసిద్ధిపొందిన పరిశ్రమలలో తప్పుగా జతపరిచినది ఏది?
1) చికాగో(అమెరికా)- మాంసాన్ని ష్వాక్ చేసే పరిశ్రమ
2) న్యూ ఆర్లియాన్స్(అమెరికా)- పత్తి మార్కెట్
3) డెట్రాయిట్(అమెరికా)- ఫోర్డ్ కార్ల ఉత్పత్తి కేంద్రం
4) బాకైనకేన్(మెక్సికో)- ప్రపంచ అందాల పోటీల కేంద్రం

19. ఒలింపిక్ క్రీడల నినాదం 'సైటస్, ఆల్టిస్, ఫోర్టిస్'ను ఇచ్చిన వారు?
1) ఫాదర్ డిడన్ 2) పెయిరీ డి కోబర్టీన్
3) దిమిత్రియాస్ వికెలాస్ 4) పై వారంతా

20. కింది క్రీడాకారుల్లో బెస్టుల్లో పదివేల కన్నా ఎక్కువ పరుగులు చేయని వారెవరు?
1) బ్రియాన్ లారా 2) స్టీవ్ వా
3) ఇంజమామ్ ఉల్‌హక్ 4) అలెన్ బోర్డర్

21. డమ్మి, డైమండ్, రివోక్, డీలర్, స్పేడ్ మొదలైన పదాలు ఏ క్రీడలో ఉపయోగిస్తారు?
1) పోలో 2) బ్రిడ్జ్ 3) స్క్వాష్ 4) గోల్ఫ్

22. 'విద్యుత్ కేంద్రాలు-రాష్ట్రాలు'లో తప్పుగా జతపరిచినది ఏది?
1) నరోరా- ఉత్తరప్రదేశ్ 2) రావత్‌భాటా- రాజస్థాన్
3) తారాపూర్- పంజాబ్ 4) కల్పక్కం- తమిళనాడు

23. భారతదేశంలో తొలిసారిగా 'వైర్‌లెస్ ఇంటర్నెట్ కనెక్టివిటీ' పొందిన నగరం ఏది?
1) బెంగళూరు 2) పాలక్కాడ్
3) మలప్పురం 4) మైసూర్

24. శాంతి, అంతర్జాతీయ అవగాహనకు ఇచ్చే 25 లక్షల రూపాయల నగదు బహుమతి గల 'జవహర్ లాల్ నెహ్రూ అంతర్జాతీయ అవగాహన అవార్డు'ను తొలిసారిగా పొందినదెవరు?
1) యూథాంట్ (మయన్మార్)
2) జూలియస్ కె. నైరెరి (టాంజానియా)
3) శంకర్ కురుప్ (భారత్)
4) గోచోక్ టాంగ్ (సింగపూర్)

25. భారతదేశపు మూడో గూఢాచార యుద్ధనౌక ఐఎన్ఎస్ సహ్యాద్రి. తొలి గూఢాచార యుద్ధ నౌక ఏది?
1) ఐఎన్ఎన్- సాత్పూరా 2) ఐఎన్ఎస్- శివాలిక్
3) ఐఎన్ఎన్- విక్రాంత్ 4) ఐఎన్ఎస్- విరాట్

26. గాలిలో ఉన్న తేమ ఎలా ప్రవర్తిస్తుంది?
1) కండక్టర్ 2) సెమీ కండక్టర్
3) యానకం 4) ఏదీకాదు

27. మానవుడి మెదడులోని విద్యుదావేశాలను నమోదు చేసే పరికరం ఏది?
1) ఎలక్ట్రోకార్డియో గ్రాఫ్
2) ఎలక్ట్రో ఎన్‌సెఫలో గ్రాఫ్
3) సిగ్మోమీటర్ 4) ప్లేనో మీటర్

28. మోటారు వాహనాల హెడ్‌లైట్లలో వాడే దర్పణం ఏది?
1) సమతల దర్పణం 2) పారదర్శక దర్పణం
3) పుటాకార దర్పణం 4) కుంభాకార దర్పణం

29. ఆక్సీకరణం, క్షయకరణం మొదలైన రసాయన క్రియల్లో వేటిని ఉత్ప్రేరకాలుగా వాడుతారు?
1) పరశ్రావ్యాలు 2) అతి ధ్వనులు
3) గామా కిరణాలు 4) ఎక్స్ కిరణాలు

30. ఎలక్ట్రిక్ హీటర్‌లోని ఎలిమెంట్‌ను ఏ మిశ్రమ లోహంతో తయారుచేస్తారు?
1) నిక్రోమ్(నికెల్+క్రోమియం)
2) టంగ్‌స్టన్ + రాగి
3) బిస్మత్+తగరం 4) ఏదీకాదు

31. కింది వాటిలో 6వ షెడ్యూల్‌కు సంబంధించింది ఏది?
1) ఓటింగ్ వయస్సు తగ్గించటం
2) మిజోరాం, త్రిపుర గవర్నర్లకు విచక్షణాధికారాలు ఇవ్వటం
3) స్థానిక సంస్థలు పన్ను వసూలు అధికారాలు
4) గూర్ఖాహిల్ కౌన్సిల్ ఏర్పాటు

32. కింది వాటిలో రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పాటు చేయనిది ఏది?
1) ఆదేశిక సూత్రాలు 2) ప్రాథమిక విధులు
3) ప్రాథమిక హక్కులు 4) ఏదీ కాదు

33. మొదటిసారిగా ప్రజాప్రాతినిధ్యానికి అవకాశం కల్పించిన ఇండియా కౌన్సిల్ చట్టాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు...?
1) 1909 2) 1861 3) 1982 4) 1919

34. భారత రాజ్యాంగంలో 42వ రాజ్యాంగ సవరణ ప్రాముఖ్యం ఏమిటి?
1) ప్రాథమిక హక్కులకు ఆదేశిక సూత్రాలపై ఆధిక్యం కల్పించింది
2) ఆదేశ సూత్రాలకు, ప్రాథమిక హక్కులపై ఆధిక్యం కల్పించింది
3) జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించింది
4) సిక్కింకు రాష్ట్ర హోదా కల్పించింది

35. రాజ్యాంగంలో ఏ సవరణ ప్రకారం ప్రాథమిక హక్కులకు సంబంధించి ఏభాగాన్నయినా సవరించే అధికారం పార్లమెంటుకు ఇచ్చారు?
1) 23వ రాజ్యాంగ సవరణ
2) 24వ రాజ్యాంగ సవరణ
3) 44వ రాజ్యాంగ సవరణ
4) 56వ రాజ్యాంగ సవరణ

36. జూలై 1954లో ఏ ప్రాంతాన్ని భారత సైన్యాలు అతిక్రమించాయని చైనా నిందించింది?
1) అక్సాయ్ చిన్ 2) బొమిడిలా పాస్
3) బారాహుటి 4) పైవన్నీ

37. పంచవర్ష ప్రణాళిక భావమును ప్రవేశ పెట్టింది ఎవరు?
1) లార్డ్ మౌంట్ బాటన్ 2) జవహర్ లాల్ నెహ్రూ
3) ఇందిరాగాంధీ 4) లాల్‌బహదూర్ శాస్త్రి

38. భారత్‌కు చెందిన విజయ లక్ష్మీ పండిట్ ఐక్యరాజ్య సమితి సాధారణ సభకు ఎన్నో అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు?
1) రెండు 2) నాలుగు
3) ఆరు 4) ఎనిమిది

39. భారత జాతీయవాదులు 'చైనా డే'ను ఏ సంవత్సరం జరుపుకొన్నారు?
1) 1931 2) 1932 3) 1933 4) 1936

40. భారత, చైనా యుద్ధానంతరం ఏ భారత నాయకుడు అలీన విధానం నుంచి పైదొలగి పాశ్చాత్య ప్రపంచానికి సన్నిహితంగా మెలగాలని వాదించారు?
1) సి. రాజగోపాల చారి 2) జాన్ మథాయ్
3) జె.బి.కృపలానీ 4) ఎవరూ కారు

41. ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్స్ ఏర్పరచాలని ఏ కమిటీ సూచించింది?
1) దత్ కమిటీ 2) టాటా కమిటీ
3) బిర్లా కమిటీ 4) కార్వే కమిటీ

42. 4 జులై, 2005 టెంపుల్-1 తోక చుక్కను ఢీకొట్టిన 'నాసా'కు చెందిన మిషన్ ఏది?
1) డీప్ ఇంపాక్ట్ 2) స్టార్‌డస్ట్
3) స్కార్ట్-1 4) గెలీలియో

43. దేశంలోని ముస్లిమ్‌ల స్థితిగతుల అధ్యయనానికి ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీకి ఎవరు నేతృత్వం వహించారు?
1) ఎం.ఎస్. సిద్దీఖీ 2) సూరజ్ భాన్
3) కున్వర్ సింగ్ 4) రాజేందర్ సచార్

44. 1948లో హైదరాబాద్ సంస్థాన విముక్తి కోసం జనరల్ జె.ఎన్. చౌదరి నేతృత్వంలో భారత ప్రభుత్వం జరిపిన సైనిక చర్య పేరు?
1) ఆపరేషన్ లోటస్ 2) ఆపరేషన్ పోలో
3) ఆపరేషన్ రైనో 4) ఆపరేషన్ ఫెయిత్

పోటీపరీక్షల ప్రత్యేకం

45. 'దేశాలు- జాతీయ చిహ్నాలు'లో తప్పుగా జతపరిచిన వాటిని గుర్తించండి?
1) జపాన్- క్రిసంథమమ్
2) అమెరికా- గోల్డన్ రాడ్, బ్లూ ఈగిల్
3) ఇరాన్- రోజ్ 4) బంగ్లాదేశ్- వైట్ లిల్లీ

46. దేని ఉత్పత్తిలో స్వయం పోషకత్వం సాధించడానికి 'ఎల్లో రెవల్యూషన్' ఉద్ఘేశించారు?
1) నూనె గింజలు 2) గోధుమ
3) కాయధాన్యాలు 4) వస్తువులు

47. భారతదేశంలోని రైతులలో ఎంత శాతం మంది హెక్టారు లేదా అంత కన్నా తక్కువ విస్తీర్ణం గల వ్యవసాయ భూమిని కలిగి ఉన్నారు?
1) 40 శాతం 2) 30 శాతం
3) 60 శాతం 4) 70 శాతం

48. కోరమాండల్ తీరం ఏయే రాష్ట్రాల్లో ఉంది?
1) ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా
2) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
3) తమిళనాడు, కేరళ 4) కర్ణాటక, మహారాష్ట్ర

49. తూర్పు తీర మైదానంతో పోల్చితే పశ్చిమ తీర మైదానం?
1) ఇరుకుగా ఉంటుంది 2) విశాలంగా ఉంటుంది
3) సమానంగా ఉంటుంది 4) పైవేవీ కావు

50. 'ఖయి' అనే వాయిద్యాన్ని ఎవరు కనిపెట్టారు?
1) అమీర్ ఖుస్రూ 2) అబుల్ ఫజల్
3) బదౌని 4) ఎవరూ కారు

51. అలీన విధానాన్ని 'అనైతిక తటస్థత'గా కింది వారిలో ఎవరు నిందించారు?
1) జాన్.ఎఫ్. డల్లాస్ 2) స్టాలిన్ 3) ట్రూమన్ 4) ఎవరూ కారు

52. కాశ్మీర్ సమస్యపై భారత్‌కు ఏ సంవత్సరం నుంచి రష్యా తన మద్దతు తెలుపుతోంది?
1) 1950 2) 1955 3) 1960 4) 1962

53. భారతదేశం ఏ సంవత్సరంలో చైనాను అధికారికంగా గుర్తించింది?
1) 1 డిసెంబర్ 1949 2) 30 డిసెంబర్ 1949
3) 1 డిసెంబర్ 1950 4) 30 డిసెంబర్ 1950

54. పంచశీల ఒప్పందంలోని అయిదు సూత్రాలలో లేని దానిని గుర్తించండి?
1) పరస్పర దురాక్రమణ లేకుండడం
2) ఒకరి అంతర్గత వ్యవహారాలలో మరొకరు జోక్యం చేసుకోకపోవడం
3) శాంతియుత సహజీవనం
4) వివాదాస్పద ప్రాంతాల్లో సైన్యాన్ని సంయుక్తంగా మోహరించడం

55. జాతీయం చేసిన తర్వాత ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఏమని వ్యవహరిస్తున్నారు?
1) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
2) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
3) బ్యాంక్ ఆఫ్ ఇండియా 4) ఇండియన్ బ్యాంక్

56. ఇండియాలో అత్యధికంగా ఆహారధాన్యాలు ఉత్పత్తి చేసే రాష్ట్రం ఏది?
1) హర్యానా 2) పంజాబ్ 3) రాజస్థాన్ 4) ఉత్తరప్రదేశ్

57. కార్గిల్‌ఫుడ్స్ బహుళ దేశీయ కంపెనీని ఏ స్థానిక భారతీయ కంపెనీ కొనుగోలుచేసింది?
1) దాబర్ 2) బ్రిటానియా 3) పార్లే4) ఫారెక్ ఫుడ్స్

58. ఫెడరల్ రిజర్వ్ అనేది ఏ దేశ కేంద్ర బ్యాంక్?
39. 'స్టాక్ హోం' నగరాన్ని వెనిస్ ఆఫ్ ద నార్త్‌గా పిలుస్తారు. అయితే వెనిస్ ఆఫ్ ద ఈస్ట్‌గా ఏ నగరాన్ని వ్యవహరిస్తారు?
1) అలపూజ(కేరళ) 2) కొచ్చిన్(కేరళ)
3) ఒసాకా(జపాన్) 4) ఆక్లాండ్(న్యూజీలాండ్)
40. 2001-జనాభా లెక్కల ప్రకారం కింద జతపరిచిన వాటిలో తప్పుగా ఉన్నదానిని గుర్తించండి?
1) అత్యధిక జనాభా గల రాష్ట్రం- ఉత్తరప్రదేశ్
2) అత్యధిక జనసాంద్రత గల రాష్ట్రం- పశ్చిమ బెంగాల్
3) అత్యధిక అక్షరాస్యత గల రాష్ట్రం-కేరళ
4) అత్యధిక వైశాల్యం గల రాష్ట్రం- మధ్యప్రదేశ్
41. చీప్ మని అంటే ఏమిటి?
1) డబ్బు విలువను పోగొట్టుకోవడం
2) సంపాదించకుండానే వచ్చిన డబ్బు
3) ద్రవ్యోల్బణం ద్వారా డబ్బు విలువను కోల్పోవడం
4) బ్యాంకుల ద్వారా పరపతి చాలా తేలికగా దొరకడం
42. ప్రపంచంలో క్రూడ్ ఆయిల్ నిక్షేపాలు ఎక్కడ అత్యధికంగా ఉన్నాయి?
1) ఇరాక్ 2) యు.ఎ.ఇ
3) యు.ఎస్.ఎ 4) సౌదీ అరేబియా
43. భారతదేశ విస్తీర్ణంలో నికర సాగు ఎంత?
1) 30 శాతం 2) 40 శాతం
3) 45 శాతం 4) 60 శాతం
44. స్థూలమైన పంట విస్తీర్ణానికి, వత్తిన విస్తీర్ణానికి మధ్య గల వ్యత్యాసం దేన్ని సూచిస్తుంది?
1) వ్యవసాయయోగ్యమైన విస్తీర్ణం
2) సాగు చేయదగిన విస్తీర్ణం
3) ఒకసారి కన్నా ఎక్కువ సార్లు విత్తిన విస్తీర్ణం
4) బంజరు విస్తీర్ణం
45. కింది వాటిలో పంటల సాంద్రతను సూచించే ఉత్తమ సూత్రం ఏది?
1) నికరంగా విత్తిన విస్తీర్ణం/దేశం మొత్తం విస్తీర్ణం x100
2) స్థూలపు పంట విస్తీర్ణం/నికరంగా విత్తిన విస్తీర్ణం x100
3) నికరంగా విత్తిన విస్తీర్ణం/దేశం విస్తీర్ణం x100
4) స్థూలపు పంట విస్తీర్ణం/నికరంగా విత్తిన విస్తీర్ణంx 100
46. భారతదేశంలో సగటు భూ కమత పరిమాణం ఎంత?
1) హె క్టారు 2) 1)7 హెక్టార్లు
3) 3)3 హెక్టార్లు 4) 2)5 హెక్టార్లు
47. భారతదేశంలోని రైతులలో ఎంత శాతం మంది హెక్టారు లేదా అంత కన్నా తక్కువ విస్తీర్ణం గల వ్యవసాయ భూమిని కలిగి ఉన్నారు?
1) 40 2) 30 3) 60 4) 70
48. కోరమాండల్ తీరం ఏయే రాష్ట్రాల్లో ఉంది?
1) ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా 2) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
3) తమిళనాడు, కేరళ 4) కర్ణాటక, మహారాష్ట్ర
49. తూర్పు తీర మైదానంతో పోల్చితే పశ్చిమ తీర మైదానం?
1) ఇరుకుగా ఉంటుంది 2) విశాలంగా ఉంటుంది
3) సమానంగా ఉంటుంది 4) పైవేవీ కావు
50. 'ఖయి' అనే వాయిద్యాన్ని ఎవరు కనిపెట్టారు?
1) అమీర్ ఖుస్రూ 2) అబుల్ ఫజల్
3) బదౌని 4) ఎవరూ కారు
51. ఉత్తర భారతదేశంలో కన్పించే 'ధండ్'అనేవి?
1) అగాధాలు 2) క్షార సరస్సులు
3) మంచినీటి సరస్సులు 4) పైవేవీ కావు
52. భారతదేశం 'తీన్‌బీగా' అనే ప్రాంతాన్ని 999 సంవత్సరాలు ఏ దేశానికి లీజుకు ఇచ్చింది?
1) శ్రీలంక 2) మయన్మార్
3) మాల్దీవులు 4) బంగ్లాదేశ్
53. ద్వీపకల్prప ప్రాంతంలో జల విభాజక క్షేత్రంగా పనిచేస్తున్నది ఏది?
1) పశ్చిమ కనుమలు 2) తూర్పు కనుమలు
3) 1, 2 4) కర్ణాటక పీఠభూమి
54. తూర్పు కనుమలు ఏ శిలలతో ఏర్పడినవి?
1) అవక్షేప శిలలు
2) పురాతన గ్రానైట్, నీస్
3) అగ్ని శిలలు 4) చార్నోక్కైట్, ఖోండలైట్
55. పశ్చిమ కనుమలు ఏ శిలలతో ఏర్పడ్డాయి?
1) చార్నోక్కైట్, ఖోండలైట్ 2) అవక్షేప శిలలు
3) పురాతన నీస్, గ్రానైట్ 4) బసాల్ట్
56. తూర్పు తీర మైదాన ఉత్తర భాగాన్ని ఏ పేరుతో వ్యవహరిస్తున్నారు?
1) కళింగ తీరం 2) కోరమాండల్ తీరం
3) సర్కారు తీరం 4) కెనరా తీరం
57. తూర్పు తీర దక్షిణ భాగాన్ని ఏ పేరుతో వ్యవహరిస్తారు?
1) కళింగ తీరం 2) కోరమాండల్ తీరం
3) సర్కారు తీరం 4) కెనరా తీరం
58. ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
1) కళింగ తీరం 2) కెనరా తీరం
3) కొంకణ తీరం 4) సర్కారు తీరం
59. మరాఠా సామ్రాజ్యం 18వ శతాబ్దంలో పతనం కావడానికి కారణాలు ఏమిటి?
1) సరైన ఆర్థిక విధానం లోపించడం
2) ప్రజలను ఏకీకృతం చేయడంలో విఫలం చెందడం
3) జాగీర్దారీ వ్యవస్థను పునఃప్రతిష్ఠించడం
4) పైవన్నీ
60. భిత్తూర్‌లో 30 సంవత్సరాలు బ్రిటిష్ సంరక్షణలో గడిపిన చివరి పీష్వా ఎవరు?
1) రెండో బాజీరావు 2) ఒకటో మాధవ రావు
3) నారాయణ్ రావు 4) మాధవరావు నారాయణ్

– జికెకె

జనరల్ స్టడీస్

పోటీ పరీక్షల ప్రత్యేకం

సమాధానాలు

1)2 2)3 3)2 4)3 5)4 6)1 7)4 8)2 9)1 10)2 11) 2 12) 3 13) 4 14) 2 15) 3 16) 4 17) 3 18) 2 19) 1 20) 2 21) 2 22) 3 23)2 24)2 25)3 26) 3 27) 4 28) 4 29) 3 30) 4 31)1 32)2 33)2 34)4 35)1 36)3 37)1 38)2 39)1 40)4 41)4 42)4 43)3 44)1 45)4 46)2 47)1 48) 2 49) 1 50)1 51)2 52)4 53)1 54)4 55)3 56)1 57)2 58)4 59)4 60)1

1. భారతదేశంలో పదేళ్లుగా రిజర్వాయర్లలో ఏటా నిల్వ చేసిన నీటి సగటు ఎంత?
1) 00.25 బి.సి.ఎం 2)151.77 బి.సి.ఎం
3) 89.84 బి.సి.ఎం 4) 115.23 బి.సి.ఎం

2. 1951లో 22.6 మి.హె.ల భూమికి నీటిపారుదల సౌకర్యం ఉండేది. అదే 2010 సంవత్సరంలో ఎంత ఉంది?
1) 54 మి.హె 2) 108.2 మి.హె
3) 216 మి. హె 4) 180.2 మి. హె

3. ప్రపంచ గేదెల్లో భారత దేశంలో ఉన్నవి ఎంత శాతం?
1)17 శాతం 2)27శాతం 3)47 శాతం 4)57 శాతం

4. తెహ్రీ డ్యామ్ ఏ నదిపై నిర్మించారు?
1) గంగా 2) కోసి 3) భగీరథీ 4) గగ్రా

5. కింది వానిని సరిగా జతపరుము?
1) సబర్మతీ ఎ) గుజరాత్
2) చంబల్ బి) మధ్యప్రదేశ్
3) తుంగభద్ర సి) పంజాబ్
4) భాక్రానంగల్ డి) కర్ణాటక
1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-ఎ, 2-బి, 3-డి,4-సి
3) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
4) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

6. సర్దార్ సరోవర్ ప్రాజెక్టు ఎక్కడ ఉంది?
1) మధ్యప్రదేశ్ 2) గుజరాత్
3) ఉత్తరప్రదేశ్ 4) బీహార్

7. జార్ఖండ్‌లోని సింగ్‌భమ్, జాదుగూడ దేనికి ప్రసిద్ధి చెందాయి?
1) మోనజైట్ నిల్వలకు 2) యురేనియం నిల్వలకు
3) సీసం నిల్వలకు 4) వెండి నిల్వలకు

8. పాలరాయి ఎక్కువగా లభించే రాష్ట్రం ఏది?
1)రాజస్థాన్ 2)గుజరాత్ 3)జార్ఖండ్ 4)ఉత్తరప్రదేశ్

9. ఎక్కువ అటవీ విస్తీర్ణం ఆధారంగా కింది రాష్ట్రాలను వరస క్రమంలో పెట్టండి?
1) మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, అరుణాచల్‌ప్రదేశ్
2) మధ్యప్రదేశ్,అరుణాచల్‌ప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్
3) మధ్య ప్రదేశ్,మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్
4)మధ్యప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర

10. జనాభా పరిణామ సిద్ధాంతాన్ని పరిచయం చేసినవారు ఎవరు?
1) మాల్తస్ 2) ఆడంస్మిత్
3) ఎఫ్.డబ్ల్యూ.నోటస్టెయిన్ 4) మార్క్స్

11. జనాభా విజృంభణ అంటే ఏమిటి?
1) జననాల రేటు, మరణాల రేటు అధికం
2) జననాల రేటు ఎక్కువ, మరణాల రేటు తక్కువ
3) జననాల రేటు తక్కువ, మరణాల రేటు ఎక్కువ
4) ఏదీ కాదు

12. జనాభా పరిణామ సిద్ధాంతంలోని దశలు ఎన్ని?
1) 1 2) 3 3) 4 4) 5

13. అభివృద్ధి చెందుతున్న దేశాలు జనాభా సమస్యను ఎదుర్కొనడానికి కారణం ఏమిటి?
1) జనన, మరణాల రేట్లు ఎక్కువగా ఉండడం
2) జననాల రేట్లు ఎక్కువ, మరణాల రేట్లు తక్కువగా ఉండటం
3) కుటుంబ నియంత్రణ లేకపోవడం
4) ఏదీకాదు

14. డెమోగ్రఫీ ఇండియా పత్రికను ప్రచురించేది ఎవరు?
1) భారత జనాభా అధ్యయన సంఘం
2) ఎన్. ఎస్. ఎస్.ఒ 3) సి.ఎస్.ఒ
4) భారత జనాభా లెక్కల కమిషనర్

15. భారతదేశంలో 1951-1981 మధ్య కాలంలో జనాభా వృద్ధి ఎలా ఉంది?
1) స్థిరవృద్ధి 2) అధిక వృద్ధి
3) తగ్గుదలతో అధిక వృద్ధి 4) వృద్ధి లేదు

16. 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రపంచ జనాభాలో భారత జనాభా ఎంత?
1) 17.5 శాతం 2) 18.1 శాతం
3) 16.5 శాతం 4) 27.5 శాతం

17. 2001 జనాభా లెక్కల ప్రకారం ఆరు సంవత్సరాల్లోపు వయసు కల వారి లింగ నిష్పత్తి 927:1000 కాగా, 2011 జనాభా లెక్కల ప్రకారం ఎంత?
1) 940:1000 2) 914:1000
3) 382:1000 4) 930: 1000

18. 2011 జనాభా లెక్కల ప్రకారం కింది వానిలో తప్పుగా జతపరచినది ఏది?
1) అత్యధిక జనాభా గల రెండో రాష్ట్రం -బీహార్
2) తక్కువ జనసాంద్రత గల రాష్ట్రం- అరుణాచల ప్రదేశ్
3) అధిక జనసాంద్రత గల కేంద్రపాలిత ప్రాంతం-ఢిల్లీ
4) దశాబ్ద వృద్ధి ఎక్కువ గల రాష్ట్రం- మేఘాలయ

19. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న డామన్, డయ్యు కేంద్రపాలిత ప్రాంతంలో లింగ నిష్పత్తి ఎంత?
1) 877:1000 2) 678: 1000
3) 775: 1000 4) 768: 1000

20. కింది వానిలో ఎక్కువ అక్షరాస్యత కల రాష్ట్రం ఏది?
1) అరుణాచల్ ప్రదేశ్ 2) మిజోరాం
3) రాజస్థాన్ 4) బీహార్

21. అరవై ఏళ్లుగా ఇండియా జాతీయాదాయంలో వ్యవసాయ రంగం వాటా గణనీయంగా తగ్గింది. ఐతే వ్యవసాయ రంగం పై ఆధారపడిన జనాభా---
1) సమానంగా తగ్గింది 2) అదే స్థాయిలో తగ్గలేదు
3) పెరిగింది 4) బాగా పెరిగింది

22. భారత జనాభా వృద్ధి తక్కువగా సమోదైన దశాబ్దం ఏది?
1) 1971-1981 2) 1981-1991
3) 1991-2001 4) 201-2011

23. ఎక్కువ జనాభా ఆధారంగా కింది దేశాలను వరస క్రమంలో రాయండి?
1) ఇండియా, యు.ఎస్.ఎ, ఇండోనేషియా, బ్రెజిల్
2) ఇండియా, ఇండోనేషియా, యు.ఎస్.ఎ, బ్రెజిల్
3) ఇండియా, బ్రెజిల్, యు.ఎస్.ఎ, ఇండోనేషియా
4) ఇండియా, యు.ఎస్.ఎ, బ్రెజిల్, ఇండోనేషియా

24. 1991-2001తో పోల్చినపుడు 2001-2011 మధ్య కాలంలో తక్కువ జనాభా వృద్ధిని నమోదు చేసిన రాష్ట్రాలు ఏవి?
1) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ 2) బీహార్, మహారాష్ట్ర
3) పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ 4) పైవన్నీ

25. కింది వానిలో తక్కువ దశాబ్ద జనాభా వృద్ధి నమోదైన రాష్ట్రం ఏది?
1) కేరళ 2) ఆంధ్రప్రదేశ్ 3) గోవా 4) మేఘాలయ

26. కింది వానిలో సరి కానిది ఏది?
1) బ్రిటీష్ వారు రాకపూర్వం భారత దేశ గ్రామాలు స్వయం సమృద్ధితో ఉండేవి
2) బ్రిటీష్ వారు రాకపూర్వం పట్టణాలు అనేక వృత్తులకు వాణిజ్యానికి నిలయంగా ఉండేవి
3) భారత చేనేత వస్త్రాలకు ప్రపంచ మార్కెట్ ఉంది
4) బ్రిటీష్ వారు రాకపూర్వం భారతీయ గ్రామాలకు బయటి ప్రపంచంతో విస్తృత సంబంధాలు ఉండేవి

27. కింది వానిలో సరిగా జతపరిచినది ఏది?
1) బెనారస్ - చీరలు 2) ఢాకా- మస్లిన్‌లు
3) బెంగాల్- కానీకోన్లు 4) పైవన్నీ

28. భారత మస్లిన్‌లను ఏదేశంలో గాంగెటికా అని పిలుస్తారు?
1) ఈజిప్ట్ 2) గ్రీకు 3) రోమ్ 4) ఇంగ్లాండ్

29. బ్రిటీష్ వారు రాకపూర్వం ఏ ప్రదేశం శాలువాలకు ప్రసిద్ధి చెందింది?
1) కాశ్మీర్ 2)లూథియానా 3) 1,2 4) పైవేవీ కాదు

30. కింది వాటిలో తప్పుగా జతపరిచినది ఏది?
1) లక్నో- బింజెన్‌లు 2) అహ్మదాబాద్ - దుప్పట్లు
3) ముషీరాబాద్ - అంచువస్త్రాలు
4) నాగ్ పూర్ - రాగిపనిముట్లు

31. భారతదేశ పాలన బ్రిటీష్ రాణి ఆధిపత్యంలోకి ఎప్పుడు వెళ్లింది?
1) 1758 2) 1858 3) 1658 4) 1765

32. బ్రిటీష్ వారు భారతదేశానికి వచ్చిన కొత్తలో స్థానిక వస్తువులకు బదులుగా ఏమి ఇచ్చేవారు?
1) పౌండ్ స్టెర్లింగ్‌లు 2) బంగారం
3) యంత్రాలు 4) పైవన్నీ

33. బ్రిటీష్ పాలనలో జరిగిన మార్పు ఏది?
1) హస్తకళలు, చేతివృత్తులు డిమాండ్ కోల్పోయాయి
2) వ్యవసాయంపై ఒత్తిడి పెరిగింది
3) గ్రామీణీకరణ పెరిగింది 4) పైవన్నీ జరిగాయి

34. భారతీయ ముడి పదార్థాల ఎగుమతికి బ్రిటీష్ వస్తువులు మన దేశంలో విస్తరించడానికి తోడ్పడిన ప్రధాన అంశం ఏది?
1) స్థానిక పాలకుల విధానాలు
2) బ్రిటీష్ విద్యా విధానం
3) రవాణా సౌకర్యాల విస్తరణ 4) పైవన్నీ

35. బ్రిటీష్ వాణిజ్య విధానంలో ముఖ్యాంశం ఏమిటి?
1) భారతీయ వస్తువుల దిగుమతిపై అధిక సుంకాలు
2) బ్రిటన్ వస్తువుల స్వేచ్ఛా ఎగుమతులు
3) పై రెండూ 4) అధిక భూమి శిస్తు వసూలు

36. బ్రిటీష్ - ఇండియా వాణిజ్య విధానంలో భాగం కానిది ఏది?
1) భారత ముడి పదార్థాల ఎగుమతి
2) బ్రిటన్ వినియోగ వస్తువుల దిగుమతి
3) బ్రిటన్ మూలధన వస్తువుల దిగుమతి
4) పైవన్నీ

37. రక్షణాత్మక వాణిజ్య విధానంలోని అంశం ఏది?
1) దిగుమతులపై తీవ్ర ఆంక్షలు
2) దిగుమతులపై అధిక సుంకాలు
3) దిగుమతులపై నిషేధం 4) పైవన్నీ

38. బ్రిటన్ ఆర్థిక వేత్తలు స్వేచ్ఛా వ్యాపారాన్ని ఎప్పుడు ప్రవచించారు?
1) 18 వశతాబ్ది ఆరంభంలో 2) 19 వశతాబ్ది ఆరంభంలో
3) 19 వశతాబ్ది చివరలో 4) 18 వ శతాబ్ది చివరలో

39. సూయజ్ కాలువ తెరవిన సంవత్సరం ఏది?
1) 1869 2) 1769 3) 1796 4) 1896

40. భారతదేశంలో విద్యను ఎవరు సార్వత్రికం చేశారు?
1) బ్రాహ్మణ పండితులు 2) ముస్లిం పాలకులు
3) క్రిస్టియన్ మిషనరీలు 4) బ్రిటీష్ వ్యాపారులు

41. భారతదేశంలో ఆధునిక విద్యను ముందుగా అభ్యసించిన బ్రాహ్మణులు ఏమి చేశారు?
1) బ్రిటీష్ వారి జీవన శైలిని తిరస్కరించారు
2) బ్రిటీష్ వారి వస్తువులను తిరస్కరించారు
3) బ్రిటీష్ వారి జీవనశైలిని అనుసరించారు
4) భారతీయ జీవన విధానాన్ని బ్రిటీష్ వారికి నేర్పించారు

42. వ్యవసాయ రంగంపై ఆధారపడిన జనాభా బ్రిటీష్ వారి పాలనా కాలంలో ఏ విధంగా మారింది?
1) తగ్గింది 2) బాగాతగ్గింది
3) పెరిగింది 4) పెరగలేదు

43. బ్రిటీష్ పాలనలో జరిగిన ముఖ్య సంఘటన ఏది?
1) కరవుల సంఖ్య పెరిగింది
2) కరవుల తీవ్రత పెరిగింది
3) 1943 సంవత్సరంలో ఏర్పడిన కరవులో కనీసం 10,50,000 మంది చనిపోయారు 4) పైవన్నీ

44. శాశ్వత శిస్తు నిర్ణయం పద్ధతిని ఎవరు ఎప్పుడు ఏర్పరిచారు?
1) లార్డ్ కారన్ వాలిస్ 1793 మద్రాసులో
2) విలియం బెంటింక్ 1793 బెంగాల్‌లో
3) లార్డ్ కారన్ వాలిస్ 1793 బెంగాల్‌లో
4) లార్డ్ విలియం బెంటింక్ 1793 మద్రాసులో

45. బ్రిటీష్ వారి పాలనా కాలంలో ఇండియాలో బాటకాన్ని నిర్ణయించింది ఎవరు?
1) బ్రిటీష్ అధికారులు 2) భూస్వాములు
3) పై ఇద్దరు 4) మార్కెట్ శక్తులు

46. 1950-51సంవత్సరంలో భారత వ్యవసాయంపై ఆధారపడిన శ్రామికుల శాతం ఎంత?
1) 52.7% 2) 72.7% 3) 42.7% 4) 82.7%

47. శ్రీమతి వెరా ఆన్ స్టీ అనే వలసవాద రచయిత్రి అభిప్రాయం ప్రకారం భారత దేశం వెనుకబడి ఉండడానికి కారణం ఏమిటి?
1) బ్రిటీష్ వారి వాణిజ్య విధానం
2) బ్రిటీష్ భూమిశిస్తు విధానం
3) 1 మరియు 2 4) పైవేవీ కాదు

48. ఈ కింది గ్రంథాలకు రచయితలను జతపరచండి
1) Poverty and Unbritish Rulein India - దాదాబాయ్ నౌరోజీ
2) Economic History of India (1857-1956) - బి.బి.సింగ్
3) Aspects of Economic Change and policy in India (1900-1960) - బి.వి భాట్
4) పైవన్నీ

49. Englands Work in India అనే గ్రంథ రచయిత ఎవరు?
1) అట్కిన్ సన్ 2) కర్జన్
3) డబ్ల్యూ. హంటర్ 4) దాదాబాయ్ నౌరోజీ

50. స్వాతంత్ర్యానికి పూర్వం నిజ వేతనాలు అంచనా వేయడానికి డా.ఆర్.కె. ముఖర్జీ ఎన్నుకొన్న ప్రాంతం ఏది?
1) ఉత్తరప్రదేశ్ 2) బీహార్
3) పశ్చిమ బెంగాల్ 4) తమిళనాడు

ఇండియన్ ఎకానమీ

పోటీపరీక్షల ప్రత్యేకం

డాక్టర్ ఎం.ఎ.మాలిక్
ఎకనామిక్స్
సీనియర్ ఫ్యాకల్టీ

51. బ్రిటీష్‌వారి కాలంలో భూమి శిస్తు గరిష్ఠంగా ఎంత శాతం ఉండేది? (ఉత్పత్తిలో)
1)10 శాతం 2)20 శాతం
3)35 శాతం 4) 50 శాతం

52. కింది వారిలో ఎవరు సంపద తరలింపు సిద్ధాంతాన్ని తెలిపారు?
1) దాదాబాయ్ నౌరోజీ
2) రమేష్ దత్
3) విలియందిగ్బే
4) పై వారందరూ

53. సంపద తరలింపులో హోం ఛార్జీలను కలిపింది ఎవరు?
1) దాదాబాయ్ నౌరోజీ 2) విలియం దిగ్బే
3) 1,2 4) ఎవరూ కాదు

54. కింది వాటిని పరిశీలించండి?
1) ఈస్టిండియా కంపెనీ వాటాదారులకు చెల్లించిన డివిడెండ్లు 2) భారత ప్రభుత్వం బ్రిటన్‌లో తీసుకున్న రుణాలపై వడ్డీ 3) భారతదేశంలో ఉన్న బ్రిటీష్ సైన్యం వ్యయం 4) బ్రిటన్ రైల్వే కంపెనీలకు గ్యారంటీతో చెల్లించిన వడ్డీలు
పై వాటిలో హోం చార్జీలు ఏవి?
1) 2,3,4 2) 2,4 3) 1,2,3,4 4) 1,2,3

55. దాదాబాయ్ నౌరోజి లెక్క ప్రకారం 1829 నుంచి 1961 వరకు హోం ఛార్జీల మొత్తం ఎంత?
1) కోటి స్టెర్లింగ్‌లు 2) రెండు కోట్ల స్టెర్లింగ్‌లు
3) ఐదు కోట్ల స్టెర్లింగ్‌లు 4) పది కోట్ల స్టెర్లింగ్‌లు

56. తిరిగి వృద్ధి చెందానికి అవకాశం లేని సహజ వనరు ఏది?
1)భూసారం2)నీరు3)ఖనిజతైలాలు4)అటవీ సంపద

57. 2009-10లో భారతదేశంలో నికరంగా సాగుచేస్తున్న భూమి విస్తీర్ణం ఎంత?
1) 118 మి. హె 2) 141 మి.హె 3) 218 మి.హె

58. 2010సంవత్సరం నాటికి భారత రిజర్వాయర్లలో ఉన్న నీటి నిల్వ ఎంత?
1) 115.23 బిలియన్ క్యూబిక్ మీటర్లు
2) 511.32 బిలియన్ క్యూబిక్ మీటర్లు
3) 151.23 బిలియన్ క్యూబిక్ మీటర్లు
4) 51.23 బిలియన్ క్యూబిక్ మీటర్లు

59. 2010కి భారతదేశంలో ఎన్ని టన్నుల చేపల ఉత్పత్తి జరిగింది?
1) 0.8 మిలియన్ టన్నులు 2) 5.78 మిలియన్ టన్నులు
3) 7.85 మిలియన్ టన్నులు 4) 17.85 మిలియన్ టన్నులు

60. ప్రపంచ పశు సంపదలో ఇండియా వాటా ఎంత?
1) 33 శాతం 2)17 శాతం 3)7 శాతం 4) 2 శాతం

61. ఇండియాలో ఇనుము ధాతువు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు వరుసగా ఏవి?
1) కర్ణాటక,ఒరిస్సా, చత్తీస్‌గఢ్, గోవా
2) చత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒరిస్సా, కర్ణాటక
3) జార్ఖండ్, చత్తీస్‌గఢ్, ఒరిస్సా, గోవా
4) కర్ణాటక, చత్తీస్‌గఢ్, ఒరిస్సా, గోవా

62. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ఎక్కడ ఉంది?
1) ఆంధ్రప్రదేశ్‌లోని నిజామాబాద్ జిల్లా
2) మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లా
3) ఆంధ్రప్రదేశ్‌లోని మహబూబ్‌నగర్ జిల్లా
4) చత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ జిల్లాలో

63. జనాభా పరిణామ సిద్ధాంతంలోని చివరి దశ ఏది?
1) జననాలు మరణాలు తక్కువ రేటుతో సమానం
2) జననాలు మరణాలు ఎక్కువస్థాయిలో సమానం
3) జననాలు ఎక్కువ, మరణాలు తక్కువ
4) జననాలు తక్కువ, మరణాలు ఎక్కువ

64. జనాభా పరిణామ సిద్ధాంతంలో జనాభా విస్ఫోటనం ఏ దశలో ఆరంభమైంది?
1) మొదటి దశ 2)రెండు 3) మూడు 4) నాలుగు

65. భారత దేశంలో సేషల్ శాంపిల్ సర్వే ఎప్పుడు ఆరంభమైంది?
1) 1947 2) 1949 3) 1969 4)1872

సమాధానాలు

1)1 2)2 3) 4 4) 3 5) 2 6) 2 7) 2 8) 1 9) 2 10) 3 11) 2 12) 3 13) 2 14) 1 15) 2 16) 1 17) 2 18)1 19) 2 20) 2 21) 2 22) 4 23)1 24) 4 25) 1 26) 4 27) 4 28) 2 29) 3 30) 4 31) 2 32) 2 33) 4 34) 3 35) 3 36) 3 37) 4 38) 3 39) 1 40) 3 41) 3 42) 3 43) 4 44) 3 45) 4 46) 2 47) 4 48) 4 49) 3 50) 1 51) 4 52) 4 53) 1 54) 3 55) 4 56) 3 57) 2 58) 1 59) 3 60) 2 61) 1 62) 1 63) 1 64) 2 65) 2

study నిధి

1. ఏ హార్మోన్ లోపం వల్ల ఎడిసన్స్ వ్యాధి వస్తుంది?
1) ఎడ్రినలిన్ 2) సారాథార్మోన్
3) థైరాక్సిన్ 4) ఇన్సులిన్
2. ప్రోటీన్లను సంపూర్ణంగా జీర్ణం చేసే రసం ఏది?
1) పైత్య రసం 2) జఠర రసం
3) ఆంత్ర రసం 4) లాలాజలం
3. కింది వాటిలో వ్యాధి నిరోధకతకు ఉపయోగపడే విటమిన్ ఏది?
1) విటమిన్– ఎ 2) విటమిన్– సి
3) విటమిన్ – కె 4) విటమిన్– బి 6
4. ఆవుపాల ద్వారా సంక్రమించే వ్యాధి ఏది?
1) కేన్సర్ 2) క్షయ 3) టైఫాయిడ్ 4) ఏదీకాదు
5. 'స్పాండిలైటిస్' అనే వ్యాధి ఏ అవయవానికి వస్తుంది?
1) ప్లీహం 2) కాలేయం 3) మూత్రపిండం4) వెన్నెముక
6. 'స్ఫిగ్మో మానోమీటర్' ఉపయోగం ఏమిటి?
1) రక్తపోటును గుర్తించడం
2) హృదయ స్పందనల లెక్కింపు
3) హృదయ సామర్థ్య అంచనా
4) డయాలసిస్ అంచనా
7. 'మలేరియా' జ్వరం వల్ల ఏ అవయవం దెబ్బతింటుంది?
1) ప్లీహం 2) కాలేయం
3) మూత్రపిండం 4) ఏదీకాదు
8. కింది వాటిలో క్లోరోఫిల్‌లో ఉండేది ఏది?
1) సోడియం, పొటాషియం 2) ఐరన్, నికెల్
3) ఐరన్, మెగ్నీషియం 4) ఐరన్, తుత్తునాగం
9. ఇన్సులిన్ ఉత్పత్తిలో ఉపయోగపడే మూలకం ఏది?
1) కోబాల్ట్ 2) సల్ఫర్ 3) ఇనుము 4) ఫ్లోరిన్
10. కింది వాటిలో మొక్కల్లో వైరస్‌ల వల్ల కలగని వ్యాధి?
1) డొనిమిల్ డ్యు 2) పొగాకు మొజాయిక్
3) వంకాయల్లో చిన్న ఆకు వ్యాధి
4) సిట్రిక్ ట్రిస్టేజా
11. ఏ కాంతి యందు కిరణజన్య సంయోగ క్రియ ఎక్కువగా జరుగుతుంది?
1) నీలం 2) ఎరుపు
3) ఆకుపచ్చ 4) అతినీలలోహిత కాంతి
12. రాత్రి వేళల్లో చెట్టు కింది నిద్రించరాదు. కారణం ఏమిటి?
1) రాత్రివేళల్లో ఆక్సిజన్ ఎక్కువ విడుదలచేస్తాయి
2) రాత్రి వేళల్లో చెట్లు కార్బన్‌డైఆక్సైడ్ విడుదలచేస్తాయి 3) రాత్రి వేళల్లో చెట్లు నైట్రోజన్ ఎక్కువగా విడుదల చేస్తాయి 4) ఏదీకాదు
13. వర్షాలు కురవడానికి కారణం?
1) కిరణజన్యసంయోగ క్రియ 2) శ్వాసక్రియ
3) భాష్పోత్సేకం 4) కిణ్వణం
14. అథ్లెట్ ఫ్లూట్ అనే వ్యాధి దేనివల్ల వస్తుంది?
1) బాక్టీరియా 2) వైరస్ 3) శిలీంధ్రం 4) శైవలం
15. కింది వాటిలో ఆహారాన్ని నిల్వ చేసే వేర్లు ఏవి?
1) కారెట్ 2) అల్లం 3) పసుపు 4) అరటి
16. కింది ఏ ప్రత్యుత్పత్తి భాగాలకు పుట్టగొడుగు అని పేరు?
1) లైకేన్లు 2) బిసీడియోమైసిటిన్ (ఫంగి)
3) సాక్ ఫంగి 4) జైగోమైసిటస్
17. 'వివృత బీజాలు' అంటే బీజాలు ఏర్పడినా ఫలాలను ఏర్పరిచని మొక్కలకు ఉదాహరణ?
1) ఫెర్న్ 2) రిక్సియా 3) డయాటం 4) కొనిఫెర్
18. మొక్కల్లో ఆహారోత్పత్తిలో పాలుపంచుకొనే భాగం ఏది?
1) కాండం 2) వేరు 3) పత్రం 4) పుష్పం
19. పరాన్నజీవిగా వ్యవహరించే ఆవృత బీజం?
1) కస్కూటా 2) డోడర్ 3) ఫెర్న్ 4) 1,2
20. కీటకాలను భక్షించే మొక్క ఏది?
1) మెడగాస్కర్ ప్లాంట్ 2) నెపెంథిన్
3) డోడర్ 4) ప్లెరిస్
21. కాగితం పై ఉన్న పాత పేలిముద్రలను అభివృద్ధి పరచేది ఏది?
1) సిల్వర్ నైట్రేట్ ద్రావణం
2) నిక్ హైడ్రిన్ ద్రావణం 3) అయోడిన్ భాష్పాలు
4) యూనివర్సల్ గ్రే పౌడర్
22. గాఢ ఆల్కహాల్ అనేది?
1) 100 శాతం స్వచ్ఛమైనది
2) 95 శాతం ఆల్కహాల్, 5 శాతం నీరు
3) 200 శాతం స్వచ్ఛమైనది 4) రెక్టిఫైడ్ స్పిరిట్
23. మానవ దేహం తట్టుకునే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత ఎంత?
1) 2)3 శాతం 2) 0.9 శాతం
3) 0.3 శాతం 4) 0.10 శాతం
24. రిస్పరిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
1) ఆర్థరైటిస్‌ను నయం చేస్తుంది
2) బాధానివారణిగా
3) అధికరక్త పోటు తగ్గించడానికి
4) అవయవాలు అదురుటను తగ్గించడానికి
25. ఒక గ్రామ్‌కు అధిక శక్తి లభించే పదార్థం ఏది?
1) పిండి పదార్థాలు 2) ప్రోటీన్‌లు
3) విటమిన్‌లు 4) హార్మోన్‌లు
26. బ్రెడ్ మెత్తగా ఉండటానికి కారణం ఏమిటి?
1) తయారీ విధానంలో ఉష్ణ ప్రభావం వల్ల
2) పిసికిన పిండిలోని నీటి కేశనాళికీయత ప్రభావం వల్ల 3) పిసికిన పిండిలోని నీరు ఆవిరిగా మారడం వల్ల 4) కిణ్వ ప్రక్రియలో వెలువడిన కార్బన్‌డైఆక్సైడ్ ప్రభావం వల్ల
27. సముద్రంలో ఎక్కువ మోతాదులో లభించే కింది ఏ పదార్థం లోపించడం వల్ల వ్యాధి వస్తుంది?
1) ఫ్లోరిన్ 2) సోడియం క్లోరైడ్
3) ఇనుము 4) అయోడిన్
28. అవయవ క్షీణతను, అంటురోగాన్ని నివారించేది ఏది?
1) ఆంటిసెప్టిక్ 2) మలేరియాను నివారించే ఔషధం
3) క్రిమినాశిని 4) బాధానివారిణి
29. యాంటీ పైరటిక్ ఔషధం..?
1) శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది
2) శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది
3) అంటువ్యాధిని నివారిస్తుంది
4) వైరల్ వ్యాధుల నుంచి కాపాడుతుంది
30. జీవుల గురించి అధ్యయనం చేసే రసాయన శాస్త్ర విభాగం ఏది?
1) కర్బన రసాయన శాస్త్రం
2) భౌతిక రసాయన శాస్త్రం
3) జీవ రసాయన శాస్త్రం
4) అకర్బన రసాయన శాస్త్రం
31. సాధారణ ఉప్పును మంచుకు కలిపితే ఘనీభవన స్థానం?
1) తగ్గుతుంది 2) పెరుగుతుంది
3) మారదు 4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది
32. సోలార్ కుక్కర్ కవర్ గాజుతో ఎందుకు చేస్తారు?
1) పాత్రలోపలకు సూర్యకాంతి పడునట్లు చేయును. ఉష్ణ వికిరణాన్ని దాని గుండా బయటకు పంపించదు
2) గాజు పారదర్శకం కాబట్టి, వంట ఉడకటం చూడవచ్చు 3) గాజు ఎటువంటి ఉష్ణ వికిరణాన్ని చేసుకోదు కాబట్టి ఎట్టి శక్తి నష్టం జరుగదు
4) గాజు మంచి ఉష్ణ వాహకం, చౌక
33. గబ్బిలాలు చీకటిలో ఎటువంటి అవరోధాన్ని తాకకుండా ఎగరడానికి కారణం ఏమిటి?
1) అవి ఎగిరే స్వభావం కల్గినవి కావడం
2) చీకట్లో వాటి చూపు బాగుంటుంది
3) అవి ఉత్పత్తి చేసే అతి ధ్వనుల వల్ల
4) అలా ఎగరడానికి ఎటువంటి శాస్త్రీయమైన ఆధారం లేదు
34. సంగీత వాయిద్యం నుంచి వచ్చే ధ్వనికి, చప్పుడుకు మధ్య తేడా?
1) సంగీత వాయిద్యాలు 2) తరంగ దైర్ఘ్యాలు
3) పిచ్ 4) తీవ్రత
35. కింది వాటిలో సరికానిది ఏది?
1) లోహాల్లో ధ్వని తరంగాలు ప్రయాణిస్తాయి
2) ధ్వని తరంగాలకు అధిక తరంగదైర్ఘ్యం ఉంది
3) ధ్వని తరంగాలు పరివర్తన, పరావర్తనాలు చెందుతాయి
4) ధ్వని తరంగాలు వాయువులో తిర్యక్ తరంగాలు
36. తెల్లని కాంతి పర్ణ పటంలో కనిష్ఠంగా విచలనం చెందే రంగు ఏది?
1) తెలుపు 2) ఎరుపు 3) నీలం 4) పసుపు
37. తెల్లని కాంతి పర్ణ పటంలో గరిష్ఠంగా విచలనం చెందే రంగు ఏది?
1) ఊదా 2) ఎరుపు 3) నలుపు 4) పసుపు
38. సంపూర్ణ సూర్యగ్రహణ సమయంలో సూర్యుడి ఏ భాగం కనిపిస్తుంది?
1) కరోనా 2) క్రోమోస్పియర్
3) ఫోటోస్పియర్ 4) ఏ భాగం కనిపించదు
39. సోనార్‌ను ఎక్కువగా ఎవరు ఉపయోగిస్తారు?
1) డాక్టర్లు 2) ఇంజనీర్లు
3) అంతరిక్ష శాస్త్రజ్ఞులు 4) నావికులు
40. గాలిలో ఎప్పుడు ధ్వని వేగం అధికంగా ఉంటుంది?
1) పౌనఃపున్యం ఎక్కువగా ఉన్నప్పుడు
2) పిచ్ తక్కువగా ఉన్నప్పుడు
3) ఆర్ద్రత ఎక్కువగా ఉన్నప్పుడు
4) తరంగదైర్ఘ్యం తక్కువ ఉన్నప్పుడు
41. ఆకుపచ్చ కూరగాయల్లో ఎక్కువగా ఉండే మూలకం?
1. కర్బనం 2) కోబాల్ట్ 3) ఐరన్ 4) కాల్షియం
42. అమ్మోనియాను నైట్రేట్లుగా మార్చే బాక్టీరియా ఏది?
1. నైట్రో బాక్టర్ 2) థియో బాసిల్లస్
3) రైజోబియం 4) నైట్రో సామోనాస్
43. కింది వాటిలో 'రసాయన వార్తాహరులు' అని వేటిని అంటారు?
1. కొవ్వులు 2) ప్రొటీన్లు 3) ఎంజైమ్‌లు 4) హార్మోన్లు
44. ఆరోగ్యవంతుడైన మానవుని శరీర ఉష్ణోగ్రత?
1. 98.4 ఫారెన్ హీట్ 2) 36.9 ఫారెన్ హీట్
3) 98.2 ఫారెన్ హీట్ 4) 72)4 ఫారెన్ హీట్
45. కింది వాటిలో ఏ విటమిన్ లోపం వల్ల చిగుళ్ల నుంచి రక్తం కారుతుంది?
1. విటమిన్ ఏ 2) విటమిన్ సి
3) విటమిన్ డి 4) విటమిన్ కె
46. రక్త వర్ణాలను ఎవరు కనుగొన్నారు?
1. కార్ల్‌లాండ్ స్టీవర్ 2) క్రెబ్స్
3) డాల్టిన్ 4) పావ్‌లోవ్
47. నేల అవసరం లేకుండా పోషక ద్రవాల్లో మొక్కలను పెంచే విధానాన్ని ఏమంటారు?
1. గ్రీన్‌హౌస్‌ప్లాంట్స్ 2) హైడ్రోఫోనిక్స్
3) టిష్యూకల్చర్ ప్లాంట్స్ 4) హైడ్రాలజీ

జనరల్ సైన్స్

48. కింది వాటిలో సరైన వివరణ ఏది?
1) కిరణజన్య సంయోగక్రియ ఆకుపచ్చ మొక్కలన్నింటిలో జరుగుతుంది 2) కిరణజన్య సంయోగక్రియ పూల మొక్కల్లో మాత్రమే జరుగుతుంది
3) కిరణజన్య సంయోగక్రియ అన్ని మొక్కల్లో జరుగుతుంది 4) కిరణజన్య సంయోగక్రియ నేలపై పెరిగే మొక్కల్లో మాత్రమే జరుగుతుంది
49. పండ్లలో చక్కెర ఏ రూపంలో ఉంటుంది?
1) సుక్రోస్ 2) గ్లూకోస్ 3) ఫ్రక్టోస్ 4) హెక్సోస్
50. కొల్లాయిడ్ సోల్ అనేది ?
1) నిజ ద్రావణం 2) అవలంబనం
3) విజాతీయ సోల్ 4) సజాతీయ సోల్
51. ఎలక్ట్రో ప్లేటింగ్ అంటే?
1) ఎలక్ట్రానిక్ టైప్ మిషన్
2) విద్యుద్విశ్లేషణ ద్వారా క్షయంకాని లోహాలను వేరే లోహాలపై పూత పూయడం
3) విద్యుద్విశ్లేషణ పద్ధతిలో అక్షరాలు చెక్కి ఉన్న దిమ్మె నుంచి మరో ప్రతిని తయారు చేయటం
4) విద్యుద్విశ్లేషణ ప్రక్రియ ద్వారా క్రోమియం నికెల్ వంటి లోహాలను శుద్ధి చేయడం
52. కరెంట్‌ను కొలిచే పరికరం
1) అమ్మీటర్ 2) వోల్టో మీటర్
3) రియోస్టాట్ 4) విద్యుత్ ఘటం
53. కింది వానిలో ప్రాథమిక రంగులు ఏవి?
1) ఎరుపు, నలుపు, ఆకుపచ్చ
2) ఎరుపు, పసుపుపచ్చ, తెలుపు
3) తెలుపు, ఎరుపు, ముదురునీలం
4) ఎరుపు, ముదురునీలం, ఆకుపచ్చ
54. ఎరుపు, ఆకుపచ్చ రంగుల మిశ్రమం
1) పసుపుపచ్చ 2) తెలుపు
3) ముదురు ఎరుపు 4) ముదురు ఆకుపచ్చ
55. అత్యధిక శాతం కర్బనం కలిగి ఉన్న నేలబొగ్గు
1) బిట్యుమినస్ కోల్ 2) పీట్, లిగ్నైట్
3) ఆంత్రసైట్ 4) లింపోసైట్
56. కింది వానిలో గతిజ శక్తికి ఉదాహరణ కానిది
1) వేగంగా విసిరిన రాయి వలన కిటికీ అద్దాలు పగలడం 2) తుపాను గాలులు విద్యుత్ స్తంభాలను మెలితిప్పటం 3) రోడ్డు రోలరుతో రోడ్లను నునుపుగా చేయడం 4) ధనుస్సులో సంధించిన బాణం
57. కింది వానిలో బలానికి ఉపయోగించే అతి చిన్న ప్రమాణం?
1) న్యూటన్ 2) డైన్ 3) ఎర్గ్ 4) జౌల్
58. నక్షత్రాలు మినుకుమినుకుమంటూ ప్రకాశిస్తున్నట్లు కనిపించడానికి కారణం
1) కాంతి విక్షేపం 2) కాంతి వక్రీభవనం
3) కాంతి వ్యతీకరణం 4) కాంతి పరావర్తనం
59. మోటారు వాహనాలకు అమర్చే "రియర్ వ్యూ మిర్రర్" ఒక...

పోటీ పరీక్షల ప్రత్యేకం

1) కుంభాకార దర్పణం 2) కుంభాకార కటకం
3) పుటాకార దర్పణం 4) గోళాకర దర్పణం
60. ఇళ్లలో వాడే రిఫ్రిజిరేటర్లలో ఉపయోగించే శీతీకరణి
1) నియాన్ 2) ఫ్రియాన్ 3) స్పిరిట్ 4) ఏదీకాదు
61. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం
1) నీరు 2) పాదరసం 3) ఈథర్ 4) ఆల్కహాల్
62. కాంతి వేగంతో ప్రయాణిస్తున్న రైలు వేగం
1) మారదు 2) అనంతం
3) శూన్యమవుతుంది 4) తగ్గుతుంది
63. కింది వానిలో వేడి తేనీరు త్వరగా చల్లబడే పాత్ర
1) లోహపు పాత్ర 2) పోర్సిలిన్ పాత్ర
3) గాజుపాత్ర 4) మట్టిపాత్ర
64. శత్రువుల యుద్ధవిమానాలను పసిగట్టే రాడార్లలో ఉపయోగించేవి?
1) అతిధ్వని తరంగాలు 2) రేడియో తరంగాలు
3) విద్యుత్ తరంగాలు 4) పరారుణ తరంగాలు
65. దండయస్కాంతం మధ్యభాగంలో అయస్కాంతం
1) తక్కువ 2) ఎక్కువ 3) శూన్యం
4) అయస్కాంతం తయారుచేసిన పదార్థంపై ఆధార పడి ఉంటుంది.
66. కింది పదార్థాల్లో ధ్వని వేగం పెరిగే క్రమాన్ని అనుసరించి గుర్తించండి?
1) శూన్యం, ఉక్కు, గాలి 2) గాలి, నీరు, ఉక్కు
3) ఉక్కు, శూన్యం, నీరు 4) గాలి, శూన్యం, నీరు
67. సూర్యగ్రహణం సమయంలో సూర్యునిలోని ఏ భాగం మనకు కనిపిస్తుంది?
1) కరోనా 2) క్రోమోస్పియర్
3) ఫోటోస్పియర్ 4) ఏ భాగం కనిపించదు.
68. ప్రకాశవంతమైన సూర్యకాంతిని చూసిన తరవాత, కొంత సమయం వరకు చీకటి గదిలోని వస్తువులను చూడలేకపోవడానికి కారణం?
1) కంటి కండరాలు కంటి కటకానికి అనుగుణంగా మారకపోవడం
2) రెటీనా ప్రకాశవంత దృశ్యాలను కాసేపటి వరకు అట్టిపెట్టుకోవడం వల్ల, కొంతసేపు బాహ్యప్రేరణకు స్పందించలేకపోవటం
3) కంటి కృష్ణపటలం(iris), కంటి తారక (pupil)ను వెంటనే కుంచింపచేయటం
4) కంటి కృష్ణపటలం, కంటి తారకను వెంటనే విస్తరింపచేయకపోవటం
69. ఇంట్లో విద్యుదీకరణ సమయంలో ఎర్తింగ్ చేయించడం అవసరం, ఎందుకంటే?
1) విద్యుత్ లీకేజీని అరికడుతుంది.
2) షార్ట్‌సర్యూట్ జరిగినపుడు, కరెంట్ భూమికి ప్రసరిస్తుంది. 3) విద్యుత్ వలయాన్ని పూరిస్తుంది
4) కరెంట్ ఎక్కువ – తక్కువగా మారడాన్ని తగ్గిస్తుంది.
70. అద్దడు కాగితం సిరాను పీల్చుకోవడం ఈ దృగ్విషయాన్ని తెలుపుతుంది.
1) సిరా స్నిగ్ధత
2) అద్దడు కాగితం పై సిరా విస్తరించడం.
3) అంకుశ నాళిక చర్య 4) కేశనాళికత

– జికెకె

సమాధానాలు

1)1 2) 3 3) 2 4) 2 5) 4 6) 1 7)1 8) 1 9) 2 10) 1 11)2 12) 2 13)3 14) 3 15) 1 16)2 17)4 18)3 19)2 20)2 21) 2 22)3 23) 2 24) 3 25) 1 26) 4 27) 4 28) 1 29) 1 30) 3 31) 1 32) 1 33) 3 34) 3 35) 4 36) 2 37) 1 38)1 39)4 40)3 41) 3 42) 4 43) 4 44) 1 45) 2 46) 1 47) 2 48) 1 49) 3 50) 3 51) 3 52) 1 53) 4 54) 1 55) 3 56) 4 57) 2 58) 2 59) 3 60) 2 61) 2 62) 3 63) 1 64) 2 65) 3 66) 2 67) 1 68) 4 69) 2 70) 4

సెల్‌లో ఇంజనీరింగ్ సమాచారం

ర్యాంకు తెలిసింది కాని ఇంజనీరింగ్ సీటు ఎక్కడ వస్తుందో అర్థం కావటం లేదా? మీ దగ్గర ఐ ఫోన్ ఉంటే చాలు, సమస్య సులువుగా పరిష్కారమవుతుంది. ఐఫోన్‌లోని appstoreలోకి వెళ్లి యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకుంటే మీ ర్యాంకుతో గత ఏడాది ఎక్కడెక్కడ సీట్లు లభ్యమయ్యాయి అన్నది తెలుసుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లోని ఇంజనీరింగ్ కాలేజీల్లో ఉన్న ప్రతి బ్రాంచ్‌కి సంబంధించి లాస్ట్ ర్యాంక్‌ని తెలుసుకునే సదుపాయం ఈ సాఫ్ట్‌వేర్‌లో ఉంది. మరిన్ని వివరాలకు 9642927326 నెంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు.

1. దేశంలో సాధారణ, విత్త పరిపాలనను సమర్థవంతంగా నియంత్రించడానికి పార్లమెంటు నియమించిన శాశ్వత కమిటీలు మూడు. అవి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ఎస్టిమేట్స్ కమిటీ, డిపార్ట్‌మెంట్ కమిటీ, ----
1) విదేశీ వ్యవహారాల కమిటీ
2) పార్లమెంటరీ వ్యవహారాల కమిటీ
3) రాష్ట్ర ప్రభుత్వ విత్తములపై కమిటీ
4) ప్రభుత్వ రంగ సంస్థలపై కమిటీ

2. 'ఛార్జ్ చేసిన ఖర్చు' అంటే ఏమిటి?
1) ఖర్చు చేసి వాటి బిల్లుల చెల్లింపుల కోసం వేచి ఉండేవి
2) పాలనకై తప్పనిసరిగా కావలసిన వాటికి అయ్యే ఖర్చు
3) పార్లమెంటు అనుమతి లేకుండా రాష్ట్రపతి చేసే ఖర్చు
4) రాజ్యాంగపరంగా పార్లమెంటు అనుమతి అవసరం లేని భారత సంఘటిత నిధి చేసే ఖర్చు

3. పరిపాలనమీద పార్లమెంటరీ నియంత్రణ కార్య సాధనంగా ఉండేలా చేసే ప్రజాకారకం ఏది?
1) పార్లమెంట్‌లో ప్రశ్నలు, సమాధానాల సమయం (క్వశ్చన్ అవర్)
2) పార్లమెంటును ధిక్కరించినందుకు శిక్షించే అధికారం
3) ప్రభుత్వ ఉద్యోగులను విరమింపజేసే పార్లమెంటు అధికారం
4) వాయిదా తీర్మానాల కోసం ముందుగా చేసిన ఏర్పాటు

4. పరిపాలనపై ఇండియన్ పార్లమెంటు నియంత్రణ ఎలా జరుగుతుంది?
1) పార్లమెంటరీ సంఘాల ద్వారా
2) వివిధ మంత్రిత్వ శాఖల సంప్రదింపు కమిటీల ద్వారా
3) పాలకులు నిర్ణీత కాలంలో నివేదికలు పంపడం ద్వారా
4) కార్య నిర్వాహక శాఖ రిట్లు జారీచేసేటట్లు చేయడం ద్వారా

5. లోక్ సభ కాలపరిమితి ఎప్పుడు పొడిగిస్తారు?
1) ఎట్టి పరిస్థితుల్లో పొడిగించరు
2) ఒకే సారి 6 నెలలు పొడిగించవచ్చు
3) అత్యవసర ప్రకటన కాలంలో ఒకసారి సంవత్సరం పొడిగించవచ్చు
4) అత్యవసర ప్రకటన కాలంలో ఒకసారి రెండు సంవత్సరాలు పొడిగించవచ్చు

6. కిందివానిలో ఎక్కువ విస్తీర్ణం గల లోక్‌సభ నియోజక వర్గం ఏది?
1) కాంగ్ర 2) లఢక్ 3) కచ్ 4) భిల్వారా

7. లోక్‌సభలో షెడ్యూల్డ్ తెగలకు అత్యధిక స్థానాలు ఏ రాష్ట్రానికి రిజర్వు చేశారు?
1) బీహార్ 2) గుజరాత్
3) ఉత్తరప్రదేశ్ 4) మధ్య ప్రదేశ్

8. రాష్ట్రపతి పార్లమెంట్ ఉభయ సభల సమావేశాన్ని ఎప్పుడు ఏర్పాటు చేస్తాడు?
1) ఏదైనా రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదించవలసి వచ్చినపుడు
2) రాజ్యసభ ద్రవ్య బిల్లు తిరస్కరించినపుడు
3) సాధారణ బిల్లును రెండు సభలు ఆమోదించి నపుడు
4) రాష్ట్రపతికి ఇష్టమైనపుడు

9. ఇండియా పార్లమెంటు వేటితో కలిసి ఉంటుంది?
1) ప్రత్యక్షంగా ఎన్నికైన సభ్యులు మాత్రమే
2) ప్రత్యక్షంగా ఎన్నికైన సభ్యులు, నామినేటైన సభ్యులు
3) ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నికైన సభ్యులు మాత్రమే
4) ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నికైన సభ్యులు, నామినేట్ చేసిన సభ్యులు

10. కింది వానిలో దేని రక్షణ ఇండియాలో ప్రాథమిక విధిగా పరిగణిస్తారు?
1) గ్రామపంచాయితీలు 2) షెడ్యూల్డ్ కులాలు, తెగలు
3) వన్యప్రాణులు 4) జాతీయ జెండా

11. కేంద్ర పాలిత ప్రాంతాలు దేనికి ప్రాతినిధ్యం వహిస్తాయి?
1) లోక్‌సభ 2) రాజ్యసభ
3) పార్లమెంటు సభలు 4) ఏదీకాదు

12. భారత పౌరసత్వం పొందడానికి కావాల్సిన షరతులు తయారుచేయు అధికారం ఎవరికి ఉంది?
1) పార్లమెంటు 2) రాష్ట్ర శాసనసభలు
3) రాష్ట్రపతి 4) అటార్నీ జనరల్

13. కిందివానిలో ఏ లోక్‌సభ కాలపరిమితి ముగియకుండానే రద్దు చేసి మధ్యంతర ఎన్నికలకు అదేశించారు?
1) మొదటి 2) మూడు 3) నాలుగు 4) ఏడు

14. ఆర్థిక పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అధ్యక్షుని పేరు ఏమిటి?
1) యశ్వంత్ సిన్హా 2) యశ్వంత్ సింగ్
3) ప్రణబ్ ముఖర్జీ 4) ఏవీ కావు

15. భారతదేశంలో పార్లమెంటు సమావేశాలు ఎన్ని రకాలు?
1) బడ్జెట్ సమావేశం 2) వర్షాకాలసమావేశం
3) శీతాకాల సమావేశం 4) పైవన్నీ

16. ఇండియా పార్లమెంటు మొదటి సంయుక్త సమావేశం ఎప్పుడు జరిగింది?
1) 1961 2) 1978 3) 2002 4) 2004

17. ఇండియాలో అత్యంత ప్రాచీన పార్లమెంటరీ కమిటీ ఏది?
1) అంచనా సంఘం 2) ప్రభుత్వరంగ సంస్థల సంఘం
3) ప్రభుత్వ ఖాతాల సంఘం 4) విజ్ఞప్తుల సంఘం

18. 1966-77 మధ్య కాలంలో భారత ప్రధాని ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) రాజీవ్ గాంధీ
3) చరణ్ సింగ్ 4) వి.పి.సింగ్

19. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాసనం చేసే విషయాలను ఏ రాజ్యాంగ జాబితాలో పేర్కొన్నారు?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట జాబితా

20. భారత పార్లమెంటులో పురాతనమైన ఆర్థిక సంఘం ఏది?
1) ప్రభుత్వ ఖాతాల సంఘం 2) అంచనాల సంఘం
3) ప్రభుత్వ రంగ సంస్థల సంఘం
4) కార్యనిర్వాహక సలహా సంఘం

21. లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమావేశానికి ఎవరు అధ్యక్షత వహిస్తారు?
1) కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి
2) రాష్ట్రపతి 3) ఉప-రాష్ట్రపతి 4) లోక్‌సభ సభాపతి

22. రెండు పార్లమెంటు సమావేశాల మధ్య అనుమతించదగ్గ ఎక్కువ కాల వ్యవధి ఎంత?
1) మూడునెలలు 2) నాలుగు నెలలు
3) ఐదు నెలలు 4) ఆరునెలలు

23. లోక్‌సభలో కేంద్రపాలిత ప్రాంతాలకు కేటాయించిన సీట్లు ఎన్ని ?
1) 16 2) 20 3) 30 4) 50

24. లోక్‌సభ స్పీకర్ అనుమతించే ప్రశ్నల్లో వేటికి అత్యంత ప్రాధాన్యం ఇస్తారు?
1) స్టార్‌కానివి 2) స్టార్
3) అనుబంధ 4) స్వల్పవ్యవధి నోటీసులు

25. భారత రాజ్యాంగ కాంకరంట్ లిస్ట్‌లో ఎన్ని అంశాలు ఉంచారు?
1) 38 2) 42 3) 47 4) 44

26. పార్లమెంట్ స్థాయీ సంఘం సభ్యులను లోక్‌సభ, రాజ్యసభ నుంచి ఏ నిష్పత్తిలో తీసుకొంటారు?
1) 2:1 2) 3:2 3) 4:1 4) 3:1

27. భారత రాజ్యాంగం ఉమ్మడి జాబితాలో ఎన్ని అంశాలు ఉన్నాయి?
1) 44 2) 45 3) 46 4) 47

28. 1980- 85 కాలంలో లోక్‌సభ స్పీకర్ ఎవరు?
1) బలరాం జక్కర్ 2) శివరాజ్ పాటిల్
3) జి.ఎస్. ధిల్లాన్ 4) పి.ఎ. సంగ్మా

29. శివరాజ్ పాటిల్ లోక్‌సభ స్పీకర్‌గా ఎప్పుడు పనిచేశారు?
1) 1999-02 2) 1985-89
3) 1989-92 4) 1991-96

30. లోక్‌సభలో ఏ రాష్ట్రాలకు ఒక్కోదానికి 42 స్థానాలున్నాయి?
1) తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ 2) ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్
3) ఉత్తరప్రదేశ్, బీహార్ 4) బీహార్, పశ్చిమబెంగాల్

31. అస్సాం, జార్ఖండ్ రాష్ట్రాలకు లోక్‌సభలో ఒక్కోదానికి ఎన్ని స్థానాలు ఉన్నాయి?
1) 14 2) 15 3) 16 4) 13

32. లోక్‌సభ, రాజ్యసభల్లో కలిపి నామినేట్ అయ్యే స్థానాలు ఎన్ని?
1) 12 2) 13 3) 14 4) 15

33. ఏడు, ఎనిమిది లోక్‌సభలకు స్పీకర్‌గా పనిచేసింది ఎవరు?
1) జి.ఎస్.ధిల్లాన్ 2) కె.ఎస్.హెగ్డే
3) బలరామ్ జక్కర్ 4) ఐ.కె. గుజ్రాల్

34. రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్‌కు ఎన్ని స్థానాలు ఉన్నాయి?
1) 18 2) 22 3) 24 4) 16

35. కింది వారిలో ప్రధానమంత్రిగా నియమితులయ్యే సమయానికి రాజ్యసభ సభ్యుడిగా ఉన్నది ఎవరు?
1) చరణ్ సింగ్ 2) ఇందిరాగాంధీ
3) లాల్ బహదూర్ శాస్త్రి 4) నరసింహారావు

36. రాష్ట్రాలు రాజ్యసభలో ఏ విధంగా ప్రాతినిధ్యం పొందుతాయి?
1) రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రాతిపదికన
2) రాష్ట్ర భూభాగ ప్రాతిపదికన
3) రాష్ట్ర శాసన సభ్యుల సంఖ్య ప్రాతిపదికన
4) రాష్ట్ర జనాభా ప్రాతిపదికన

37. రాజ్యసభలో ఉత్తరప్రదేశ్ తర్వాత ఏ రాష్ట్రానికి అత్యధిక స్థానాలు ఉన్నాయి?
1) పశ్చిమబెంగాల్ 2) ఆంధ్రప్రదేశ్
3) మహారాష్ట్ర 4) బీహార్

38. రాజ్యసభలో ఏ రాష్ట్రానికి అత్యధిక స్థానాలు ఉన్నాయి?
1) ఉత్తరప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) పశ్చిమ బెంగాల్ 4) బీహార్

39. రాజ్య సభ కాలపరిమితి ఎంత?
1) 4 సంవత్సరాలు 2) 6 సంవత్సరాలు
3) శాశ్వత సభ 4) 5 సంవత్సరాలు

40. రాజ్యసభలో ఉత్తరప్రదేశ్‌కు ఎన్ని స్థానాలు ఉన్నాయి?
1) 25 2) 27 3) 29 4) 31

41. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ అధికారాలు పరిమితం చేసేది ఏది?
1) రాజ్యాంగం 2) ప్రజలు 3) పార్లమెంటు 4) పత్రికలు

42. రాష్ట్రపతి రాజ్యసభకి ఎంతమందిని నామినేట్ చేయవచ్చు?
1) 10 2) 11 3) 12 4) 13

43. ద్రవ్య బిల్లుకు సంబంధించి రాజ్యసభ అధికారం ఏది?
1) మార్చవచ్చు 2) తిరస్కరించవచ్చు
3) నిలిపివేయవచ్చు 4) ఏ అధికారం లేదు

44. కేంద్రంలో ఏది పై సభ?
1) రాజ్యసభ 2) లోక్‌సభ
3) విధానసభ 4) విధాన పరిషత్

45. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు ఎవరు?
1) అరుణ్ జైట్లీ 2) కరియా ముండా
3) సుష్మా స్వరాజ్ 4) కె.రహమాన్ ఖాన్

46. సమస్యయ పాలన ఏ వ్యవస్థలో అమలవుతోంది?
1) ప్రజాస్వామ్యం 2) నియంతృత్వం
3) రాజరికం 4) నిరంకుశ పాలన

47. రాజ్యసభకి రాష్ట్రపతి ఎంతమంది సభ్యులను నియమిస్తారు?
1) 10 2) 11 3) 12 4) 13

48. రాజ్యసభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పుడు ఆమోదించారు?
1) 2010 ఫిబ్రవరి 9 2) 2010 మార్చి 19
3) 2010 ఏప్రిల్ 19 4) 2010 మార్చి 9

49. పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశంలో ఒక బిల్లు ఎలా ఆమోదించాలి?
1) స్వల్ప మెజారిటీ
2) నాలుగు వంతుల్లో మూడొంతుల మెజారిటీ
3) మూడొంతుల్లో రెండొంతుల మెజారిటీ
4) మొత్తం సభ్యుల సంఖ్యలో, మూడింతల్లో రెండింతల మెజారిటీ

50. హిమాచల ప్రదేశ్‌కి లోక్‌సభ, రాజ్యసభ స్థానాలు ఎన్ని ఉన్నాయి?
1) 4,3 2) 3,2 3) 2,1 4) 18,4

51. రెండో లోక్‌సభ స్పీకర్ ఎవరు?
1) ఎం.ఎ అయ్యంగార్ 2) సర్దార్ హుకుంసింగ్
3) జి.ఎస్. ధిల్లాన్ 4) జి.వి. మౌలంకార్

52. బీహార్, పశ్చిమ బెంగాల్‌కు రాజ్యసభలో ఎన్ని స్థానాలు ఉన్నాయి?
1) 15 2) 16 3) 17 4) 14

53. భారతదేశానికి రెండో ఉపరాష్ట్రపతి ఎవరు?
1) ఆర్. వెంకట్రామన్ 2) వి.వి.గిరి
3) జాకిర్ హుస్సేన్ 4) జి.ఎస్.పాతక్

54. ప్రజా ప్రయోజన వ్యాజ్యం అనే భావం ఏ దేశంలో ఉద్భవించింది?
1) యునైటెడ్ కింగ్‌డమ్ 2) యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
3) కెనడా 4) ఇండియా

55. ఈశాన్య మండలంలో ఎన్ని రాష్ట్రాలు చేర్చారు?
1) 12 2) 8 3) 6 4) 7

56. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, రాష్ట్రపతిగా ఒకే సారి బాధ్యతలు నెరవేర్చినవారు ఎవరు?
1) ఎం.హిదయతుల్లా 2) అబుల్ కలాం ఆజాద్
3) పతంజలి శాస్త్రి 4) ఎస్.డి. శర్మ

57. ఎ.కె. సర్కార్ తరవాత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గా వ్యవహరించినవారు ఎవరు?
1) ఎస్.ఆర్. దాస్ 2) కె.ఎన్.వాంఛూ
3) ఆర్.సి. లాహోతి 4) కె. సుబ్బారావు

58. భారత న్యాయవ్యవస్థ ఏ దేశ న్యాయవ్యవస్థతో పోలి ఉంది?
1) గ్రేట్ బ్రిటన్ 2) ఐర్లండ్
3) అమెరికా 4) స్విట్జర్లాండ్

59. 1951 నవంబర్ 7 నుంచి 1954 జనవరి 3 వరకు పనిచేసిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు?
1) ఎం. పతంజలి శాస్త్రి 2) హెచ్.జె.కానియా
3) ఎం.సి. మహాజన్ 4) ఎస్.ఆర్.దాస్

60. 1950 జనవరి 26 నుంచి 1951 నవంబర్ 26 వరకు భారత ప్రధాన న్యాయమూర్తి ఎవరు?
1) హెచ్.జె.కానియ 2) ఎం.సి. మహాజన
3) ఎస్.ఆర్.దాస్ 4) బి.సి.సిన్హా

61. 1954 నవంబర్ 4 నుంచి 1954 డిసెంబర్ 22 వరకు భారత న్యాయమూర్తి ఎవరు?
1) ఎం.సి. మహాజన్ 2) హెచ్.జె. కానియ
3) ఎస్.ఆర్.దాస్ 4) బి.పి. సిన్హా

62. ఎం.ఎస్ వెంకటాచలయ్య భారత ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన కాలం ఎప్పుడు?
1) 1993 ఫిబ్రవరి 12 నుంచి 1994 అక్టోబర్ 24
2) 1994 అక్టోబర్ 25 నుంచి 1997 మార్చి 24
3) 1997 మార్చి 25 నుంచి 1998 జనవరి 17
4) 1998 అక్టోబర్ 10 నుంచి 2001 అక్టోబర్ 31

63. భారత ప్రధాన న్యాయమూర్తి పదవీ విరమణ వయస్సు ఎంత?
1) 65 సం 2) 62 సం 3) 63 సం 4) 64 సం

64. పీఠిక భారత రాజ్యాంగంలో భాగం కాదని సుప్రీంకోర్టు ఏ కేసులో పునరుద్ఘాటించింది?
1) 1968-బేరుబారీ కేసు 2) 1960-బేరుబారీ కేసు
3) 1970-కేశవానందభారతి కేసు
4) 1973-కేశవానందభారతి కేసు

65. ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాలను అంగీకరించిన తొలి సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎవరు?
1) పి.ఎన్.భగవతి, వి.ఆర్. కృష్ణఅయ్యర్
2) కె.జీ. బాలకృష్ణ, ఆర్.సి.లహోతి
3) వి.కె.ఖరే, బి.ఎన్.కిర్పాల్
4) పి.ఎన్.భగవతి, యస్.హెచ్.కపాడియా

66. ఇండియా కేంద్ర ప్రభుత్వ అత్యున్నత న్యాయ అధికారి ఎవరు?
1) ఎన్నికల సంఘం 2) సోలిసిటర్ జనరల్
3) అడిటర్ జనరల్ 4) అటార్నీ జనరల్

67. హెచ్.జె.కానియ తరవాత భారత ప్రధాన న్యాయమూర్తి ఎవరు?
1) ఆర్.దాస్ 2) బి.కె.ముఖర్జీ
3) ఎం.సి.మహాజన్ 4) ఎం.పతంజలి శాస్త్రి

68. రాజస్థాన్ హైకోర్టు ఎక్కడ ఉంది?
1) కోట 2) జైపూర్
3) జోధ్‌పూర్ 4) జైసల్మీర్

69. సుప్రీంకోర్టును ఏ చట్టం ప్రకారం ఏర్పాటు చేశారు?
1) పిట్స్ ఇండియా చట్టం
2) 1861 ఇండియన్ కౌన్సిళ్ల చట్టం
3) రెగ్యులేటింగ్ చట్టం
4) 1892 ఇండియన్ కౌన్సిల్ చట్టం

70. కోర్టు ధిక్కరణ కింద ఒక వ్యక్తిని శిక్షించవచ్చు అనే భావన ఎక్కడి నుంచి గ్రహించారు?
1) యు.కె 2) యు.ఎస్.ఎ
3) 1935 భారత ప్రభుత్వ చట్టం 4) దక్షిణ ఆఫ్రికా

-ఎం.వి.ప్రసాద్

ఇండియన్ పాలిటీ

పోటీపరీక్షల ప్రత్యేకం

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 1	5) 3	6) 2	7) 4	8) 3	9) 4	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 4	16) 1	17) 3	18) 1	19) 3	20) 1
21) 4	22) 4	23) 2	24) 1	25) 3	26) 1	27) 4	28) 1	29) 4	30) 2
31) 1	32) 3	33) 3	34) 1	35) 2	36) 3	37) 3	38) 1	39) 3	40) 4
41) 2	42) 3	43) 4	44) 1	45) 1	46) 1	47) 3	48) 4	49) 1	50) 1
51) 1	52) 2	53) 3	54) 2	55) 4	56) 1	57) 4	58) 1	59) 1	60) 1
61) 1	62) 1	63) 1	64) 2	65) 1	66) 4	67) 4	68) 3	69) 3	70) 1

ఏపి టూరిజం

ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్- కాంట్రాక్టు పద్ధతిలో మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. [illegible] హోటల్ మేనేజ్‌మెంట్/ క్యాటరింగ్ టెక్నాలజీ/టూరిజం మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ లేదా ఎంబీఏ ఉత్తీర్ణులైన వారు ఆన్‌లైన్‌లో సూచించిన నమూనాలో దరఖాస్తు చేసుకోవచ్చు. జూలై నాలుగు ఆఖరు తేదీ. అభ్యర్థులను ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్:www.aptdc.gov.in చూడవచ్చు.

study సరి

1. అరిస్టాటిల్ జీవిత కాలం ఎప్పుడు?
-క్రీస్తు పూర్వం 384-క్రీస్తు పూర్వం 322
2. గెలీలియో జీవిత కాలం ఎప్పుడు?
-క్రీస్తు శకం 1564-క్రీస్తు శకం 1642
3. సర్ ఐజాక్ న్యూటన్ జీవిత కాలం ఎప్పుడు?
-క్రీస్తు శకం 1642- క్రీస్తుశకం 1727
4. ప్రయాణిస్తున్న కారు మీద పనిచేసే బలాలు ఏమిటి?
-కారు బరువు, నార్మల్ రియాక్షన్, ఫ్రిక్షనల్ ఫోర్సు
5. డిఎన్ఎ బాండ్‌ని ఛేదించడానికి ఎంత బరువు కావాలి?
-0.0062 ఎలక్ట్రాన్ ఓల్టులు
6. ఒక కిలోగ్రామ్ బొగ్గును మండిస్తే వచ్చే శక్తి ఎంత?
-$3X10^7$ జౌళ్లు
7. 100 వాట్ల ఎలక్ట్రిక్ బల్బు 10 గంటలు వెలిగిస్తే ఎన్ని కిలో వాట్ అవర్స్ శక్తిని వినియోగించుకొంటుంది?
-ఒక కిలోవాట్ అవర్
8. న్యూక్లియర్ రియాక్టర్‌లో 10^7మీ/సె వేగంతో ప్రయాణించే న్యూట్రాన్ వేగాన్ని భారజలం వాడుతూ ఎంతకు తగ్గిస్తారు?
-10^3మీ/సె
9. గాజు సీసా మూతను తిప్పడానికి మనం బలంగా వేళ్లను ఉపయోగిస్తాం. దీనిని ఏమంటారు? -టార్క్
10. అంగారక గ్రహానికి ఉన్న రెండు ఉపగ్రహాలు ఏవి?
-ఫోబోస్, డెల్మోస్
11. చంద్రుడు, భూమి చుట్టూ ఒకసారి తిరగడానికి పట్టే సమయం ఎంత?
-27.3 రోజులు (తన చుట్టూ తాను తిరగడానికి కూడా చంద్రుడికి దాదాపు 27.3 రోజులు పడుతోంది.)
12. ఎన్ని రకాల నూనెలు ఉన్నాయి?
-మోనో అన్ శాట్యురేటెడ్ ఫ్యాట్, పాలి అన్ శాట్యురేటెడ్ ఫ్యాట్, శాట్యురేటెడ్ ఫ్యాట్,ట్రాన్స్‌ఫ్యాట్
13. ఆవనూనెలో ఏమి ఉంటాయి?
-ఒమేగా 3, ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్
14. కొబ్బరి నూనె ప్రత్యేకత ఏమిటి?
-మీడియం చైన్ ఫ్యాటీయాసిడ్స్ కలిగి ఉంటుంది
15. సన్‌ఫ్లవర్ ఆయిల్ మరిగిస్తున్నపుడు ఏ ఉష్ణోగ్రత వద్ద పొగలు వస్తాయి? -460^0 F
16. తవుడు నూనె ప్రత్యేకత ఏమిటి?
-ఆరిజనాల్ అనే రసాయన మిశ్రమం ఉండి కొలెస్టరాల్‌ని తగ్గిస్తుంది
17. పోలార్ ఉపగ్రహాలు, భూమి చుట్టూ ఎన్ని నిమిషాల కొకసారి తిరుగుతాయి? -100 నిమిషాలు
18. 'బార్ బాడీ టెస్ట్' దేని కోసం నిర్వహిస్తారు?
-క్రీడల్లో పాల్గొనే స్త్రీలను మహిళలు అవునో కాదో తెలుసుకోవడానికి ఉపయోగిస్తారు.
19. సెక్స్ క్రోమోజోమ్‌ల్లో అనూహ్య మార్పులతో వచ్చే సిండ్రోమ్‌లు ఏవి?
-క్లీనీ ఫెల్టర్ సిండ్రోమ్, టర్నర్ సిండ్రోం, కంజెనిటల్ ఎడ్రినల్ హైపర్ ప్లాసియా, ముల్లేరియన్ డక్ట్ సిండ్రోం, స్వేయర్ సిండ్రోం
20. ఒక కోడిగుడ్డుపై ఎన్ని రంధ్రాలు ఉంటాయి? -సుమారు 1700
21. కుళ్లిన కోడిగుడ్లకు, చేపల వాసన దేనితో వస్తుంది?
-ఇ కొలి బాక్టీరియా చర్యలతో
22. ఎటువంటి కోళ్లను మాంసం కోసం ఉపయోగిస్తారు?
-బ్రాయిలర్ కోళ్లను
23. గుడ్డు పెట్టడం కోసం ఎటువంటి కోళ్లను ఉపయోగిస్తారు? -లేయర్ కోళ్లను
24. వైట్ లెగ్ హార్న్ కోడిని దేనికి ఉపయోగిస్తారు? -గుడ్లు పెట్టడానికి
25. కోడిగుడ్డు సొనలో నీటిశాతం ఎంత ఉంటుంది?
-70 శాతం కంటే ఎక్కువ
26. కోడిగుడ్డులో ఉండే అమినో యాసిడ్ ఏది? -ల్యూసిన్
27. ఫలదీకరణం చెందించని టేబుల్ గుడ్డుని ఏమంటారు?
-శాకాహారం
28. గుడ్డులో ఉండే ప్రోటీన్ఏది? -ఒవి-అల్బూమిన్
29. గుడ్డు సొనలో ఏ విటమిన్ ఉండదు? -విటమిన్ సి
30. భారతదేశంలో గుడ్ల ఉత్పత్తి ఎంత ఉంటుంది?
-60 బిలియన్లు
31. కోడి గుడ్డు విడుదలకు కావాల్సిన హార్మోన్ ఏది?
-ఆక్సిటోసిన్
32. ప్రొటీన్ అనే పదం వాడిన వ్యక్తి ఎవరు? -ముల్డర్
33. కోడిగుడ్ల గ్రేడింగ్ దేనితో చేస్తారు? -కాన్‌డ్యులా
34. గుడ్డులోని అవిడిన్ దేనితో కలిసి ఉంటుంది? -బయోటిన్
35. కోడిగుడ్డుపెట్టడానికిఎంత సమయంపడుతుంది?
-24గంటలు
36. జీవకణంలో ఎలక్ట్రాన్ సిస్టం ఉన్న ఆర్గనెల్లే ఏది?
-మైటోకాండ్రియా
37. రోబోజోమ్‌లకు ఉండనిది ఏమిటి? -పైపొర
38. గాల్జి బాడీలు వేటిలో కనిపిస్తాయి? -అన్ని జీవకణాల్లో
39. పెరాక్సీజోంల్లో ఏవి బాగా ఉంటాయి?
-కెటలిటిక్ ఎంజైమ్‌లు
40. క్లోరోప్లాస్ట్‌ల గ్రానాలో ఏమి ఉంటుంది? -క్లోరోఫిల్
41. ఏ చేపని లివింగ్ బారోమీటర్ అంటారు?
-మిస్ గుర్నస్ ఫాజిలస్
42. క్లారియాస్ బాక్ట్రాకస్, హెటరోప్ న్యూస్టెస్ ఫాజిలిస్ అనే చేపలు ముందుగా వేటిని గుర్తిస్తాయి?
-భూకంపాలను
43. బేకింగ్ సోడాకు గల మరోపేరు ఏమిటి?
-సోడియం హైడ్రోజన్ కార్బొనేట్
44. రిబ్బన్ ఆకారంలో ఉండి పరిమాణంలో పొడర్‌గా ఉండే మెగ్నీషియంను దేనిలో ఉపయోగిస్తారు?
-ఫ్లాష్ బల్బుల్లో
45. మెగ్నీషియం కార్బొనేట్‌ను దేనిలో వాడతారు?
-టూత్‌పేస్ట్‌ల తయారీలో
46. మెగ్నీషియం-అల్యూమినియం మిశ్రమాన్ని దేనిలో ఉపయోగిస్తారు?
-విమాన యంత్రాల విడిభాగాల తయారీలో
47. మోటార్ ఇంజన్ల బేరింగ్స్‌ను దేనితో తయారు చేస్తారు?
-వైట్ మెటల్

పోటీ పరీక్షల ప్రత్యేకం - జనరల్ సైన్స్

48. కార్బన్ డయాక్సైడ్‌ని పీల్చుకొనే శక్తి దేనికి ఉంది?
-సోడియం హైడ్రాక్సైడ్
49. ఫోటో ఎలక్ట్రిక్ సెల్స్‌లో దేన్ని వాడతారు?
-సీసియం
50. సముద్రపు నీటిలో సోడియం క్లోరైడ్ ఎంత శాతం ఉంటుంది? -2.7 శాతం నుంచి 2.9 శాతం వరకు
51. ఏటా భారతదేశంలో సముద్రం నుంచి ఎంత ఉప్పు తయారవుతోంది? -50 లక్షల టన్నులు
52. కాస్టిక్ సోడాకి గల మరోపేరు ఏమిటి?
-సోడియం హైడ్రాక్సైడ్
53. వాషింగ్ సోడాకి గల మరో పేరు ఏమిటి?
-సోడియం కార్బొనేట్
54. సున్నం కలిపిన నీళ్లలోకి కార్బన్ డయాక్సైడ్ పంపిన పుడు ఏమి తయారవుతోంది? -కాల్షియం కార్బొనేట్
55. 1824లో ఇంగ్లాండ్‌లో సిమెంట్‌ని ప్రవేశ పెట్టింది ఎవరు?
-జోసెఫ్ ఆస్ప్‌డిన్
56. ఏ హార్మోన్లలో కాల్షియం ఉంటుంది?
-కాల్సిటోనిన్, పారాథైరాయిడ్ హార్మోన్
57. మనిషిలోని ఎముకలకు ప్రతిరోజు ఎంత కాల్షియం అవసరమవుతోంది?-సుమారు 400 మిల్లీ గ్రాములు
58. వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ సహజంగా ఎంత శాతం ఉంటుంది? -0.03 శాతం
59. సున్నపురాయిని కాల్చినపుడు ఏ వాయువు బహిర్గతం అవుతోంది?
-కార్బన్ డయాక్సైడ్
60. దేనిని 'డ్రైజన్' అంటారు?
-ఘనరూపంలో ఉన్న కార్బన్ డయాక్సైడ్
61. డ్రైజన్‌ని దేని కోసం వాడుతున్నారు?
-ఐస్‌క్రీం, ఆహారపదార్థాల శీతలీకరణ కోసం
62. కార్బొనేటెడ్ సాఫ్ట్ డ్రింక్‌ల్లో కృత్రిమ శీతల పానీయాల్లో దేనిని ఉపయోగిస్తారు?
-కార్బన్‌డయాక్సైడ్ వాయువు
63. సూర్యునికి సమీపంలో ఉన్న గ్రహం ఏది? -బుధుడు
64. గ్రహాలలో కెల్లా పెద్ద గ్రహం ఏది? -గురుడు
65. గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని కనుగొన్నది ఎవరు?
-న్యూటన్
66. వాయువుల పీడనాన్నికొలిచే సాధనం ఏది?
-మానోమీటర్
67. పడవ వేగాన్ని నియంత్రించేది ఏది? -పీడన ప్రవణత
68. కిరోసిన్ దీపంలో కిరోసిన్ ఒత్తి ద్వారా పైకి పోతోంది. ఎందువల్ల? -కేశనాళిక చర్యవల్ల
69. పనిచేసే రిఫ్రిజిరేటర్‌ని ఒక గదిలో పెడితే ఆ గది ఉష్ణోగ్రత ఏ విధంగా మారుతుంది? -పెరుగుతుంది
70. ఒకే న్యూట్రాన్ల సంఖ్య ఉన్న రెండు విభిన్న మూలకాలను ఏమంటారు? -ఐసోటోప్స్
71. అత్యంత పొడవైన జంతువు ఏది? -జిరాఫీ
72. ఏనుగు సగటుజీవిత కాలం ఎంత?-57 సంవత్సరాలు
73. ఏ విధమైన పాలుసులు లేని చేప ఏది? -కార్ప్
74. తిమింగలం ఏజంతువుల రకానికి చెందుతుంది?
-క్షీరదం
75. మైకాలజీ అంటే ఏమిటి?
-ఫంగి,ఫంగల్ వ్యాధుల అధ్యయనం
76. నీలివిప్లవం దేనికి సంబంధించింది? -చేపలు

-ప్రాతూరి పోతయ్యశర్మ

క్యూపెర్ బెల్ట్

డచ్ దేశ ఖగోళ శాస్త్రవేత్త జెరార్డ్ క్యూపెర్ 1951లో క్యూపెర్ బెల్ట్‌ని కనుగొన్నాడు. సౌర కుటుంబం చుట్టూ 5 నుంచి 15 బిలియన్ కిలోమీటర్ల మేర ఉన్న ప్రాంతాన్ని క్యూపెర్ బెల్ట్ అంటారు. ఇది డిస్క్ ఆకారంలో ఉంటుంది. దీనిలో హేలీ తోకచుక్క వంటివి చాలా ఉన్నాయి. హేలీ తోకచుక్క 200 సంవత్సరాలకొకసారి సూర్యుని చుట్టి వస్తుంది. ఇలాంటి షార్ట్ పీరియడ్ తోకచుక్కలు క్యూపెర్ బెల్ట్‌లో 35000 వరకూ ఉన్నాయి. ఒక్కో తోకచుక్క డయామీటర్ 100కిలోమీటర్ల వరకు ఉంటుంది. తోకచుక్కల్లో ధూళి, మంచు ఉంటుంది. ఇవి సౌర కుటుంబంలో 5 బిలియన్ సంవత్సరాల క్రితం ఏర్పడ్డాయి.

ఊర్ట్ క్లౌడ్

జాన్ ఊర్ట్ అనే డచ్ ఖగోళ శాస్త్రవేత్త ఊర్ట్‌క్లౌడ్‌ని కనుగొన్నాడు. ఇందులో తోకచుక్కలు అతి దీర్ఘ అండాకార కక్ష్యలో పరిభ్రమిస్తుంటాయి. 5 నుంచి 300 ట్రిలియన్ కిలోమీటర్ల దూరంలో ఇవి ఉన్నాయి. ఈ దూరాన్ని సూర్య ప్రభావం తక్కువగా ఉన్న ప్రాంతంగా భావిస్తారు. ఇక్కడ 6 ట్రిలియన్ల తోకచుక్కలు ఉన్నట్లు అంచనా. వీటిని లాంగ్ పీరియడ్ తోకచుక్కలు అంటారు.

సైన్స్ అండ్ టెక్నాలజీ

అతినీలలోహిత కిరణాలు

క్రీస్తుశకం 1801లో జాన్ రిట్టర్ సూర్యకాంతిలో అతినీలలోహిత కిరణాలను కనుగొన్నాడు. సూర్యకాంతిలోని అతినీలలోహిత కిరణాల ప్రాముఖ్యాన్ని నీల్స్‌ఫినెసెన్ (1860-1904) కనుగొన్నాడు. క్రీస్తుశకం 1893-96 మధ్యకాలంలో మానవచర్మంపై అతినీలలోహిత కిరణాల ప్రభావం గురించి తెలిపాడు. 1903లో వైద్యశాస్త్ర నోబెల్ బహుమతి అందుకొన్నారు. అతినీలలోహిత ప్రాంతం, మానవ కంటికి కనిపించే కాంతి కిరణప్రాంతానికి ఎక్స్ కిరణాల ప్రాంతానికి మధ్య ఉంటుంది. అందువల్ల అతినీలలోహిత కిరణాలకు గురైన వ్యక్తులకు ఆరోగ్య లాభాలు, అనారోగ్య నష్టాలు రెండూ వస్తుంటాయి. అతినీలలోహిత కిరణాలను మూడు రకాలుగా వర్గీకరించారు.

***అతినీలలోహిత కిరణాలు ఎ**

ఇవి లాంగ్‌వేవ్స్‌గా పరిగణిస్తారు. వీటిని బ్లాక్‌లైట్ అంటారు. వీటి తరంగధైర్ఘ్యం 400-315ఎమ్ఎమ్ మధ్య ఉంటుంది.

***అతినీలలోహిత కిరణాలు బి**

ఇవి మిడిల్‌వేవ్స్. వీటిని ఎరిథెమల్ అంటారు. వీటి తరంగధైర్ఘ్యం 315-280ఎమ్ఎమ్ మధ్య ఉంటుంది.

***అతినీలలోహిత కిరణాలు సి**

వీటిని షార్ట్స్ వేవ్స్ అంటారు. వీటికి క్రిములను నాశనం చేసే గుణం ఉంది. వీటి తరంగధైర్ఘ్యం 280-100ఎమ్ ఎమ్ మధ్య ఉంటుంది.

ఫోటో బయాలజీ అధ్యయనం, నాన్ అయొనైజింగ్ రేడియేషన్ ప్రభావాల గురించి అధ్యయనం చేస్తుంది.

1926లో శాలీబై అనే శాస్త్రవేత్త అతినీలలోహిత కిరణాలను ఉపయోగించి క్షయ, చర్మ వ్యాధులు, అల్సర్లు, ఆపరేషన్‌ల వల్ల వచ్చే పుండ్లు వంటి వాటిని ఎలా నిర్మూలించవచ్చో తెలియజేశాడు.

***విటమిన్ డి తయారీ**

సూర్య కాంతిలోని అతినీలలోహిత కిరణాలు-బి, మనిషి చర్మం పై పడినపుడు చర్మంలోని స్టెరాల్ ప్రికర్సర్స్ (7-డి హైడ్రోకొలెస్టరాల్) వంటివి డి విటమిన్‌గా మారతాయి. ఇలా తయారైన విటమిన్‌డిని లివర్, మూత్రపిండాలు, 25-హైడ్రాక్సీ విటమిన్ డిగా మారుస్తాయి.

ఇది పేగుల మ్యూకస్ మీద పనిచేసి కాల్షియం పీల్చుకొనేటట్లు చేస్తాయి. అలా కాల్షియం ఎముకలకు చేరుతుంది. విటమిన్ డి లోపిస్తే పిల్లల్లో రికెట్స్ వ్యాధి వస్తుంది.

విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్

తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్-టెక్నీషియన్, డ్రాఫ్ట్స్‌మన్, కుక్, ఫైర్‌మన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువరించింది. అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణతతో బాటు ఐటిఐ లేదంటే ఫైర్ అండ్ సేఫ్టీలో డిప్లొమా కలిగి ఉండాలి. అభ్యర్థులను ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. ఆసక్తి గల వారు జూలై 1 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
వెబ్‌సైట్:www.vssc.gov.in

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్- నావిక్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువరించింది. ఇంటర్మీడియెట్ ఎంపిసి విభాగంలో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులు అర్హులు. అకడమిక్ మెరిట్ ఆధారంగా ఎంపికైన అభ్యర్థులకు రాతపరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ టెస్ట్ నిర్వహిస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు జూలై 7 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
వెబ్‌సైట్:www.joinindiancoastguard.gov.in

మిలిటరీ హాస్పిటల్

సికింద్రాబాద్‌లోని మిలిటరీ హాస్పిటల్ -గ్రూప్ సి, డి పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అభ్యర్థులు పదో తరగతి లేదా తత్సమాన పరీక్ష పాసై సంబంధిత విభాగంలో మూడేళ్ల అనుభవం కలిగి ఉండాలి. రాత పరీక్ష ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆసక్తి గలవారు జూలై 10లోపు ఆన్‌లైన్ నుంచి దరఖాస్తు నకలు పూర్తి చేసి కింది చిరునామాకు పంపుకోవాలి. దరఖాస్తులు పంపాల్సిన చిరునామా:కమాండెంట్, మిలిటరీ హాస్పిటల్, తిరుమలగిరి, సికింద్రాబాద్.

హెచ్‌పీసీఎల్

ముంబయిలోని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్- ఆఫీసర్ ట్రెయినీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువరించింది. అభ్యర్థులు 60 శాతం మార్కులతో బీఈ/బీటెక్/ ఎంసీఏ/లా ఉత్తీర్ణులై ఉండాలి. లేదంటే కెమిస్ట్రీ/హెచ్‌ఆర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్‌లో పిజీ పూర్తిచేసి ఉండాలి. రాత పరీక్ష స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు జూలై 16 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

వెబ్‌సైట్: www.hindustanpetroleum.com

ఎన్‌టీపీసీలో ఎగ్జిక్యూటివ్ ట్రెయినీలు

నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ -ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువరించింది. అభ్యర్థులు సీఏ/ఐసిడబ్ల్యుఏఐ ఉత్తీర్ణులై ఉండాలి. ఆసక్తి గల వారు జూలై 8లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. వెబ్‌సైట్:www.ntpccareers.net

అసిస్టెంట్ మేనేజర్లు

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజభాష అధికారుల భర్తీకి నోటిఫికేషన్ వెలువరించింది. హిందీ/సంస్కృతంలో పీజీ పూర్తిచేసినవారు అర్హులు. ఇంగ్లీష్ నుంచి హిందీలోకి అనువదించడంలో ఏడాది అనుభవం ఉండాలి. అభ్యర్థులను రాతపరీక్ష, ఇంటర్వ్యూల ఆధారంగా ఎంపిక చేస్తారు. ఆసక్తి గలవారు జూలై 13 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అభ్యర్థులకు ఆగస్ట్ 11న ఆన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తారు.
వెబ్‌సైట్స్ www.sbi.co.in,
www.statebankofindia.com

ఎల్ఐసీ

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్- డైరెక్ట్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువరించింది. రెగ్యులర్ డిగ్రీ లేదంటే మార్కెటింగ్/మేనేజిమెంట్‌లో డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు. జూలై 7 లోపు దరఖాస్తు చేసుకోవాలి.
వెబ్‌సైట్:www.licindia.in

టి.రాజయ్య
సీనియర్ ఫ్యాకల్టీ

క్రీ.శ. 1921లో భారత పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ సర్ జాన్ మార్షల్ నాయకత్వాన భారత వాయవ్య దిశలో సింధూనదీ పరివాహక ప్రాంతంలో తవ్వకాలు జరపగా 'సింధు నాగరికత' వెలుగులోకి వచ్చింది. మొదట తవ్వకాలు జరిపిందీ, నాగరికత బయటపడిందీ 'హరప్పా'లోనే. కాబట్టి దీనిని హరప్పా నాగరికత అంటారు.

క్రీ.శ 1922లో మొహంజొదారో బయల్పడింది. ఈ నాగరికతకు చెందిన స్థావరాలన్నింటిలో హరప్పా, మొహంజొదారో ప్రధానమైనవి. కాబట్టి దీనిని హరప్పా-మొహంజొదారో నాగరికత అని కూడా వ్యవహరిస్తారు.

రావి నది ఒడ్డున పశ్చిమ పంజాబ్‌లోని మౌంట్‌గోమరి జిల్లాలో హరప్పా ఉంది. సింధూ నది ఒడ్డున సింధూ రాష్ట్రంలోని లార్కానా జిల్లాలో మొహంజొదారో ఉంది. ప్రస్తుతం ఈ రెండూ పాకిస్థాన్‌లో ఉన్నాయి. మొహంజొదారో అంటే సింధూ భాషలో దయ్యాల దిబ్బ అని అర్థం.

ఇవే కాకుండా చన్హుదారో, బన్వాలి, కాళీబంగన్, లోథాల్ ముఖ్య స్థావరాలు. ఈ ఆరు స్థావరాలు నగర/పట్టణ లక్షణాలు కలిగి ఉంటాయి. అందువల్లే దీనిని నగర/పట్టణ నాగరికతగా కూడా పేర్కొంటారు.

సింధూ నాగరికత కాల నిర్ణయంపై చరిత్రకారుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. శాస్త్రీయ కాల నిర్ణయ పద్ధతులైన కార్బన్ కాల నిర్ణయ పద్ధతి(సి-14), వృక్షవలయ పద్ధతి అనుసరించి ఈ నాగరికత కాలాన్ని బిసి. 2300- బిసి.1750గా నిర్ధారించారు. యూఫ్రటీస్, టైగ్రిస్ నదుల మధ్య ఉన్న మెసపొటేమియా నాగరికత, ఈజిప్ట్ (నైలు నది) నాగరికత, చైనా(హోహ్యాంగ్‌హో నది) నాగరికతలకు సింధూ నాగరికత సమకాలీనమైనది. అందుకే ప్రపంచ ప్రాచీన నాగరికతల సరసన సింధూ నాగరికత నిలిచి భారతదేశానికి గర్వకారణమైంది.

సింధూ నాగరికత లక్షణాలు

- **పట్టణ ప్రణాళిక**

సింధూ నాగరికత ముఖ్య లక్షణాల్లో ఇది ప్రముఖమైంది. వీరు కాల్చిన ఇటుకలతో పట్టణాలు నిర్మించారు. ప్రతి నగరాన్ని పశ్చిమ, తూర్పు భాగాలుగా విభజించారు. పశ్చిమ భాగం ఎత్తయినది. ఇక్కడ నిర్మించిన కోట/దుర్గంలో ఉన్నత వర్గాలు నివసించేవారు. తూర్పు భాగం పల్లం/లోతట్టు ప్రాంతంగా ఉండేది. ఇక్కడ పౌర నివాసాలు ఉండేవి. నగరం మొత్తం వాస్తు సూత్రాలకు అనుగుణంగా సమాన బ్లాకులతో (గ్రిడ్ పద్ధతి) ఒకే నమూనాలో నిర్మించారు. నగరంలో విశాలమైన వీధులు ఉండేవి. ఆధునిక కాలం నాటి నగర లక్షణాలు అనుసరించారు. వాటిలో ముఖ్యమైనది మరే ప్రాచీన నాగరికతలో లేనిది మురుగు నీటి పారుదల వ్యవస్థ.

ఇతర నిర్మాణాలు

- **మహాస్నాన వాటిక**

ఇది మొహంజొదారోలో ఉంది. మతపరమైన వేడుకల సందర్భంలో సింధు ప్రజలు ఇక్కడ సామూహిక స్నానాలు ఆచరించేవారు. ఇది ఈనాటి పుష్కరాల సంప్రదాయానికి, దేవాలయాల ముందుండే నీటి కొలనులకు మాతృకగా చెప్పవచ్చు.

- **ధాన్యాగారాలు**

సింధు నాగరికత కాలంలో ఉత్పత్తి మిగులుదలకు ఇవి నిదర్శనాలు. అతిపెద్ద ధాన్యాగారం మొహంజొదారోలో లభించింది. ఎక్కువ ధాన్యాగారాలు హరప్పాలో వెలుగు చూశాయి. వీటికి సమీపంలో ధాన్యాలు నూర్పిడి చేయడానికి ఉపయోగించే వృత్తాకార కళ్ళాలు లభించాయి.

- **ప్రత్యేక సభా భవనం**

ఇది మొహంజొదారోలో లభించింది. వివిధ సమస్యల పరిష్కారానికి సామూహిక సమావేశాలు ఇక్కడ జరిపే వారని తెలిసింది.

- **ఓడరేవు**

ఇది గుజరాత్‌లోని లోథాల్‌లో ఉంది. సింధూ నాగరికత కాలంలోనే విదేశీ వాణిజ్యం జరిగిందనడానికి ఇది నిదర్శనం. ఇది భారతీయుల మొదటి ఓడ రేవుగా పరిగణిస్తారు.

- **సామాజిక వ్యవస్థ**

సింధూ ప్రజలది మాతృస్వామిక సామాజిక వ్యవస్థ. ఈ నాగరికతలో కుల వ్యవస్థ లేదు. వృత్తుల ప్రాతిపదికన సమాజాన్ని కొన్ని వర్గాలుగా విభజించారు. ఈ వర్గాల మధ్య ఆర్థిక వ్యత్యాసాలు ఉండేవి. అంతేతప్ప సామాజిక వ్యత్యాసాలు ఉండేవి కావు.

- **ఆర్థిక వ్యవస్థ**

సింధూ నాగరికత కాలం నాటి ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముక. కాళీ బంగన్‌లో నాగటి చాళ్లు, లోథాల్‌లో వరిపొట్టుతో కూడిన మట్టిపెళ్లలు లభించాయి. గోధుమ, బార్లీ, పత్తి, వరి పంటలు పండించేవారు. వ్యవసాయమే కాకుండా పలు పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందాయి.

- **ముద్రల తయారీ**

మట్టితో, రాతితో, స్పియలైట్‌తో పలు రకాల ముద్రలు తయారు చేసేవారు.

- **మట్టి బొమ్మల తయారీ**

ఎర్ర మట్టితో మట్టి బొమ్మలు తయారు చేసేవారు.

- **మత పరిస్థితులు**

సింధూ ప్రజల దైవం అమ్మతల్లి. అంటే స్త్రీ శక్తిని పూజించేవారు. పార్వతీ దేవి ప్రతిరూపమైన శక్తి ఆరాధనకు వీరు మార్గదర్శకులు. శివుడి ప్రతిరూపం పశుపతి అనే పురుష దేవుడిని కూడా పూజించేవారు.

- **లిపి**

సింధు లిపి ముద్రలతో నిండి ఉండేది. ఈ లిపిని బొమ్మల లిపి/ చిత్రలిపి/ సంకేతలిపిగా కూడా పేర్కొంటారు. ఎడమ నుంచి కుడికి, కుడి నుంచి ఎడమకు రాసేవారు. ఇలా రాసే పద్ధతిని సర్పలేఖన లిపిగా పేర్కొంటారు.

ఎంతో విశిష్టంగా విలసిల్లిన ఈ నాగరికత ఆర్యుల దండయాత్రల వల్ల పతనమైందని చరిత్రకారులు చెబుతున్నారు.

ముఖ్యాంశాలు

- ఇది భారతీయుల మొదటి నాగరికత.
- భారతదేశంలో మొదటగా సింధూ ప్రజలే పట్టణాలు నిర్మించారు.
- ఇనుము మినహాయించి ఇతర అన్ని లోహాలను మొదటగా వినియోగించారు
- ప్రపంచంలో మొదట వరి, పత్తి పండించారు.
- డ్రైనేజీ వ్యవస్థ ఉన్న ఏకైక నాగరికత ఇదే.
- ప్రాచీన నాగరికతలన్నింటి కన్నా విస్తీర్ణంలో పెద్దది
- ప్రపంచంలో మొదటిసారిగా సింధు ప్రజలే మెరైన్ ఇంజనీరింగ్‌కు పునాది వేశారు.
- తాపీ పని మొదలు పెట్టారు.
93. కంప్యూటర్ పితామహుడు ఎవరు? -చార్లెస్ బబేజ్
94. కంప్యూటర్‌ను కంట్రోల్ చేసేది ఏది? -సి.పి.యు
95. ఈ-మెయిల్ పూర్తి పేరు ఏమిటి?
-ఎలక్ట్రానిక్ మెయిల్
96. టీవీ సెట్‌కి మరోపేరు ఏమిటి? -కైనెస్కోప్

– ప్రాతూరి పోతయ్య శర్మ

నేషనల్ బేంబు మిషన్

కేంద్ర ప్రభుత్వం 2006 అక్టోబర్ 27న నేషనల్ బేంబు మిషన్‌ను ప్రారంభించింది. ఐదేళ్ల వ్యవధిలో వెదురు మొక్కల విస్తీర్ణం పెంచడానికి రు.568.23 కోట్లు కేటాయించారు.

వెదురు గ్రామినేసీ కుటుంబానికి చెందిన మొక్క. సుమారు 7.5 మిలియన్లమంది వెదురుకి సంబంధించిన వ్యాపారంలో ఉపాధి పొందుతున్నారు. కలప, పల్ప్, పేపర్, ప్లైవుడ్, పరిశ్రమల్లో వెదురు ప్రధాన ముడి సరుకు. ప్రతి సంవత్సరం భారతదేశంలో 13.5 మిలియన్ టన్నుల వెదురు ఉపయోగిస్తున్నారు. నేషనల్ మిషన్ ఆన్ బేంబూ అప్లికేషన్స్‌ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు ప్రారంభించారు.

పోటీ పరీక్షల ప్రత్యేకం - జనరల్ సైన్స్

సైన్స్ అండ్ టెక్నాలజీ

ఐఐఎఫ్‌బీ

హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ(ఐఐఎఫ్‌బీ)-కాంట్రాక్టు పద్ధతిలో ప్రాజెక్ట్ అసిస్టెంట్/ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి జూలై 30న ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. ప్రాజెక్ట్ అసిస్టెంట్ పోస్టుకు సైన్స్ ప్రధానాంశంగా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బోటనీ అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుంది. ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుకు బైపీసీ గ్రూపుతో ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులై ఉండాలి. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.

వెబ్‌సైట్:www.ifb.icfre.gov.in

శాతవాహన యూనివర్సిటీ

కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీ-భౌతిక శాస్త్రంలో ప్రొఫెసర్/అసోసియేట్ ప్రొఫెసర్/అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టులో పిహెచ్‌డి/మాస్టర్స్ డిగ్రీతో పాటు నెట్/స్లెట్/సెట్‌లో అర్హత కలిగి ఉండాలి. బోధన/పరిశోధన రంగంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్ట్ 21లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్:www.satavahana.ac.in

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ -మెటియరాలజీ బ్రాంచ్‌లో గ్రౌండ్ డ్యూటీ ఆఫీసర్స్ కోర్సు/ షార్ట్ సర్వీస్ కమిషన్ కోర్సు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. సైన్స్/ మేథ్స్/ స్టాటిస్టిక్స్/ జియోగ్రఫీ/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఎన్విరాన్‌మెంటల్‌సైన్స్/ అప్లయిడ్‌ఫిజిక్స్/ ఓషనోగ్రఫీ/ మెటియరాలజీ/ అగ్రికల్చరల్ మెటియరాలజీ/ ఎకాలజీ అండ్ ఎన్విరాన్‌మెంట్/ జియో ఫిజిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ బయాలజీల్లో 50 శాతం మార్కులతో పీజీ పూర్తి చేసిన వారు ఆగస్ట్ 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రెండు దశల ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

వెబ్‌సైట్:www.careerairforce.nic.in

కేవీఎస్

నోటిఫికేషన్స్

న్యూఢిల్లీలోని కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కేవీఎస్)-పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్/ ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్/ ప్రైమరీ టీచర్/ లైబ్రేరియన్/ పీఆర్టీ(మ్యూజిక్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. అభ్యర్థులు సంబంధిత పోస్టుననుసరించి బిటెక్/ పిజి/ ఎంసిఏ/ డిగ్రీ/ ఇంటర్/ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి. ఆసక్తి గల వారు ఆగస్ట్ 28లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులను రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపికచేస్తారు. వివరాలకు వెబ్‌సైట్:www.kvsangathan.nic.in చూడవచ్చు.

కాంకర్

న్యూఢిల్లీలోని కంటెయినర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ -టెక్నికల్ సీనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎన్‌సీటీవీటీ ట్రేడ్ సర్టిఫికేట్ ఉన్న అభ్యర్థులు ఆగస్ట్ 5లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులను రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు.

వెబ్‌సైట్: www.concorindia.co.in

study స్మృతి

ప్రాక్టీస్ బిట్స్

1. 'నీకుంగాని కవిత్వమెవ్వరికి నేనీసించు'-ధూర్జటి కొలిచిన ఆత్మదైవం ఎవరు?
1) శ్రీ కాళహస్తీశ్వరుడు 2) గణపతి 3) దుర్గ 4) భైరవుడు
2. రాయప్రోలు సుబ్బారావు బిరుదనామం ఏమిటి?
1) ఆంధ్ర భృత్యుడు 2) కోకిల స్వామి
3) కవి సార్వభౌముడు 4) కవికోకిల
3. 'నాదధేనువును పిండి నవనీతమందించె' అని రాయప్రోలు ఎవరిని ఉద్దేశించి అన్నాడు?
1) త్యాగరాజు 2) నారాయణతీర్థులు
3) అన్నమయ్య 4) రామదాసు
4. 'ఏ దేశమేగినా ఎందు కాలిడిన'-ఏ గేయంలోనిది?
1) జన్మభూమి 2) ఆంధ్రభూమి
3) జాతీయ గేయం 4) మాతృభూమి
5. గబ్బిలం కావ్య నాయకుడు ఎవరు?
1) గొర్రెల కాపరి 2) వ్యవసాయ కార్మికుడు
3) ప్రజానాయకుడు 4) అరుంధతీ సుతుడు
6. కథానికపై పరిశోధన చేసిందెవరు?
1) శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి 2) అక్కిరాజు ఉమాకాంతం
3) శ్రీపాద గోపాల కృష్ణమూర్తి 4) పోరంకి దక్షిణామూర్తి
7. 'గబ్బిలం'లో ఎన్ని భాగాలు ఉన్నాయి?
1) మూడు 2) రెండు 3) ఐదు 4) నాలుగు
8. సాహిత్య విమర్శ వ్యాస సంపుటి ఎవరిది?
1) ఒల్గా 2) రాచపాళెం చంద్రశేఖర రెడ్డి
3) చలసాని ప్రసాద్ 4) కొ.కు
9. విశ్వనాథ సత్యనారాయణకు లేఖకుడు ఎవరు?
1) కనకరాజు 2) నాగేశ్వర రావు
3) వెంకటేశ్వర్లు 4) జగన్నాథరావు
10. విశ్వనాథ, పూర్వకవి ప్రశంసలో పోతనను ఎలా కీర్తించాడు?
1) 'తెలుగు లెంక' 2) 'తెలుగు భాషా మేటి'
3) 'తెలుగు భక్త కవి' 4) 'తెలుగుల పుణ్య పేటి'
11. మొదటి క్షేత్ర మహత్మ్యం రచన ఏది?
1) ఆదిపురాణం 2) భీమేశ్వర పురాణం
3) కాశీయాత్ర చరిత్ర 4) నృసింహ పురాణం
12. సుశీల కథ ఏ ప్రబంధంలోనిది?
1) విష్ణు చిత్తీయము 2) పాండురంగ మహత్మ్యము
3) కాళహస్తి మహత్మ్యము 4) శివరాత్రి మహత్మ్యము
13. ఉలూచి, చిత్రాంగి, సుభద్రల ప్రణయ వృత్తాంతము ఏది?
1) హర విలాసం 2) విజయ విలాసం
3) రాజరాజ విలాసం 4) రాయవాచకం
14. తెలుగులో మొదటి కథా కావ్యం ఏది?
1) దశకుమార చరిత్ర 2) పండితారాధ్య చరిత్ర
3) కుమార సంభవం 4) సర్వేశ్వర చరిత్ర
15. సుమతీ శతకం ఏ ఛందస్సులో రచించారు?
1) ఆటవెలది 2) తేటగీతి 3) కంద 4) చంపకమాల
16. యక్షగానాలు మొదట ఎక్కడ ప్రారంభించారు?
1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు 3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్
17. తెలుగులో తొలి ద్వ్యర్థి కావ్యం ఏది?
1) శివరామాభ్యుదయం 2) రాఘవ పాండవీయం
3) కృష్ణార్జున చరిత్రము 4) హరిశ్చంద్ర నలోపాఖ్యానము
18. దిట్టకవి నారాయణ కవి రచించిన రంగరాయ చరిత్ర ఏ యుద్ధాన్ని వర్ణించింది?
1) కురుక్షేత్ర యుద్ధం 2) పల్నాటి యుద్ధం
3) రామరావణ యుద్ధం 4) బొబ్బిలి యుద్ధం
19. పద కవితా పితామహుడు ఎవరు?
1) త్యాగయ్య 2) నారాయణ తీర్థులు
3) అన్నమయ్య 4) రామదాసు
20. తెలుగులో చిత్ర కవితకు ఆద్యుడు ఎవరు?
1) నన్నయ 2) నన్నె చోడుడు
3) తిక్కన 4) నాచన సోమన
21. నన్నె చోడుని కుమార సంభవం ఎటువంటి రచన?
1) పద్య కావ్యం 2) గద్య కావ్యం
3) చంపూ కావ్యం 4) పైవాటిలో ఏదీ కాదు
22. అన్నమయ్య రచించిన మొత్తం సంకీర్తనల సంఖ్య ఎంత?
1) 32,000 2) 22,000 3) 12,000 4) 42,000
23. ఆనందభైరవి రాగాన్ని మొదట ఉపయోగించి ఆంధ్రుల సొత్తుగా చేసిన వాగ్గేయకారుడు ఎవరు?
1) భక్త కబీరు 2) భక్త రామదాసు
3) అన్నమయ్య 4) చిన తిరుమలయ్య
24. ఖండ కావ్య ప్రక్రియకు ఆద్యుడు ఎవరు?
1) గురజాడ 2) కందుకూరి
3) త్రిపురనేని 4) దేవులపల్లి
25. అమలిన శృంగార తత్వాన్ని ప్రతిపాదించిన కవి ఎవరు?
1) దువ్వూరి రామిరెడ్డి
2) దేవులపల్లి కృష్ణశాస్త్రి
3) కందుకూరి వీరేశలింగం
4) రాయప్రోలు సుబ్బారావు
26. 'మాకొద్దీ తెల్ల దొరతనము' గేయ రచయిత ఎవరు?
1) దువ్వూరి రామిరెడ్డి 2) సి. నారాయణ రెడ్డి
3) గరిమెళ్ల సత్యనారాయణ 4) గుంటూరు శేషేంద్ర శర్మ
27. వచన కవిత్వంలో వెలువడిన తొలి సమగ్ర కావ్యం ఏది?
1) నగరంలో వాన 2) గాలివాన
3) సింహగిరి వచనాలు 4) ఆనంద వచనాలు
28. అమరావతి కథలు ఏ పత్రిక ద్వారా పరిచయమయ్యాయి?
1) ఆంధ్ర పత్రిక 2) ఆంధ్ర ప్రభ
3) ఆంధ్ర భూమి 4) ఆంధ్ర జ్యోతి
29. తెలుగులో మొదటి అనువాద నవల ఏది?
1) త్రివేణి 2) సారంగధర చరిత్ర
3) రంగరాజ చరిత్ర 4) కపాలకుండల
30. రేగడి విత్తులు నవల రచయిత్రి ఎవరు?
1) చంద్రలత 2) రంగనాయకమ్మ
3) శ్రీదేవి 4) పురాణం సీత

టెట్ -తెలుగు కంటెంట్

31. తెలుగులో ప్రసిద్ధమైన తొలి సాంఘిక నాటకం ఏది?
1) వరవిక్రయం 2) వివాహం
3) కన్యాశుల్కం 4) బ్రహ్మవివాహం
32. తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రతిబింబించిన నాటకం ఏది?
1) వీర తెలంగాణ 2) మా భూమి
3) అభ్యుదయం 4) నేటి స్వరాజ్యం
33. 'కచటతప' అనే ఏకాంకిక రచయిత ఎవరు?
1) చలం 2) జాషువా 3) పద్మరాజు 4) కుటుంబరావు
34. తెలుగులో తొలి వ్యాస రచయిత్రి ఎవరు?
1) రాణి చిన్నా దేవి 2) ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ
3) వాణీ జయరాం 4)పోతం జయరాం
35. తిరుపతి వేంకట కవులు రచించిన జీవిత చరిత్ర పేరేమిటి?
1) నా జీవితం 2) స్వీయ చరిత్ర
3) కథలు-గాథలు 4) నేను-నా ప్రజలు
36. నేను-నా దేశం రచయిత ఎవరు?
1) తిరుపతి వెంకట కవులు 2) దరివి చెంచయ్య
3) అడివి బాపిరాజు 4) శ్రీశ్రీ
37. 'కాశ్మీర దీప కళిక' రచయిత్రి ఎవరు?
1) చావలి బంగారమ్మ 2) ముప్పాళ రంగనాయకమ్మ
3) నాయని కృష్ణకుమారి 4) ఓల్గా
38. లేఖలలో విజ్ఞానంతో పాటు చిత్రాలను కూడా చిత్రించిన ప్రసిద్ధ కళావేత్త ఎవరు?
1) సంజీవ దేవ్ 2) బాపిరాజు 3) రవివర్మ 4) బాపు
39. రేడియోలో ప్రసారం చేసిన తొలి తెలుగు రూపకం ఏది?
1) భ్రమర 2) శర్మిష్ట 3) కృష్ణాష్టమి 4) అనార్కలి
40. తెలుగులో తొలి అకారాది నిఘంటువు ఏది?
1) ఆంధ్ర దీపిక 2) కరదీపిక
3) సూర్యరాయాంధ్ర నిఘంటువు 4) శబ్దార్థచంద్రిక
41. పోర్చుగీసు వారు తెలుగు భాషను ఎలా పిలిచేవారు?
1) సెమిటోన్ 2) జెంతూ 3) హిందూ 4) ఆర్యన్
42. 'ఐతరేయ బ్రాహ్మణం' లోని ఎవరి వృత్తాంతంలో ఆంధ్రుల ప్రస్తావన ఉంది?
1) కార్తికేయుడు 2) అరుంధతీయుడు
3) శునశ్శేపుడు 4) శుకుడు
43. తెలుగువారు తెలుగు మాటల్లో రాసుకొన్న మొదటి శాసన కాలం ఏది?
1) క్రీ.శ. 575-600 2) క్రీ.శ. 565-500
3) క్రీ.శ. 650-520 4) క్రీ.శ. 450-500
44. పండరంగని అద్దంకి శాసనాన్ని ఎలా పరిగణిస్తారు?
1) తాళపత్ర శాసనం 2) రజత శాసనం
3) తామ్ర శాసనం 4) శిలా శాసనం
45. నన్నయను 'ఆంధ్ర కవితా గురుడు'గా పేర్కొన్న వారు ఎవరు?
1) తిక్కన 2) ఎర్రన 3) మారన 4) నన్నెచోడుడు
46. 'భాషితు నన్నయభట్టు మార్గంబున సుభయ వాక్రౌఢి నొక్కొక్కమాటు' అన్నది ఎవరు?
1) శ్రీనాథుడు 2) పోతన
3) భీమన 4) రామరాజభూషణుడు
47. మాండలిక భాషకు పర్యాయపదం ఏమిటి?
1) ప్రధాన భాష 2) ప్రాంతీయ భాష
3) ప్రామాణిక భాష 4) జాతీయ భాష
48. 'అన్నం' ఏ భాషా పదం?
1) తెలుగు 2) సంస్కృతం 3) తమిళం 4) మలయాళం
49. 'సాంబారు' పదం ఏ భాష నుంచి తెలుగులోకి వచ్చింది?
1) ఆంగ్లం 2) ఉర్దూ 3) మలయాళం 4) తమిళం
50. ధ్వని పరిణామానికి మరో పేరు ఏమిటి?
1) శబ్ద పరిణామం 2) అర్థ పరిణామం
3) వాక్య పరిణామం 4) పద పరిణామం
51. తెలుగులో అర్థ పరిణామం మీద పరిశోధన గ్రంథం రచించిన మొదటి వ్యక్తి ఎవరు?
1) ఆచార్య ఎస్.వి. జోగారావు
2) ఆచార్య జి.యస్. రెడ్డి
3) ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి
4) ఆచార్య తూమాటి దొణప్ప
52. 'ఉద్యోగం' అనే పదం ఏ విభాగానికి చెందింది?
1) అర్థ వ్యాకోచం 2) అర్థ సంకోచం
3) అర్థ గౌరవం 4) అర్థ గ్రామ్యత
53. ధ్వని పరిణామ భేదం ఏది?
1) తలవ్యీకరణం 2) దంత్యాలు
3) ఆదానాలు 4) ఆవశ్యకతా పూరణం
54. 'సంప్రదానం' అనగా ఏమిటి?
1) ఉపయోగం 2) ఆధారం 3) త్యాగోద్దేశం 4) పైవేవీ కావు
55. 'ఏ మెమొరాండం ఆన్ మోడరన్ తెలుగు ప్రోజ్' రచయిత ఎవరు?
1) రాయప్రోలు 2) గురజాడ 3) గిడుగు 4) విశ్వనాథ
56. అనువాదం ఏ భాషలోకి చెయ్యాలో ఆ భాషను ఏమంటారు?
1) ప్రామాణిక భాష 2) మూల భాష
3) లక్ష్య భాష 4) మాతృభాష
57. అనువాద విధానాల్లో ఉత్తమమైనది ఏది?
1) యథామాతృకానువాదం 2) పదపదానువాదం
3) యాంత్రికానువాదం 4) స్వేచ్ఛానువాదం
58. అధికార భాషా సంఘం తొలి అధ్యక్షుడు ఎవరు?
1) విశ్వనాథ సత్యనారాయణ 2) తుమ్మల సీతారామమూర్తి
3) వావిలాల గోపాలకృష్ణయ్య 4) దేవులపల్లి కృష్ణ శాస్త్రి
59. 'వ్యావహారిక భాష తల్లిపలె నాకు ప్రేమ పాత్రం' అన్నది ఎవరు?
1) అయ్యదేవర కాళేశ్వర రావు
2) గిడుగు రామమూర్తి
3) కందుకూరి వీరేశలింగం 4) గురజాడ అప్పారావు
60. 'అమ్మలగన్నయమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ'అని దుర్గను స్తుతించిన కవి ఎవరు?
1) నన్నయ 2) తిక్కన 3) ఎర్రన 4) పోతన

డాక్టర్ పి.విజయ్‌కుమార్
తెలుగు సీనియర్ అధ్యాపకుడు

61. 'ఆంధ్ర' శబ్దం భాషావాచిగా మొదటిసారి పేర్కొన్న శాసనం ఏది?
1) బెండపూడి 2) నందంపూడి
3) అద్దంకి 4) ఎర్రగుడిపాడు
62. ప్రాచీనాంధ్ర భాషా స్వరూపాన్ని గుర్తించడానికి ఆధారం ఏది?
1) జానపదాలు 2) వేదాలు 3) శాసనాలు 4) గ్రంథాలు
63. 'ప్రాఙ్నన్నయ యుగము' గ్రంథ కర్త ఎవరు?
1) సత్యనారాయణ 2) తిరుమల రామచంద్ర
3) జయంతి రామయ్య 4) దివాకర్ల వేంకటావధాని
64. 'తెలుగు వ్యాకరణము' రచయిత ఎవరు?
1) చిన్నయసూరి 2) రావిపాటి గురుమూర్తి శాస్త్రి
3) అహోబలపతి 4) కుందూరి ఈశ్వర దత్తు
65. 'కార్యాలయ పదావళి' అనే జేబు సైజు కోశాన్ని ప్రచురించింది ఎవరు?
1) తెలుగు అకాడమీ 2) సాహిత్య అకాడమీ
3) అధికార భాషా సంఘం 4) రాష్ట్ర ఉద్యోగుల సంఘం
66. శాసన విషయ వైపుణ్యం కలిగిన తొలి తెలుగు వ్యక్తి ఎవరు?
1) ఏనుగుల వీరాస్వామయ్య 2) గుర్రం జాషువా
3) సంకుశాల నృసింహ కవి 4) కావలి బొర్రయ్య
67. వేదాలు ఎటువంటివి?
1) పౌరుషేయాలు 2) అపౌరుషేయాలు
3) శాక్తేయాలు 4) నాగరికాలు
68. హరిభట్టు రచించిన పురాణం ఏది?
1) ఆది పురాణం 2) బ్రహ్మాండ పురాణం
3) వరాహ పురాణం 4) గరుడ పురాణం
69. సంస్కృతంలో కావ్య రచనకు మార్గం చూపిన వారు ఎవరు?
1) కాళిదాసు 2) మాఘుడు 3) భూర్జటి 4) నన్నెచోడుడు
70. శ్రీనాథుని ద్విపద కావ్యం ఏది?
1) కాశీఖండం 2) భీమఖండం
3) పల్నాటి వీర చరిత్ర 4) కుమార సంభవం
1) నన్నయ 2) తిక్కన 3) ఎర్రన 4) పోతన

సమాధానాలు

1) 1 2) 2 3) 1 4) 1 5) 4 6) 4 7) 2 8)2
9) 3 10) 4 11) 4 12) 2 13) 2 14) 1
15) 3 16) 1 17) 2 18) 4 19) 3 20) 2
21) 3 22) 1 23) 2 24) 1 25) 4 26) 3
27) 3 28) 4 29) 4 30) 1 31) 3 32) 2
33) 4 34) 4 35) 3 36) 2 37) 3 38) 1
39) 4 40) 1 41) 2 42) 3 43) 1 44) 4
45) 3 46) 1 47) 2 48) 2 49) 4 50) 1
51) 2 52) 1 53) 1 54) 3 55) 3 56) 3
57) 4 58) 3 59) 2 60) 4 61) 2 62) 3
63) 4 64) 2 65) 1 66) 4 67) 2 68) 1
69) 1 70) 3

సతీష్ ధావన్ స్పేస్ సెంటర్

శ్రీహరి కోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్-మెడికల్ ఆఫీసర్/సైంటిస్ట్/ ఇంజనీర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. సంబంధిత పోస్టును అనుసరించి మెడిసిన్‌లో ఎండి /డీఎన్‌బి/ ఎమ్మెస్సీ (మెటియరాలజీ)/ ఎంటెక్ (అట్మాస్ఫియరిక్ సైన్స్) ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఆగస్ట్ 12లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులను ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. వెబ్‌సైట్: www.shar.gov.in

క్యాట్ 2013

క్యాట్ 2013 నోటిఫికేషన్ వెలువడింది. అక్టోబర్ 11 నుంచి నవంబర్ 16 వరకు దేశవ్యాప్తంగా 40 పట్టణాల్లో క్యాట్ జరుగనుంది. సుప్రసిద్ధ మేనేజ్‌మెంట్ విద్యా సంస్థలు – ఐఐఎంలకు తోడు పలు బి.స్కూల్స్ అందించే ఎంబీఏ స్థాయి కోర్సులో ప్రవేశానికి క్యాట్‌లో సాధించిన ర్యాంకే ఆధారం. మన రాష్ట్రంలో హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలలో పరీక్ష జరుగుతుంది. గత ఏడాదితో పోల్చుకుంటే టెస్ట్ విధానంలో ఎలాంటి మార్పు లేదు. ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 24 వరకు ఓచర్ సేల్స్ ఉంటాయి. రిజిస్ట్రేషన్ విండో సెప్టెంబర్ 26 వరకు తెరిచి ఉంటుంది. ఐఐఎం ఇండోర్ ఈ ఏడాది టెస్ట్ నిర్వహిస్తోంది. పరీక్ష కాలవ్యవధి 140 నిమిషాలు మాత్రమే.

వెబ్‌సైట్: www.cat2013iiimidr.ac.in or https://iim.prometric.com

నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్స్

నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్స్ కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఇంజనీరింగ్, మెడిసిన్ డిగ్రీ లేదా డిప్లొమా కోర్సులో చేరిన విద్యార్థులు అర్హులు. టెన్త్, ఇంటర్‌లో టాప్ టెన్ పర్సంట్ లేదా సిజటి/ జెజటి ర్యాంకర్లు మాత్రమే అర్హులు. ఎంపికైన వారికి రూ.5,000 నుంచి రూ.15,000 మేర ఆర్థిక సహాయం లభిస్తుంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు అక్టోబర్ 30లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: http://www.northsouth.org/public/india/scholarships.asx

ప్రొఫెసర్ ఆర్.పి.ఆనంద్...

ప్రొఫెసర్ ఆర్.పి.ఆనంద్ మమోరియల్ ఇంటర్నేషనల్ లా స్కాలర్‌షిప్స్ కోసం నోటిఫికేషన్ విడుదలైంది. న్యాయశాస్త్రంలో డిగ్రీ చేసి ఏదైనా యూనివర్సిటీ లోఎల్‌ఎల్‌ఎం/ ఎంఫిల్/ పిహెచ్‌డి చేస్తున్న విద్యార్థులు అర్హులు. ఎంపికైన వారికి ఏటా రూ.60,000 వరకు క్వార్టర్లీ అందిస్తారు. ఆన్‌లైన్‌లో నవంబర్ 30లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్://www.profrpanand.info/scholorship

study

BANK EXAMS

Study Material (PO / CLERKS)

ENTRY OF BANKS INTO LIFE INSURANCE BUSINESS

A well-developed and evolved insurance sector is a boon for economic development as it provides long- term funds for infrastructure development at the same time strengthening the risk taking ability of the country. The insurance sector is growing at a speedy rate of 15% - 20%. Together with banking services, insurance services add about 7% to the country's GDP.

In 1818, Oriental Life Insurance Company was started in Calcutta. This Company functioned upto 1834. In 1829, the Madras Equitable had begun transacting life insurance business in the Madras Presidency. 1870 saw the enactment of the British Insurance Act and in the last three decades of the nineteenth century, the Bombay Mutual (1871), Oriental (1874) and Empire of India (1897) were started in the Bombay Residency. This period was dominated by foreign insurance offices which did good business in India, namely Albert Life Assurance, Royal Insurance, Liverpool and London Globe Insurance and the Indian offices were up for hard competition from the foreign companies.

In 1914, the Government of India started publishing returns of Insurance Companies in India. The Indian Life Assurance Companies Act, 1912 was the first statutory measure to regulate life business. In 1928, the Indian Insurance Companies Act was enacted to enable the Government to collect statistical information about both life and non-life business transacted in India by Indian and foreign insurers including provident insurance societies. In 1938, with a view to protecting the interest of the Insurance public, the earlier legislation was consolidated and amended by the Insurance Act, 1938 with comprehensive provisions for effective control over the activities of insurers.

The Insurance Amendment Act of 1950 abolished Principal Agencies. However, there were a large number of insurance companies and the level of competition was high. There were also allegations of unfair trade practices. The Government of India, therefore, decided to nationalize insurance business.

An Ordinance was issued on 19th January, 1956 nationalising the Life Insurance sector and Life Insurance Corporation came into existence in the same year. The LIC absorbed 154 Indian, 16 non-Indian insurers as also 75 provident societies—245 Indian and foreign insurers in all. The LIC had monopoly till the late 90s when the Insurance sector was reopened to the private sector.

The process of re-opening of the sector had begun in the early 1990s and the last decade and more has seen it been opened up substantially. In 1993, the Government set up a committee under the chairmanship of RN Malhotra, former Governor of RBI, to propose recommendations for reforms in the insurance sector.The objective was to complement the reforms initiated in the financial sector. The committee submitted its report in 1994 wherein , among other things, it recommended that the private sector be permitted to enter the insurance industry. Malhotra committee stated that foreign companies be allowed to enter by floating Indian companies, preferably a joint venture with Indian partners.

Following the recommendations of the Malhotra Committee report, in 1999, the Insurance Regulatory and Development Authority (IRDA) was constituted as an autonomous body to regulate and develop the insurance industry. The IRDA was incorporated as a statutory body in April, 2000 with an objective to promote competition so as to enhance customer satisfaction through increased consumer choice and lower premiums, while ensuring the financial security of the insurance market. Insurance Regulatory & Development Authority has opened up the insurance market in August 2000 with the invitation for application for registrations. Foreign companies were allowed ownership of up to 26%. IRDA has the power to frame regulations under Section 114A of the Insurance Act, 1938 and has from 2000 onwards framed various regulations ranging from registration of companies for carrying on insurance business to protection of policyholders' interests.

Amendment to Insurance Act

The Insurance Laws (Amendment) Bill, 2008 introduced in the Parliament proposes to amend the Insurance Act, 1938, the Insurance Regulatory and Development Authority Act, 1999 and the General Insurance Business (Nationalization) Act, 1972. The amendments to the Insurance Laws (Amendment) Bill, 2008 proposes to raise foreign equity participation from 26% to 49%, have already been cleared by the Government and the official amendments to the bill is likely to be introduced in the forthcoming Parliament session. The Bill also provides to permit foreign re-insurers to open branches only for re-insurance business and entry of Lloyd's of London in insurance business in India etc.The amendments to the Insurance Act and the IRDA Act focus on the current regulatory requirements. The proposed changes provide for more flexibility in operations and are aimed at deletion of certain sections which are no longer relevant in the present context. The amendments also provide for enhancement of enforcement powers and levy of stringent penalties.

There are 23 life insurance companies and 24 general insurance companies including the Export Credit Guarantee Corporation and Agriculture Insurance Corporation of India in India.

Entry of commercial banks into Insurance business & Insurance Agency business or referral arrangement :-

Commercial Banks need not obtain prior approval of the RBI for engaging in insurance agency business or referral arrangement without any risk participation, subject to the conditions stated by RBI.

Scheduled commercial banks are permitted to undertake insurance business as Agent of insurance companies on fee basis, without any risk participation. The subsidiaries of banks are also allowed to undertake distribution of insurance product on Agency basis. The scheduled commercial banks need not obtain prior approval of the RBI for engaging in Insurance Agency business or referral arrangement without any risk participation, subject to the following conditions:

i) The commercial bank should comply with the IRDA regulations for acting as 'composite corporate agent' or referral arrangement with insurance companies.
ii) The commercial bank should not adopt any restrictive practice of forcing its customers to go in only for a particular insurance company in respect of assets financed by the bank. The customers should be allowed to exercise their own choice.
iii) The commercial bank desirous of entering into referral arrangement, besides complying with IRDA regulations, should also enter into an agreement with the insurance company concerned for allowing use of its premises and making use of the existing infrastructure of the bank. The agreement should be for a period not exceeding three years at the first instance and the bank should have the discretion to renegotiate the terms depending on its satisfaction with the service or replace it by another agreement after the initial period. Thereafter, the bank will be free to sign a longer term contract with the approval of its Board in the case of a private sector bank and with the approval of Government of India in respect of a public sector bank.

As the participation by a bank's customer in insurance products is purely on a voluntary basis, it should be stated in all publicity material distributed by the bank in a prominent way. There should be no 'linkage' either direct or indirect between the provision of banking services offered by the bank to its customers and use of the insurance products.

The risks, if any, involved in insurance agency/referral arrangement should not get transferred to the business of the bank.

Entry of commercial banks into Insurance business:-

Banks intending to set up insurance joint ventures with equity contribution on risk participation basis or making investments in the insurance companies for providing infrastructure and services support should obtain prior approval of Reserve Bank of India before engaging in such business. Banks are requied to submit necessary applications to RBI furnishing full details in respect of the parameters as specified by RBI, viz., details of equity contribution proposed in the joint venture/strategic investment, the name of the company with whom the bank would have tie-up arrangements in any manner in insurance business, etc. The relative Board note and Resolution passed thereon approving the bank's proposal together with viability report prepared in this regard may also be forwarded to Reserve Bank. However, insurance business will not be permitted to be undertaken departmentally by the banks.

Commercial Banks which satisfy the eligibility criteria given below are permitted to set up a joint venture company for undertaking insurance business with risk participation, subject to safeguards. The maximum equity such a bank can hold in the joint venture company will normally be 50 per cent of the paid-up capital of the insurance company. On a selective basis, the Reserve Bank of India may permit a higher equity contribution by a promoter bank initially, pending divestment of equity within the prescribed period:

The eligibility criteria for joint venture participant are as under:

i) The net worth of the bank should not be less than Rs.500 crore;
ii) The CRAR of the bank should not be less than 10 per cent;
iii) The level of non-performing assets should be reasonable;
iv) The bank should have net profit for the last three consecutive years;

The track record of the performance of the subsidiaries, if any, of the concerned bank should be satisfactory.

In cases where a foreign partner contributes 26 per cent of the equity with the approval of Insurance Regulatory and Development Authority/Foreign Investment Promotion Board, more than one public sector bank or private sector bank may be allowed to participate in the equity of the insurance joint venture.

A subsidiary of a bank or of another bank will not normally be allowed to join the insurance company on risk participation basis. Subsidiaries would include bank subsidiaries undertaking merchant banking, securities, mutual fund, leasing finance, housing finance business, etc.

Commercial Banks which are not eligible as joint venture participant as above, can make investments up to 10% of their networth or Rs.50 crore, whichever is lower, in the insurance company for providing infrastructure and services support. Such participation shall be treated as an investment and should be without any contingent liability for the bank.

All commercial banks entering into insurance business will be required to obtain prior approval of the Reserve Bank. The Reserve Bank will give permission to banks on case to case basis keeping in view all relevant factors including the position in regard to the level of non-performing assets of the applicant bank so as to ensure that non-performing assets do not pose any future threat to the bank in its present or the proposed line of activity, viz., insurance business.

The following insurance companies are promoted by commercial banks by following above conditions:-

i) HDFC Standard Life Insurance Co. Ltd.
ii) ICICI Prudential Life Insurance Co. Ltd.
iii) ING Vysya Life Insurance Company Ltd.
iv) Kotak Mahindra Old Mutual Life Ins. Co. Ltd.
v) SBI Life Insurance Company Limited
vi) IndiaFirst Life Insurance Company Limited:-
(Promoters: Bank of Baroda (44%), Andhra Bank (30%), Legal & General, Plc (26%)
Paid up capital: Rs. 605 crores
Incorporated on: 19th June, 2008)

– ప్రాతూరి పోతయ్య శర్మ

Questions for IBPS / SBI PO Exam or Interviews

1) Oriental Insurance Company was started in 1818 in which city of India? **A:** Kolkata
2) When Life Insurance business was nationalised ? **A:** 1956
3) To study insurance sector, which committee is appointed ? **A:** Malhotra committee
4) IRDA Act was passed in which year ? **A:** 1999
5) Insurance Laws (Amendment) Bill, 2008 proposes to raise foreign equity participation from 26% to _____ **A:** 49%
6) What is the the eligibility criteria for joint venture participant for a commercial bank?
A: The net worth of the bank should not be less than Rs.500 crore
7) IndiaFirst Life Insurance Company Limited is promoted by which banks?
A: Bank of Baroda and Andhra Bank
8) Banking doing insurance related busines is called as ?
A: Bankassurance
9) All commercial banks entering into insurance business (as a subsidiary company) will be required to obtain prior approval of _____
A: Reserve Bank
10) The commercial bank should comply with _____ for acting as 'composite corporate agent' or referral arrangement with insurance companies.
A: IRDA regulations

study స్మార్ట్

విజ్ఞానశాస్త్రం– బోధనా లక్ష్యాలు

1. ఉద్దేశం లక్షణం ఏమిటి?
1) బోధనకు ఒక దిశను చూపును
2) ఉపాధ్యాయుడు నిర్ణయిస్తాడు
3) నేర్చుకోవలసిన ఒక ప్రత్యేక విషయాన్ని తెలియజేయును
4) తక్కువ కాలంలో సాధించును

2. ఉద్దేశం లక్షణం కానిది ఏది?
1) సాధించడానికి ఎక్కువ కాలం పట్టును
2) విశాలమైనవి 3) విషయాన్ని బట్టి మారును
4) రాజకీయవేత్తలు, విద్యావేత్తలు నిర్ణయిస్తారు

3. భావావేశ రంగ అంతిమ లక్ష్యం ఏమిటి?
1) నైపుణ్యాలు పెంపొందించడం
2) శీల నిర్మాణం 3) వైఖరులు ఏర్పరచడం
4) జ్ఞానాన్ని పెంపొందించడం

4. ప్రియ సరైన సాక్ష్యాలు లేక తన నిర్ణయాన్ని నిలిపివేసింది. ఆమెలో నెరవేరిన లక్ష్యం ఏమిటి?
1) వినియోగం 2) నైపుణ్యం
3) శాస్త్రీయవైఖరి 4) అభిరుచి

5. బ్లూమ్స్ విద్యా లక్ష్యాల వర్గీకరణ ప్రకారం మానసిక చలనాత్మక రంగానికి సంబంధించినది ఏది?
1) ప్రతిస్పందన 2) వ్యవస్థీకరణ
3) సంశ్లేషణ–విశ్లేషణ 4) సమన్వయం

6. అవగాహనలోని సృష్టీకరణలు ఏవి?
1) అర్థ వివరణ, విశ్లేషణ, సంశ్లేషణ
2) వ్యవస్థీకరణం, అర్థవివరణ, ఎక్ట్రాపొలేషన్
3) అనువాదం, అర్థవివరణ, ఎక్ట్రాపొలేషన్
4) విశ్లేషణ, సంశ్లేషణ, అనువాదం

7. బ్లూమ్స్ విద్యా లక్ష్యాల వర్గీకరణలో 'అనువాదం' అను సృష్టీకరణము ఏ లక్ష్యానికి సంబంధించినది?
1) విశ్లేషణ 2) సంశ్లేషణము
3) అవగాహన 4) వినియోగం

8. బ్లూమ్స్ విద్యాలక్ష్యాల వర్గీకరణలో జ్ఞాన రంగ లక్ష్యాల అనుక్రమణిక ఏది?
1) జ్ఞానం – అవగాహన – వినియోగం – సంశ్లేషణ – విశ్లేషణ – మూల్యాంకనము
2) జ్ఞానం – అవగాహన – విశ్లేషణ – సంశ్లేషణ – వినియోగం – మూల్యాంకనము
3) జ్ఞానం – అవగాహన – వినియోగం – విశ్లేషణ – సంశ్లేషణ – మూల్యాంకనము
4) జ్ఞానం – అవగాహన – వినియోగం – విశ్లేషణ – మూల్యాంకనం – సంశ్లేషణ

9. తప్పులను నియంత్రిస్తూ, పొరబాట్లను తొలగిస్తూ నిర్దిష్టంగా, కచ్చితంగా ఒక నైపుణ్యాన్ని ప్రదర్శించుట దేనికి సంబంధించింది?
1) సునిశితత్వం 2) హస్తలాఘవం
3) సహజీకరణం 4) సమన్వయం

10. కింది ప్రశ్నలను లక్ష్యముల ఆరోహణ క్రమంలో రాయండి
ఎ) కాలుష్యమునకు గల కారణములు ఏవి?
బి) కాలుష్యము అనగా ఏమిటి?
సి) కాలుష్య కారకములకు ఉదాహరణలు రాయండి?
1) ఎ,బి,సి 2) సి,బి,ఎ 3) ఎ,సి,బి 4) బి,సి,ఎ

11. ఉద్దేశాలు, లక్ష్యాల గురించి కింది ప్రవచనాల్లో వాస్తవం ఏది?
1) లక్ష్యాలు తెలుసుకోవడానికి దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం, ఉద్దేశాలు తెలుసుకోవడానికి స్వల్ప వ్యవధి అవసరం
2) ఉద్దేశాలు, లక్ష్యాలు ఆదర్శాల వంటివి తెలుసుకోవడం సాధ్యం కాదు
3) ఉద్దేశాల సాధనలో లక్ష్యాలు చేరుకోవడానికి కచ్చితమైన మార్గాలు
4) ఉద్దేశాలు, లక్ష్యాలు సమానార్థకమైనవి. వాటి గురించి తెలుసుకోవచ్చు, తెలుసుకోలేకపోవచ్చు.

12. బోధన లక్ష్యాల వర్గీకరణలో మూడు రంగాల ఆధిపత్య శ్రేణి క్రమము ఏది?
1) జ్ఞాన రంగం–మానసిక చలనాత్మక రంగం – భావావేశరంగం
2) భావావేశ రంగం–మానసిక చలనాత్మక రంగం –జ్ఞాన రంగం
3) మానసిక చలనాత్మక రంగం–భావావేశ రంగం –జ్ఞాన రంగం
4) భావావేశ రంగం–జ్ఞాన రంగం–మానసిక చలనాత్మక రంగం

13. కిందివానిలో బోధనా ఉద్దేశాలకు సంబంధించి కానిది ఏమిటి?
1) బోధనా కార్యక్రమానికి దిశానిర్దేశం చేయుట
2)ఉద్దేశాలు, అనేది ఒక విషయాన్ని ఎందుకు బోధించాలి అనే ప్రశ్నకు సమాధానం
3) ఉద్దేశాలసాధనకు పాఠశాల, సమాజం రెండూ బాధ్యులే
4) ఉద్దేశాలు, పూర్తిగా మొత్తంగా సాధించినవి

14. బోధనా లక్ష్యాల వర్గీకరణలో, ప్రతీరంగంలో ఆధిపత్య శ్రేణిలో బోధనా లక్ష్యాలు అమరి ఉంటాయి. ఆధిపత్య శ్రేణి అంటే ఏమిటి?
1) పై నుంచి కిందికి సరళత పెరుగుతుంది
2) కింది నుంచి పైకి క్లిష్టత పెరుగుతుంది
3) పై నుంచి కిందికి క్లిష్టత పెరుగుతుంది
4) పైవన్నీ

15. భావావేశ రంగానికి చెందిన ఒక లక్ష్యం ఏది?
1) విశ్లేషణ 2) ప్రతిస్పందించుట
3) సహజీకరణము 4) అన్వయం

16. మానసిక ప్రవృత్తి ఏ రంగానికి సంబంధించిన అంశం?
1) జ్ఞాన 2) భావావేశ
3) మానసిక చలనాత్మక 4) ఏదీకాదు

17. వైఖరులు అనేవి భావావేశ రంగంలో ఏ దశలో ఏర్పడుతాయి?
1) వినియోగం 2) అభిరుచి
3) వైఖరి 4) అభినందన

29. విద్యార్థి ప్రయోగ పరికరాల అమరికలోని దోషాన్ని కనుగొనిన అతనిలో నెరవేరిన లక్ష్యం ఏమిటి?
1) అవగాహన 2) చిత్రలేఖన నైపుణ్యం
3) పరిశీలనా నైపుణ్యం 4) వినియోగం

30. జ్ఞాన రంగంలోని సృష్టీకరణకు సంబంధించిన అంశం ఏది?
1) విద్యార్థి పుష్పం పటం గీచి భాగాలు గుర్తించెను
2) విద్యార్థి పుష్పం అందాన్ని అభినందించెను
3) విద్యార్థి పుష్పం భాగాలను జ్ఞప్తికి తెచ్చుకొనెను
4) విద్యార్థి పుష్పం నిర్మాణాన్ని సునిశితంగా పరిశీలించెను

31. విద్యార్థి పిల్లి ఎదురు వచ్చినపుడు తన ప్రయోగాన్ని కొనసాగించెను. ఆ విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం ఏమిటి?
1) వినియోగం 2) అవగాహన
3) అభినందన 4) వైఖరి

32. జ్ఞానేంద్రియాలు ఎన్ని? అవి ఏవి? అనే ప్రశ్న ద్వారా కొలవగల్గిన లక్ష్యం ఏది?
1) జ్ఞానం 2) అవగాహన 3) వినియోగం 4) నైపుణ్యం

33. విద్యార్థి వేసవిలో పుష్పించే మొక్కల పేర్లను తెలిపిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం ఏమిటి?
1) జ్ఞానం 2) అవగాహన
3) వినియోగం 4) అభినందన

34. యం.కె.ఎస్ పద్ధతిలో పాడవు ప్రమాణం తెలిపిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం ఏమిటి?
1) జ్ఞానం 2) అవగాహన 3) వినియోగం 4) వైఖరి

35. విద్యార్థి సాంద్రత, సాపేక్ష సాంద్రతల మధ్య తేడాను గుర్తించిన విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం ఏమిటి?
1) జ్ఞానం 2) అవగాహన 3) వినియోగం 4) నైపుణ్యం

36. విద్యార్థి సాంద్రత, సాపేక్ష సాంద్రతల మధ్య తేడాను గుర్తించెను ఇది ఒక ----
1) గమ్యం 2) ఉద్దేశం 3) లక్ష్యం 4) సృష్టీకరణ

37. విద్యార్థి కణము అనే పదమును అవగాహన చేసికొనెను. ఇది ఒక ---
1) గమ్యం 2) ఉద్దేశం 3) లక్ష్యం 4) సృష్టీకరణ

38. అభిరుచిలోని సృష్టీకరణ ఏది?
1) మూఢ నమ్మకాలను వ్యతిరేకించడం
2) శాస్త్రవేత్తల సేవలను అభినందించడం
3) ప్రత్యామ్నాయ పరికరాలను తయారు చేయడం
4) తీరిక వేళల్లో ప్రత్యామ్నాయ పరికరాలు తయారు చేయడం

39. విద్యార్థి కన్ను పనిచేసే విధానాన్ని కెమెరా పనిచేసే విధానంతో పోల్చాడు. ఐతే అతనిలో నెరవేరిన లక్ష్యం ఏది?
1) జ్ఞానం 2) అవగాహన 3) వినియోగం 4) వైఖరి

40. దోమ జీవిత చరిత్ర పాఠం నేర్చుకొన్న విద్యార్థి పర్యాకాలంలో దోమ తెరలు వాడినచో విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం ఏమిటి?
1) అవగాహన 2) వినియోగం 3) జ్ఞానం 4) నైపుణ్యం

41. జ్ఞాన రంగంలోని సరళమైన లక్ష్యం ఏది?
1) జ్ఞానం 2) అవగాహన
3) వినియోగం 4) మూల్యాంకనం

42. మానసిక చలనాత్మక రంగం అంతిమ లక్ష్యం ఏమిటి?
1) మూల్యాంకనం 2) శీల స్థాపనం
3) వ్యవస్థీకరణం 4) సహజీకరణం

43. అవగాహనలోని లక్ష్యం కానిది ఏది?
1) కారణాలు చెప్పడం 2) ఉదాహరణలు ఇవ్వడం
3) తర్జుమా చేయడం 4) వర్గీకరణ చేయడం

44. వినియోగంలోని సృష్టీకరణ ఏమిటి?
1) పోలికలు చెప్పడం 2) జ్ఞప్తికి తెచ్చుకోవడం
3) నిజాయితీ కలిగి ఉండడం 4) ప్రాగుక్తీకరించడం

45. నేర్చుకొన్న విషయాన్ని యథాతథంగా చెప్పడాన్ని ఏమంటారు?
1) జ్ఞానం 2) అవగాహన 3) వినియోగం 4) నైపుణ్యం

46. కిందివానిలో మదింపు వ్యవస్థ (భావావేశ రంగంలో) ఏది?
1) ప్రతిస్పందించుట 2) విలువ కట్టుట
3) వ్యవస్థాపనం 4) శీలస్థాపనం

47. జ్ఞాన రంగంలో అత్యున్నతమైన, క్లిష్టమైన లక్ష్యం ఏది?
1) వినియోగం 2) విశ్లేషణ
3) సంశ్లేషణ 4) మూల్యాంకనం

48. ఒక విషయాన్ని చిన్న చిన్న భాగాలుగా విడగొట్టడాన్ని ఏమంటారు?
1) వినియోగం 2) నైపుణ్యం 3) సంశ్లేషణ 4) విశ్లేషణ

49. నైతిక విలువలు ఏ రంగంలోని అంశం?
1) జ్ఞాన 2) భావావేశ
3) మానసిక చలనాత్మక 4) పైవన్నీ

50. X–అనే విద్యార్థి ఇంటర్నెట్ ద్వారా తన ప్రశ్నలకు సమాధానాలు పొందెను
Y–అనే విద్యార్థి ఖాళీ సమయాల్లో నమూనాలు తయారు చేశాడు.
Z– అనే విద్యార్థి తన లక్ష్యం సాధించే వరకు నిద్రపోలేదు.
ఐతే XYZలు సాధించిన లక్ష్యాలు వరసగా ఏమిటి?
1) X– అభిరుచి, Y–నైపుణ్యం, Z–వైఖరి
2) X–అభినందన, Y–నైపుణ్యం, Z–వైఖరి
3) X–అభిరుచి, Y–వైఖరి, Z–నైపుణ్యం
4) X–అభిరుచి, Y–అభిరుచి, Z–వైఖరి

ఎ.వెంకటస్వామి
సీనియర్ అధ్యాపకుడు

సమాధానాలు

1) 1	2) 3	3) 2	4) 3	5) 4	6) 3	7) 3	8)3	9) 1	10) 4
11) 3	12) 1	13) 2	14) 3	15) 2	16) 1	17) 2	18) 2	19) 2	20) 1
21) 3	22) 2	23) 2	24) 3	25) 2	26) 1	27) 2	28) 2	29) 3	30) 3
31) 4	32) 1	33) 2	34) 1	35) 2	36) 4	37) 3	38) 4	39) 2	40) 2
41) 1	42) 4	43) 1	44) 4	45) 2	46) 3	47) 4	48) 4	49) 2	50) 4

టెట్1&2 –సైన్స్ పెడగాగి

18. విద్యార్థి కిరణజన్యసంయోగ క్రియలో కార్బన్ డై ఆక్సైడ్ వాయువు విడుదలవుతుంది. అనే వాక్యంలోని తప్పును గుర్తించి సరిచేసిన ఆ విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం ఏమిటి?
1) జ్ఞానం 2) అవగాహన 3) వినియోగం 4) వైఖరి

19. డి.ఆర్. క్రాత్‌వెల్ ఏ రంగానికి సంబంధించిన వ్యక్తి ?
1) జ్ఞాన 2) భావావేశ
3) మానసిక చలనాత్మక 4) పైవన్నీ

20. మెదడు ఏ రంగానికి సంబంధించిన అవయవం?
1) జ్ఞాన 2) భావావేశ
3) మానసిక చలనాత్మక 4) పైవన్నీ

21. భావావేశ రంగంలో అత్యున్నత స్థాయి ఏది?
1) మూల్యాంకనం 2) వ్యవస్థాపనం
3) శీలస్థాపనం 4) సహజీకరణం

22. విద్యార్థి, బల్బును కనుగొన్న థామస్ ఆల్వా ఎడిసన్ చేసిన సేవలను కొనియాడెను. అయినచో విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం ఏమిటి?
1) అభిరుచి 2) అభినందన 3) వైఖరి 4) నైపుణ్యం

23. హిందు అనే విద్యార్థిని కార్బన్ డై ఆక్సైడ్ పెరుగుదలకు, గ్లోబల్ వార్మింగ్ ఏర్పడడానికి మధ్య సంబంధాన్ని ఏర్పరచినది. ఆమెలో నెరవేరిన లక్ష్యం ఏమిటి?
1) వైఖరి 2) వినియోగం
3) అవగాహన 4) నైపుణ్యం

24. మెదడు– కండరాల సమన్వయం ఏ రంగానికి చెందినది?
1) జ్ఞాన 2) భావావేశ
3) మానసిక చలనాత్మక 4) పైవన్నీ

25. విద్యార్థి ప్రయోగం అనంతరం ఇత్తడి సామానును శుభ్రపరిచి వాటిని ప్రత్యేక స్థానంలో అమర్చిన అతనిలో నెరవేరిన లక్ష్యం ఏమిటి?
1) వినియోగం 2) నైపుణ్యం 3) వైఖరి 4) అభిరుచి

26. విద్యార్థి గుండె బొమ్మను వేగంగా చక్కగా గీసిన అతనిలో నెరవేరిన లక్ష్యం ఏమిటి?
1) చిత్రలేఖన నైపుణ్యం 2) హస్త లాఘవ నైపుణ్యం
3) పరిశీలనా నైపుణ్యం 4) అధివ్యంజన నైపుణ్యం

27. వెంకట్ అనే విద్యార్థి ఖాళీ సమయాల్లో శాస్త్ర సంబంధిత ప్రదేశాలను సందర్శిస్తూ ఉన్నాడు. అతనిలో నెరవేరిన లక్ష్యం ఏమిటి?
1) వినియోగం 2) అభిరుచి 3) వైఖరి 4) అభినందన

28. విద్యార్థి ఖాళీ సమయాల్లో అనేక జీవ శాస్త్ర మాదిరులను తయారు చేస్తున్నాడు. అయితే అతనిలో నెరవేరిన లక్ష్యం ఏమిటి?
1) గ్రహించుట 2) విలువ కట్టుట
3) వ్యవస్థాపనం 4) ప్రతిస్పందించుట

బిఇఎల్

భారత్ ఎలక్ట్రానిక్స్(బిఇఎల్) – మచిలీపట్నం, డెహ్రాడూన్ యూనిట్లలో డిప్యూటీ ఇంజనీర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎమ్మెస్సీ (ఫోటానిక్స్)/ ఎంటెక్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఆగస్టు 15లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

వెబ్‌సైట్: www.bel-india.com

బార్క్

నోటిఫికేషన్స్

బాబా ఆటమిక్ రిసెర్చ్ సెంటర్(బార్క్)– టెక్నీషియన్(ఆపరేషన్ థియేటర్/ ఈసీజీ విభాగాల్లో) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. సంబంధిత విభాగాన్ని అనుసరించి సైన్స్‌తో ఇంటర్మీడియెట్ లేదా తత్సమాన పరీక్ష/ పదోతరగతి ఉత్తీర్ణతతో పాటు ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్ సర్టిఫికెట్ కోర్సు / ఇసిజి టెక్నీషియన్ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు ఆగస్టు 29లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ట్రేడ్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.

వెబ్‌సైట్: www.barcrecruit.gov.in

అంబేద్కర్ యూనివర్సిటీ

హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ–బీఏ/ బీకాం/ బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు నేరుగా ప్రవేశం పొందవచ్చు. 18 సంవత్సరాలు నిండిన అభ్యర్థులు ఎటువంటి విద్యార్హత లేకపోయినప్పటికీ యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షలో అర్హత సాధించి పై కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చు. ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 16లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

అడ్మిషన్స్

వెబ్‌సైట్: www.braouonline.in

కాకతీయ యూనివర్సిటీ

వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ దూరవిద్యా విధానంలో బిఏ/ బికాం/ బిఎస్సీ/ బిబిఎం కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంటర్ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులు /యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ఆగస్టు 31 లోపు దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.

వెబ్‌సైట్: www. sdlceku.co.in

study

1. సైన్యంలో ఆఫీసర్లను ఎన్నుకొనేటప్పుడు అతని మూర్తి మత్వంను కనుగొనడానికి ఏ పద్ధతిని ఉపయోగిస్తారు?
1) నిర్దేశిత ఇంటర్వ్యూ 2) అనిర్దేశిత ఇంటర్వ్యూ
3) ఒత్తిడి ఇంటర్వ్యూ 4) ఏదీకాదు

2. 'సామరస్య పూరిత వాతావరణం' అనేది ఏ పద్ధతికి ప్రాణం పంటిది?
1) పరిశీలన 2) వ్యక్తి అధ్యయనం
3) ప్రయోగ 4) పరిపృచ్ఛ

3. పరిశోధకుడు ఒక వర్గమును అనేక సంవత్సరములు పరిశోధన చేసి కార్య కారక సంబంధను స్థాపించాడు. పరిశోధకుడు ఉపయోగించిన ఉపగమము ఏది?
1) లాంగిట్యూడినల్ 2) క్రాస్ సెక్షనల్
3) ప్రయోగ 4) పరిశీలన

4. కేస్‌స్టడీలో ప్రధానంగా ఉపయోగించే పద్ధతి ఏది?
1) ప్రయోగ పద్ధతి 2) అసంచరిత పరిశీలన
3) లాంగిట్యూడినల్ 4) సమాంతర అధ్యయన పద్ధతి

5. జిన్ పియాజే తన ముగ్గురి పిల్లల సంజ్ఞాత్మక వికాసాన్ని అనేక సంవత్సరాల పాటు పరిశీలించడానికి ఏ పద్ధతిని ఉపయోగిస్తారు?
1) అంతఃపరిశీలన 2) లాంగిట్యూడినల్
3) సమాంతర 4) వ్యక్తి అధ్యయన

6. ప్రయోగ పద్ధతిలో వేరువేరు వయస్సుగల శిశువులను ప్రయోజ్యులుగా ఎంపిక చేసుకొని అధ్యయనం చేయు పద్ధతి ఏది?
1) సంచరిత పరిశీలన 2) అసంచరిత పరిశీలన
3) సమాంతర అధ్యయన పద్ధతి 4) లాంగిట్యూడినల్

7. వేర్వేరు వయస్సుల్లోని శిశువులను ప్రయోజ్యులుగా ఎంపిక చేసుకొని అధ్యయనం చేయు పద్ధతిని ఏమంటారు?
1) సంచరిత పరిశీలన 2) అసంచరిత పరిశీలన
3) సమాంతర అధ్యయన పద్ధతి 4) లాంగిట్యూడినల్

8. మనో విశ్లేషణ పద్ధతుల్లో అత్యంత విశ్వసనీయత గలది/ ఉత్తమమైనది ఏది?
1) పరిశీలన పద్ధతి 2) కేస్‌స్టడీ
3) ప్రయోగపద్ధతి 4) ఊహా పద్ధతి

9. పరిశోధకుడు ఏ పద్ధతిలో నియంత్రించిన పరిస్థితుల్లోని చరాలను ఉపాయంగా సమకూర్చి పరిశీలించును?
1) పరిశీలన 2) ప్రయోగ 3) అంతర్‌దృష్టి 4) కేస్‌స్టడి

10. ఒక విద్యావేత్త ''సంస్థల అధిపతుల నాయకత్వ శైలి వారి విద్యార్థుల సర్దుబాటుపై ప్రభావం'' అనే అధ్యయనం నిర్వహించారు. ఈ అధ్యయనంలో 'విద్యార్థుల సర్దుబాటు'?
1) పరతంత్ర చరం 2) స్వతంత్రచరం
3) జోక్య చరం 4) ప్రమేయ చరం

11. ఒక తరగతి ఉపాధ్యాయురాలు 'పిల్లల అభ్యసన అలవాట్లు-వారి సాధనపై చూపిన ప్రభావము'ను అధ్యయనం చేయడానికి ఆసక్తి కనబరిచారు. ఈ అధ్యయనంలో 'పిల్లల సాధన'?
1) పరతంత్ర చరం 2) ద్విచరం
3) జోక్య చరం 4) స్వతంత్ర్య చరం

12. సాంప్రదాయక బోధన-అభ్యసన ప్రక్రియలో పరతంత్ర చరం?
1) ఉపాధ్యాయుడు 2) విద్యార్థి
3) తరగతి గది వాతావరణం 4) బోధన

13. ప్రయోగశాల ప్రయోగాల్లో చాలా సంక్లిష్టమైన ప్రయోగపద్ధతి ఏది?
1) దోష బేధము ఎక్కువగా ఉండడం
2) చరరాశి బలహీనంగా ఉండడం
3) చరరాశి బలంగా ఉండడం
4) దోషబేధము తక్కువగా ఉండడం

14. ఒక పరిశీలన అధ్యయనంలో పాఠశాల ఉపాధ్యాయుల బోధనా పద్ధతులపై మానసిక ఒత్తిడి ప్రభావం అధ్యయనం చేశారు. ఈ అధ్యయనంలో మానసిక ఒత్తిడి అంటే ఏమిటి?
1) మధ్యలో జోక్యం చేసుకొనే చరరాశి
2) స్వతంత్ర చరరాశి
3) పరతంత్ర చరరాశి 4) బాహ్య చరరాశి

15. విద్యపై సాంఘిక-ఆర్థిక పరిస్థితి ప్రభావాన్ని కనుగొనుటకు జరిపే పరిశోధన స్వతంత్ర చరం ఏమిటి?
1) సాంఘిక- ఆర్థిక పరిస్థితి 2) విద్య
3) వయసు 4) ప్రజ్ఞ

16. పిల్లవాడి పరీక్షలో వచ్చిన మార్కుల ప్రభావం, పిల్లవాని సంతృప్తిపై ఉందో లేదో తెలుసుకోనే ప్రయోగంలో మధ్యస్థ చరం కానిది ఏది?
1) పిల్లవాడి ప్రేరణ 2) పిల్లవాడి వైఖరి
3) పిల్లవాడి అభిరుచి 4) పిల్లవాడి సంతృప్తి

17. కిందివానిలో స్వతంత్ర చరమునకు సంబంధించి సరైన ప్రవచనం కానిది ఏది?
1) ఇవి ప్రయోక్త ఆధీనంలో ఉంటాయి
2) ప్రయోక్త పరీక్షించదలచుకొన్న రీతిలో ఉపయోగిస్తారు
3) ఇవి ప్రయోజ్యుల ప్రతి స్పందనలు
4) ఇవి ప్రయోగంలో ఉద్దీపన పరిస్థితులు

18. ఉపాధ్యాయుడి బోధన-విద్యార్థులు పొందు మార్కులు అను అధ్యయనంలో పరతంత్రము ఏది?
1) విద్యార్థి ప్రజ్ఞ 2) ఉపాధ్యాయుడి బోధన
3) విద్యార్థులు చదివే సమయం
4) విద్యార్థులు పొందు మార్కులు

19. ప్రయోగాత్మక పద్ధతిలో ప్రయోగం చేసేటప్పుడు పరిశీలకుడు/ప్రయోక్త ఉద్దీపనలను తన అదుపులో ఉంచుకొని పరీక్షించదలచుకొన్న రీతిలో ఉపయోగిస్తారు. ఈ రకమైన ఉద్దీపనలను ఎటువంటి చరాలుగా పరిగణిస్తారు?
1) నియంత్రిత చరాలు 2) స్వతంత్రచరాలు
3) జోక్య చరాలు 4) పరతంత్ర చరాలు

20. ఒక ఉపాధ్యాయుడు తరగతిలోని విద్యార్థులను రెండు సమూహాలుగా విభజించి ఒక సమూహానికి స్వతంత్ర చరను ప్రవేశ పెట్టాడు. రెండవ చరానికి స్వతంత్ర చరం ప్రవేశ పెట్టలేదు. ఇక్కడి సమూహాలకు సంబంధించి ఈ కింది వానిలో సరైనది ఏది?
ఎ) మొదటి సమూహం ప్రయోగ సమూహం
బి) రెండో సమూహం నియంత్రిత సమూహం
సి) మొదటి సమూహం నియంత్రిత సమూహం
డి) రెండో సమూహం ప్రయోగ సమూహం
1) ఎ, బి, సి, డి 2) ఎ, సి 3) ఎ, బి 4) బి, డి

21. మధ్యస్థ చరము లక్షణం కానిది ఏది?
1) స్వతంత్ర చరంపై ప్రభావాన్ని చూపుతుంది
2) పరతంత్ర చరంపై ప్రభావం చూపుతుంది
3) స్వతంత్ర, పరతంత్ర చరము రెండింటి మధ్యలో ఉండి పరతంత్ర చరంపై ప్రభావం చూపుతుంది
4) స్వతంత్ర చరం తప్ప పరతంత్ర చరంపై ప్రభావం చూపే ఏ చరము అయినా మధ్యస్థ చరమే

22. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రభావం విద్యార్థి వ్యక్తీకరణ నైపుణ్యాలపై ఉందో లేదో తెలుసుకొనే ప్రయోగ పరిశోధనలో మధ్యస్థ చరము కానిది ఏది?
1) విద్యార్థి వ్యక్తీకరణ నైపుణ్యాలు 2) విద్యార్థి అభిరుచి
3) విద్యార్థి కుటుంబం 4) విద్యార్థి విద్యార్హతలు

23. ఒక పరిశోధకుడు ప్రజ్ఞ ఎక్కువ గల వారిలో నైతిక విలువలు ఎక్కువ, ప్రజ్ఞ తక్కువ గల వారిలో నైతిక విలువలు తక్కువ అని పేర్కొన్నాడు. పై పరిశోధనలో ప్రజ్ఞ అంటే?
1) స్వంతంత్ర చరాన్ని ప్రభావితం చేసే మధ్యస్థ చరం
2) పరతంత్ర చరాన్ని ప్రభావితం చేసే స్వతంత్ర చరం
3) మధ్యస్థ చరాన్ని ప్రభావితం చేసే స్వతంత్ర చరం
4) పరతంత్ర చరాన్ని ప్రభావితం చేసే మధ్యస్థ చరం

24. బోధనాసుభవం ప్రభావం బోధనాసామర్థ్యంపై ఉందో లేదో తెలుసుకోవాలనుకొన్న ప్రయోగంలో బోధనాసుభవం ఏమిటి?
1) స్వతంత్ర చరం 2) పరతంత్ర చరం
3) మధ్యస్థ చరం 4) అస్థిరమైన చరం

25. ఉపాధ్యాయుడు తన తరగతి పిల్లల అవధానాన్ని పెంచడానికి తాను తయారుచేసిన బోధనోపకరణాలు ఉపయోగించాడు. ఇక్కడ బోధనోపకరణాలు అంటే ఏమిటి?
1) ప్రయోగ చరాలు 2) జోక్య చరాలు
3) పరతంత్ర చరాలు 4) స్వతంత్ర చరాలు

26. అనారోగ్య కారణాల వల్ల ప్రయోక్త ఉద్దీపనకు ప్రయోజ్యుడు సరైన ప్రతిస్పందన చూపలేదు. ఇక్కడ అనారోగ్యం అనునది ఏమిటి?
1) స్వతంత్ర చరం 2) పరతంత్ర చరం
3) జోక్య చరం 4) ప్రధాన చరం

27. ఉపాధ్యాయుడు విద్యార్థులు ఇంటివద్ద చదివే సమయం, వారు పొందే మార్కులకు సంబంధించి ప్రయోగము నిర్వహించాడు. ఈ ప్రయోగంలో ఏకాగ్రత అనునది ఏమిటి?
1) స్వతంత్ర చరం 2) పరతంత్ర చరం
3) మధ్యస్థ చరం 4) ప్రధాన చరం

28. ఒక తరగతిలోని విద్యార్థులను ఉపాధ్యాయుడు మూడు సమూహాలుగా విభజించాడు. అందులో మొదటి సమూహం వారికి ఇంటిపని చేసుకొని వస్తే బహుమతి ఇస్తానని ప్రకటించాడు. రెండో సమూహం వారికి ఇంటి పని చేసుకొని రాకపోతే దండన ఉంటుందని తెలిపాడు. మూడో సమూహానికి ఇంటి పని ఇచ్చాడు. కానీ దండన, బహుమతి ప్రకటించలేదు. వీటిలో నియంత్రిత సమూహం ఏది?
1) మొదటి, రెండో సమూహాలు 2) మూడో సమూహం
3) మొదటి సమూహం 4) రెండో సమూహం

29. పరతంత్ర చరము అనగా ఏమిటి?
1) స్వతంత్ర చరము ప్రభావానికి లోనయ్యే చరం
2) ప్రయోక్త ఉద్దీపనకు ప్రయోజ్యుని ప్రతిస్పందన
3) ప్రయోగంలోని ఫలితం పరతంత్ర చరము
4) పైవన్నీ సరైనవే

30. స్వతంత్ర చరం ప్రాధాన్యంగా ఏమిటి?
1) ఉద్దీపన 2) కారణము 3) 1,2 4) ప్రతిస్పందన

31. కారణము, ఫలితము సంబంధంలో ఫలితాన్ని సూచించే చరం ఏది?
1) స్వతంత్ర 2) పరతంత్ర 3) మధ్యస్థ 4) నియంత్రణ

32. స్వతంత్ర చరముపై ప్రయోక్తకు ఏ పద్ధతిలో నియంత్రణ ఉంటుంది?
1) పరిశీలన 2) కేస్‌స్టడీ
3) ప్రయోగాత్మక 4) అంతఃపరీక్షణ

33. ప్రయోగ పద్ధతిలో నియంత్రించని చరాలు ఏవి?
1) స్వతంత్ర చరాలు 2) పరతంత్ర చరాలు
3) మధ్యస్థ చరాలు 4) పైవన్నీ

34. ప్రయోక్త ద్వారా అనుసంధానించు చరం ఏది?
1) స్వతంత్ర చరం 2) పరతంత్ర చరం
3) మధ్యస్థ చరం 4) వ్యక్తిగత చరం

35. ప్రయోగం అంటే ఏమిటి?
1) సహజ పరిసరాల్లో పరిశీలన చేయునది
2) పూర్తిగా గాలి వెలుతురు ఉన్నపుడు పరిశీలన చేయునది
3) పరికరాల సహాయంతో పరిశీలన చేయునది
4) నియంత్రిత పరిస్థితుల్లో పరిశీలన చేయునది

36. ఉద్దీపన అనగా ఏమిటి?
1) పరిసరాల్లో సంభవించు ఒక ఘటన
2) జీవిలో ప్రతిస్పందన కలిగించునది
3) జీవిని కదలించునది 4) జీవి నమూనా ప్రవర్తన

37. ప్రయోగ పద్ధతిలో ------ఎక్కువగా ఉంటుంది. ఇది ఒక -----పద్ధతి
1) సప్రమాణ, శాస్త్రీయ 2) విశ్వసనీయ, శాస్త్రీయ
3) విశ్వసనీయత, అశాస్త్రీయ 4) సప్రమాణ, అశాస్త్రీయ

38. చరం అనగా ఏమిటి?
1) మార్పు చెందనిది 2) స్థిరంగా ఉండేది
3) జడత్వం కలది 4) మార్పు చెందేది

39. కార్య- కారణ సంబంధమును నిరూపించడానికి ఏ శిశు వికాస అధ్యయన విధానము ఎక్కువగా ఉపయోగపడుతుంది?
1) పరిశీలన పద్ధతి 2) లాంగిట్యూడినల్ మెథడ్
3) క్రాస్-సెక్షనల్ పద్ధతి 4) ప్రయోగాత్మక పద్ధతి

40. ప్రయోగాత్మక పద్ధతి ముఖ్యోద్దేశం ఏమిటి?
1) స్వతంత్ర, ఆధారపడే చరరాశుల మధ్య సంబంధము ఏర్పరుచుట
2) శాస్త్రీయ పరికరాలను ఉపయోగించి ఒక సంఘటన లేదా విషయానికి సంబంధించిన సత్యం కనుగొనుట
3) ఒక సంఘటన లేక విషయము ఎట్టి నిబంధనలకు లోబడి జరుగునో ధృవపరచుట
4) ఒక సంఘటన జరుగుటకు అవసరమైన కారణములు గుర్తించుట

41. హెర్బిక్‌సన్ అను శాస్త్రవేత్త రెండు సమూహాలు తీసుకొని నీటి అడుగున మునిగిన పడ్డపుడును కొట్టడానికి (బాణంతో)ఒక సమూహానికి శిక్షణ ఇచ్చి మరొక సమూహాన్ని విశ్రాంతిగా ఉంచెను. ఈ ప్రయోగంలో పరావర్తన సూత్రాలు నేర్చుకొన్న మొదటి సమూహం విజయం సాధించెను. అయినచో బాణ విద్య రాని సమూహం ఏది?
1) నియంత్రిత సమూహం 2) ప్రయోగ సమూహం
3) నిర్ణయాత్మక సమూహం 4) అనిర్దేశక సమూహం

42. తరగతినంతా ఒకే సమూహం చేసి పరిశోధన జరిపే పద్ధతిని ఏమంటారు?
1) నమూన సమూహాల పద్ధతి
2) పరిభ్రమణ సమూహాల పద్ధతి
3) ఏక నమూన పద్ధతి 4) సమ్మిళిత సమూహాల పద్ధతి

43. పెదరర్ తెలిపిన రెండు ప్రయోగ నమూనాల్లో కానిది ఏది?
1) క్రమ బద్ధ నమూనా 2) యాదృచ్ఛిక నమూనా
3) 1,2 4) కృత్రిమ నమూన

44. నివారణ పద్ధతి, నియంత్రణ సమూహ పద్ధతి ఏ చరాలను నియంత్రించడానికి ఉపయోగిస్తారు?
1) స్వతంత్ర 2) మధ్యస్థ/జోక్య
3) పరతంత్ర 4) నియంత్రిత

45. నియంత్రణ సమూహ పద్ధతిలో రెండు సమూహాల్లో జోక్య చరాలను నియంత్రించడానికి ఉపయోగించే పద్ధతి ఏది?
1) సమజోడి పద్ధతి 2) సమ సమూప పద్ధతి
3) యాదృచ్ఛిక నమూన పద్ధతి 4) నివారణ పద్ధతి

46. ప్రయోజ్యులకు సంబంధించిన పరిస్థితులు, పరిణామాలు నియంత్రించడం ఏ పద్ధతిలో జరుగుతుంది?
1) సమజోడి పద్ధతి 2) నివారణ పద్ధతి
3) యాదృచ్ఛిక పద్ధతి
4) నియంత్రణ సమూహ పద్ధతి

47. రెండు సమూహాలు పోల్చడానికి కేంద్రీయ ప్రవృత్తి మానం, చరశీలతామానాలను ఉపయోగించి వ్యత్యాసం లేని సమూహాలను ఏ పద్ధతిలో ఉపయోగిస్తారు?
1) సమజోడి పద్ధతి 2) సమసమూహ పద్ధతి
3) యాదృచ్ఛిక పద్ధతి 4) నివారణ పద్ధతి

48. ప్రయోగ పద్ధతిలోని సోపానాల్ని తెలియజేసింది ఎవరు?
1) విల్‌హెల్మ్ ఊంట్ 2) ఫ్రాయిడ్
3) కార్ల్ పయర్సన్ 4) వాట్సన్

49. ప్రయోగ పద్ధతిలో వివరి సోపానం ఏది?
1) ఫలితాలు వ్యాఖ్యానించుట 2) సామాన్యీకరించడం
3) దత్తాంశాలు సేకరించడం
4) ప్రాకల్పనలు రూపొందించడం

50. ప్రయోగ పద్ధతిలో సమాంతర సమూహ నమూనాకు సంబంధించి సరైనది ఏది?
1) తరగతి మొత్తం ఒకే సమూహంగా ఉంటుంది
2) తరగతి మొత్తం మూడు సమూహాలుగా ఉంటుంది
3) తరగతి గదిలోని ఒక సమూహం మాత్రమే ప్రయోగానికి గురి అవుతుంది
4) తరగతి గదిలోని రెండు సమూహాలు ప్రయోగానికి గురవుతాయి

51. ప్రయోగ పద్ధతిలోని పరిభ్రమణ సమూహ నమూనాకు సంబంధించి సరైనది ఏది?
1) తరగతి మొత్తం ఒక సమూహంగా ఉంటుంది
2) తరగతి మొత్తం రెండు సమూహాలుగా ఉంటుంది
3) తరగతి గదిలోని ఒక సమూహం మాత్రమే ప్రయోగ సమూహానికి గురవుతుంది
4)తరగతి గదిలోని రెండు సమూహాలు ప్రయోగానికి గురవుతాయి

52. కింది వానిలో పరతంత్ర చరం కానిది ఏది?
1) ప్రయోజ్యుల అనుభవాల వివరణ 2) ప్రతి చర్యాకాలం
3) అభ్యసించడంలో వేగం 4) ప్రయోక్త ఉద్దీపన

53. ప్రజ్ఞ-నైతిక విలువల మధ్య ప్రయోగాత్మక పరిశోధన జరిపాలనుకొన్న పరిశోధకుడు గమనించే స్వతంత్ర చరం ఏమిటి?
1) నైతిక విలువలు 2) ప్రజ్ఞ
3) ప్రజ్ఞ-నైతిక విలువలు 4) అభ్యసనం

54. ఒక బాలుడు పామును చూసి పరిగెత్తాడు. ఇక్కడ ఉద్దీపన ఏది?
1) బాలుడు 2) పాము 3) పరిగెత్తడం 4) పైవన్నీ

55. ప్రభుత్వ పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థుల హాజరు శాతంను పెంచుతుందో లేదో అనే ప్రయోగంలో స్వతంత్ర చరం ఏది?
1) హాజరు శాతం 2) మధ్యాహ్న భోజనం
3) పాఠశాల 4) విద్యార్థులు

టెట్ - సైకాలజీ

– ఎం.రాజారెడ్డి
ప్రజ్ఞ ఎడ్యుకేషనల్ అకాడమీ,
అనంతపురం

శిశు వికాసం అధ్యయన పద్ధతులు

సమాధానాలు

1) 1	2) 4	3) 1	4) 3	5) 2	6) 3	7) 3	8)3	9) 2	10) 1
11) 2	12) 3	13) 4	14) 2	15) 1	16) 4	17) 3	18) 4	19) 2	20) 3
21) 1	22) 1	23) 2	24) 1	25) 1	26) 3	27) 3	28) 2	29) 4	30) 3
31) 2	32) 3	33) 3	34) 2	35) 4	36) 2	37) 2	38) 4	39) 4	40) 1
41) 1	42) 3	43) 4	44) 2	45) 4	46) 2	47) 2	48) 3	49) 2	50) 3
51) 4	52) 4	53) 2	54) 2	55) 2					

study సరి

1. ఆర్యుల కాలంలో పస్తుమాధ్యమంగా పనిచేసిన జంతువు ఏది?
1) మేక 2) గోవు 3) కుక్క 4) ఒంటె
2. భారతదేశంలో ఆర్యులు తొలుత స్థిరపడిన ప్రాంతం ఏది?
1) గుజరాత్ 2) రాజస్థాన్
3) మహారాష్ట్ర 4) సప్తసింధూ ప్రాంతం లేదా పంజాబ్
3. జనీ అక్బర్, అక్బర్ నామా గ్రంథాలను ఎవరు రచించారు?
1) ఫిరదౌసి 2) అమీర్‌ఖుస్రూ
3) అబుల్ ఫజల్ 4) బాబర్
4. బుద్ధ చరిత్ర, సౌందరనందం, శారిపుత్ర ప్రకరణాలను ఎవరు రచించారు?
1) హర్షుడు 2) నాగార్జునుడు
3) అశ్వఘోషుడు 4) బిల్హణుడు
5. పరిపాలనను వివరించే తొలి భారతీయ గ్రంథం ఏది?
1) మనుధర్మ శాస్త్రం 2) కౌటిల్యుని అర్థశాస్త్రం
3) అశ్వఘోషుని శారిపుత్ర ప్రకరణం 4)చరకసంహిత
6. చేర రాజ్య రాజధాని ఏది?
1) వంజి 2) ఒరయూరు 3) వల్లూరు 4) ధాన్యకటకం
7. కింది వారిలో ఎవరిని పహ్లవులంటారు?
1) శకులు 2) గ్రీకులు 3) కుషాణులు 4) పర్షియన్లు
8. కుషాణుల అధిపతి ఎవరు?
1) ఫాన్ మే 2) కుజులా కాడ్‌ఫైసెస్
3) వీమాకాడ్ ఫైసెస్ 4) చాంగ్‌కెన్
9. మౌర్యుల కాలం నాటి ముఖ్య విశ్వవిద్యాలయం ఏది?
1) నలందా 2) తక్షశిల 3) బెనారస్ 4) విక్రమశిల
10. భాషను క్రమబద్ధతలో అధ్యయనం చేసే విధానాన్ని తెలిపే వేదాంగం ఏది?
1) వ్యాకరణం 2) తత్వశాస్త్రం
3) కల్ప 4) వ్యుత్పత్తి శాస్త్రం
11. దక్షిణ భారత దేశం ఎవరి కాలంలో పూర్తిగా ఢిల్లీ సుల్తాన్‌ల ఆధీనంలోకి వచ్చింది?
1) ఘియాసుద్దీన్ తుగ్లక్ 2) జలాలుద్దీన్ తుగ్లక్
3) మహ్మద్ బిన్ తుగ్లక్ 4) ముబార్ షా ఖిల్జీ
12. ఏవరి తుగ్లక్ పాలకుడు నసీరుద్దీన్ మహ్మద్ తరవాత ఎవరు ఢిల్లీ సింహాసనాన్ని అధిష్ఠించారు?
1) దౌలత్‌ఖాన్ లోడి 2) ఖిజీర్ ఖాన్
3) మహ్మద్ షా 4) అబూ బకర్
13. రాజధానిని ఢిల్లీ నుంచి దౌలతాబాద్‌కు మార్చిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
1) అల్లా ఉద్దీన్ ఖిల్జీ 2) ఘియాసుద్దీన్ తుగ్లక్
3) మహ్మద్ బిన్ తుగ్లక్ 4) ఫిరోజ్ తుగ్లక్
14. తుగ్లక్ వంశీయులు ఏ దక్షిణ రాజ్యాన్ని ఢిల్లీ సామ్రాజ్యంలో చేర్చడంలో విఫలమయ్యారు?
1) దేవగిరి యాదవుల రాజ్యాన్ని
2) వరంగల్ కాకతీయుల రాజ్యాన్ని
3) ద్వార సముద్ర హోయసాలుల రాజ్యాన్ని
4)మధుర పాండ్యుల రాజ్యాన్ని
15. కరువు సమయాల్లో ప్రజలకు సాయం అందించడానికి సూత్రాలను తయారు చేసిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
1) బాల్బన్ 2) ఫిరోజ్ తుగ్లక్
3) మహ్మద్ బిన్ తుగ్లక్ 4) సికిందర్ లోఢి
16. ప్రతాపరుద్రునికి సమకాలికుడైన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
1) మహ్మద్‌బిన్ తుగ్లక్ 2) జలాలుద్దీన్ ఖిల్జీ
3) అల్లాఉద్దీన్ ఖిల్జీ 4) ఫిరోజ్‌షా
17. ఖుస్రూఖాన్ ఎవరు?
1) సేనాని 2) చక్రవర్తి
3) సామంతుడు 4) కళాకారుడు
18. 'సకల నీతి సమ్మతం' గ్రంథ రచయిత ఎవరు?
1) బద్దెన 2) మడికసింగన
3) ప్రతాపరుద్రుడు 4) గణపతి దేవుడు
19. దత్తత ద్వారా కూడా సింహాసనం అధిష్ఠించే హక్కును కల్పించిన దక్షిణ భారత రాజవంశం?
1) శాతవాహనులు 2) ఇక్ష్వాకులు
3) పల్లవులు 4) కాకతీయులు
20. కాకతీయుల కాలంనాటి నియోగాలంటే ఏమిటి?
1) మంత్రుల శాఖలు 2) పాలనా విభాగాలు
3) సైనిక వ్యవస్థ
4) కళాకారుల సంఘాలు
21. కింది వారిలో ఎవరు కాకతీయులకు సామంతులుగా వ్యవహరించారు?
1) సాహిణులు 2) రేచర్ల రాజులు
3) కూటల రాజులు
4) గంగుల రాజులు
22. కాకతీయుల కాలంలో లెంకలు నిర్వహించిన విధులేమిటి?
1) చక్రవర్తి ప్రాణరక్షణ
2) ప్రజల ఆస్తిరక్షణ
3) సామంతుల రక్షణ 4) సైనిక రక్షణ
23. కాకతీయుల కాలంలో కత్తుల పరిశ్రమకు పేరుగాంచిన ప్రాంతమేది?
1) ఓరుగల్లు 2) మచిలీపట్నం
3) కూనసముద్రం 4) మోటుపల్లి
24. వెనిస్ యాత్రికుడు 'మార్కోపోలో' మోటుపల్లి రేవును దర్శించిన సంవత్సరం?
1) 1289 2) 1290 3) 1291 4) 1326
25. బాల భారతం ఎవరి రచన?
1) అగస్త్య కవి 2) గంగాధరుడు
3) నరసింహ కవి 4) విద్యానాథుడు
26. క్రీడాభిరామం గ్రంథాన్ని రచించినది ఎవరు?
1) వినుకొండ వల్లభామాత్యుడు
2) ప్రతాపరుద్రుడు 3) దండి 4) మారన కవి
27. హనుమకొండలోని వేయిస్తంభాల గుడి నిర్మాత ఎవరు?
1) రుద్రమదేవి 2) రుద్రదేవుడు
3) గణపతి దేవుడు 4) రేచెర్లరుద్రుడు
28. కింది వాటిలో గణపతిదేవునిచే నిర్మితమైనది ఏది?
1) మాచర్ల దేవాలయం 2) వేయిస్తంభాల గుడి
3) రామప్ప దేవాలయం 4) సాంచి ద్వారం

భారతదేశ చరిత్ర

29. యాదవులకు సమకాలికుడైన దక్షిణాపథ పాలకులు ఎవరు?
1) కాకతీయులు, హోయసాలులు
2) రాష్ట్రకూటులు, కల్యాణీ చాళుక్యులు
3) కళ్యాణీ చాళుక్యులు, హోయసాలులు
4) రాష్ట్రకూటులు, కాకతీయులు
30. 'చతుర్వేద వింతామణి' గ్రంథకర్త ఎవరు?
1. భారత రాష్ట్రపతి ఎంతమందిని రాజ్యసభకు సభ్యులుగా నియమిస్తారు?
ఎ) 10 బి) 12 సి) 9 డి) ఎవరూకాదు
2. కిందివానిలో ఏది సరైనది కాదు
ఎ) భారత రాష్ట్రపతి తాను రాష్ట్రపతిగా చేరినప్పటి నుంచి అయిదేళ్లు పదవిలో ఉంటారు
బి) రాష్ట్రపతి ప్రధాన ఎన్నికల అధికారిని నియమిస్తాడు
సి) రాష్ట్రపతి జాతీయ రక్షణ కమిటీకి నాయకత్వం వహిస్తాడు
డి) రాష్ట్రపతి అటార్నీ జనరల్‌ను తన కార్యాలయం నుంచి తొలగించడు
3. భారత రాష్ట్రపతి జీత భత్యాలను ఎవరు నిర్ణయిస్తారు?
ఎ) ఉన్నత న్యాయస్థానం బి) ప్రధానమంత్రి
సి) పార్లమెంటు డి) ఏదీకాదు
4. తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించిన మొదటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు?
ఎ) యం.డి. హిదయ్‌తుల్లా బి) కె.ఎమ్.నాగేష్
సి) జాకీర్ హుస్సేన్ డి) పతంజలీ శాస్త్రి
5. అత్యల్ప కాలం రాష్ట్రపతిగా వ్యవహరించిన వ్యక్తి ఎవరు?
ఎ) జైల్‌సింగ్ బి) యం.డి. హిదయ్‌తుల్లా
సి) సంజీవరెడ్డి డి) బి.డి. జెట్టి
6. లోక్‌సభకు రాష్ట్రపతి ఎంతమంది ఆంగ్లో ఇండియన్లను నామినేట్ చేయవచ్చు?
ఎ) 2 బి) 3 సి) 4 డి) 5
7. రాష్ట్రపతి ఆర్డినెన్స్ ఎంత కాలం అమల్లో ఉంటుంది?
ఎ) మూడు నెలలు బి) రెండు నెలలు
సి) రాష్ట్రపతి ఎత్తివేయనంత వరకు డి) ఆరు నెలలు
8. రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలనకు ఉద్దేశించిన ఆర్టికల్ ఏది?
ఎ) 352 బి) 356 సి) 360 డి) 370
9. ఉపరాష్ట్రపతిగా పని చేయకనే రాష్ట్రపతి అయినవారు ఎవరు?
ఎ) నీలం సంజీవ రెడ్డి బి) వి.వి. గిరి
సి) జైల్‌సింగ్ డి) ఆర్. వెంకటరామన్
10. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే అభ్యర్థికి ఎంతమంది సభ్యుల ప్రతిపాదన అవసరం?
ఎ) కనీసం 50 మంది
బి) ఎన్నికల గణంలో ఎవరైనా అయిదు మంది
సి) పార్లమెంటులో ఎవరైనా అయిదుగురు సభ్యులు
డి) ఎన్నికల గణంలో 50 మంది సభ్యులు
11. రాష్ట్రపతి అభిశంసన తీర్మానానికి అవసరమైన ప్రతిపాదనకు 14 రోజుల నోటీసుపై సంతకం చేయాల్సిన సభ్యుల సంఖ్య ఎంత?
ఎ) సభలో 50 మందికి తగ్గకుండా
బి) మొత్తం సభలోని 1/3 వంతు సభ్యులకు తగ్గకుండా
సి) మొత్తం సభలోని 100 మంది సభ్యులు, రాజ్యసభలోని 50 మంది సభ్యులు
డి) మొత్తం సభలోని 1/4 వంతు సభ్యులకు తక్కువ కాకుండా
12. భారత రాష్ట్రపతి తన వీటో అధికారాన్ని ఉపయోగించిన ఒకే ఒక సందర్భము ఏది?
ఎ) హిందూ కోడ్ బిల్
బి) పెప్సు అప్రాప్రియేషన్ బిల్
సి) ఇండియన్ పోస్టల్ బిల్
డి) వరకట్న నిషేధ బిల్లు
13. ఏ పరిస్థితులు ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనకు దారితీస్తాయి?
ఎ) అస్థిర ప్రభుత్వం బి) పాలక పక్షానికి సభ్యుల మద్దతు లేకుంటే
సి) కేంద్ర ప్రభుత్వ ఆజ్ఞలను రాష్ట్రం అమలు చేయనపుడు
డి) ముఖ్యమంత్రి అవినీతికి పాల్పడినపుడు
14. భారత రాష్ట్రపతిని ఎవరితో పోల్చవచ్చు?
ఎ) బ్రిటిష్ రాజు బి) బ్రిటన్ ప్రధాని
సి) అమెరికా అధ్యక్షుడు డి) ఫ్రాన్స్ అధ్యక్షుడు
15. రాష్ట్రపతి కాకముందే భారతరత్న పొందినవారు ఎవరు?
ఎ) అబ్దుల్ కలామ్ బి) రాజేంద్ర ప్రసాద్
సి) వి.వి.గిరి డి) రాధాకృష్ణన్
16. భారత రాష్ట్రపతి ఎన్నిసార్లు తిరిగి ఎన్నిక కావడానికి అర్హుడు?
ఎ) రెండుసార్లు బి) మూడు సార్లు
సి) నాలుగు సార్లు డి) ఎన్నిసార్లయినా
17. లోక్‌సభను ఎవరు రద్దు చేస్తారు?
ఎ) ప్రధానమంత్రి బి) స్పీకర్
సి) దేశవ్యవహారాల మంత్రి
డి) ప్రధానమంత్రి సలహా మేరకు రాష్ట్రపతి
18. భారత దేశంలో రాష్ట్ర గవర్నర్‌ను నియమించువారు ఎవరు?
ఎ) పార్లమెంట్ బి) ప్రధానమంత్రి
సి) రాష్ట్రపతి డి) ముఖ్యమంత్రి
19. భారత రాష్ట్రపతి రాజీనామా సమర్పించదలచిన అట్టి పత్రమును ఎవరికి సమర్పించాలి?
ఎ) భారత ప్రధానమంత్రి
బి) భారతదేశ ప్రధాన న్యాయమూర్తి
సి) భారతదేశ ఉపరాష్ట్రపతి
డి) ప్రధాన ఎన్నికల కమిషనర్
20. రాష్ట్రపతి ఎన్నికల్లో ఎవరు పాల్గొంటారు?
ఎ) పార్లమెంటు సభ్యులు
బి) ఎన్నికైన పార్లమెంటు, రాష్ట్ర శాసన సభ్యులు కలిసి
సి) రాష్ట్ర శాసన సభ్యులు
డి) పార్లమెంటు సభ్యులు సగం రాష్ట్రాల శాసన సభ్యులు
21. హైకోర్టు న్యాయమూర్తులను ఎవరు నియమిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) గవర్నర్
సి) సుప్రీంకోర్టు న్యాయమూర్తి డి) ఎవరూకాదు
22. రాష్ట్రపతిని ఎలా తొలగిస్తారు?
ఎ) పార్లమెంటు అభిశంసన ద్వారా
బి) ప్రధాని తన ఇష్టానుసారం
సి) రాష్ట్ర శాసన సభ్యులు కోరితే
డి) ఏదీకాదు
23. అత్యవసర అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) సుప్రీంకోర్టు న్యాయమూర్తి బి) గవర్నర్
సి) రాష్ట్రపతి డి) ఎవరూకాదు
24. అటార్నీ జనరల్‌ను ఎవరు నియమిస్తారు?
ఎ) సుప్రీంకోర్టు న్యాయమూర్తి బి) రాష్ట్రపతి
సి) ప్రధానమంత్రి డి) ఉపరాష్ట్రపతి
25. ఏ నిబంధన ప్రకారం రాష్ట్రపతి మంత్రిమండలి సలహా ప్రకారం వ్యవహరించాలి?
ఎ) 71 బి) 74(1) సి) 76(2) డి) 78(1)
26. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఏ ఆర్టికల్ ద్వారా ప్రకటిస్తారు?
ఎ) 323 బి) 356 సి) 73 డి) 376
27. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌ను ఎవరు తొలగించవచ్చు?
ఎ) గవర్నర్ నియమించినా రాష్ట్రపతి తొలగించవచ్చు
బి) రాష్ట్రపతి తొలగించవచ్చు
సి) కేంద్రం నియమించినా గవర్నర్ తొలగించవచ్చు
డి) రాష్ట్రప్రభుత్వమే నియమించి తొలగించవచ్చు
28. భారత రాష్ట్రపతిని ఏ కారణం పల్ల అభిశంసించవచ్చు?
ఎ) రాజ్యాంగ ఉల్లంఘన
బి) ప్రధాని సలహా పాటించకపోవుట
సి) పార్లమెంటును ఖాతరు చేయకపోవుట
డి) పైవన్నీ
29. రాష్ట్రపతి పోటీ అభ్యర్థిని సమర్థించాల్సిన వారి సంఖ్య ఎంత?
ఎ) 25 మంది ఓటర్లు బి) ఇద్దరు మంత్రులు
సి) 10 మంది ఓటర్లు డి) ఎవరూకాదు
30. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుల పదవీ కాలం పూర్తికాకముందే వారిని తొలగించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) ప్రధానమంత్రి
బి) సుప్రీంకోర్టు సిఫారసు ద్వారా రాష్ట్రపతి
సి) పార్లమెంటు సిఫారసు ద్వారా రాష్ట్రపతి
డి) యు.పి.ఎస్.సి. చైర్మన్
31. రాష్ట్రపతి పరిపాలన తరహా ప్రభుత్వం ముఖ్య లక్షణాలు ఏమిటి?
ఎ) పరిపాలన, న్యాయపరమైన, చట్ట నిర్మాణ పరమైన అధికారాలు రాష్ట్రపతికి ఉంటాయి
బి) లెజిస్లేచరు రెండు భాగాలకు రాష్ట్రపతి బాధ్యుడు
సి) లెజిస్లేచరు రెండు భాగాలకు రాష్ట్రపతి బాధ్యుడు కాదు
డి) జ్యుడీషియరీ స్వాతంత్ర్యం
32. రాష్ట్రపతికి సహాయం చేయుటకు, సలహాలిచ్చుటకు మంత్రి మండలి ఉండును. అయితే రాష్ట్రపతి దీని సలహాలు?
ఎ) ఒప్పుకొనుటకు బాధ్యుడు కాదు
బి) కొన్ని విషయాలు తప్పక ఒప్పుకోవాలి మరి కొన్ని ఒప్పుకోనక్కరలేదు
సి) అన్ని విషయాల్లో రాష్ట్రపతిదే తుది నిర్ణయం
డి) రాష్ట్రపతి, మంత్రిమండలిని వారి సలహాలపై తిరిగి ఆలోచించాల్సిందిగా సూచించవచ్చును
33. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఎవరు నియమిస్తారు?
ఎ) ప్రధానమంత్రి బి) న్యాయశాఖ మంత్రి
సి) రాష్ట్రపతి డి) గవర్నర్
34. భారత రాష్ట్రపతి హోదా ఏమిటి?
ఎ) దేశాధినేత బి) ప్రభుత్వాధినేత
సి) దేశ, ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు
35. ప్రాథమిక హక్కులను రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీంకోర్టు
సి) రాష్ట్రపతి డి) ప్రధానమంత్రి
36. రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడితే ఏ ఆర్టికల్ ప్రకారం రాష్ట్రపతి పాలన విధించవచ్చు?
ఎ) 358 బి) 359 సి) 357 డి) 365
37. హైకోర్టు న్యాయమూర్తులను ఎవరు నియమిస్తారు?
ఎ) గవర్నర్లు బి) ముఖ్యమంత్రులు
సి) రాష్ట్రపతి డి) ప్రధానమంత్రి
38. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌ని ఎవరు నియమిస్తారు?
ఎ) కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ బి) రాష్ట్రపతి
సి) ప్రధానమంత్రి డి) కేంద్ర హోంశాఖ
39. అఖిల భారత సేవా పర్గపు సభ్యుడు రాష్ట్రపతి అనుగ్రహంతో పదవిని నిర్వహిస్తాడు. రాష్ట్రపతి అనుగ్రహం అనగా?
ఎ) ఒక సివిల్ ఉద్యోగిని రాష్ట్రపతి తొలగించవచ్చు
బి) అతనిని అతనికంటే ఎక్కువ అధికారం ఉన్న వ్యక్తి చే తొలగించవచ్చు
సి) అతనిని నియామక అధికారి మాత్రమే తొలగించవచ్చు
డి) అతనిని తొలగించడానికి ఏ మాత్రం వీలు లేదు
40. హైకోర్టు పరిధిని పెంచడానికి లేదా తగ్గించడానికి అధికారం ఎవరికి ఉంది?
ఎ) రాష్ట్రశాసన సభ బి) భారత ప్రధాన న్యాయమూర్తి
సి) రాష్ట్ర గవర్నర్ డి) భారత రాష్ట్రపతి
41. రాజ్యాల మధ్య వివాదాలు తలెత్తినపుడు వాటిని గురించి సలహా ఇవ్వడానికి అంతర్ రాష్ట్ర మండలి నియమించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) ప్రధానమంత్రి బి) మంత్రి మండలి
సి) పార్లమెంటు డి) రాష్ట్రపతి
42. భారత రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఎన్ని సంవత్సరాల కొకసారి నియమిస్తాడు?
ఎ) రెండు బి) ఆరు సి) ఎనిమిది డి) ఐదు
43. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులను తమ పదవీ కాలం పూర్తికాక ముందే తొలగించాలంటే ఎవరు తొలగిస్తారు?
ఎ) ప్రధానమంత్రి బి) యు.పి.యస్.సి. అధ్యక్షుడు
సి) సుప్రీంకోర్టు సిఫారసుపై రాష్ట్రపతి
డి) పార్లమెంటు సిఫారసుపై రాష్ట్రపతి
44. భారత ఆగంతక నిధి నుంచి ఎవరి అనుమతితో ధనాన్ని ఖర్చు చేయవచ్చు?
ఎ) రాష్ట్రపతి బి) పార్లమెంటు
సి) కంప్రోల్లర్ అండ్ ఆడిటర్ జనరల్
డి) ఆర్థికమంత్రి
45. చట్టప్రకారం ఆర్థిక సంఘాన్ని నియమించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) మంత్రి వర్గం బి) యూనియన్ పార్లమెంటు
సి) భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ
డి) భారత రాష్ట్రపతి
46. భారతదేశంలో మంత్రిమండలి రాష్ట్రపతికి సలహానిచ్చినపుడు?
ఎ) రాష్ట్రపతి అట్టి సలహాను పాటించి తీరాలి
బి) రాష్ట్రపతి అట్టి సలహాను పట్టించుకోకపోవచ్చు
సి) రాష్ట్రపతి మంత్రిమండలిని పునఃపరిశీలించమని అడగవచ్చు
డి) రాష్ట్రపతి తన విచక్షణను అనుసరించి ప్రవర్తించవచ్చు
47. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులను గవర్నర్ నియమిస్తారు. వారిని తొలగించే అధికారం ఎవరికి ఉంది?
ఎ) గవర్నర్‌కు బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి
సి) భారత రాష్ట్రపతికి డి) యు.పి.ఎస్.సి అధ్యక్షునికి
48. కిందివారిలో ఉపరాష్ట్రపతిగా పనిచేయనివారెవరు?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణ బి) నీలం సంజీవ రెడ్డి
సి) శంకర్ దయాళ్ శర్మ డి) ఆర్.వెంకట్రామన్
49. ఇండియన్ పోస్ట్ ఆఫీసెస్ బిల్లుపై సంతకం చేయడానికి నిరాకరించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) జ్ఞానీ జైల్‌సింగ్
సి) డా. జాకీర్ హుస్సేన్ డి) ఆర్. వెంకట్రామన్
50. భారత అధ్యక్షుని పదవీ కాలం ఎంత?
ఎ) రెండేళ్లు బి) నాలుగేళ్లు సి) అయిదేళ్లు డి) ఆరేళ్లు

–కె. రవికుమార్

ఇండియన్ పాలిటీ

సమాధానాలు

1) బి	2) డి	3) సి	4) ఎ	5) డి	6) ఎ	7) డి	8) బి	9) ఎ	10) ఎ
11) డి	12) సి	13) సి	14) ఎ	15) ఎ	16) డి	17) డి	18) సి	19) సి	20) బి
21) ఎ	22) ఎ	23) సి	24) బి	25) బి	26) బి	27) ఎ	28) ఎ	29) డి	30) సి
31) సి	32) డి	33) సి	34) ఎ	35) ఎ	36) డి	37) సి	38) బి	39) ఎ	40) డి
41) డి	42) డి	43) సి	44) ఎ	45) డి	46) సి	47) సి	48) బి	49) బి	50) సి

నోటిఫికేషన్స్

సెయిల్

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలోని భిలాయ్ స్టీల్ ప్లాంట్ ఆపరేటర్ కమ్ టెక్నీషియన్ (మెటలర్జీ/ ఎలక్ట్రికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ సైన్స్/ ఐటీ/ ఇన్‌స్ట్రుమెంటేషన్) ట్రెయినీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. డిప్లొమా / పదోతరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు నవంబరు 4లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రాత పరీక్ష/ ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అలాగే సెయిల్‌కు చెందిన పశ్చిమ బెంగాల్‌లోని ఇస్కో స్టీల్ ప్లాంట్ – మెడికల్ ఆఫీసర్లు (చెస్ట్ మెడిసిన్ / రేడియాలజీ / పీడియాట్రిక్స్/ ఆర్థోపెడిక్స్/ జనరల్ సర్జరీ/ ఆప్తల్మాలజీ) పోస్టులను కూడా భర్తీ చేయనుంది. ఎంబీబీఎస్/ ఎండీ/ ఎమ్మెస్ ఉత్తీర్ణతతోబాటు ఏడాది అనుభవం ఉన్న అభ్యర్థులు అక్టోబరు 26లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్:www.sail.co.in

గెయిల్

మధ్యప్రదేశ్ లోని గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ –ఫోర్‌మెన్ (మెకానికల్/ ఎల్ల్రికల్/ కెమికల్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ సివిల్)/ జూనియర్ సూపరింటెండెంట్/ జూనియర్ అకౌంటెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. సంబంధిత పోస్టునానుసరించి డిప్లొమా(ఇంజనీరింగ్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ డిగ్రీ/ సిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు నవంబరు 6లోపు దర ఖాస్తు చేసుకోవచ్చు. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఇస్తారు. స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ఆధారంగా అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

వెబ్‌సైట్: www.gailonline.com

నార్త్ ఫ్రాంటియర్ రైల్వే

గౌహతిలోని నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వే గ్రూప్ డి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. పదోతరగతి / ఐటిఐ/ తత్సమాన పరీక్ష పాసైన అభ్యర్థులు అక్టోబరు 21లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులను రాత పరీక్ష/ ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ ద్వారా ఎంపిక చేస్తారు.

వెబ్‌సైట్:www.nfr.railnet.gov.in

నాబార్డు

నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డు) –రూరల్ డెవలప్‌మెంట్ బ్యాంకుల్లో మేనేజర్ గ్రేడ్ బి / అసిస్టెంట్ మేనేజర్ గ్రేడ్ ఎ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. బిఇ/ బీటెక్/ పీజీ/ పీజీ డిప్లొమా/ సిఏ/ ఐసిడబ్ల్యుఏఐ ఉత్తీర్ణులై సంబంధిత రంగంలో తగిన అనుభవం ఉన్నవారు అక్టోబరు 14లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్:www.nabard.org

యూజీసీ

న్యూఢిల్లీలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ –ఫైనాన్స్ అండ్ పేస్కేల్/ ఎస్టాబ్లిష్‌మెంట్/ విజిలెన్స్/ లీగల్ సెక్షన్/ ఇంటర్వేషనల్ కో ఆపరేషన్/ ఈ గవర్నెన్స్ విభాగాల్లో కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉన్నత విద్యార్థతతో బాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారు అక్టోబరు 18లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్:www.ugc.ac.in

study సరి

1. కన్నులో ఉండే పటలం ఏది?
1) విభాజక పటలం 2) ఉరోపటలం
3) రెటీనా 4) శ్లేష్మ పటలం

2. పోలియో వంటి వ్యాధుల్లో నశించే కణాలు ఏవి?
1) జ్ఞాన నాడులు 2) చాలక నాడులు
3) వెన్ను నాడులు 4) కపాల నాడులు

3. ప్రొటీన్ పోషకాహార లోపం వల్ల కలిగే వ్యాధి ఏది?
1) క్యాషియోమోర్కర్ 2) మెరాస్మస్
3) స్థూలకాయత్వం 4) అతిదీర్ఘకాయత్వం

4. కింది వాటిలో దేన్ని ప్యాకింగ్ ఆట తయారు చేయడానికి ఉపయోగిస్తారు?
1) గోధుమగడ్డి 2) వరిగడ్డి
3) కంచె గడ్డి 4) పైవేమీకావు

5. డైనమో ఏ నియమం ఆధారంగా పనిచేస్తుంది?
1) లెంజ్ నియమం 2) ఫ్లెమింగ్ నియమం
3) విద్యుదయస్కాంత ప్రేరణ నియమం
4) పైవన్నీ

6. విద్యుత్ మోటారు విద్యుత్‌శక్తిని ఎలా మారుస్తుంది?
1) ఉష్ణశక్తి 2) భ్రమణ శక్తి
3) యాంత్రికశక్తి 4) ఏదీకాదు

7. స్టీలు తీగతో పోలిస్తే మాంగనీస్ నిరోధ స్వభావం ఏమిటి?
1) ఎక్కువ 2) తక్కువ 3) మారదు 4) చెప్పలేం

8. అణు పరీక్షల వల్ల విడుదలయయ్యే కాలుష్య పదార్థం ఏది?
1) క్రోమియం-30 2) నికెల్-40
3) స్ట్రాన్షియం-90 4) నైట్రిక్ ఆక్సైడ్-60

9. ద్రవ స్థితిలో ఉండే సంయోగ పదార్థం ఏది?
1) కార్బన్ డై ఆక్సైడ్ 2) సోడియం హైడ్రాక్సైడ్
3) నీరు 4) సల్ఫర్ డై ఆక్సైడ్

10. గంధకాన్ని గాలిలో మండించినప్పుడు జరిగే చర్యలో ఏర్పడే పదార్థం ఏది?
1) కార్బన్ డై ఆక్సైడ్ 2) సల్ఫర్ డై ఆక్సైడ్
3) సోడియం 4) అమ్మోనియం

11. క్లోరోఫిల్‌లో ఉండే మూలకం ఏది?
1) కోబాల్ట్ 2) ఇనుము
3) మెగ్నీషియం 4) కాల్షియం

12. ఆర్ద్రతను కొలిచే పరికం ఏది?
1) థర్మా మీటర్ 2) బారో మీటర్
3) మ్లెగ్రో మీటర్ 4) హైడ్రో మీటర్

13. సూర్యుడిలో మండే ఇంధనం ఏది?
1) బొగ్గు 2) యురేనియం
3) ఆక్సిజన్ 4) హైడ్రోజన్

14. రక్తానికి హృదయం, అలాగే గాలికి?
1) కాలేయం 2) మెదడు
3) చెవి 4) ఊపిరితిత్తులు

15. ఒక గదిలోని మాటలు మరొక గదిలోని వ్యక్తి వినగలగడానికి కారణం ఏమిటి?
1) ధ్వని వ్యతికరణం 2) ధ్వని పరావర్తనం
3) ధ్వని వక్రీభవనం 4) ధ్వని వివర్తనం

16. ఏ విటమిన్ లోపం వల్ల రక్తకణాల జీవిత కాల పరిమితి తగ్గిపోతుంది?
1) ఇ విటమిన్ 2) కె విటమిన్
3) డి విటమిన్ 4) ఎ విటమిన్

17. మహాధమని కవాటాల స్థానం ఏది?
1) కుడికర్ణికా జఠరికా రంధ్రం
2) ఎడమ కర్ణికా జఠరికా రంధ్రం
3) కుడి జఠరిక నుంచి పుపుస మహాధమని బయలుదేరే చోటు
4) ఎడమ జఠరికలో మహాధమని బయలుదేరే చోటు

18. కిరణజన్య సంయోగ క్రియకు తోడ్పడే అంతర్ కారకాలు ఏవి?
1) హరితరేణువులు, నీరు
2) కాంతి, కార్బన్ డై ఆక్సైడ్
3) కార్బన్ డై ఆక్సైడ్, నీరు
4) హరిత రేణువులు, కార్బన్ డై ఆక్సైడ్

19. దేని లోపం వల్ల మూపుల కాళ్లలో మంటలు పుడతాయి?
1) ఫోలిక్ ఆమ్లం 2) పాంటోథినిక్ ఆమ్లం
3) బయోటిన్ 4) పైరిడాక్సిన్

20. పప్పుధాన్యాల పొడవు ఎక్కువయ్యే కొద్దీ నిరోధం?
1) పెరుగుతుంది 2) తరుగుతుంది
3) తటస్థంగా ఉంటుంది 4) ఏదీకాదు

21. పరారుణ, అతినీల లోహిత కిరణాలను విడుదల చేసే జంతువులు ఏవి?
1) తేనెటీగ 2) పిల్లి
3) కుక్క 4) పైవన్నీ

22. ప్రింగ్ త్రాసు ఏ సూత్రంపై ఆధారపడి పనిచేస్తుంది?
1) ఆర్కిమెడిస్ సూత్రం
2) ప్లవన సూత్రం 3) హుక్ సూత్రం
4) విశ్వగురుత్వాకర్షణ సిద్ధాంతం

23. గైకాలసిస్ తుది దశలో ఏర్పడే ఆమ్లం?
1) పైరూవిక్ ఆమ్లం 2) లాక్టిక్ ఆమ్లం
3) ఆక్సాలో ఎసిటిక్ ఆమ్లం 4) సిట్రిక్ ఆమ్లం

24. మొక్కల విభాజ్య కణజాలం పెరుగుదల చూపే కణజాలాల్లో తయారయ్యే హార్మోన్‌లు ఏవి?
1) సైటోకైనిన్‌లు 2) జిబ్బరెల్లిన్లు
3) అబ్‌సైసిక్ ఆమ్లం 4) ఆక్సిన్‌లు

25. ప్రథమ చికిత్సకు ఆద్యుడు ఎవరు?
1) హెచ్.జి.హాప్‌కిన్స్ 2) ఇన్‌మార్క్
3) మాన్‌సన్ 4) చార్లెస్ లావిరన్

26. కింది వాటిలో కామెర్ల వ్యాధి లక్షణం కానిది ఏది?
1) కాలేయంలో ఎర్ర రక్తకణాలు అధిక సంఖ్యలో నాశనమగుట
2) హెపటైటిస్ వైరస్‌చే సంక్రమణ చెందడం
3) మూత్రపిండంతో బెలూరిబిన్ విసర్జితం కావడం
4) కాలేయపు కణాలను నాశనం చేసే ఔషధాలు తీసుకోవడం

27. మార్ష్‌గ్యాస్ అంటే?
1) హైడ్రోజన్ 2) నైట్రోజన్ 3) మీథేన్ 4) ఈథేన్

28. బార్ దేనికి ప్రమాణం?
1) వేడి 2) ఉష్ణోగ్రత
3) విద్యుత్ 4) వాతావరణ పీడనం

29. ఆహారాన్ని వాయు నాళంలోకి రాకుండా చేసే నిర్మాణం ఏది?
1) ఉపజిహ్వక 2) విభాజక పటలం
3) గ్రసని 4) జీర్ణాశయం

30. పత్తి గింజలో ఎక్కువగా ఉండే పదార్థం ఏది?
1) గ్లూకోజ్ 2) ప్రక్టోజ్
3) సుక్రోజ్ 4) సెల్యులోజ్

31. గాలిలో తేమ శాతం పెరిగితే ధ్వని వేగం?
1) పెరుగుతుంది 2) తరుగుతుంది
3) స్థిరంగా ఉంటుంది 4) ఏదీకాదు

32. టీటా కిరణాలు?
1) అత్యంత వేగవంతమైన ఎలక్ట్రాన్లు
2) అత్యంత వేగం గల ప్రోటీన్లు
3) మామూలు కాంతి పుంజం 4) ఏదీకాదు

33. ఎల్‌పీజి గ్యాస్ సిలిండర్లలో గ్యాస్ ఏ రూపంలో నిల్వ ఉంటుంది?
1) వాయువు 2) ద్రవం 3) ఆర్ద్ర వాయువు 4) ఏదీకాదు

34. వజ్రానికి రంగు ఉండడానికి కారణం?
1) దానిలోని వర్ణాలు 2) రసాయన ద్రవ్యాలు
3) దానిలోని మలినాలు 4) పైవన్నీ

35. చక్కెర ద్రావణాన్ని పులియబెడితే వెలువడే వాయువు ఏది?
1) మీథేన్ 2) కార్బన్ డై ఆక్సైడ్
3) కార్బన్ మోనాక్సైడ్ 4) ఆక్సిజన్

36. ఒక పదార్థం నుంచి ఎలక్ట్రాన్‌ను తొలగించడాన్ని ఏమంటారు?
1) తటస్థీకరణం 2) క్షయకరణం
3) ఆక్సీకరణం 4) ఏదీకాదు

37. గాజు పలక మందాన్ని కనుగొనడానికి ఉపయోగించే పరికరం ఏది?
1) వెర్నియర్ కాలిపర్స్ 2) స్క్రూగేజి
3) మీటర్ స్కేలు 4) ఏదీకాదు

38. రెండు పప్పుధాన్యాల మధ్య దూరం రెట్టింపు అయితే వాటి మధ్య గురుత్వాకర్షణ బలం?
1) రెట్టింపు అవుతుంది 2) సగం అవుతుంది
3) నాలుగు రెట్లు అవుతుంది
4) నాలుగో వంతుకు తగ్గుతుంది

39. ధ్వని తరంగాలు ఏ రకానికి చెందుతాయి?
1) విద్యుదయస్కాంత తరంగాలు
2) విద్యుత్ తరంగాలు
3) రేడియో తరంగాలు 4) యాంత్రిక తరంగాలు

40. ఒక ఫోటాన్‌లో ఉండే శక్తిని ఏమంటారు?
1) రేడియేషన్ 2) ఫోటోసిస్
3) క్వాంటం 4) పరీక్షకం

41. మొక్కల పెరుగుదలను కొన్ని పదార్థాలు నియంత్రిస్తాయన్న భావనను మొదటిసారిగా ఎవరు ప్రతిపాదించారు?
1) ఛార్లెస్ డార్విన్ 2) ఎఫ్.డబ్లు.వెంట్
3) లావిరన్ 4) కారోలస్ లిన్నేయస్

42. రిఫ్రిజిరేటర్లలో శీతలీకరణగా ఉపయోగించే వాయువు ఏది?
1) ఫ్రియాన్ 2) అమ్మోనియా
3) మీథేన్ 4) ఏదీకాదు

43. గుడ్లు పెట్టే అతి పెద్ద జంతువు ఏది?
1) చేప 2) కోడి 3) కప్ప 4) నిప్పుకోడి

44. వేరు నిర్మాణంలో కనిపించని భాగాలు ఏవి?
1) దారు కణాలు 2) పోష కణాలు
3) పత్రరంధ్రాలు 4) మృదుకణజాలం

44. స్త్రీ, పురుష పుష్పాలు వేరుగా గల మొక్క ఏది?
1) మొక్కజొన్న 2) ఉమ్మెత్త
3) తంగేడు 4) పైవన్నీ

45. భారజలాన్ని ఎవరు కనుగొన్నారు?
1) కావెండిష్ 2) యూరే
3) రూడాల్ఫ్ అబ్రహం 4) జారి రాబిట్‌సన్

46. తెలుపు రంగు రక్తం గల జీవి ఏది?
1) పీత 2) నత్త 3) బొద్దింక 4) వానపాము

47. హీలియంను ఎవరు కనుగొన్నారు?
1) ఆర్చర్‌పాల్ 2) హెండర్సన్
3) పీర్.జె.జాన్సన్ 4) బున్‌సెన్

48. పంబగ్యాస్ సహజంగా?
1) వాసన లేనిది
2) గాఢ దుర్వాసన కలిగి ఉంటుంది
3) వర్ణయుతమైంది 4) పైవన్నీ

49. బ్లీచింగ్ పౌడర్‌లో ఉండే హాలోజన్ ఏది?
1) ఫ్లోరిన్ 2) క్లోరిన్ 3) సోడియం 4) కార్బన్

50. ఓజోన్ వాయువు?
1) రెండు ఆక్సిజన్ అణువులతో కూడింది
2) విషపూరితమైంది
3) పసుపు రంగులో ఉంటుంది 4) ఏదీకాదు

51. పెదురు మొక్క(బాంబూ) ఒక?
1) గడ్డిమొక్క 2) మూలిక 3) పొద 4) చెట్టు

52. క్షార ప్పుత్తిక లోహాలు ఎల్లప్పుడు సంయోగ స్థితిలో ఉంటానికి కారణం ఏమిటి?
1) అధిక చర్యాశీలత 2) అల్ప చర్యాశీలత
3) మంచి విద్యుద్వాహకాలు
4) అమ్మోనియాలో కరగడం

53. జనాభా విలోహాన్ని సాధించే ప్రక్రియను ఏమంటారు?
1) ఉత్తేజిత పదార్థం 2) శోషణం
3) పంపింగ్ 4) ఏదీకాదు

54. ఒక దయాస్కాంత పదార్థాన్ని బాహ్య అయస్కాంత క్షేత్రంలో వేలాడదీస్తే?
1) అయస్కాంత క్షేత్ర దిశకు అనుకూలంగా సర్దుకుంటుంది 2) క్షేత్రదిశకు లంబంగా కదులుతుంది
3) అయస్కాంత క్షేత్రదిశకు సమాంతరంగా కదులుతుంది 4) ఏదీకాదు

55. మానవ మనుగడ సాధ్యం చేయడానికి వాతావరణంలోకి ఆక్సిజన్ అందించే జీవక్రియ ఏది?
1) శ్వాసక్రియ 2) కిరణజన్య సంయోగక్రియ
3) జీర్ణక్రియ 4) విసర్జక క్రియ

56. సహజ వాయువు ఏ పదార్థాల మిశ్రమం?
1) మీథేన్, ఈథేన్, బ్యూటేన్
2) మీథేన్, ఈథేన్, ప్రొపేన్
3) మీథేన్, బ్యూటేన్, ప్రొపేన్
4) ఈథేన్, ప్రొపేన్, బ్యూటేన్

57. పార్శ్వ అవటు గ్రంథిలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
1) థైరాక్సిన్ 2) ఆల్డోస్టీరాన్
3) పారాథార్మోన్ 4) వాసోప్రెస్సిన్

58. మెదడుకు హాని కలగకుండా రక్షించేది?
1) పృష్ఠ సంగం 2) ఉదర శృంగం
3) మస్తిష్కశేరు ద్రవం 4) పరాశిక

59. ఫలదీకాలు ఎక్కడ ఉంటాయి?
1) కేసరావళి 2) అండకోశం
3) విత్తనాలు 4) అండాలు

60. వేరుశనగ శాస్త్రీయ నామం ఏది?

జనరల్ సైన్స్

పోటీ పరీక్షల ప్రత్యేకం

1) అరాకిస్ హైపోజియా
2) బ్రాసికారకం మొక్కలు
3) ఇలుసిస్‌గైనన్‌సిస్
4) సిసామమ్ ఇండికమ్

61. కింది వాటిలో మొక్కలకు కావలసిన పోషక పదార్థాలు ఏవి?
1) పొటాషియం, మెగ్నీషియం, భాస్వరం
2) నత్రజని, పొటాషియం, ఫాస్పరస్
3) హైడ్రోజన్, భాస్వరం, పొటాషియం
4) పైవన్నీ సరైనవే

62. కింది వాటిలో సరైనది ఏది?
1) ఆక్సిన్లు - కాండం, వేరు పెరుగుదలకు తోడ్పడుతాయి, ఆకులు, కాయలు రాలిపోకుండా ఉపయోగపడుతాయి
2) జిబ్బరెలిన్ - ఫలాల పరిమాణం పెరుగుటకు, విత్తనాలు లేని ఫలాలు ఏర్పడటానికి ఉపయోగపడుతాయి
3) సైటోకైనిన్ - కణ విభజనను ప్రేరేపిస్తుంది
4) అన్నీ సరైనవే

63. హెచ్ఐవి వైరస్ శరీరంలో మొదట ఏ కణాలపై దాడి చేస్తుంది?
1) ఎర్రరక్త కణాలు 2) టి లింపో సైట్స్
3) బి లింపోసైట్స్ 4) మోనో సైట్స్

64. తెల్లరక్త కణాలు ఎక్కడ ఉత్పత్తి అవుతాయి?
1) ఎముక మజ్జ 2) థైమస్ గ్రంథి
3) కాలేయం 4) ఏదీకాదు

65. ఎర్రరక్త కణాలు పెరిగితే వచ్చే వ్యాధి ఏది?
1) ఎనీమియా 2) ఎరిత్రోబ్లాసిస్
3) సికిల్‌సెల్ ఎనీమియా 4) పాలీ సైథిమియా

66. కింది వాటిలో ఉపరితిత్తులకు వచ్చే వ్యాధి ఏది?
1) టైఫాయిడ్ 2) క్షయ
3) కలరా 4) ఏదీకాదు

67. ఆల్కాహాల్‌లో ఉండే విటమిన్ ఏది?
1) విటమిన్ బి5 2) విటమిన్ బి12
3) విటమిన్ సి 4) విటమిన్ కె

68. కింది వాటిలో సరైది కానిది ఏది?
1) వానపాము - పెరిటమా పోస్తుమా
2) జలగ - హిరుడినేరియా గ్రాన్యులోసా
3) జీడిమామిడి - ఆనకార్డియం ఆక్సిడెంటల్
4) మినుము - పాసియోలస్ అరియస్

69. పర్ణాందత్వం ఉన్న వారు గుర్తించలేని రంగులు ఏవి?
1) ఎరుపు, ఆకుపచ్చ
2) ఎరుపు, నీలం రంగు
3) ఆకుపచ్చ, పసుపుపచ్చ రంగు
4) తెలుపు, నలుపు, ఆకుపచ్చ

70. ఎరుపు రంగును గుర్తించలేకపోవడాన్ని ఏమంటారు?
1) ప్రొటిరోఫియా 2) డ్యుటిరోఫియా
3) నిక్టోలోసియా 4) జిరాఫ్తాల్మియా

– జోకెకె

సమాధానాలు

1) 3 2) 2 3) 1 4) 1 5) 3 6) 3 7) 1 8) 3 9) 3 10) 2 11) 3 12) 4 13) 4 14) 4 15) 4 16) 1 17) 4 18) 1 19) 2 20) 1 21) 2 22) 3 23) 1 24) 4 25) 2 26) 4 27) 3 28) 4 29) 1 30) 4 31) 1 32) 1 33) 2 34) 3 35) 2 36) 3 37) 2 38) 4 39) 4 40) 3 41) 1 42) 2 43) 4 44) 3 44) 1 45) 2 46) 3 47) 2 48) 1 49) 2 50) 2 51) 1 52) 1 53) 3 54) 2 55) 2 56) 2 57) 3 58) 3 59) 2 60) 1 61) 2 62) 4 63) 2 64) 2 65) 4 66) 2 67) 1 68) 4 69) 1 70) 1

ఎన్ఐఐ

న్యూఢిల్లీలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇమ్యునాలజీ (ఎన్ఐఐ)-కెమికల్ బయాలజీ / జెనెటిక్స్ అండ్ సెల్ సిగ్నలింగ్ / ఇమ్యూనిటీ అండ్ ఇన్ఫెక్షన్ /మాలిక్యులార్ అండ్ సెల్యూలార్ బయాలజీ / రీ ప్రొడక్షన్ అండ్ డెవలప్‌మెంట్ / స్ట్రక్చరల్ అండ్ కంప్యూటేషనల్ బయాలజీ విభాగాల్లో పిహెచ్‌డి ప్రోగ్రామ్‌కు ప్రవేశ ప్రకటన విడుదల చేసింది. ఎమ్మెస్సీ / ఎంటెక్ / ఎంబీబీఎస్ / ఎంవీఎస్సీ / ఎంఫార్మా ఉత్తీర్ణతతోబాటు యుజిసి -సిఎస్ఐఆర్ / డిబిటి / ఐసిఎంఆర్ / జెఆర్ఎఫ్ / గేట్ అర్హత సాధించిన అభ్యర్థులు 2014 ఏప్రిల్ 6లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: www.nii.res.in

study

1. ఢిల్లీలోని జంతర్ మంతర్ వంటి నిర్మాణాలు ఇరాన్‌లో ఎక్కడ ఉన్నాయి? -మరాఘ
2. ఆకుపచ్చని బఠాణీ గింజల్లో ఏముంటుంది? -మెగ్నీషియం
3. ఆలుగడ్డలు తరిగిన తరవాత కాస్తంత నల్లగా మారతాయి ఎందుకు? -ఆలుగడ్డల్లో ఉండే పాలిఫెనాల్ ఆక్సిడేజ్, గాలిలో చర్య పొందడం వల్ల
4. వంటనూనెలు 190°C ఉష్ణోగ్రతలో వేడిచేస్తే దానిలో ఏది ఉద్భవిస్తుంది? -ఆక్రోలీన్. ఇది కొందరి జీర్ణకోశాలకు హాని చేస్తుంది
5. వర్షాకాలంలో నెయ్యి, వెన్న దేనిగా మారతాయి? -రాన్సిడ్
6. చైనీస్ వంటకాల్లో దేన్ని కలుపుతారు? -మోనోసోడియం గ్లూటామేట్ (తెల్లని స్ఫటికాకారపు లవణం)
7. జూలైలో గోవా తీరంలో సముద్ర తరంగ శక్తి ఎంత? -82.3Kw/m
8. జూలైలో బంగాళాఖాతం తీరంలో సముద్ర తరంగ శక్తి ఎంత? -50.2Kw/m
9. కార్బోరాండం కి గల మరో పేరు ఏమిటి? -సిలికాన్ కార్బైడ్
10. స్ట్రాటోస్ఫియరిక్ మేఘాల్లో ఎలాంటి మేఘాలు ఏర్పడవచ్చు? -పోలార్ మేఘాలు
11. మేఘాల్లో ప్రధానంగా ఏమి ఉంటాయి? -నీటి ఆవిరి గానీ, సైట్రిక్ ఆమ్లంగానీ ఉంటాయి (ఇవి సైట్రోజన్ ఆక్సైడ్ నుంచి తయారౌతుంది)
12. ట్రోపోపాజ్ భూమధ్య రేఖ వద్ద ఎంత ఎత్తులో ఉంటుంది? -18 కి.మీ
13. పోడు వ్యవసాయం (జూమింగ్) ఎక్కడ ఎక్కువ? -త్రిపుర
14. ఒక ఆంగ్‌స్ట్రామ్ ఎంతకి సమానం? -10^{-10} మీటర్స్
15. సైబర్ నెటిక్స్ దేనికి సంబంధించినది? -కంప్యూటర్స్
16. చెరువులో నీరు ఎండిపోయినప్పటికీ నాలుగేళ్ల వరకు జీవించే చేప ఏది? -లంగ్ ఫిష్
17. 'షార్క్' చేపలకు ఏమి ఉంటాయి? 'జాస్' (రంపాల వంటి పళ్లుండే దవడలు గల చేపలు)
18. ఆకుపచ్చ రంగులో ఉండే క్షీరదం ఏది? -త్రీ-టోడ్ స్లోత్ (దీని వంటిమీద నాచు పెరుగుతూ ఉంటుంది)
19. సముద్ర నావికులకు ఇష్టమైన పక్షి ఏది? -ఆల్బాట్రాస్ (దీనికి పొడవైన రెక్కలు ఉంటాయి)
20. నీటి బుడగలతో గూడు కట్టుకొనే చేప ఏది? -ఫైటర్ చేప
21. తిమింగలాలకు పై దవడకుండే పొడవాటి పళ్లవంటి ఆకారాలను ఏమంటారు? -బాలీన్
22. మాబీడిక్ అనే పేరు దేనికి ఉంది? -స్పెర్మ్‌వేల్
23. ఆయికోస్ అనే గ్రీకు పదం నుంచి ఎకాలజీ అనే పదం పుట్టింది. క్రీస్తు శకం 1869లో దీనిని తొలిసారిగా ఉపయోగించింది ఎవరు? -ఎర్నెస్ట్ హేకెల్ (జర్మనీ బయలజిస్ట్)
24. వచ్చి కోడిగుడ్డు తెల్లసొనలో ఉండే అవిడిన్ దేనితో కలిసి ఉంటుంది? -బయోటిన్
25. ఆడ సముద్రపు గుర్రం ఫలదీకరణం చెందిన గుడ్లను మగ సముద్రపు గుర్రం కడుపునకు అతికి ఉన్న ఏ భాగంలో ఉంచుతుంది? -సంచి వంటి భాగంలో
26. 17 సంవత్సరాలు భూమి లోపల నిద్రించి తరవాత మేల్కొని పైకివచ్చి గుడ్లు పెట్టి మరణించే కీటకం ఏది? -సికాడా. ఇది అమెరికాలో పెరుగుతుంది. భూమి పైకి వచ్చిన తరవాత కేవలం 5 వారాలు మాత్రమే జీవిస్తుంది.
27. సాలీడును ఏ రకంగా పరిగణిస్తారు? -అరాఛ్‌నిడా (సాలీడుకి దారాలను అల్లే గుణం ఉంటుంది)
28. చీమలు, ఆఫిడ్స్ (చెట్లపేలు) అనే వాటిని పట్టుకొని పోతాయి. తమ పుట్టల్లో పెట్టుకొంటాయి. ఎందుకు? -వాటి శరీరాన్ని పాడైపోనప్పుడు తీయని పదార్థం వెలువడడం చేత
29. ఫ్లెమింగో పక్షులు పింక్ రంగులో ఉంటాయి. ఎందువల్ల? -ఇవి నీళ్లలో పెరిగే పింక్ రంగు సూక్ష్మ మొక్కలను, జీవులను తినడం చేత
30. మట్టిలో జీవించే మైకోప్లాస్మా అనే సూక్ష్మ జీవి సైజు ఎంత? $-1000^{0}A$ (డయామీటర్)
31. క్వీన్ విక్టోరియా కుటుంబంలో వంశపారంపర్యంగా వస్తున్న జన్యుపర వ్యాధి ఏది? -హేమోఫీలియా (ఈ వ్యాధి రష్యా జార్ చక్రవర్తి కుటుంబంలోను, స్పెయిన్‌ను పాలించిన రాజ కుటుంబంలోను ఉంది)
32. జి. రామచంద్రన్ కనుగొన్నది ఏమిటి? -కొల్లాజెన్. దీనికి ట్రిపుల్ హెలికల్ స్ట్రక్చర్ ఉంది. ఇది ఫైబ్రస్ టిష్యూలోని పదార్థం
33. 'డోడో' అనే పక్షి అంతరించిపోవడానికి కారణం ఏమిటి? -పక్షులను వేటాడడం. (మార్తా అనే పాసింజర్ పావురం 1994 సెప్టెంబరు 1న సిన్సిన్నాటి జూలో మరణించింది. ది గ్రేట్ ఆక్ అనే ఎగురలేని పక్షులు 1844లో అంతరించాయి)
34. ఎగ్రెసిన్స్ అనే ఎంజైమ్‌లను ఏవి విడుదల చేస్తాయి? -బాక్టీరియా
35. హంస మెడలో 24 ఎముకలు ఉంటాయి. జిరాఫీ మెడలో ఎన్ని ఎముకలు ఉంటాయి? -7 (క్షీరదాల మెడలో 7 ఎముకలే ఉంటాయి)
36. గిలా మాన్‌స్టర్ అనే బల్లి ఎక్కడుంటుంది? -అరిజోనా ఎడారిలో. ఇవి పింక్ లేదా ఆరెంజ్ రంగులోకి మారిపోతుంటాయి. 'హాలోడెర్మా సస్పెక్టం' అనే పేరు కూడా వీటికి ఉంది.
37. గుహల్లో, చీకట్లలో అల్ట్రాసోనిక్ తరంగాలతో ఎగరుతూ తన లాలాజలంతో గూడు కట్టుకొనే పక్షి ఏది? -కేవ్ స్విఫ్ట్ లెట్ (దీని గూడును ఆహారంగా తీసుకొంటారు)
38. 'పెకింగ్ ఆర్డర్' వేటిలో ఉంటుంది? -పక్షులు, కోళ్లు వంటి జంతువుల్లో (పెకింగ్ ఆర్డర్ అనేది సాంఘిక అంచెల వ్యవస్థ. అగ్ర స్థానంలో ఉన్న పక్షి తనకంటే దిగువ స్థాయిలో ఉన్న పక్షిని పెక్ చేస్తుంది)
39. ఫాల్స్ ట్రంపెట్ అనే శంఖాన్ని వాటర్ బాటిల్‌గా ఎక్కడి ప్రజలు ఉపయోగిస్తారు? -వాయవ్య ఆస్ట్రేలియా ప్రాంతంలోని ఆదిమవాసులు
40. బొద్దింకల ప్రత్యేకత ఏమిటి? -ఇవి లక్షలాది సంవత్సరాల నుంచి జీవిస్తూ వస్తున్న 'లివింగ్ ఫాజిల్స్'
41. సముద్రంలో మాత్రమే జీవించే 'ఫైలం' ఏది? -నాచు, బూజు
64. కోడిగుడ్డులో తెల్లసొన, పచ్చసొన ఎందుకు కలవు? -గుడ్డులోని తెల్లసొనని అల్బుమిన్ అంటారు. గుడ్డు మధ్య భాగంలో ఉండే పచ్చసొన చుట్టూ ఉండే సన్నని పొర వలన ఈ రెండు సొనలు కలవవు. కొన్ని పక్షుల గుడ్డులో పచ్చసొన చుట్టూ ఉండే పొర సరిగా ఉండక పోవడం వల్ల రెండు సొనలు కలిసిపోతుంటాయి.
65. సవాయ్ జైసింగ్ ఎక్కడెక్కడ అంతరిక్ష వేద శాలలు నిర్మించాడు? -ఢిల్లీ, జైపూర్, ఉజ్జైన్, వారణాసి, మథుర (క్రీ.శ. 1724 నుంచి 1740 సంవత్సరాల మధ్య కాలంలో)
66. ఎడారిలో ఇసుక మీద అలల వంటి గుర్తులు ఏర్పడతాయి. ఎందువల్ల? -ఎడారిలో పెద్ద పెద్ద ఇసుక తిన్నెల మీద ఉండే ఇసుకలో తేము ఉండదు. ఇసుక లూజ్‌గా ఉంటుంది. ఎలాంటి మొక్కలు పెరగవు. గాలి వీచినపుడు ఇసుక తిన్నెలమీద ఇసుక గాలిలో పాటు సులువుగా ఎగిరి పేరేచేట పడుతుంటుంది. ఇలా ఎగిరి పడుతున్న ఇసుక పేరేచేట గుట్టలా ఏర్పడుతుంది. సామాన్య వేగంతో గాలి వీచినపుడు ఇసుక గుట్ట ఉపరితలాన ఉన్న కొద్ది ఇసుక మాత్రమే ఎగిరిపోయి అలల మాదిరి గుర్తులు ఏర్పడుతుంటాయి. ఇసుక పొడిగా బాగా ఎండిపోయి ఉండక పోతే అలల వంటి గుర్తులు ఏర్పడవు.
67. ఏ రోజుని అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది? -మే 22
68. జీవ వైవిధ్య పరిరక్షణలో ఏమేమి ఉన్నాయి? -1. అరుదైన ప్రమాదపు అంచున ఉన్న అటవీ జంతువులను రక్షించడం 2. ప్రతి జాతినీ అంతరించిపోకుండా కాపాడడం 3. వలు ప్రాంతాలకు చెందిన ఎకోసిస్టంలను కాపాడుతూ ఉండడం
69. 2000 నుంచి ప్రధాన అడవుల్లో ఎంత మేర అంతరించిపోతోంది? -ప్రతి సంవత్సరం సుమారు 6 మిలియన్ల హెక్టార్ల భూమి
70. ట్రాపికల్ అడవుల నుంచి ప్రతి సంవత్సరం ఎన్ని రకాల జాతులు అంతరించిపోతున్నాయి? -ప్రతి ఏటా సుమారు 14,000 నుంచి 40,000 జాతులు
71. భూమి మీద 5 నుంచి 50 మిలియన్ల జాతులుండగా ఇప్పటి వరకు ఎన్నింటిని మాత్రమే గుర్తించారు? -1.8 మిలియన్ జాతులు
72. భారతదేశంలో డాల్ఫిన్‌లు ఎక్కువగా ఏ నదిలో జీవిస్తున్నాయి? -అస్సాంలో ప్రవహించే బారాక్ నదిలో డాల్ఫిన్‌లో జీవిస్తుంటాయి. వేసవి కాలంలో లాల్ మాటిఘార్, నియార్ గ్రాంధార్ ప్రదేశాలకు వచ్చి జీవిస్తాయి. టీటర్ డాల్ఫిన్ ఆయిల్ పెయ్యి రూపాయల ధర పలుకుతున్న కారణంగా చాలామంది వీటిని చంపేస్తున్నారు. వీటిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది.

-ప్రాతూరి పోతయ్య శర్మ

రాడార్

సర్ రాబర్ట్ వాట్సన్ వాట్ 1892 ఏప్రిల్ 13న స్కాట్‌లాండ్‌లోని బ్రెథిన్‌లో జన్మించాడు. సైన్స్‌లో ప్రతిభ కనబరచిన వాట్సన్ వాట్ ఫిజిక్స్‌లో పట్టాపొంది రేడియో టెలిగ్రఫీలో మక్కువ పెంచుకొన్నాడు. 1915లో మెట్రోలాజికల్ డిపార్ట్‌మెంట్‌లో చేరాడు. రేడియో తరంగాలను పంపించి తుపాన్ల రాకను ముందుగానే తెలుసుకొనే వాడు. ఇందుకొసం కాథోడ్ రే ట్యూబ్‌ని ఉపయోగించాడు. 1933లో రేడియో రిసెర్చ్‌కి సూపరింటెండెంట్ అయ్యాడు. విమానాలు ఆకాశంలోకి ఎగిరినప్పుడల్లా తమ సిగ్నళ్లు డిస్టర్బ్ అవుతున్నాయని వైర్‌లెస్ ఆపరేటర్లు ఫిర్యాదు చేస్తుండే వారు. కాంతి అంత వేగంగా ప్రయాణించే ఎలక్ట్రో మేగ్నటిక్ తరంగాలు ఎగురుతున్న విమానాన్ని తాకి పరావర్తనం చెందుతాయి. రేడియో తరంగాలు కూడా ఇలాంటి లక్షణాన్ని కనబరిచేవి. ఇలా వెనక్కు వచ్చిన రేడియో తరంగాల్ని కాథోడ్ రే ట్యూబ్ మీద ప్రతిబింబం పడేటట్లు చేసుకొన్నాడు. శిక్షణ పొందిన ఆపరేటర్ విమానం ఎంత దూరంలో ఉంది, ఎంత వేగంతో వస్తోంది లెక్క గట్టగలిగే వాడు. ఇలా పరిశోధిస్తూ 1935 నాటికి వాట్సన్ వాట్ రాడార్‌ను తయారు చేయగలిగాడు. రాడార్ల సాయంతో తుపాన్లు, మాన్‌సూన్ మేఘాలను చూడగలుగుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ కల్పించగలుగుతున్నారు.

సైన్స్ అండ్ టెక్నాలజీ

-ఎఖినోడర్మేటా(దీనిలో సీ ఆర్చిన్స్, స్టార్‌ఫిష్, సీపెన్స్, సముద్రపు దోసకాయలు వంటి జీవులున్నాయి)
42. రెప్టైల్స్‌కి, పక్షులకి మధ్య అనుసంధానంగా ఉండే ఆర్కియోటెరిక్స్ శిలాజం ఏ దేశంలో లభించింది? -బవేరియా. (ఆర్కియోటెరిక్స్ పక్షులు 150,000,000 సంవత్సరాల క్రితం జీవించాయి).
43. బుధ గ్రహం, శుక్ర గ్రహంలా ఎక్కువ ప్రకాశవంతంగా ఉండదు. ఎందుకు? -బుధ గ్రహం పై మేఘాలు లేవు
44. నీటి గ్లాసులో నూనె బిందువు పడితే పలుచని పొరలాగా వ్యాపిస్తుంది. ఎందుకు? -నీటికి ఉన్న అత్యధిక తల తన్యత వలన నూనె చుక్కలుగా వ్యాపిస్తుంది. కానీ నూనె నిండిన గ్లాసులో నీటి చుక్క పడితే వ్యాపించదు. గ్లాసు అడుగు భాగానికి చేరుతుంది.
45. గాయకులు పాడేటప్పుడు చేత్తో ఒక చెవి మూసుకొంటారు. దీనివల్ల లాభం ఏమిటి? -తాము పాడే పాట తమకి బాగా వినిపించడానికి
46. పిప్పరమెంటు బిళ్లలు తిన్నపుడు నోటిలో చల్లగా ఉంటుంది. ఎందుకు? -పిప్పరమెంటు బిళ్లల్లో కర్పూర మిశ్రమమైన మెంథాల్ ఉంటుంది. దీనికి గాలితో ఆవిరయ్యే గుణం ఉంటుంది. నోటిలో వేసుకొన్న మెంథాల్ ఆవిరయ్యే ఉపుడు కొంత వేడిని తీసుకొనిపోతుంది. అందువల్ల నోటిలో చల్లదనం పుడుతుంది.
47. ఒత్తిడికి గురి చేసినపుడు మంచు కరిగిపోతుంది. మైనం గట్టిపడుతుంది. ఎందువలన? -మంచులో ఉండేది నీరు. నీటికి బలహీనమైన హైడ్రోజన్ బాండ్‌లుంటాయి. అందువలన పంజరం వంటి ఆకారంలో ఈ బంధాలు ఉంటాయి. చేతితో మంచుని బలంగా ఒత్తినపుడు కరిగి నీరవుతుంది. కానీ పారాఫిన్ మైనంలో ఉండే హైడ్రోకార్బన్ పెట్రోలియంలో కోవలెంట్ బాండ్‌లుంటాయి. అందువల్ల బలంగా చేతితో నొక్కినపుడు అణువుల మధ్య ఖాళీలు తగ్గి పోయి మైనం గట్టి పడుతుంది.
48. టెట్రాసైక్లిన్ వంటి యాంటీ బయాటిక్స్‌ను కనుగొన్నది ఎవరు? -యెల్లా ప్రగడ సుబ్బారావు(1895 జనవరి 12న జన్మించిన ఈయన అమెరికా వెళ్లి పరిశోధనలు చేసి చాలా మందులు కనుగొన్నారు)
49. న్యూక్లియర్ పవర్డ్ జలాంతర్గామి ఏది? -USSనాటిలస్ (దీనిని 1954 ఫిబ్రవరి 21న ప్రారంభించారు)
50. ఎక్స్‌రేలు ఎలాంటివి? -ఎలక్ట్రో మేగ్నటిక్ తరంగాలు
51. అంగారకుడు, భూమి దగ్గరగా ఉన్నపుడు ఎంత దూరంలో ఉంటాయి? -60 మిలియన్ కిలోమీటర్లు (ఇలాంటి దూరంలో ఉన్నపుడు భూమినుంచి పంపిన రేడియో సంకేతం అంగారక గ్రహాన్ని 200 సెకండ్లలో చేరుతుంది)
52. ఆల్టర్నేట్ కరెంట్‌ని దేని సహాయంతో డైరెక్ట్ కరెంట్‌గా మార్చవచ్చు? -రెక్టిఫయర్
53. డైరెక్ట్ కరెంట్‌ని ఆల్టర్నేట్ కరెంట్‌గా మార్చడానికి ఏమి కావాలి? -ఇన్వర్టర్
54. ఎసిలో మాత్రమే పనిచేసేది ఏది? -ట్రాన్స్ ఫార్మర్
55. ఎసిలో ఏది సాధ్యం కాదు? -ఎలక్ట్రోలిసిస్
56. రేడియోకార్బన్ అర్ధజీవిత కాలం ఎంత? -5730 సంవత్సరాలు
57. టెక్నీషియం-99 అర్ధజీవిత కాలం ఎంత? -6 గంటలు
58. రేడియం అర్ధ జీవిత కాలం ఎంత? -1600 సంవత్సరాలు
59. ప్లుటోనియం-242 కేంద్రకం క్షీణించి సీసం -206గా మారడానికి వేటిని విడుదల చేస్తుంది? -9 ఆల్ఫా పార్టికల్స్ అండ్ 6 బీటా పార్టికల్స్
60. స్క్రెక్రం సిరీస్‌లో బాగా పరిశోధనలు చేసిందెవరు? -థైమాన్, బామర్, పాశ్చన్, బ్రాకెట్, పిఫండ్, హంఫ్రీ
61. కాథోడ్ కిరణాల్లో ఏముంటాయి? -వేగంగా ప్రయాణించే ఎలక్ట్రాన్‌లు
62. సముద్ర తరంగాలకు ఏ లక్షణాలు ఉంటాయి? -వేవ్ హీరియడ్, తరంగ ఎత్తు, తరంగ వేగం
63. రాళ్ల మీద పెరిగే 'లిఛెన్స్' వేటి కలయిక? -నాచు, బూజు

పోటీ పరీక్షల ప్రత్యేకం - జనరల్ సైన్స్

ఎమ్ఎస్ఎమ్ఇ

హైదరాబాద్‌లోని సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (ఎమ్ఎస్ఎమ్ఇ టూల్ రూమ్)- సిఎన్‌సి ప్రోగ్రామర్ కమ్ ఆపరేటర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఐటిఐ/ మెకానికల్ డిప్లొమా/ డిటిడిఎమ్/ ఎన్‌టిటిఎఫ్ ఉత్తీర్ణులై కనీసం మూడేళ్ల అనుభవం ఉన్న అభ్యర్థులు అక్టోబరు 25లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. వెబ్‌సైట్:www.citdindia.org

ఎపిఇఆర్‌సి

హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఎపిఇఆర్‌సి) - కాంట్రాక్ట్ / డిప్యుటేషన్ ప్రాతిపదికన ఇంజనీరింగ్/ లా/ టారిఫ్ విభాగాల్లో డైరెక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. సంబంధిత పోస్టుననుసరించి బిఇ (ఎలక్ట్రికల్ /పవర్ ఇంజనీరింగ్)/ లా/ డాక్టరేట్ (ఎకనామిక్స్) అభ్యర్థులు నవంబరు 6లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. వెబ్‌సైట్:www.aperc.gov.in

ఎపిబిసిఎల్

ఆంధ్రప్రదేశ్‌లోని రంగారెడ్డిజిల్లాకు చెందిన బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎపిబిసిఎల్) కాంట్రాక్టు ప్రాతిపదికన రిటైల్ అవుట్‌లెట్ సూపర్‌వైజర్/ అసిస్టెంట్ రిటైల్ అవుట్ లెట్ సూపర్‌వైజర్/ సేల్స్‌మెన్ పోస్టుల భర్తీకి నోటిఫి కేషన్ విడుదల చేసింది. రిటైలైన ప్రభుత్వోద్యోగులు/ గ్రాడ్యుయేట్లు అక్టోబరు 18 లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. వెబ్‌సైట్:www.apbcl.gov.in

study సరి

1. ఒక కోడ్ భాషలో `NATURE` ను VTHOCW గా వ్రాయడమైనది. అయిన అదే కోడ్ భాషలో`VIRTUE' ను ఏవిధంగా వ్రాస్తారు?
(ఎ) UWHWKU (బి) VWWHUK
(సి) UUWWHK (డి) ఏదీకాదు

2. ఒక కోడ్ భాషలో `READER' ను SFFCHU గా వ్రాయడమైనది. అయిన అదే కోడ్ భాషలో `LAWYER' ను ఏ విధంగా వ్రాస్తారు?
(ఎ) SYAFOD (బి) SAFDYO
(సి) SFAYDO (డి) ఏదీకాదు

3. ఒక కోడ్ భాషలో `SHAKE' ను 220 గా వ్రాయడమైనది. అయిన అదే కోడ్ భాషలో `PLACE' ను ఏ విధంగా వ్రాస్తారు?
(ఎ) 185 (బి) 158 (సి) 581 (డి) ఏదీకాదు

4. ఒక కోడ్ భాషలో `SILENT' ను ISPWNH గా వ్రాయడమైనది. అయిన అదే కోడ్ భాషలో `URGENT' ను ఏ విధంగా వ్రాస్తారు?
(ఎ) UWNJGH (బి) GJUWNH
(సి) GUWNHJ (డి) ఏదీకాదు

5. ఒక కోడ్ భాషలో `VIOLENT' ను DLQLWKR గా వ్రాయడమైనది. అయిన అదే కోడ్ భాషలో `FOREIGN' ను ఏ విధంగా వ్రాస్తారు?
(ఎ) KEQGHEU (బి) KEEHGUQ
(సి) HEKEGQU (డి) ఏదీకాదు

(6-8) ఒక కోడ్ భాషలో FORMULA ను 6845319 గాను, MOUTH ను 58327 గాను వ్రాయడమైనది. ఈ కోడ్ భాషను ఆధారంగా చేసుకొని ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

6. పై కోడ్ భాష ప్రకారం `FROM' నకు సరియైన కోడ్ సంఖ్య ఏది?
(ఎ) 8546 (బి 6485 (సి) 4856 (డి) ఏదీకాదు

7. పై కోడ్ భాష ప్రకారం `ATM' నకు సరియైన కోడ్ సంఖ్య ఏది?
(ఎ) 925 (బి) 529 (సి) 259 (డి) ఏదీకాదు

8. పై కోడ్ భాష ప్రకారం `ULTRA' నకు సరియైన కోడ్ సంఖ్య ఏది?
(ఎ) 31249 (బి) 12349 (సి) 34219 (డి) ఏదీకాదు

9. 4, 5, 12, 39, - - -
(ఎ) 156 (బి) 160 (సి) 181 (డి) ఏదీకాదు

10. 8, 4.5, 5.5, 12.5, - - -
(ఎ) 52 (బి) 67 (సి) 55 (డి) ఏదీకాదు

11. 2, 4, 12,, 42, 176, - - -
(ఎ) 810 (బి) 890 (సి) 680 (డి) ఏదీకాదు

12. 5, 13, 41, 85, 257, - - -
(ఎ) 517 (బి) 715 (సి) 157 (డి) ఏదీకాదు

13. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అభినయ్ ఇలా అంటున్నాడు "అతను నా తండ్రి యొక్క తల్లికి ఏకైక కుమార్తె భర్త" అయిన అభినయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?
(ఎ) అల్లుడు (బి) మామయ్య (సి) మేనల్లుడు (డి)కుమారుడు

14. పుస్తకం చదువుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ అచ్యుత్ ఇలా అంటున్నాడు, "నేను అతనితల్లి యొక్క కుమార్తెలలో ఒక కుమార్తెను ఏకైక కుమారుడిని" అయిన పుస్తకం చదువుతున్న వ్యక్తికి అచ్యుత్ ఏమవుతాడు"?
(ఎ) మేనల్లుడు (బి) కుమారుడు (సి) సోదరుడు (డి) అల్లుడు

15. ఫొటోలోగల ఒక వ్యక్తిని చూపిస్తూ నిరుపమ్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి యొక్క తండ్రికి ఏకైక కుమారుడి ఏకైక సోదరి భర్త" అయిన ఫొటోలోని వ్యక్తికి నిరుపమ్ ఏమవుతాడు?
(ఎ) మేనమామ (బి)బావమరది (సి) తండ్రి (డి) ఎవరూకాదు

16. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?



(ఎ) 85 (బి) 68 (సి) 72 (డి) ఏదీకాదు

17. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?



(ఎ) 15 (బి) 18 (సి) 17 (డి) ఏదీకాదు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?

3	5	9
9	17	33
12	23	?

(ఎ) 42 (బి) 45 (సి) 43 (డి) ఏదీకాదు

19. ఉదయం సూర్యోదయము తరువాత రాము ఒక స్తంభమును చూస్తూ నిలబడ్డాడు. స్తంభము యొక్క నీడ రాముకు కుడివైపున కలదు. అయ అయిన రాము ఏదిక్కును చూస్తున్నాడు?
(ఎ) పడమర (బి) ఉత్తరం (సి) దక్షిణం (డి) తూర్పు

20. ఉత్తరం నైఋతి అయినది. నైఋతి తూర్పు అయినది అనుకొంటే దక్షిణం ఏమవుతుంది?
(ఎ) ఈశాన్యం (బి) వాయువ్యం
(సి) ఆగ్నేయం (డి) ఏదీకాదు

(21-25) P + Qఅనగా P యొక్క కుమార్తె Q
P ÷ Q అనగా P యొక్క భర్త Q.
P x Q అనగా P యొక్క తండ్రి Q
P - Q అనగా P యొక్క సోదరుడు Q
P @ Q అనగా P యొక్క భార్య Q
P & Q అనగా P యొక్క సోదరి Q
పై సమాచారమును ఆధారముగా చేసుకొని ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు తెలపండి?

21. సమీకరణము K@L-MXN ప్రకారం ఈ క్రింది వానిలో ఏది సత్యము?

మెంటల్ ఎబిలిటీ

ఎ) K యొక్క సోదరుడు M బి) K యొక్క బావమరిది M
సి) N యొక్క కుమారుడు L డి) ఏదీకాదు

22. సమీకరణము G-HXI&J ప్రకారం ఈ క్రింది వానిలో ఏది సత్యము?
ఎ) G యొక్క మేనత్త J బి) J యొక్క మేనకోడలు G
సి) I యొక్క కుమార్తె H డి) ఏదీకాదు

23. సమీకరణము R@S+T÷U ప్రకారం ఈ క్రింది వానిలో ఏది సత్యము?
ఎ) U యొక్క అత్త S బి) R యొక్క కుమార్తె U
సి) T యొక్క తల్లి R డి) ఏదీకాదు

24. సమీకరణము A@BXC@D ప్రకారం ఈ క్రింది వానిలో ఏది సత్యము?
ఎ) A యొక్క అత్తగారు D బి) D యొక్క కోడలు B
సి) B యొక్క తల్లి C డి) ఏదీకాదు

25. సమీకరణము DXE@F-G ప్రకారం ఈ క్రింది వానిలో ఏది సత్యము?
(ఎ) D యొక్క తల్లి E (బి) D యొక్క మేనమామ G
(సి) F యొక్క సోదరి G (డి) ఏదీకాదు

26. ప్రకటనలు : అన్ని పక్షులు పావురాలు
అన్ని పావురాలు చిలుకలు
సారాంశములు : 1. అన్ని పక్షులు చిలుకలు
2. కొన్ని పావురాలు చిలుకలు కాదు
3. కొన్ని చిలుకలు పక్షులు
4. ఏ పక్షి పావురము కాదు
(ఎ) 1, 4 సరియైనవి (బి) 1, 2, 3, సరియైనవి
(సి) 1, 3 సరియైనవి (డి) ఏదీకాదు

27. ప్రకటనలు : కొన్ని ఉత్తరాలు కార్డులు
అన్ని కార్డులు డైరీలు
సారాంశములు : 1. కొన్ని కార్డులు డైరీలు
2. కొన్ని ఉత్తరాలు డైరీలు
3. కొన్ని డైరీలు కార్డులు
4. కొన్ని డైరీలు ఉత్తరాలు కాదు
(ఎ) 1, 2, 4 సరియైనవి (బి) 1, 2, 3, సరియైనవి
(సి) 1, 4 సరియైనవి (డి) ఏదీకాదు

28. ప్రకటనలు : ఏ ఆకు కొమ్మ కాదు
అన్ని కొమ్మలు రెమ్మలు
సారాంశములు : 1. కొన్ని రెమ్మలు ఆకులు కాదు
2. ఏ రెమ్మ కొమ్మ కాదు
3. కొన్ని ఆకులు కొమ్మలు కాదు
4. కొన్ని కొమ్మలు ఆకులు
(ఎ) 1, 3 సరియైనవి (బి) 1, 4, సరియైనవి
(సి) 1, 2 సరియైనవి (డి) ఏదీకాదు

పండిటి మీనాక్షి పవన్
రచయిత హైదరాబాద్‌లోని
పలు కోచింగ్ సెంటర్లలో
రీజనింగ్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం

29. ఒక వరుసలో వరుణ్ ఎడమ నుండి 18వ స్థానంలోను మరియు చరణ్ కుడి నుండి 22వ స్థానములో కలరు. వీరి స్థానాలను ఒకరి నొకరు మార్చుకొనగా ఇప్పుడు వరుణ్ ఎడమనుండి 24వ స్థానంలో కలడు. అయిన ఆవరుసలో మొత్తం సభ్యుల సంఖ్య ఎంత?
(ఎ) 44 (బి) 45 (సి) 43 (డి) ఏదీకాదు

30. అభినయ్‌కి అతని తల్లిదండ్రుల పెండ్లిరోజు ఆగష్టు 15 మరియు 22ల మధ్య అని గుర్తు. అతని సోదరుడుకి వారి తల్లిదండ్రుల పెండ్లిరోజు ఆగష్టు 19 మరియు 24ల మధ్య అని గుర్తు. అయిన అభినయ్ తల్లిదండ్రుల పెండిరోజు ఏ రోజు అవుతుంది?
(ఎ) ఆగష్టు 19 (బి) ఆగష్టు 20
(సి) ఆగష్టు 19 లేదా ఆగషష్టు 20 (డి) ఏదీకాదు

(31-35)



పై రేఖా చిత్రమును ఆధారముగా చేసుకొని ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు తెలపండి.

31. పై రేఖా చిత్రం ప్రకారం ఉపాధ్యాయులైన కళాకారులను సూచించే అక్షరం ఏది?
(ఎ) B (బి) D (సి) G (డి) ఏదీకాదు

32. పై రేఖా చిత్రం ప్రకారం కళాకారులైన క్రికెట్ అభిమానులను సూచించు అక్షరం ఏది?
(ఎ) C (బి) A (సి) E (డి) ఏదీకాదు

33. పై రేఖా చిత్రం ప్రకారం క్రికెట్ అభిమానులైన ఉపాధ్యాయులను సూచించు అక్షరం ఏది?
(ఎ) D (బి) E (సి) F (డి) ఏదీకాదు

34. పై రేఖా చిత్రం ప్రకారం కళాకారులు మరియు క్రికెట్ అభిమానులైన ఉపాధ్యాయులను సూచించు అక్షరం ఏది?
(ఎ) G (బి) D (సి) A (డి) ఏదీకాదు

35. పై రేఖా చిత్రం ప్రకారం కేవలము ఉపాధ్యాయులను సూచించు అక్షరం ఏది?
(ఎ) E (బి) A (సి) G (డి) ఏదీకాదు

36. గడియారంలో సమయం గం॥ 4.30 ని॥ నిమిషాలు అయినది. అయిన నిమిషముల ముల్లు మరియు గంటల ముల్లు మధ్య కోణాన్ని తెలపండి?
(ఎ) 45° (బి) 60° (సి) 75° (డి) 90°

37. అద్దములో చూపినప్పుడు సమయం గం॥ 2.40 ని॥ అయిన అసలు సమయం ఎంత?
(ఎ) గం॥ 10.15 ని॥ (బి) గం॥ 9.40 ని॥
(సి) గం॥ 9.20 ని॥ (డి) ఏదీకాదు

38. గ్రంధాలయమునకు తూర్పున బ్యాంక్ కలదు. బ్యాంక్‌కు ఉత్తరాన ఆడిటోరియం కలదు. గ్రంథాలయమునకు దక్షిణాన దేవాలయము కలదు. బ్యాంక్ మరియు దేవాలయముల మధ్య దూరము మరియు గ్రంథాలయము మరియు ఆడిటోరియంల మధ్య దూరము సమానము. అయిన బ్యాంక్‌కు ఏ దిశలో దేవాలయము కలదు?
(ఎ) ఆగ్నేయం (బి) నైఋతి
(సి) ఈశాన్యం (డి) శనివారం

39. అశోక్ పాఠశాలకు వెళ్ళాలను కున్నాడు. అతను తన ఇంటి నుండి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున కలదు. ఆ రోడ్డు యొక్క కూడలికి వచ్చిన తరువాత కుడివైపునపార్కు కలదు. అతని ఇంటికి ఎదురురోడ్డులో పోస్టాఫీసు కలదు. అయిన పాఠశాల ఏ దిశలో కలదు?
(ఎ) ఉత్తరం బి) పడమర
(సి) దక్షిణం (డి) ఏదీకాదు

సమాధానాలు

1) ఎ 2) సి 3) ఎ 4) బి 5) సి 6) బి 7) ఎ 8) ఎ 9) బి 10) ఎ 11) బి 12) ఎ 13) బి 14) ఎ 15) సి 16) ఎ 17) సి 18) బి 19) సి 20) ఎ 21) బి 22) ఎ 23) ఎ 24) ఎ 25) బి 26) సి 27) బి 28) ఎ 29) బి 30) సి 31) బి 32) ఎ 33) సి 34) ఎ 35) బి 36) ఎ 37) సి 38) బి 39) సి

study స్టడీ

ప్రాక్టీస్ బిట్స్

1. కాలక్రమంలో భాషా సాహిత్య పరిణామ క్రమాన్ని తెలియజేసే విలువ ఏది?
1) ప్రాచీన 2) ఆధునిక 3) తాత్కాలిక 4) శాశ్వత

2. ఒక గ్రంథాన్ని చదివి అర్థం చేసుకొనే విలువ?
1) వైయక్తిక 2) సామాజిక 3) తాత్కాలిక 4) ఆధునిక

3. సమాజం కోసం రచనలు చేయడం, ఉపన్యాసాలు ఇవ్వడం ఏ విలువకు సంబంధించింది?
1) సామాజిక 2) వైయక్తిక 3) ప్రాచీన 4) ఆధునిక

4. వ్యక్తికి సమాజానికి చేకూర్చే ప్రయోజనాలను ఏమంటారు?
1) విలువలు 2) బహుళవరణం
3) సంయోజనం 4) నియోజనం

5. 'ఉపాధ్యాయుడు తానింకా నేర్చుకొంటూ ఉంటే తప్ప తానింక నేర్పలేడు' అన్నదెవరు?
1) గాంధీ 2) ఠాగూర్ 3) ప్లేటో 4) సోక్రటీస్

6. ఫ్రెంచి అనే బ్రిటీష్ భాషావేత్త పేర్కొన్న ద్వితీయ భాషా లక్ష్యాలెన్ని?
1) 1 2) 4 3) 2 4) 3

7. ద్వితీయ భాషగా తెలుగును బోధించే పద్ధతి ఏది?
1) ప్రత్యక్ష 2) అనువాద 3) సన్నివేశ 4) పైవన్నీ

8. ద్వితీయ భాషగా తెలుగును బోధించే పద్ధతుల్లో ఉత్తమమైనది ఏది?
1) భట్ర 2) సన్నివేశ 3) అనువాద 4) ప్రత్యక్ష

9. మాదిరి వాక్యాలతో బోధించే పద్ధతి ఏది?
1) సంభాషణ 2) భట్ర 3) ప్రత్యక్ష 4) సన్నివేశ

10. మాతృభాషాధ్యాపకుడి సాధారణ లక్షణం ఏమిటి?
1) విషయ చైతన్యం 2) సమయస్ఫూర్తి
3) ఆధునిక బోధన పద్ధతుల పరిచయం
4) పైవన్నీ

11. మాతృభాషాధ్యాపకుడి ప్రత్యేక లక్షణం ఏమిటి?
1) స్వరం 2) ఉచ్చారణ 3) నైపుణ్యం 4) పైవన్నీ

12. భాషాజ్ఞానానికి సంబంధించిన అంశం ఏది?
1) వాక్య నిర్మాణ రీతి 2) జాతీయాలు
3) శైలి 4) పైవన్నీ

13. 'పసిపిల్లల మెదడు స్పాంజిలాగా జ్ఞానాన్ని సైపుణ్యాల్ని అసాధారణంగా స్వీకరించి నిల్వ చేసుకొంటుంది. వీటిని తరవాత ఉపయోగించుకోనేందుకు దాచిపెడుతుందని అభిప్రాయపడిందెవరు?
1) గాంధీ 2) ప్లేటో 3) సోక్రటీస్ 4) ఎరిక్ మాడెన్

14. తెలుగు సంవత్సరాలెన్ని?
1) 60 2) 40 3) 30 4) 20

15. తెలుగు నెలలు ఎన్ని?
1) 12 2) 11 3) 10 4) 14

16. ఋతువులు ఎన్ని?
1) 5 2) 6 3) 7 4) 8

17. తిథులెన్ని?
1) 10 2) 12 3) 15 4) 16

18. నక్షత్రాలెన్ని?
1) 46 2) 27 3) 12 4) 18

19. రాసులెన్ని?
1) 13 2) 14 3) 12 4) 18

20. గ్రహాలెన్ని?
1) 8 2) 9 3) 12 4) 27

21. ప్రస్తుత తెలుగు నామ సంవత్సరం ఏది?
1) పార్థివ 2) విజయ 3) సర్వజిత్తు 4) సర్వధారి

22. గత తెలుగు నామ సంవత్సరం ఏది?
1) వ్యయ 2) నందన 3) సర్వధారి 3) సర్వజిత్తు

23. వ్యయ నామ సంవత్సరం తరవాత తెలుగు సంవత్సరం ఏది?
1) శార్వరి 2) పార్థివ 3) సర్వజిత్తు 4) విరోధి

24. షష్టి పర్వ చక్రంలో వ్యయ నామ సంవత్సరం ఏన్నోది?
1) 19 2) 20 3) 21 4) 22

25. నెలకు పక్షాలెన్ని?
1) 1 2) 2 3) 3 4) 4

26. 'శుక్ల పక్షం'కు మరో పేరు ఏమిటి?
1) బహుళ పక్షం 2) శుద్ధ పక్షం 3) 1, 2 4) పై వేవీకావు

27. 'కృష్ణ పక్షం'కు మరో పేరు ఏమిటి?
1) శుద్ధ పక్షం 2) బహుళ పక్షం
3) 1,2 4) పైవేవీకావు

28. పక్షానికి ఎన్ని రోజులు?
1) 10 2) 12 3) 15 4) 18

29. సంవత్సరానికి ఎన్ని పక్షాలు?
1) 10 2) 12 3) 24 4) 26

30. సంవత్సరానికి ఎన్నివారాలు?
1) 50 2) 52 3) 60 4) 62

31. దిక్కులెన్ని?
1) 2 2) 4 3) 6 4) 8

32. మూలలెన్ని?
1) 3 2) 4 3) 6 4) 8

33. 'భౌమ్య వారం' అని ఏ వారాన్ని అంటారు?
1) సోమ 2) మంగళ 3) బుధ 4) ఆది

34. 'భృగు వారం' అని ఏ వారానికి పేరు?
1) గురు 2) శుక్ర 3) శని 4) ఆది

35. మందవారం అని ఏ వారానికి పేరు?
1) గురు 2) శని 3) ఆది 4) సోమ

36. ఏ సంవత్సరంలో కేంద్ర విద్యా విషయక సలహా సంఘం త్రిభాషా సూత్రాన్ని రూపొందించింది?
1) 1950 2) 1956 3) 1970 4) 1972

37. త్రిభాషాసూత్రాన్ని ఎప్పుడు ప్రతిపాదించారు?
1) 1956 2) 1966 3) 1977 4) 1988

38. 'అనుసంధాన భాష' గా పేరు పొందిన భాష ఏది?
1) ఇంగ్లీషు 2) హిందీ 3) తెలుగు 4) పైవేవీకావు

39. త్రిభాషా సూత్రకారులు మూడు భాషలతో పాటు ఐచ్ఛిక భాషాధ్యయనం కింద సూచించిన భాష ఏది?
1) సంస్కృతం 2) అరబ్బీ 3) పార్సీ 4) పైవన్నీ

ఎపి టెట్ / డిఎస్సీ – తెలుగు మెథడాలజీ

40. 'త్రిభాషా సూత్రం సంస్కృతభాషకు గొడ్డలిపెట్టు' అన్నది ఎవరు?
1) తిలక్ 2) గాంధీ 3) నెహ్రూ 4) కె.యం. మున్షీ

41. భారతీయ విద్యా భవన్ సంస్థాపకుడు ఎవరు?
1) గాంధీ 2) నెహ్రూ 3) కె.యం. మున్షీ 4)ఠాగూర్

42. ఇతర దేశాల్లోని బాలబాలికలు అభ్యసించినట్లు మన పిల్లలు కూడా నాలుగైదు భాషలను నేర్చుకోవాలని ఆశించిందెవరు?
1) ఠాగూర్ 2) నెహ్రూ 3) గాంధీ 4) తిలక్

43. ప్రపంచంలోని భాషలెన్ని?
1) 2697 2) 2796 3) 2867 4) 2768

44. భారతదేశంలోని భాషలెన్ని?
1) 1562 2) 1652 3) 1256 4) 1526

45. తెలుగు భాష ఏ భాషాకుటుంబానికి చెందింది?
1) దక్షిణ ద్రావిడ భాష 2) మధ్య ద్రావిడ భాష
3) ఉత్తర ద్రావిడ భాష 4) పైవన్నీ

46. తెలుగు భాషకు మూల లిపి ఏది?
1) బ్రాహ్మీ లిపి 2) ఉత్తర బ్రాహ్మీ లిపి
3) దక్షిణ బ్రాహ్మీ లిపి 4) చిత్ర లిపి

47. తొలి తెలుగు పదం ఏది?
1) నివబు 2) ఎర్రగుడి 3) కళమళ 4) నాగబు

48. అమరావతి స్తూపపు రాతిపలకలపై లభించిన తొలి తెలుగు పదం ఏ లిపిలో కనిపిస్తుంది?
1) చిత్ర లిపి 2) ఖరోష్ఠి లిపి
3) బ్రాహ్మీలిపి 4) క్యూనిఫారం లిపి

49. తొలి తెలుగు పదాన్ని కనిపెట్టింది ఎవరు?
1) కావలి బొర్రయ్య 2) వేటూరి
3) రాళ్లపల్లి 4) మానవల్లి

50. తెలుగు భాషలో శాసనాలు ఎన్నో శతాబ్దం నుంచి కనిపిస్తున్నాయి?
1) క్రీ.శ. 11 2) క్రీ.శ. 10 3) క్రీ.శ. 6 4) క్రీ.శ. 7

51. భాషా నైపుణ్యాలెన్ని?
1) 1 2) 2 3) 3 4) 4

52. కింది వానిలో అతి ప్రాచీనమైన పదం ఏది?
1) ఆంధ్ర 2) వడగు 3) తెలుగు 4) ఒంతే

53. ఆంధ్ర పదం మొదట ఏ వాచకంగా ప్రయోగించారు?
1) జాతి 2) దేశ 3) భాషా 4) పైవన్నీ

54. ఎవరి శాసనాల ద్వారా ఆంధ్ర జాతి ఉందని తెలుస్తోంది?
1) హర్షుడు 2) అశోకుడు
3) మౌర్యుడు 4) రాజరాజ నరేంద్రుడు

55. నన్నయ ఎవరిని 'సుకవిశేఖర' అని ప్రస్తుతించాడు?
1) పావులూరి మల్లన 2) మల్లియ రేచన
3) భీమకవి 4) నారాయణభట్టు

56. 'తెనుగు, తెనుంగు' పదాలను భాషా పరంగా ప్రయోగించిందెవరు?
1) నన్నయ 2) ఎర్రన 3) శ్రీనాథుడు 4) పోతన

57. కింది వానిలో సహపాఠ్య కార్యక్రమం ఏది?
1) వ్యాసరచన 2) నాట్య క్రీడలు
3) అభినయ గీతాలు 4) పైవన్నీ

58. గ్రాంథిక భాషకు మరో పేరు ఏమిటి?
1) కావ్య భాష 2) సాహిత్య భాష
3) ప్రాచీన భాష 4) పైవన్నీ

59. గ్రాంథిక రచన ఏది?
1) పురాణాలు 2) ఇతిహాసాలు
3) కావ్యాలు 4) పైవన్నీ

60. గ్రాంథిక, వ్యావహారిక భాషా ఉద్యమాల్లో భాగంగా ఏర్పడిన శైలీ సంఘాల అధ్యక్షులెవరు?
1) వేటూరి 2) వేదం 3) పింగళి 4) కాటూరి

61. పిహెచ్‌డి సిద్ధాంత గ్రంథాలు, పరిశోధన వ్యాసాలు వ్యవహారిక భాషలో వెలువడాలని మొదట ప్రకటించిన విశ్వవిద్యాలయం ఏది?
1) ఉస్మానియా 2) ఆంధ్ర 3) తెలుగు 4) వెంకటేశ్వర

62. 'దేశ క్షేమానికి భాషా క్షేమం ఫునాది' అన్నది ఎవరు?
1) గిడుగు 2) గురజాడ 3) వేదం 4) పానుగంటి

63. 1895లో తొలిసారిగా సీస పాత్రలకు వ్యవహారిక భాష ప్రవేశ పెట్టిన తొలి నాటకం ఏది?
1) ప్రతాప రుద్రీయం 2) కన్యాశుల్కం
3) నాగానందం 4) గయోపాఖ్యానం

64. ఆధునికాంధ్ర రచన వ్యాస కర్త ఎవరు?
1) గిడుగు 2) గురజాడ
3) పురాణపండ మల్లయ శాస్త్రి 4) వేదం

65. వ్యావహారిక భాషోద్యమం ఎప్పుడు ప్రారంభమైంది?
1) 1900 2) 1910 3) 1914 4) 1920

66. వ్యావహారిక భాషా పితామహుడు ఎవరు?
1) కందుకూరి 2) గిడుగు 3) బ్రౌన్ 4) త్రిపురనేని

67. 'గ్రామ్యవాద విమర్శనం' వ్యాస కర్త ఎవరు?
1) పురాణపండ మల్లయ్య 2) వేదం
3) గురజాడ 4) పానుగంటి

68. 'ఆంధ్రభాషా సంస్కరణ విమర్శనం' వ్యాస కర్త ఎవరు?
1) పురాణపండ మల్లయ్య 2) గిడుగు
3) గురజాడ 4) మల్లయ

69. 'గ్రామ్యమా? గ్రాంథికమా?' వ్యాస కర్త ఎవరు?
1) పానుగంటి 2) మల్లాది సూర్యనారాయణశాస్త్రి
3) గిడుగు 4) గురజాడ

70. 'కాలమును బట్టి దేశమును గాంచి ప్రభుత్వం నెంచి దేశ భాషలందిన మారుసనుట సత్కవి సమ్మతం'అని పేర్కొన్నదెవరు?
1) పింగళి-కాటూరి కవులు 2) తిరుపతి వేంకట కవులు
3) శేషాద్రి రమణ కవులు 4) వేంకట పార్వతీశ్వర కవులు

71. పూర్తిగా వ్యావహారిక భాషలో రాసిన మొదటి నాటకం ఏది?
1) ప్రతాపరుద్రీయం 2) నాగానందం
3) కన్యాశుల్కం 4) గయోపాఖ్యానం

72. అయ్యదేవర కాళేశ్వరరావు కృషి పల్ల పారిభాషిక పదకోశం ఎప్పుడు వెలువడింది?
1) 1960 2) 1961 3) 1963 4) 1964

73. కొఠారి కమిషన్ కాలం ఎప్పుడు?
1) 1960-62 2) 1962-64
3) 1964-66 4) 1968-70

74. అధికార భాషకు పర్యాయ పదం ఏది?
1) రాజభాష 2) కార్యాలయ భాష
3) 1,2 4) పైవేవీకావు

75. మొదటి ఆంధ్రమహాసభ ఎప్పుడు ఏర్పాటయింది?
1) 1910 2) 1911 3) 1912 4) 1913

76. హైదరాబాద్ రాష్ట్రంలో ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా ఎప్పుడు నిర్ణయించారు?
1) 1948 2) 1950 3) 1952 4) 1954

77. ఆంధ్ర రాష్ట్రం ఎప్పుడు ఏర్పాటయింది?
1) 1950 2) 1953 3) 1956 4) 1960

78. విశాలాంధ్ర ఎప్పుడు ఏర్పాటయింది?
1) 1950 2) 1953 3) 1956 4) 1960

79. అధికార భాషగా, బోధన భాషగా ఉండాల్సిన తెలుగు భాష స్వరూపం ఎలా ఉండాలో తెలిపేందుకు 1965 జూన్‌లో ఎవరి అధ్యక్షతన సంఘం ఏర్పాటు చేశారు?
1) వావిలాల 2) పింగళి లక్ష్మీకాంతం
3) నురవరం 4) సినారె

80. అధికార భాషాపట్టం ఎప్పుడు ఆమోదం పొందింది?
1) 1960 2) 1964 3) 1966 4) 1968

81. అధికార భాషాదినోత్సవం ఎప్పుడు జరుపుకొంటారు?
1) ఫిబ్రవరి 21 2) మే 28
3) ఆగస్టు 29 4) ఆగస్టు 28

డా.పి. విజయ్‌కుమార్
తెలుగు సీనియర్ అధ్యాపకుడు

82. తెలుగు భాషను అధికార భాషగా ఎప్పుడు నిర్ణయించారు?
1) 1966 జూన్ 14
2) 1966 మే 14
3) 1966 జూలై 14
4) 1966 ఆగస్టు 14

83. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో సమాధానాలు తెలుగులో కూడా రాయవచ్చని ఎప్పుడు ఉత్తర్వులు జారీ అయ్యాయి?
1) 1950 2) 1960
3) 1965 4) 1970

84. అధికార భాషా శాసనంలో ఉన్న సూచనలు ఎంతవరకు అమలు జరిగాయో పరిశీలించేందుకు ఎవరి అధ్యక్షతన పరిశీలనా సంఘాన్ని నియమించారు?
1) వావిలాల 2) పింగళి
3) నురవరం 4) పి.వి.నరసింహారావు

85. అధికార భాషా సంఘం ఎప్పుడు ఏర్పడింది?
1) 1974 జూన్ 19 2) 1974 మార్చి 19
3) 1974 మే 19 4) 1974 జూలై 19

86. అధికార భాషాసంఘం మొదటి అధ్యక్షుడు ఎవరు?
1) నురవరం 2) వావిలాల
3) పింగళి 4) యశోదారెడ్డి

87. అధికార భాషాసంఘం ప్రస్తుత అధ్యక్షుడు ఎవరు?
1) వావిలాల 2) యశోదారెడ్డి
3) ఎబికె ప్రసాద్ 4) ఎవరూకాదు

88. ఎబికె ప్రసాద్ ఎన్నో అధికార భాషా సంఘం అధ్యక్షుడు?
1) 11 2) 12 3) 13 4) 15

89. ఆంధ్ర విశ్వకళా పరిషత్తు ఎప్పుడు ఏర్పాటయింది?
1) 1920 2) 1924 3) 1926 4) 1930

90. ఏ అధికరణం ప్రకారం ప్రతిరాష్ట్రానికి తమ మాతృభాషలో పరిపాలన కొనసాగించుకొనే అవకాశం లభించింది?
1) 340 2) 345 3) 350 4) 356

91. తెలుగు అకాడమీ ఎప్పుడు ప్రారంభమైంది?
1) 1960 2) 1966 3) 1968 4) 1970

సమాధానాలు

1) 2	2) 1	3) 1	4) 1	5) 2	6) 2	7) 4	8) 1	9) 2	10) 4
11) 4	12) 4	13) 4	14) 1	15) 1	16) 2	17) 3	18) 2	19) 3	20) 2
21) 2	22) 2	23) 3	24) 2	25) 2	26) 2	27) 2	28) 3	29) 3	30) 2
31) 2	32) 2	33) 2	34) 2	35) 2	36) 2	37) 2	38) 2	39) 4	40) 4
41) 3	42) 2	43) 2	44) 2	45) 2	46) 3	47) 4	48) 3	49) 2	50) 3
51) 4	52) 1	53) 1	54) 2	55) 4	56) 1	57) 4	58) 4	59) 4	60) 3
61) 4	62) 3	63) 3	64) 2	65) 2	66) 2	67) 4	68) 1	69) 2	70) 2
71) 3	72) 3	73) 3	74) 3	75) 4	76) 3	77) 2	78) 3	79) 2	80) 3
81) 2	82) 2	83) 4	84) 4	85) 2	86) 2	87) 3	88) 3	89) 3	90) 2
91) 3									

ఏపి బెవరేజెస్ కార్పొరేషన్

ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ – హైదరాబాద్ జిల్లా చిల్లర విక్రయశాలల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన రిటైల్ అవుట్‌లెట్ సూపర్‌వైజర్/ అసిస్టెంట్ రిటైల్ సూపర్‌వైజర్/ సేల్స్‌మెన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తిగల వారు అక్టోబరు 18లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: apbcl.cgg.gov.in

ఎన్ఐటి

కేరళలోని కాలికట్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ – టెక్నాలజీ/ సైన్స్/ ఆర్కిటెక్చర్/ మేనేజ్‌మెంట్ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. పిహెచ్‌డి పూర్తి చేసిన అభ్యర్థులు నవంబరు 29లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: www.nitc.ac.in

బిట్స్‌పిలానీ

పిలానీలోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ – వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్రోగ్రామ్ (ఫస్ట్ డిగ్రీ ప్రోగ్రామ్స్)/ హయ్యర్ డిగ్రీ ప్రోగ్రామ్స్)/ ఇంటిగ్రేటెడ్ హయ్యర్ డిగ్రీ ప్రోగ్రామ్స్)లో ప్రవేశానికి ప్రకటన విడుదల చేసింది. టెక్నికల్ డిప్లొమా/ బిఎస్సీ/ బిసిఎ/ బిఇ/ బిఎస్/ ఎమ్మెస్సీ/ ఎంసిఎ/ ఎఎంఐఇ ఉత్తీర్ణులు నవంబరు 11లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్:www.bits-pilani.ac.in

study నిధి

నంబర్ టెస్ట్

గమనికః ఈ టెస్ట్‌కి సంబంధించిన ప్రశ్నలలో సాధారణంగా మూడు సంఖ్యలు లేదా మూడు వర్ణమాల అక్షరాలను ఒక సమూహంగా భావించాలి.(ముందు అనగా ఎడమవైపు, తరువాత అనగా కుడివైపు అని భావించాలి).

1. ఈ క్రింది సంఖ్యాక్రమములో ముందు 2 ఉండి మరియు తరువాత 4గల 3లు ఎన్ని కలవు?
24562344324684523468234432 1
(ఎ) మూడు (బి) నాలుగు (సి) రెండు (డి) ఏమీలేవు
సమాధానం (ఎ)
24562344324684523468234432 1
ఈ ప్రశ్నలో 3లు గురించి అడిగినారు. అందువలన '3'ని basicగా తీసుకోవాలి. ముందు 2 ఉండి అనగా 3కి ఎడమవైపు 2 ఉండుట మరియు తరువాత 4గల అనగా 3కి కుడివైపు 4 ఉండుట అని అర్థం. అనగా 234 సమూహాలు మూడు కలవు.

2. ఈ క్రింది సంఖ్యాక్రమములో ముందు 6 ఉండి మరియు తరువాత 8గల 7లు ఎన్ని కలవు?
468967895643267883687476845
(ఎ) ఒకటి (బి) రెండు (సి) మూడు (డి) ఏమీలేవు
సమాధానం (బి)
468967895643267883687476845
7కి ఎడమవైపు6 మరియు 7కి కుడివైపు 8 గల సమూహాలు అనగా 678 సమూహాములు రెండు కలవు..

3. ఈ క్రింది సంఖ్యాక్రమములో ముందు 5 లేకుండా మరియు తరువాత 7గల 6లు ఎన్ని కలవు.?
486735438567432767934567836 67
(ఎ)ఒకటి (బి) రెండు (సి) మూడు (డి) ఏమీలేవు
సమాధానం (సి)
486735438567432767934567836 67
తరువాత7లు అనగా 6కి కుడివైపు 7లు ఉంటూ అనగా 67కి ఎడమవైపు 5లేని సమూహాలు మూడు కలవు.

4. ఈ క్రింది సంఖ్యాక్రమములో ముందు 3 లేకుండా మరియు తరువాత 5లు గల 4లు ఎన్ని కలవు?
2358245687456834598645 26
(ఎ రెండు (బి) మూడు (సి) నాలుగు
(డి) ఏమీలేవు
సమాధానము (బి)
2358245687456834598645 26
తరువాత 5లు అనగా 4కి కుడివైపు 5లు ఉంటూ అనగా 45కి ఎడమవైపు '3' లేని సమూహాములు మూడు కలవు.

5. ఈ క్రింది సంఖ్యాక్రమములో ముందు 4 ఉండి మరియు తరువాత 6 లేని 5లు ఎన్ని కలవు?
5845968456493457689453 92
(ఎ) మూడు (బి) నాలుగు (సి) రెండు (డి) ఏమీలేవు
సమాధానం ః (ఎ)
5845968456493457689453 92
ముందు 4 ఉండి అనగా 5కి ఎడమవైపు 4 ఉంటూ అనగా 45కి కుడివైపు 6 లేని సమూహములు మూడు కలవు.

6. ఈ క్రింది సంఖ్యా క్రమములో ముందు 3 ఉండి మరియు తరువాత 5 లేని 4లు ఎన్ని కలవు?
5834692436345723489634368345 8
(ఎ) నాలుగు (బి) మూడు (సి) రెండు (డి) ఏమీలేవు
సమాధానము ః (బి)
5834692436345723489634368345 8
'4' లు ఎన్ని కలవు అని అడగడం జరిగింది. '4'ని బేసిక్‌గా చేసుకొంటూ ముందు 3 ఉండి అనగా 4కి ఎడమవైపు 3 ఉంటూ తరువాత 5 లేని అనగా 34 తరువాత '5' లేని సమూహములు మూడు కలవు.

7. ఈ క్రింది సంఖ్యా క్రమములో ముందు 6 లేకుండా మరియు తరువాత 8 లేకుండా, గల 7లు ఎన్ని కలవు?
4898764398775367928783467934 759
(ఎ) రెండు (బి) మూడు (సి) నాలుగు (డి) ఏమీలేవు
సమాధానముః (బి)
